ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

★★★★★

**శుక్రవారము, 15 సెప్టెంబర్, 2000**

**వాల్యూం -VIII, సంబరు -3**

**శకసంవత్సరము - 1922, భాద్రం - 24**

FRIDAY, THE 15th SEPTEMBER, 2000
VOL - VIII, NO. - 3
24 - BHADRA, 1922 - S.E.

**#**


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |

| | | |
|---|---|---|
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ<br>శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్<br>శ్రీ ఎస్. వి. రామిరెడ్డి<br>శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## ( మూడవ సమావేశము : ఇరవై ఏడవ రోజు )

## శుక్రవారము, 15 సెప్టెంబర్, 2000
## సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

<u>విషయ సూచిక</u>


1. సభా కార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

3. జీ రో అవర్

4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

5. అర్జీల సమర్పణ

6. హోం శాఖా మంత్రి స్టేట్‌మెంట్ విశాఖపట్టణం జిల్లాలో లాండ్ స్లయిడింగ్‌వల్ల సంభవించిన మరణాలగురించి

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
విజయనగరం జిల్లాలోని నెల్లిమెర్ల జూట్ మిల్స్ లాకౌట్‌గురించి

8. ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరాబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయం

సింగరేణి కాలరీస్‌నుండి ప్రభుత్వం వసూలు చేసిన కోల్ సెస్  వినియోగాన్ని గురించి

**9.** 2000-2001 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . XII – పోలీసు పరిపాలన
అభ్యర్థన నెం . XIII – జైళ్ల నిర్వహణ
అభ్యర్థన నెం . XVI – అగ్ని మాపక సేవలు
అభ్యర్థన నెం . X – ట్రెజరీలు, లెక్కలు మరియు ఇతర ఆర్థిక సేవలు
అభ్యర్థన నెం . XII – పింఛనులు
అభ్యర్థన నెం . L – ప్రభుత్వ ఉద్యోగులకు రుణాలు మరియు ఇతర వివిధ రుణాలు
అభ్యర్థన నెం . III – న్యాయ పాలన
అభ్యర్థన నెం . XIV – స్టేషనరీ మరియు ముద్రణ

10. ప్రకటన

2000, ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్య (ప్రజలు పాల్గొను) బిల్లుకు సవరణలను ప్రతిపాదించడం గురించి

11. అనధికార తీర్మానము

ఆచార్య ఎన్. జి. రంగా జన్మ శతాబ్ది వేడుకలను రాష్ట్ర స్థాయి కమిటీ అధ్వర్యంలో నిర్వహించవలసినదిగా ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ (కొనసాగింపు)

## సభా కార్యక్రమము

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో ఈ శాసనసభ మొదలైనప్పటి నుంచీ ఏదో ఒక సందర్భంలో, ఏదో ఒక రీతిలో ప్రతిపక్షాల వారు ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేస్తున్నారు. ఈరోజు స్పీకర్‌గారు లోపల నుంచి హౌస్‌లోకి రాకుండా, ముందు హౌస్‌లోకి వచ్చిన సభ్యులు కోరమ్ లేకుండా వుండాలనే ఉద్దేశ్యంతో వెనక్కివెళ్ళిపోవడం జరిగింది. రెండవదేమంటే, ఎపుడైనా కోరమ్ బెల్ ఇచ్చినపుడు బయట వున్న సభ్యులు కోరమ్ గురించి లోపలికి రావాలనే సాంప్రదాయాన్ని కూడా వారు భంగం చేశారు.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి (పులివెందుల) : - అధ్యక్షా, కనీసం ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన శాసనసభ్యులతోబాటు, మిగతా ప్రతిపక్షాల శాసనసభ్యుల విలువ కొంచెమైనా వారికి(అధికార పక్షానికి) అర్థం అయివుంటుందని అనుకుంటున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, హౌస్‌లో కోరమ్‌కు సంబంధించిన విషయం ప్రత్యేకంగా ఒక పార్టీదే కాదు. హౌస్ కోరమ్‌కు సంబంధించినంత వరకు రాజశేఖర్‌రెడ్డిగారు వేరు, మేము వేరు అనే సాంప్రదాయం మంచిది కాదు. ఈ హౌస్‌లో అందరమూ శాసనసభ్యులుగా వున్నాం కాబట్టి కోరమ్ లోకి మనమంతా వస్తామని మనవి చేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి:- కోఆర్డినేషన్‌కు సంబంధించి మీకు నాలుగైదు మంది విప్‌లు వున్నపుడు హౌస్‌కు స్ట్రెంగ్త్ తెచ్చుకునే బాధ్యత, హౌస్‌ను నడిపించుకునే బాధ్యత ప్రధానంగా మీమీద వుంటుంది. కనీసం ఇప్పటికైనా తెలుసుకుంటారని అనుకుంటున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## మంజీరా నదిపై వంతెన నిర్మాణం

### క్వశ్చన్ నెం . 75 (557)

**శ్రీ పి .కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్):** గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) మెదక్ జిల్లాలోని మోర్గి గ్రామం దగ్గర మంజీరా నదిపై వంతెన నిర్మాణం కోసం 4.8.1978 నాడు కర్ణాటక ప్రభుత్వంతో మన రాష్ట్ర ప్రభుత్వం ఒక ఒప్పందం కుదుర్చుకున్న మాట వాస్తవమేనా?

బి) అయితే, సదరు పని కోసం కేటాయించిన మొత్తం ఎంత? అది ఎప్పటికి పూర్తవుతుంది?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి(శ్రీ ఎం .వెంకటేశ్వరరావు)**

ఎ) అవునండీ

బి) వంతెన అంచనా వ్యయం రూ.250.00 లక్షలు . ఈ పనికోసం సవరించిన అంచనా వ్యయం రూ.634.73 లక్షలు(1992-93 ఎస్.ఎస్.ఆర్). డిపాజిట్ వాటా పనుల కింద, కర్ణాటక ప్రభుత్వం ఈ పనులను చేపట్టడం వల్ల, ఈ వంతెన నిర్మాణానికి, అదేవిధంగా బీదర్ జిల్లాలోని కొడంగల్ గ్రామం వద్ద నిర్మాణంలో వున్న వంతెనకై(సవరించిన తాజా వ్యయం) మొత్తం రూ.1317.15 లక్షలకు గాను రూ.1045.20 లక్షల మొత్తాన్ని కర్ణాటక ప్రభుత్వం వద్ద డిపాజిట్ చేయడం జరిగింది. ఈ విషయాన్ని త్వరగా పూర్తి చేయడం కోసం కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదించడం జరుగుతున్నది.

శ్రీ పి.కిష్టారెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదు, సికింద్రాబాదు పట్టణాలకు త్రాగునీటి కోసం, ఘన్‌పూర్ ఆయకట్టుకు, నిజాంసాగర్‌కు నీళ్లు ఇచ్చే ఉద్దేశ్యంతో 1976లో కర్ణాటక ప్రభుత్వం, మన ప్రభుత్వం ఒక అగ్రిమెంటుకు వచ్చి, ఆరోజున ముఖ్యమంత్రిగా వున్నటువంటి కీర్తిశేషులు జలగం వెంగళరావు గారు, అదేవిధంగా కర్ణాటక ముఖ్యమంత్రి దేవరాజ్ అర్స్ గారు సింగూర్ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేయడం జరిగింది. కర్ణాటకలోని కొన్ని భూములు ముంపుకు గురి కావడం వల్ల రాకపోకలకు ఇబ్బంది అవుతుందనే ఉద్దేశ్యంతో మెదక్ జిల్లా మోర్గి దగ్గర, కర్ణాటక లోని చిల్లంగి దగ్గర బ్రిడ్జి కట్టడానికి ఈ రెండు ప్రభుత్వాలు అగ్రిమెంటు చేసుకోవడం జరిగింది. 1978లో రెండు ప్రభుత్వాలు అగ్రిమెంటు మీద సంతకాలు చేయడం జరిగింది.

ఉ 8.40

అయితే, ఇంటర్‌స్టేట్‌ను దృష్టిలో పెట్టుకుని, అదే విధంగా కర్నాటకలో భూములు మునిగిపోయి, వాటికి కూడా ఇబ్బంది కలగకుండా, ఈ డెసిషన్‌ను తీసుకోవడానికి ప్రభుత్వం అంగీకరించి, అప్పుడు 1991లో రు. 200 లక్షలు ఇచ్చారు. 9వ శాసన సభలో నేను అడిగితే 19 వ తేదీ, మార్చిలో రిటెన్ ఆన్సర్ ఇచ్చారు. రు. 200 లక్షలు ఇచ్చామని చెప్పడం జరిగింది. కొన్ని రోజులలోనే పూర్తి అవుతుందని చెప్పారు. 1991 నుంచీ ఇప్పుడు 2000 సంవత్సరం వచ్చింది. అయినా ఆ ప్రాజెక్టు పూర్తి కాలేదు. ఆ డబ్బును కర్నాటక ప్రభుత్వం తీసుకుని ఎర్త్ లెవెల్ వరకూ పనులు చేపట్టింది. కానీ ఇంత వరకూ పూర్తి కాలేదు. మంత్రిగారు చెప్పారు. రు. 10 కోట్లు ఇచ్చామన్నారు. కర్నాటకను అడిగితే 'మీ ప్రభుత్వం డబ్బు ఇవ్వలేదు కనుక పనులు కంప్లీట్ చెయ్యడం లేదు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, డబ్బు ఇవ్వడం లేదు కనుకనే కట్టడం లేదని వారు అంటున్నారు. ఇది చాలా ముఖ్యమైనది. జంటనగరాలకు మంచినీరు లభిస్తుంది. నా నియోజక వర్గంలో 30 వేల ఎకరాలకు నీరు పారుతుంది. అగ్రిమెంట్ అయింది. వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా, కర్నాటకలో అర్స్‌గారు ఉండగా చేసుకున్న చేసుకున్న అగ్రిమెంట్. మన ప్రభుత్వం మీద బాధ్యత ఉంది. కంప్లీట్ చెయ్యాలి. 60 గ్రామాలు మెదక్ జిల్లాలో, 32 వేల హెక్టార్ల భూములు ముంపుకు గురి అయినాయి. 30 గ్రామాలయితే పూర్తిగా మునిగిపోతున్నాయి. ఇంత వరకూ ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదు. రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. రెండు రాష్ట్రాల మధ్యన ఉన్నది. దీనిని కంప్లీట్ చేసే అవసరం ఉంది. దీనిని ఎప్పటి వరకూ కంప్లీట్ చేస్తారు? ఎంత డబ్బయినా ఇచ్చి, కంప్లీట్ చేస్తారా? భూములు, ఇళ్లు నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఎంత కాలంలో నష్టపరిహారం చెల్లిస్తారు? కర్నాటకలో కానీ, మెదక్ జిల్లాలో జహీరాబాద్, నారాయణ్‌ఖేడ్‌లలో ఎప్పుడు ఇస్తారు?

శ్రీ ఎం . వెంకటేశ్వర రావు: గౌరవ సభ్యులు చెప్పినట్లుగా సవరించిన అంచనాల ప్రకారం ఈ బ్రిడ్జికి రు. 1317.15 లక్షలు ఖర్చు అవుతుంది. దానికి గాను రు. 1045.02 లక్షలు ఆల్‌రెడీ రిలీజ్ చేశాము. ఇంకా రు. 271.95 లక్షలు వారికి ఇవ్వాలి. ఖర్చయిన దానిలో మన డబ్బు ఉంది. మరొకసారి పర్స్యూ చేసి, పూర్తి చేయడానికి, డబ్బు రిలీజ్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము. ఇప్పటికే ఆలస్యం అయింది. మరొకసారి చూసి, ప్రత్యేకంగా ఎవరినయినా పంపి, బ్రిడ్జి కంప్లీట్ చెయ్యడానికి చర్యలు తీసుకుంటాము. వారి నియోజక వర్గంలో దాదాపు 37,361 ఎకరాలలో సబ్‌మర్జ్ అయిన మాట వాస్తవమే. దానికి గాను ఇప్పటికే రు. 67 కోట్ల 64 లక్షలు చెల్లించడం జరిగింది. స్ట్రక్చర్స్ క్రింద రు. 12 కోట్లు కూడా చెల్లించడం జరిగింది. దాదాపు మన రాష్ట్రంలో

గల గ్రామాలలో సుమారు 32 గ్రామాలలో 2,260 నిర్వాసిత కుటుంబాలను ఇప్పటికే 29 గ్రామాలలో రీహ్యాబిలిటేట్ చేశాము. చెర్లాపూర్ ఒకటే ఉంది. త్వరలోనే అక్కడ కూడా చేస్తాము. బ్రిడ్జి విషయంలో కూడా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. కిష్టారెడ్డిః మేడమ్, మంత్రిగారు జవాబు చెప్పారు. డబ్బు ఇబ్బంది లేదు అన్నారు. అగ్రిమెంటు మన గవర్నమెంట్ చేసింది. దీని వల్ల ఎస్కలేషన్ పరిస్థితి వచ్చింది. రు. 250 లక్షలతో అయ్యేది, ఈ రోజున రు. 634 లక్షలు అయిందంటే, మన నిర్లక్ష్య వైఖరి వల్ల ఈ విధంగా జరుగుతోంది. కర్నాటక వారు మన డబ్బు తీసుకుని, వారి పనులకు వాడుకుంటున్నారు. నేను కోరేది మన సూపర్‌విజన్ కూడా కావాలి. మన ఇంజనీర్లు ప్రత్యేకంగా నెల, నెలా వెళ్లి రెవ్యూ చెయ్యాలి. చాలా గ్రామాలు ముంపుకు గురి అయినాయి. సొమ్ము ఒకడిది, సోకు ఒకడిది అన్నట్లుగా ఉంది. మా ప్రజలు అన్నీ కోల్పోయి, రోడ్డు మీద ఉన్నారు. తినడానికి తిండి లేదు, భూములు, ఇళ్లు పోయాయి. ప్రభుత్వం రు. 30 కోట్లు ఇవ్వాలి. మంత్రిగారికి తెలుసు. సంవత్సరానికి 15 శాతం చొప్పున ప్రతి నెలా డిలే జరిగినందుకు గాను అదనంగా చెల్లించాలి. ఒక క్లర్క్ తప్పు చేస్తే, ప్రతి నెలా లక్షలాది రూపాయలు ప్రభుత్వం మీద భారం పడుతుంది. కనుక ఇప్పటికయినా నిర్వాసితులను ఆదుకుంటారా? వారికి నష్టపరిహారం చెల్లిస్తారా? సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ద్వారా వెంటనే చెల్లించాలి. రోజులు గడుస్తున్న కొద్దీ భారం ప్రభుత్వానికి ఎక్కువ అవుతుంది. కనుక వెంటనే మంత్రిగారు స్పందించి, డబ్బు ఇవ్వవలసిన వారికి ఇవ్వాలి. కర్నాటక ప్రభుత్వానికి రు. 10 కోట్లు ఇచ్చామన్నారు. మరొక రు. 3 కోట్లు వెంటనే ఇచ్చి, 2001 మార్చి నాటికి దీనిని పూర్తి చేసే ప్రయత్నం చెయ్యాలి.

శ్రీ ఎం . వెంకటేశ్వర రావుః గౌరవ సభ్యులు చెప్పారు. మన ఇంజనీర్స్‌ను పంపి, సర్వ్యూ చేయించి, తొందరలోనే పూర్తి చేయించడానికి కావలసిన నిధులు విడుదల చెయ్యడానికి చర్యలు తీసుకుంటాము. భూ సేకరణ విషయంలో ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు. 2 కోట్ల 50 లక్షలు విడుదల చేస్తున్నాము. పేమెంట్ చెయ్యడం జరుగుతుంది. కొన్ని కోర్టులో ఉన్నాయి – వాటికి తప్ప, మిగతా వాటికన్నిటికీ రిలీజ్ చెయ్యడం జరుగుతుంది.

ఉ. 8.50

## వంశధార నదిపై వంతెన నిర్మాణం

ప్రశ్న నెం . 122 (726)

శ్రీ కె. మోహన రావు (పాతపట్నం) : గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ) శ్రీకాకుళం జిల్లాలోని కొత్తూరు మండలంలో నూతల–నివగాం గ్రామాల మధ్య వంశధార నదిపై వంతెన నిర్మాణం కోసం జి.వొను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ సంవత్సరంలో జారీ చేసింది?

బి) టెండర్లను పిలిచి, వాటిని ఆమోదించారా?

సి) అయితే, ఆ వంతెన నిర్మాణం ఎప్పటికల్లా పూర్తి అవుతుంది?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. విజయరామారావు)**

ఎ) రాష్ట్ర ప్రభుత్వం, 1996లో రాష్ట్ర ప్రణాళికా పథకాల క్రింద పరిపాలక మంజూరునిచ్చింది.

బి) ఆర్ అండ్ బి శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ టెండర్లను పిలిచారు. కానీ సాంకేతిక కారణాల వల్ల వాటిని రద్దు చేశారు.

సి) నిధులు లభ్యమయ్యేలా చూడడానికి, ఈ వంతెనను నాబార్డు క్రింద ఇప్పుడు ప్రతిపాదించడమయింది. రాష్ట్ర ప్రభుత్వం, నాబార్డుకు ప్రతిపాదనలను పంపింది. ఈ పథకాన్ని నాబార్డు ఆమోదించిన వెనువెంటనే, పనులను ప్రారంభించడానికి చర్య తీసుకోవడమవుతుంది. ఈ పని పూర్తి అయ్యేందుకు ముప్పయి నెలలు పట్టవచ్చును.

శ్రీ కె. మోహన రావుః 1996లో ఈ బ్రిడ్జి కోసం ఒక జివోను ఇష్యూ చేశారు. అప్పుడు కేంద్ర మంత్రిగా ఉన్న ఎర్రంనాయుడుగారు , రాష్ట్ర మంత్రి సీతారాంగారు, జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ మృణాళిని గారు ఆగస్ట్ 31, 1996లో ఫౌండేషన్ వేశారు. ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో జిల్లాకు వచ్చినప్పుడు శ్రీకాకుళం కానీ పాతపట్నం కానీ గోదావరి జిల్లాలలో కానీ పర్యటనకు వచ్చిన సందర్భంగా తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఈ బ్రిడ్జి ప్రాధాన్యత తమరికి తెలుసు. నేషనల్ హైవేస్‌లో నేచురల్ కెలామిటీస్ వస్తే, ఈ బ్రిడ్జి వల్ల 75 కి. మి. దూరం తగ్గుతుంది. ఇచ్ఛాపురం-విశాఖపట్నం వరకూ ఉండి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలను కలుపుతూ ఉండే షార్ట్ రోడ్డు. ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి, పాతపట్నం వరకూ, అట్లాగే విజయనగరం నుండి విశాఖపట్నం వెళ్లే వరకూ చాలా దగ్గర రూట్. నాబార్డ్‌కు పంపామన్నారు. అక్కడ నుంచి ఎస్యూరెన్స్ వచ్చిందా? ఎప్పటి లోగా బ్రిడ్జి పని పూర్తి చేస్తారు?

శ్రీ కె. విజయరామారావుః గౌరవ సభ్యులు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నాను. ముఖ్యమంత్రి ఇచ్చిన ఎస్యూరెన్స్‌ను త్వరలోనే పూర్తి చెయ్యడం జరుగుతుంది. నాబార్డ్ నుంచి బహుశా రెండు, మూడు నెలలలో శాంక్షన్ వస్తుంది. అది రాగానే పనులు చేపట్టడం జరుగుతుంది. పనులు మొదలు పెట్టిన తరువాత మాగ్జిమం 30 నెలలలో పూర్తి చేస్తాము. చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. మోహన రావుః నాబార్డ్ బడ్జెటులో బ్రేకప్ ఎంత ఇచ్చారు?

శ్రీ కె. విజయరామారావుః రు. 10 కోట్లు.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : ఈ బ్రిడ్జి టెండర్స్ పిలిచారు, కొన్ని సాంకేతిక కారణాల వల్ల రద్దు చేశామని మంత్రిగారు చెప్పారు. ఆ సాంకేతిక కారణాలు ఏమిటి? రాష్ట్ర ప్రభుత్వం నాబార్డుకు పంపిన ప్రతి ప్రతిపాదన కూడా మంజూరు అవుతుందా? కాకపోతే ఆ గ్రాంటు లేకుండా కూడా తీసుకుని, దీనిని పూర్తి చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి (రాయదుర్గ్ ) : ఈ ప్రశ్న నేను సభలో మూడు, నాలుగు సార్లు మంత్రిగారిని అడగాలనుకున్నా అవకాశం రాలేదు. స్పీడ్ బ్రేకర్స్ స్కూల్ బిల్డింగ్స్, హాస్పటల్స్ వద్ద తప్ప ఇంకెక్కడా వెయ్యరాదని ప్రపంచ బ్యాంకు అగ్రిమెంటులో ఉంది. అటువంటిది ఇష్టానుసారంగా ఎక్కడ పడితే అక్కడ వేస్తున్నారు. దీని గురించి ఇంజనీర్స్ పట్టించుకోవడం లేదు. ఆర్.టి.సి బస్సులో పోతుంటే, స్పీడ్ బ్రేకర్స్ వల్ల సడెన్ బ్రేక్స్ వెయ్యడమో, మరొక రకంగానో యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. వెంటనే వీటి విషయంలో చర్య తీసుకోవాలి. రైల్వే గేట్స్ వద్ద సెంట్రల్ గవర్నమెంట్ ఏరియాను ఆక్యుపై చేసుకుని వారి ఇష్టానుసారం చేస్తారు. ఆర్ అండ్ బి అంటే లెక్క లేదు, ఇష్టానుసారంగా స్పీడ్ బ్రేకర్స్ వేస్తున్నారు. దీని మీద వెంటనే చర్య తీసుకోవాలి.

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు) : ఈ బ్రిడ్జికి అప్పుడు కేంద్ర మంత్రిగా ఉన్న ఎర్రన్నాయుడు గారు ఫౌండేషన్ వేశారు. అప్పుడు నేను ఎం .పిగా ఉన్నాను. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కాకుండా, టెక్నికల్ శాంక్షన్ లేకుండా కేంద్ర మంత్రితో బ్రిడ్జిని శంకుస్థాపన చేయించడం ప్రజలను మోసం చేయడం అవునా, కాదా? మేడమ్, మరొక విషయం, మాజీ మంత్రి ఎల్. లక్షణదాసుగారు చనిపోయారు. కండొలెన్స్ పెట్టాలి. పేపర్‌లో వచ్చిన తరువాత కూడా పెట్టకపోతే ఎట్లా?

మేడమ్ స్పీకర్: పెడతామండీ. మోషనే మూవ్ చెయ్యకుండా ఎట్లా ఉంటాము? ఆయన సీనియర్ మెంబర్. పెద్దాయన. మీకు ఎంత గౌరవం ఉందో, నాకూ, అందరికీ అంతే గౌరవం ఉంది.

శ్రీ కె. విజయరామారావు: అచ్చన్నాయుడు గారు టెక్నికల్ రీజన్ అడిగారు. వివరాలు ఉన్నాయి. టెండర్లు మూడు కవర్లలో ఫర్నిష్ చెయ్యాలి. టెండర్ పెట్టే వారు ఆ రకంగా పెట్టాలి. ముగ్గురు కాంట్రాక్టర్లు ఇన్‌ట్యాక్ట్‌గా ఇచ్చారు. మొదటి కాంట్రాక్టర్ బి.వి. మోహన రెడ్డి – ఆయన కవర్‌ను ఎర్ర వ్యాక్స్‌తో సీల్ చేశారు. రెండవ కాంట్రాక్టరు కిష్టారెడ్డి బంకతో చేశారు. మూడవ కాంట్రాక్టరు ఉషా కన్‌స్ట్రక్షన్స్ వారు అడ్‌హెసివ్ టేప్‌తో చేశారు. ఎస్. ఇ వాటిని ఓపెన్ చేస్తే, ఆ రకంగా ఉంది. మొదటి కాంట్రాక్టరు సుబ్బారెడ్డిగారు మిగతా వారు వ్యాక్స్‌తో చెయ్యలేదని అభ్యంతరం తెలిపారు. అన్నిటినీ పరిశీలించిన తరువాత సుబ్బారెడ్డిగారు – ఎవరయితే మిగతా వారు సరిగ్గా వ్యాక్స్‌తో చెయ్యలేదని అభ్యంతరం చెప్పారో, వారు కూడా డిపార్ట్‌మెంట్ వారు ఇచ్చిన కవర్ (సి)లో సబ్మిట్ చెయ్యలేదని గమనించడం జరిగింది. ఈ రకంగా చాలా టెక్నికల్ రీజన్స్‌తో , వారి వారి అబ్జెక్షన్స్ వల్ల, టెండర్స్ రద్దు చెయ్యడం జరిగింది. వేణుగోపాల రెడ్డిగారు స్పీడ్ బ్రేకర్స్ గురించి అడిగారు. దాని విషయంలో ప్రభుత్వ పాలసీ, ఆర్ అండ్ బి వారు చేస్తున్న ప్రయత్నాలు, ఎక్కడంటే అక్కడ ఎందుకు పెడుతున్నారు అనేది వివరంగా చెప్పగలను, అయితే, సభ్యులు వేరే ప్రశ్న వేస్తే, తీసుకున్న చర్యల గురించి చెప్పగలను. విజయరామరాజుగారు చెప్పారు. శాంక్షన్ లేకుండా కేంద్ర మంత్రిగారితో ఫౌండేషన్ వేయించి, ఇంత కాలం డిలే చెయ్యడం ప్రజలను మోసం చెయ్యడం కాదా అన్నారు. మోసం అనేది మనిషి హృదయానికి సంబంధించినది. చెడు ఉద్దేశం లేకపోతే అది మోసం కాదు. ఈ బ్రిడ్జిని తప్పకుండా త్వరలోనే పూర్తి చేస్తాము. అచ్చన్నాయుడు గారు అన్నారు. ఈ ప్రతిపాదనకు నాబార్డ్ నుంచి అంగీకారం వస్తుందా అన్నారు ప్రయారిటీ ఇవ్వడం జరిగింది. తప్పకుండా శాంక్షన్ అవుతుంది, ఈ సంవత్సరం టేకప్ చేస్తాము.

ఉ. 9-00

## జిల్లా పరిషత్ పాఠశాలలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్

ప్రశ్న నెం. 94 (89)

సర్వశ్రీ ఎన్. ఆంజనేయులు , పి. రఘునాథరెడ్డి, శ్రీమతి పి. వరలక్ష్మి, జి. బుచ్చయ్యచౌదరి, శ్రీమతి బి. శోభారాణి: గౌరవనీయులైన విద్యాశాఖా మంత్రిగా రు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) ప్రభుత్వం గత అయిదు సంవత్సరాలుగా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలకు సహాయక గ్రాంటును చెల్లించడం లేదన్నమాట నిజమేనా?
(బి) అయితే, రాష్ట్రంలో అట్టి ఉన్నత పాఠశాలల సంఖ్య ఎంత?
(సి) అనేక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు పది సంవత్సరాలు పూర్తి చేసినప్పటికీ, అవి ప్రభుత్వం నుండి సహాయక గ్రాంటును పొందడం లేదన్న మాట కూడా నిజమేనా?
(డి) అయితే, అట్టి అన్ని పాఠశాలలకు సహాయక గ్రాంటును చెల్లించడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుందా?

**పాఠశాల విద్యాశాఖా మంత్రి (శ్రీ కడియం శ్రీహరి) :**

(ఎ) లేదండీ
(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.
(సి) అవునండీ.
(డి) 1-9-1985 తేదీకి ముందు ఆరంభించిన పాఠశాలలకు సహాయక గ్రాంటును ఇవ్వాలన్నదే ప్రస్తుత విధానం.

శ్రీ ఎన్. ఆంజనేయులు:- అధ్యక్షా, రాష్ట్రంలో ఎన్నో పాఠశాలలు సుమారు 15, 20 సంవత్సరాల క్రితం ప్రారంభించినవి కూడా ఇవాళ ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేసిన తరువాత కూడా అక్కడ సరైన అధ్యాపకులు లేకపోవడం, సహాయక గ్రాంటు మంజూరు చేయలేకపోవడం చేత నలుగురు, లేదా ఐదుగురు అధ్యాపకులతోటి వున్నత పాఠశాలలు నడుస్తున్నాయి. రాష్ట్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సహాయక గ్రాంట్ పొందే పాఠశాలలుగా ఎన్ని గుర్తించడం జరిగింది? అలాగే వాటికి ఏ మేరకు చెల్లించడం జరిగింది? గ్రాంటు మంజూరు చేయడానికి నిబంధనలు, ప్రమాణాలు ఏమిటి? 1985వ సంవత్సరం తరువాత కూడా 10 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత కూడా సహాయక గ్రాంటు పొందడానికి అర్హత వున్న పాఠశాలల సంఖ్య ఎంత? వాటికి సహాయక గ్రాంట్ ఎప్పటిలోగా మంజూరు చేస్తారు?

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, 1985 తరువాత ప్రారంభించబడిన లేదా అప్‌గ్రేడ్ చేయబడిన హైస్కూల్స్‌కు సహాయక గ్రాంటు అడ్మిట్ చేయలేదని గౌరవ సభ్యులు తెలియజేస్తున్నారు. 1-4-1977వ సంవత్సరం నుంచీ 1985వ సంవత్సరం వరకు ప్రారంభించబడి అప్‌గ్రేడ్ చేయబడిన స్కూల్స్ అన్నిటికి సహాయక గ్రాంట్స్ అడ్మిట్ చేశారు. కండిషన్స్ ఏమిటంటే 1-9-1985 నాటికి 5 సంవత్సరాలు పూర్తి చేయబడిన లోకల్ బాడీ హైస్కూల్స్‌కు కానీ, అన్ ఎయిడెడ్ హైస్కూల్స్‌కు కానీ సహాయక గ్రాంటు అడ్మిట్ చేయలేదు. అదే విధంగా బాలికల వున్నత పాఠశాలలు 1-9-1985 నాటికి 4 సంవత్సరాలు పూర్తి చేసిన వాటికి సహాయక గ్రాంటు అడ్మిట్ చేశాము. ఆ తరువాత ప్రారంభించబడిన, అప్‌గ్రేడ్ చేయబడిన వున్నత పాఠశాలలకు మాత్రం సహాయక గ్రాంటు అడ్మిట్ చేయలేదు. ఈ మధ్యనే రాష్ట్రంలో విద్యావ్యాప్తిని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశ ప్రభుత్వం విద్యావ్యాప్తికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నది కాబట్టి ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా 1,648 అప్‌గ్రేడ్ హైస్కూల్స్‌కు దశల వారీగా సహాయక గ్రాంటు అడ్మిట్ చేయడానికి నిర్ణయాలు తీసుకున్నది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, ఈ రోజు జిల్లాపరిషత్ స్కూల్స్‌కు సహాయక గ్రాంటు అందనందువలన విద్యా ప్రమాణాలు పడిపోయి ఆ పాఠశాలల పరిస్థితి అధ్వాన్నంగా వున్న విధానం ప్రభుత్వం దృష్టిలో వున్నదా? 1980వ సంవత్సరం తరువాత సహాయక గ్రాంటు అడ్మిట్ చేస్తామని చెప్పారు కానీ 15 సంవత్సరాలు దాటినా ఈ రోజు వరకు కూడా దాదాపు 1600 స్కూల్స్‌కు సహాయక గ్రాంటు అడ్మిట్ చేయలేదు. ఆ విషయం మంత్రిగారే చెబుతున్నారు. ఎన్ని రోజులలోగా ఈ మొత్తం

ప్రాసెస్ పూర్తి చేసి సహాయక గ్రాంటు అడ్మిట్ చేసి విద్యా ప్రమాణాలు పెంచుతారో తెలియజేయవలసిందిగాను, జిల్లావైజ్‌గా లిస్టును సబ్‌మిట్ చేసి ఏ, ఏ స్కూల్స్‌కు సహాయక గ్రాంటు అడ్మిట్ చేస్తున్నారో తెలియజేస్తారా?

డా. ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం) :- మేడమ్, ఇక్కడ రెండు సమస్యలు వున్నాయి. ఒకటి అప్‌గ్రేడ్ చేసిన స్కూల్స్‌కు సహాయక గ్రాంటు అడ్మిట్ చేస్తారా? రెండవది క్రొత్తగా ఏర్పాటైన హైస్కూల్స్ కు సహాయక గ్రాంటు అడ్మిట్ చేస్తారా అనే రెండు విధానాలు వున్నాయి. ఈ రెండింటిలో ఏ దానికి ప్రెయారిటీ ఇస్తారు? జిల్లా పరిషత్ మాత్రం స్టాప్ చేసిన స్కూల్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసి వుంటుంది. ప్రయివేట్ స్కూల్స్ అంటే అది వేరే సమస్య. జిల్లా పరిషత్ వారే స్కూల్స్ ప్రారంభోత్సవం చేసి టీచర్లు లేక , విద్యార్థులు ఎక్కువగా ంవుండి నానా అవస్థలు పడుతున్నారు కాబట్టి విద్యార్థులను కూడా క్రైటీరియాగా తీసుకుంటారా, లేదా? సంపూర్ణ అక్షరాస్యతా దినోత్సవం అని చెప్పి మనం ఈ ఆగస్ట్ హౌస్‌లో మాట్లాడుకుంటున్నాము. అందులో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాము కాబట్టి జిల్లా పరిషత్‌లో సపరేట్‌గా బాలికల ఉన్నత పాఠశాలలు ఏవైనా మొదలు పెట్టి వుంటే వాళ్లకు ప్రెయారిటీ ఇచ్చి సహాయక గ్రాంట్ అడ్మిట్ చేస్తారా?

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి) :- అధ్యక్షా, 15 సంవత్సరాలుగా ప్రభుత్వం సహాయక గ్రాంటు ఇవ్వలేకపోయినా ఈ సంవత్సరం కూడా క్రొత్తగా హైస్కూల్స్‌కు పర్మిషన్ ఇస్తున్నారు. పర్మిషన్స్ ఇచ్చి సబ్జెక్ట్ టీచర్స్ లేకుండా వుండడం వలన 10వ తరగతి ఫలితాలు జీరో పర్సెంట్ వచ్చిన స్కూల్స్ వున్నాయి. అక్కడి పిల్లలు స్కూల్‌ను వదిలిపెట్టిపోతున్నారు. జన్మభూమి కార్యక్రమంలో బిల్డింగ్ మాత్రం పక్కాగా కట్టివేశారు. ఈ రోజు హైస్కూల్స్ నడవని పరిస్థితి వస్తున్నది. సహాయక గ్రాంటు ఎప్పటిలోగా ఇస్తారు?

శ్రీ నోముల నరసింహయ్య (నక్రేకల్) :- అధ్యక్షా,ఇంతకు ముందు ఈ సహాయక గ్రాంటుకు సంబంధించి నేరుగా యాజమాన్యాలకు ఇవ్వడం వలన వేతనాలలో అవకతవకలు జరుగుతున్నారుని ట్రెజరీ ద్వారా ఇచ్చే పద్ధతి ప్రవేశ పెట్టారు. అందువలన కరస్పాన్‌డెంట్‌కు కొంత పట్టు తగ్గిపోతుందనే పేరుతో కోర్టుకు వెళ్లారు. అందువలన వేతనాలు టీచర్లకు , ఇతర సిబ్బందికి ఇవ్వడంలో ఆలస్యం అవుతున్న మాట వాస్తవమే కాబట్టి అందుకు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో ఎన్ని పాఠశాలలకు సహాయక గ్రాంటు ఇవ్వబోతున్నారు? జిల్లాల వారీగా మంత్రిగారి దగ్గర ఏమైనా వివరాలు వున్నాయా? వివరాలు వుంటే ఇవ్వగలరా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర) :- మేడమ్ స్పీకర్, ప్రభుత్వ పాఠశాలలు 15 సంవత్సరాలు అంటే 1985వ సంవత్సరం తరువాత ప్రారంభించబడిన జిల్లా పరిషత్ హైస్కూల్స్‌కు సహాయక గ్రాంట్ ఇవ్వము అనే మాట చెప్పడం చాలా దురదృష్టకరము. ప్రైవేట్ స్కూల్స్‌కు అడగడం లేదు. సంపూర్ణ అక్షరాస్యత అని మనం మాట్లాడుకుంటున్నాము. అది రీచ్ కావాలంటే అన్ని స్కూల్స్‌కు సహాయక గ్రాంటు మంజూరు చేయాలి. 7 వేల అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నామని , 4 వేల స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నామని నిన్నటి రోజున ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తూ చెప్పారు. మరి కేవలం ఈ విధంగా చేస్తూ పోతే ఎవరిని మోసం చేయడానికి? అలా గాకుండా నిన్న వారు ప్రకటించిన వాటితో బాటు అన్ని స్కూల్స్‌కు సహాయక గ్రాంటు మంజూరు చేస్తారా? సరే వారు సహాయక గ్రాంటు మంజూరు చేస్తారో, లేదో తెలియదు కానీ ఇంతవరకు అప్‌గ్రేడ్ చేసిన హైస్కూల్స్‌లో పర్మనెంట్ టీచర్స్ కానీ, పార్ట్‌టైమ్ టీచర్స్ కానీ, కాంట్రాక్ట్ టీచర్స్ కానీ ఎవ్వరైనాసరే పూర్తి సిబ్బందిని ఇస్తారా? హైస్కూల్స్ అనే కాదు, మండలాల్లో వున్న అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో టీచర్ పోస్టులను ఇవ్వాలి. Let there not be inconsistencies. ఎందుకంటే మొన్ననే ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు.ఇన్న చెప్పడానికి, ఈ రోజు చెప్పడానికి తేడా వద్దు. కమిట్ అయ్యారు. దానిలో ఏదో ఒక రూపేణా పర్మనెంట్ టీచర్స్‌ను కానీ, లేకపోతే కాంట్రాక్ట్ టీచర్స్‌ను కానీ, లేకపోతే విద్యావాలంటీర్స్‌ను కానీ ఇస్తామన్నారు. ఆ మాటకు కట్టుబడి వుంటారా, లేదా? ప్రతి టీచర్ పోస్టును ఫిలప్ చేస్తున్నారా లేదా?

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, గడచిన 5 సంవత్సరాలుగా తెలుగుదేశ ప్రభుత్వం ప్రాథమిక విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని వారు అంగీకరిస్తున్నారు. దాదాపుగా ఈ 4 సంవత్సరాలలో 2000 సంవత్సరం కూడా కలుపుకుని డి.ఎస్.సి.లో 1 లక్షా, 5 వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం జరిగింది. అదే విధంగా 2005 సంవత్సరం నాటికి సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలని, ప్రాథమిక విద్యను అందరికి అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచనతోటి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న విషయాన్ని మొన్న మూడు రోజుల క్రితమే గౌరవ ముఖ్యమంత్రిగారు సభ దృష్టికి తీసుకువచ్చారు. 1985వ సంవత్సరము కంటే ముందు అప్‌గ్రేడ్ చేసిన హైస్కూల్స్ కు సహాయక గ్రాంటు అడ్మిట్ అయింది. 1985వ సంవత్సరం తరువాత ప్రారంభించబడి అప్‌గ్రేడ్ చేయబడ్డ హైస్కూల్స్‌కు సహాయక గ్రాంటు అడ్మిట్ చేయలేదు. మధ్యలో 5 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. 5 సంవత్సరాలు తెలుగుదేశ ప్రభుత్వం వచ్చింది. దీని ఇంపార్టెన్స్‌ను గుర్తించిన ఈ ప్రభుత్వం అప్‌గ్రేడ్ హైస్కూల్స్‌కు సహాయక గ్రాంటు అడ్మిట్ చేయాలనే ఆలోచన చేసి ప్రకటించిన విషయాన్ని సభ దృష్టికి తెస్తూన్నాను. ప్రకటించిన విషయానికి కట్టుబడి వుంటామని కూడా తెలియజేసుకుంటున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా 1648 అప్‌గ్రేడ్ హైస్కూల్స్ వున్నాయి. వాటికి దశల వారీగా సహాయక గ్రాంటు అడ్మిట్ చేయడం జరుగుతుంది. సబ్జక్ట్ టీచర్స్ లేకపోవడం వలన అప్‌గ్రేడ్ హైస్కూల్స్‌లో సరైన ఫలితాలు రావడం లేదని సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఎస్.ఎస్.సి. ఫలితాలను విశ్లేషించిన తరువాత చాలా జిల్లాలలో అప్‌గ్రేడ్ చేసిన హైస్కూల్స్‌లో సబ్జక్ట్ టీచర్స్ లేనందువలన సరైన ఫలితాలు సాధించలేకపోయాము, విద్యా ప్రమాణాలు పెంచడానికి, మంచి ఫలితాలను సాధించడానికి ఈ స్కూల్స్ అన్నిటికి సహాయక గ్రాంటు మంజూరు చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలియజేసుకుంటున్నాను.

**ఉ.9.10**

గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న హైస్కూల్స్‌కు కూడ అప్‌గ్రేడేషన్ వర్తింపచేస్తారా అని అడిగారు. ఇప్పుడు ఉన్న వాటికి వర్తింపచేయడం జరగదు. అదే విధంగా నరసింహయ్యగారు మాట్లాడుతూ, పేమెంట్స్‌కు సంబంధించి చెప్పారు, ట్రెజరీ ద్వారా పే చేయాలని చెప్పారు, దాని గురించి ఆల్‌రెడీ జిఓ ఇష్యూ చేయడం జరిగింది. అదే విధంగా డిస్ట్రిక్ట్ వైజ్ పర్టిక్యులర్స్ అడిగారు. తమరు అనుమతి ఇస్తే, ఆ వివరాలన్నీ చెపుతాను. లేకపోతే సభ్యులకు అందచేయడం జరుగుతుంది.

మేడమ్ స్పీకర్: సభ్యులకు పంపించండి. Question No.179 is postponed at the request of the Member.

## రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్‌లోగల ఎస్. జి. ఎం . ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో యూనిట్లు వృధాగా ఉండుట

ప్రశ్న నంబరు : 5 ( 1102)

˘ సర్వశ్రీ పల్లె రఘునాథరెడ్డి, రమేష్ రాథోడ్, ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, జి.బుచ్చయ్యచౌదరి, శ్రీమతి పి.వరలక్ష్మి, శ్రీ గద్దె బాబూరావు, శ్రీ సి.ముత్యంరెడ్డి: గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) ఆటోమొబైల్ ఇంజనీరింగు విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైయినింగు ఇవ్వడం కోసం రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ సమీపంలోని అబ్దుల్లాపూర్‌మైట్‌లో గల ఎస్.జి.ఎం ప్రభుత్వ పాలిటెక్నిక్ వినియోగానికి కొనుగోలు చేసిన బస్సు, సర్వీసింగ్ యూనిట్ గత రెండు సంవత్సరాల నుండి నిరుపయోగంగా పడి ఉన్న మాట నిజమేనా?

(బి) అయితే, వాటిని కొనుగోలు చేసిన ప్రయోజనం కోసం వాటిని వినియో గించకపోవడానికి గల కారణాలు ఏమిటి?

(సి) లక్షలాది రూపాయల ప్రభుత్వ నిధులను ఖర్చు చేసిన తరువాత కూడ వాటిని ఉపయోగించకుండా పడవేసి ఉంచడానికి బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం చర్య తీసుకొంటుందా?

**సాంకేతిక విద్యాశాఖమంత్రి (శ్రీ ఎ .రాజేంద్రప్రసాద్):**

(ఎ)(బి) ప్రపంచ బ్యాంకు నిధులతో 31-12-1998, 19-4-1999 తేదీలలో వరుసగా సర్వీసింగ్ యూనిటు సెకండ్‌హ్యాండ్ బస్సును ఎపిఎస్‌ఆర్‌టిసి నుండి కొనుగోలు చేయడం జరిగింది . బస్సు, సర్వీసుంగ్ యూనిటును ప్రదర్శన నిమిత్తం వినియోగించడం జరుగుచున్నది. ఆ సర్వీసింగు యూనిటును, సివిల్ పనుల కోసం రూ.40.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించే ఒక వర్కుషాప్ అవసరం . ప్రపంచ బ్యాంకు నిధుల నుండి ఇందు నిమిత్తం అదనపు మొత్తాన్ని పొందలేకపోయినందున రెగ్యులర్ బడ్జెట్ క్రింద, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఒక తాత్కాలిక షెడ్డును నిర్మించేందుకు చర్య తీసుకోవడం జరుగుచున్నది.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎస్.చంద్రమోహన్‌రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో గల గవర్నమెంట్ పాలిటెక్నిక్‌ల్లో ట్రయినింగ్‌కు అవసరమైన ఎక్విప్‌మెంట్‌గాని, అదే విధంగా వర్క్‌షాప్స్ గాని కొరతగా ఉన్న మాట వాస్తవమేనా? అదే విధంగా ఇన్‌స్ట్రక్టర్స్ పోస్టులు చాల ఖాళీగా ఉన్న మాట వాస్తవమేనా? అయినట్లయితే వీటిని ఎప్పటిలోగా సమకూరుస్తారు?

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, ఆటోమోబైల్ ఇంజనీరింగ్ చదవడానికి కావలసిన విద్యార్హతలు ఏమిటి? విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు సర్వీసింగ్ యూనిట్ కొనుగోలు చేసినట్లుగా చెప్పారు. దానిని ఏ పద్ధతిలో కొన్నారు? ఆక్షన్‌లో కొన్నారా, లేకపోతే ఆర్‌టిసి ద్వారా తీసుకొన్నారా? తరువాత విద్యార్థులకు శిక్ష ణ కొరకు ఆర్.టి.సి. బస్సు తీసుకొన్నామన్నారు. దానిని బుక్ వాల్యు క్రింద తీసుకొన్నారా, లేకపోతే, ఎవరైనా నిపుణులు రేటు కడితే తీసుకొన్నారా? సర్వీసింగ్ యూనిట్ కన్నా ముందే గ్యారేజ్ కట్టారా, లేక గ్యారేజ్ కట్టాక ఇప్పుడు సర్వీసింగ్ యూనిట్ కొరకు ప్రయత్నం చేస్తున్నారా? అయితే ఎప్పటిలోగా ఈ రెండూ పనిచేస్తాయి?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, అబ్దులాపూర్‌మెట్‌లోని ఈ పాలిటెక్నిక్ కాలేజ్ నా నియోజకవర్గంలోనే ఉంది . మేము మొదటి నుండి చెపుతూనే ఉన్నాం ప్రపంచ బ్యాంక్ నుండి తీసుకొనివచ్చే నిధుల ద్వారా రిటర్న్స్ రావడం లేదని . ప్రపంచ బ్యాంక్ నుండి ఇంకా నిధులు ఇవ్వలేదు కాబట్టి కొన్ని కోర్సులను స్టార్ట్ చేయలేదని రిప్లయ్‌లో చెప్పారు. ఈ పాలిటెక్నిక్‌లో స్టాఫ్ లేరు, లైబ్రరీ బుక్స్ లేవు. ఈ విషయాలపై స్టూడెంట్స్ స్ట్రైక్ చేసి, మెమోరాండం సమర్పించారు.ఆ మెమోరాండం మీ దృష్టికి వచ్చిందా? అదే విధంగా ఈ కాలేజీలో అమ్మాయిలకు టాయిలెట్స్ లేవు. ఈ విషయంలో ప్రభుత్వం ఖచ్చితమైనటువంటి చర్యలు తీసుకొంటుందా?

శ్రీ జి.బుచ్చయ్యచౌధరి: నేను స్పెసిఫిక్‌గా ఒకటే అడుగుతాను. ఇంజనీరింగ్ విద్యార్థులు గాని, పాలిటెక్నిక్ విద్యార్థులు గాని వారికి ప్రాక్టికల్ నాలెడ్జ్ లేకపోతే వారికి భవిష్యత్ ఉండదు. అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఉన్న పాలిటెక్నిక్ కాలేజ్ విద్యార్థుల కోసమని మీరు ఒక బస్సు కొన్నామన్నారు. బయట చాల బస్సులు తిరుగుతాయి.బస్సును అనవసరంగా కొన్నారు. వరల్డ్ బ్యాంక్ స్కీమ్ క్రింద కొన్నామన్నారు. అయితే ఆ బస్సుకు కావలసిన షెడ్‌ను గాని, బిల్డింగ్‌ను ఏర్పాటు చేయలేదు. విద్యార్థులకు ఉపయోగపడని విధంగా అది నిరుపయోగంగా ఉంది. ఇదే సందర్భంలో మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను, రాజమండ్రిలోని అంబేద్కర్ పాలిటెక్నిక్ కాలేజ్ ఉంది. అక్కడ సరైన సౌకర్యాలు లేక ఎక్విప్‌మెంట్ అంతా పాడైపోతున్నది . దయచేసి సమగ్రమైన ఒక నిర్ణయంతో పాలిటెక్నిక్ కాలేజీల్లోని లేబరేటరీస్‌ను గాని, ఎక్విప్‌మెంట్‌ను గాని సంరక్షించేందుకు సరైన చర్యలు తీసుకొంటారా?

శ్రీ ఎ .రాజేంద్రప్రసాద్; అధ్యక్షా, చంద్రమోహన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఇన్‌స్ట్రక్టర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అన్ని పాలిటెక్నిక్ కాలేజీల్లో ఎక్విప్‌మెంట్ ఉందా అని అడిగారు. ఇన్‌స్ట్రక్టర్స్ పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమే. అయితే ఈనాడు ప్రభుత్వం బ్యాన్ విధించినందువల్ల వీటిని ఫిల్ అప్ చేయడం లేదు. వీటిని భర్తీ చేయవలసిందిగా ప్రపోజల్ ప్రభుత్వం దగ్గరకు పంపించడం జరిగింది . ఇకపోతే , అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాలిటెక్నిక్ కాలేజీల్లో ఎక్విప్‌మెంట్ ఆల్‌మోస్ట్ ఉన్నాయి.అదే విధంగా బాబూరావుగారు మాట్లాడుతూ, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ చదవడానికి క్వాలిఫికేషన్ ఏమిటి అని అడిగారు. టెన్త్ క్లాస్ పాస్ అయ్యాక,పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ టెస్టు ఉంటుంది, దాని ద్వారా అడ్మిషన్స్ ఇవ్వడం జరుగుతుంది. సర్వీసు యూనిట్ కొనుగోలులో ఏ విధానం అవలంభించారు అని అడగడం జరిగింది. ఎపిఎస్ఆర్‌టిసి బస్సును 19-4-1999 న 2,61,914 రూ లు కు బుక్ వాల్యుకు సెకండ్‌హ్యాండ్ బస్సును కొనుగోలు చేయడం జరిగింది. అదే విధంగా సర్వీసు యూనిట్‌ను 31--12-1998న వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్ ద్వారా 2,20,375 రూ.లకు బిడ్డింగ్‌లో కొనడం జరిగింది. ఈ బిడ్డింగ్‌లో రెండు యూనిట్స్ పార్టిసిపేట్ చేశాయి. ఒకటి న్యూఢిల్లీకి చెందిన ఎన్.కె.ఎంటర్‌ప్రైజెస్ 3,32,400 రూ లు కోట్ చేయగా, హైదరాబాద్‌కు చెందిన అరవింద ఇంజనీరింగ్ కంపెనీ 2,65,375 రూ .లు కోట్ చేయడం జరిగింది .ఇందులో ఇన్‌స్టలేషన్ ఛార్జెస్ కూడ చేరి ఉంది. అయితే ఇప్పటి వరకు 2,30,375 రూ లు మాత్రమే చెల్లించడం జరిగింది, ఇంకా ఇన్‌స్టలేషన్ జరగలేదు . దాదాపు 67 వేల రూ.ల డిఫరెన్స్ అమౌంట్ పే చేయవలసి ఉంది . అదే విధంగా ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, కొంత మంది విద్యార్థులు ధర్నా చేశారు, సాంకేతిక స్టాఫ్ సరిగ్గా లేరని, లేబరేటరీ ఫెసిలిటీస్ లేవని, కొన్ని ఎమినిటీస్ లేవని చెప్పడం జరిగింది. 1998 సం .లో వరల్డ్ బ్యాంక్ ప్రాజెక్టు ద్వారా 2 కోట్ల 16 లక్షల రూ .ల వ్యయంతో సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ఇంకా కొన్ని ఎమినిటీస్ ప్రొవైడ్ చేయవలసిన మాట వాస్తవమే. గౌ.సభ్యులు చెప్పిన విషయాల్ని తప్పకుండా పరిగణనలోకి తీసుకొని, అతి త్వరలోనే పూర్తి చేస్తామని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

ప్రాక్టికల్ నాలెడ్జ్ లేకపోవడం వల్ల విద్యార్థులకు సరైన అవగాహన లేకపోతున్నది అని బుచ్చయ్యచౌధరీ గారు చెప్పారు. అందుకనే ఈనాడు మేము పెద్ద పెద్ద ఇండస్ట్రీస్‌తో టైఅప్ పెట్టుకొని, విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇప్పిస్తున్నాం .

**ఉ.9.20**

## బాల నేరస్థులకోసం నిజామాబాద్ వద్ద అబ్జర్వేషన్ హోమ్

ప్రశ్న నెం . 104 (794)

సర్వశ్రీ కె.లక్ష్మణ్ (ముషీరాబాద్), ఎం .ఎస్ .పార్థసారథి (కడియం), ఎన్.ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): గౌ.మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) 1998 సం .లో నిజామాబాద్ లో బాల నేరస్థుల కోసం అబ్జర్వేషన్ హోంను ప్రభుత్వం మంజూరు చేసిన విషయం నిజమేనా?
(బి) అయితే, దీనిని ఎప్పుడు ప్రారంభించారు? ఇది ఏ సంవత్సరంలో నుండి పని చేస్తున్నది?
(సి) సరియైన సదుపాయాలు లేకపోవడం వల్ల, అంతేకాకుండా అధికారుల బాధ్యతారాహిత్యం, అజాగ్రత్త వైఖరీ మూలంగా ఇటీవల సదరు హో ం నుండి కొందరు బాల నేరస్థులు పారిపోయిన విషయం కూడ నిజమేనా?
(డి) అయితే, అబ్జర్వేషను హోంకు సరియైన సదుపారాలు సమకూర్చడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎస్.సరస్వతి):**

(ఎ) అవునండీ. 31--3--1995 తేదీ గల మహిళాభ్యుదయం,శిశు సంక్షేమ (జెజె) శాఖ ఎం ఎస్.నంబరు 25 జి.ఓ.లో నిజామాబాద్‌లో బాలురకు అబ్జర్వేషన్ హోంను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
(బి) ఈ హోం 11--1--1996 తేదీన ప్రారంభమై, 3--2--2000 తేదీ నుండి పనిచేస్తు న్నది.
(సి)అవునండీ, సిబ్బంది బాధ్యతారాహిత్యం , అజాగ్రత్త వైఖరి మూలంగా కాకుండా తగిన సదుపాయాలు లేకపోవడం వల్ల ఈ హోం నుండి 9/10-3-2000వ తేదీ అర్థరాత్రి 10 మంది బాలురు తప్పించుకొనిపోయారు. ఆరుగురిని పోలీసులు తిరిగి హోంకు తరలించారు.
(డి)నివశించడానికి అనువైన అన్ని సదుపాయాలతో ఒక విశాలమైన భవనంలోకి హోంను మార్చాలని నిర్ణయించడమయింది.

డా. కె.లక్ష్మణ్: అధ్యక్షా, వాస్తవానికి ఈ ప్రశ్నకు హోంమినిస్టర్‌గారి దగ్గర నుండి సరైనటువంటి సమాధానం వస్తుందని ఆశించాను. అయితే ఈ ప్రశ్న వుమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ మినిస్టర్‌కు డైవర్ట్ చేశారు. అబ్జర్వేషన్ హోంలో వీధి పిల్లలను, పేదరికంలో మగ్గుతున్న పిల్లలను, అనాధులుగా ఉన్న పిల్లలను, తల్లిదండ్రుల ప్రేమపాత్రకు నోచుకోని పిల్లలను, చిన్నప్రాయంలోనే తెలిసీ తెలియకు నేరాలు చేస్తూ పోలీసులకు పట్టుబడ్డ పిల్లలను ఇందులో పెట్టి, వాళ్లను సంరక్షించేందుకు, వాళ్ల సంక్షేమం కోసం ఈ డిపార్టుమెంట్ పాటుపడవలసి ఉంది. 1996 లో నిజామాబాద్‌లో ఈ హోం ప్రారంభమైందని చెప్పారు. నాలుగు సంవత్సరాల తరువాత , అదీ కూడ 'ఈనాడు' దినపత్రికలో ఈ హోం లోని స్థితిగతుల గురించి వ్రాసిన తరువాత ఈ డిపార్టుమెంట్ దాని గురించి పట్టించుకున్నది. హైదరాబాద్ నుండి 16 మంది పిల్లల్ని తీసుకొనిపోయి, అక్కడి హోంలో చేర్పించడం జరిగింది .తీరా అక్కడ చేర్పించిన తరువాత అక్కడ ఏ మాత్రం కనీస సౌకర్యాలు లేవు. వాళ్లను ఎవరూ పట్టించుకొనే నాథుడు లేడు . ఈ హోం సూపరింటెడెంటు గా హైదరాబాద్ అతన్ని నియమించారు. అయితే ఆయన ఎప్పుడు హైదరాబాద్ నుండి నిజామాబాద్‌కు పోకపోవడం వల్ల ఈ హోం గురించి పట్టించుకోవడం లేదు. 1996లో ఈ హోం ప్రారంభమైనప్పుడు కొన్న బియ్యాన్నే అక్కడి పిల్లలకు వండి పెట్టడం వల్ల, అది రుచించక, ఆ పిల్లలంతా అక్కడి సిబ్బందితో తిరగబడి ప్రధాన ద్వారం గుండా పారిపోయారు. అయితే మంత్రిగారు మాత్రం అక్కడ వసతులు లేకపోవడం వల్లనే పిల్లలు పారిపోయారని చెప్పారు. అయితే వీటన్నింటికి కారణ ం అయిన ఈ హోం సూపరింటెండెంట్ మీద డిపార్టుమెంట్ తీసుకొన్న చర్యలేమిటో చెప్పాలి . పారిపోయిన 10 మంది పిల్లల్లో ఆరుగురుని తిరిగి పట్టుకొని హోంలోపెట్టామని చెప్పారు . మిగిలిన నల్గురు పిల్లల పరిస్థితి ఏమిటి? వారి ఆచూకీ ఏమైనా తెలుసుకొన్నారా? ఈరోజున ప్రజాధనాన్ని ఉపయోగించి, ఈ హోంను నడిపిస్తున్నారు. దానికిఅనుగుణంగా అందులో వీధి పిల్లల్ని సంరక్షిస్తున్నారా? ఈ హోం యొక్క కిటికీలు, డోర్స్ చాల అవసాన దశలో ఉండటం వల్ల కూడ పిల్లలు

పారిపోవడానికి అవకాశం ఏర్పడుతున్నది అనే దానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా?దీనికి మంత్రిగారితోపాటు, హోంమంత్రిగారు కూడ సమధానం చెపితే బాగుంటుంది.

శ్రీమతి ఎస్.సరస్వతి: అధ్యక్షా, ఆ రోజున డ్యూటీలో ఉన్న ఎ.కృష్ణ, వాసప్ప, గల్లయ్య అనే ముగ్గురిని 16--3--2000వ తేదీన సస్పెండ్ చేయడం జరిగింది . పిల్లలకు వండిపెట్టే రైస్ సరిగ్గా లేదని గౌ.సభ్యులు చెప్పారు. కాని మేము ఎప్పటికప్పుడు సివిల్ సప్లయస్ ద్వారా రైస్‌ను ప్రొక్యూర్ చేస్తున్నాం . అదే విధంగా పారిపోయిన 10 మందిలో ఆరుగురు దొరకగా, మిగిలిన నల్గురి గురించి అన్వేషణ చేస్తున్నాం . వాళ్లను పట్టుకోవడానికి ట్రై చేస్తున్నాం . నేరప్రవృత్తి కు అలవాటు పడిన ఈ పిల్లలు అర్ధరాత్రి తప్పించుకొనిపారిపోయారు. గ్రిల్స్ ఊడదీసి, వాటికి ఉండే స్క్రూలను ఊడదీసి వెళ్లిపోవడం జరిగింది . ఈ హోంకు ప్రత్యేకంగా ఫిజికల్ స్టాండర్స్ ఫాలో కావలసిన అవసరం ఉంది. అలాంటి వ్యక్తులు దొరకడం కష్టమవుతున్నది. అందువల్ల కమీషనర్ ఆఫ్ జువైనల్ నుండి 7 మంది సూపర్‌వైజర్స్‌ను తీసుకోవడం జరిగింది . అదే విధంగా ఇక్కడ నుండి సుకుమార్ అనే వ్యక్తిని అక్కడ సూపరింటెండెంట్‌గా అపాయింట్ చేయడం జరిగింది. అదే విధంగా నిజమాబాద్ జిల్లా కలెక్టరు కొంత మందిని ఇవ్వడం జరిగింది అటెండరు, కుక్ వంటి వాళ్లను అపాయింట్ చేయడం జరిగింది. అదే విధంగా ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టు సర్‌ప్లస్ పూల్ నుండి కొంత మంది స్టాఫ్ ను తీసుకోవడం జరిగింది . ఇప్పుడయితే అక్కడ ఎలాంటి ఇన్‌సఫిసియెంట్ స్టాఫ్ లేరు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: మేడమ్ స్పీకర్, అబ్జర్వేషన్ హోమ్, జువైనల్ హోం రెండూ ఒకటేనా? ఒకవేళ వేరయితే, అబ్జర్వేషన్ హోంలో పిల్లలకు అడ్మిషన్సు ఇవ్వడం కొరకు కావలసినటువంటి క్వాలిఫికేషన్స్ ఏమిటి? మా సైదాబాద్ లో జువైనల్ హోం ఉంది. అందులో ఉండే పిల్లలు బయటకు పోవడానికి అక్కడ ఉండే కానిస్టేబుల్స్ సహకరిస్తున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకొంటున్నది? అదే విధంగా ఈ అబ్జర్వేషన్ హోంలో హైదరాబాద్‌లో ఉండే స్ట్రీట్ చిల్డ్రన్‌కూడ పెట్టడానికి ఆలోచిస్తున్నారా?

శ్రీమతి ఎస్.సరస్వతి: మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు అడిగినట్లుగా, అబ్జర్వేషన్ హోం, జువైనల్ హోమ్స్ వేర్వేరుగా ఉన్నాయి. అబ్జర్వేషన్ హోమ్‌లో స్ట్రీట్ చిల్డ్రన్‌ను, నేరాలు చేస్తూ పోలీసులకు పట్టుబడ్డ పిల్లల్ని, తల్లిదండ్రులచేత నెగ్లెక్ట్ చేయబడిన పిల్లల్ని అబ్జర్వేషన్ హోమ్‌కు తరలించడం జరుగుతుంది. అక్కడ కొంత వరకు విచారణ చేసిన తరువాత వాళ్లను తిరిగి వాళ్ల వాళ్ల తల్లిదండ్రుల వద్దకు గాని, లేదా ఏలాంటి ఆధారం లేకపోతే, జువైనైల్ హోమ్స్‌కు తరలించడం జరుగుతుంది . రాష్ట్ర వ్యాప్తంగా బాయిస్‌కు 9 అబ్జర్వేషన్ హోమ్స్ ఉండగా, గర్ల్స్‌కు ఒకటి ఉంది . అదే విధంగా జువైనల్ హోమ్స్ గర్ల్స్‌కు ఒకటి ఉండగా, బాయిస్‌కు 4 ఉన్నాయి.

ఉ. 9.30

సమాచారం తెలుసుకున్నాక ఈ పిల్లలను వారి వారి తల్లిదండ్రుల వద్దకు పంపిస్తాము. కుదురు లేని వారికి జువైనెల్ హోమ్సులో వొకేషనల్ ట్రైనింగు, ఇతర ట్రైనింగు ఇవ్వడం జరుగుతుంది.

MADAM SPEAKER : Now, it is 9-30 AM. From now onwards only single supplementary is allowed.

## నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి కాలువను పటిష్టమొనర్చుట

ప్రశ్న నెం . 7 (14)

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి:. గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ. రూ.3,50,000 ల వ్యయంతో నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి కాలువను పటిష్టం చేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద పెండింగులో ఉందా?

బి. అయితే, పనిని ప్రారంభించడానికి ఎప్పుడు మంజూరు ఇస్తారు?

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు :

ఎ. రూ.3,50,000 ల వ్యయంతో నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి కాలువను పటిష్టం చేసే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద పెండింగులో లేదు.

అయితే,

(1) సర్వేపల్లి కాలువకు 0.603 కిమీ నుండి 22 కిమీ వరకు అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.74.736 లక్షల అంచనా వ్యయంతో 1998లో 20.6.1998 తేది. ఐ.అండ్ సిఎడి శాఖ ఎంఎస్ నెం .126 జీఓ ద్వారా ప్రభుత్వం పరిపాలక మంజూరు ఇచ్చింది. 1998-99 లో సర్వేపల్లి కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రెసిడెంటు ద్వారా పనిని చేపట్టడమయింది.

(2) దీనికి అదనంగా 1998-99లో ఎపిఇఆర్‌పి క్రింద సర్వేపల్లి కాలువకు, రూ.39 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది.

(3) అదే విధంగా సర్వేపల్లి రిజర్వాయరుకు కనీస పునరావాసం క్రింద 1999-2000 లో రూ.27.32 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది.

పైన పేర్కొన్న విధంగా మూడు విడతలుగా, ఇప్పటివరకూ రిజర్వాయరు మరియు కాలువకు రూ.141 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది.

బి. ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదీ పెండింగులో లేనందున అంచనాలను మంజూరు చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి :- అధ్యక్షా, ఈ సర్వేపల్లి కాలువ కింద 60 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇది చాలా ఇంపార్టెంటు కెనాల్. ఈ రిజర్వాయరు కింద అఫీషియల్‌గా 25 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. అనఫీషియల్‌గా 15తో కలిపి మొత్తం 40 వేల ఎకరాలుంది. ఈ రిజర్వాయరు 1984లో భారీ వర్షాల వల్ల గట్టు బ్రీచ్ అయింది. అర్థరాత్రి గ్రామస్థులంతా కలిసి ఇసుక మూటలు వేసి గట్టును కాపాడగలిగారు. అప్పటి నుంచి బండ్‌ను స్ట్రెంగ్దెన్ చేసే ప్రతిపాదన పెండింగులో ఉంది. నెల్లూరు నుంచి ఇరిగేషను సి.ఇ. ఆఫీసుకు పంపించారు. రిజర్వాయరు స్ట్రెంగ్దెన్ చేయడానికి శాంక్షను కాలేదు. 60 వేల ఎకరాల ఆయకట్టు కలిగిన ఈ కాలువకు లైనింగ్ చేయాల్సి ఉంది. ఇప్పటి వరకూ రూ.141 లక్షలు కేటాయించినందుకు గవర్నమెంటుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కాలువ లైనింగు ప్రపోజల్ ఏమైంది? పెండింగు ఉన్న రూ. 2 కోట్ల చిల్లర మొత్తంతో రిజర్వాయరు స్ట్రెంగ్దెన్‌ను మంజూరు చేస్తారా?

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, వారు సర్వేపల్లి కాలువ గురించి అడిగేరు. ఇప్పుడు రిజర్వాయరు గురించి అడుగుతున్నారు. రిజర్వాయరు స్ట్రెంగ్దెన్ చేయడానికి ఎస్.ఇ. ఆఫీసు నుంచి సుమారు రూ.3.5 కోట్ల అంచనాతో పంపించడం జరిగింది. దీనికి సంబంధించిన డిజైన్సు సిడిఓ వద్ద తయారీలో ఉన్నాయి. సిడబ్ల్యుసి స్టాండర్డ్సు కోసం తయారుచేయడం జరుగుతుంది. అవి వచ్చేక పరిశీలించి తదుపరి కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.

MADAM SPEAKER : Question No. 102 (607) is postponed at the request of the Member.
Question No. 158 ( 99) is postponed at the request of the Member.
Question No. 62 (466) is postponed at the request of the Member.

The postponed question No. 71 (359-Q) which is posted today is also postponed at the request of the Member.

The Short Notice Question which is posted today is also postponed at the request of the Member.

## ప్రకటన

Madam Speaker : I am to announce to the House that a working lunch has been arranged from 1-00 PM today, i.e., on 15-9-2000, in the lobby of the Assembly Buildings to the Members. The Press is also invited for the lunch.

Now, it is Zero Hour.

## జీరో అవర్

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, నేను అడిగేది ముఖ్యంగా యువకులకు సంబంధించి, యువకుల ఉపాధికి సంబంధించిన సిఎంఇవై గ్రూపులకు సంబంధించిన విషయం. ఒక్క నల్గొండ జిల్లాలో గత సంవత్సరం 873 గ్రూపులను సెలక్టు చేశారు. సెలక్టు చేసి, వారి ద్వారా కుటుంబ నియంత్రణ కోసం ఒక్కొక్క గ్రూపు 20 నుంచి 25 ఆపరేషన్సు చేయించాలని, అనేక రకాలుగా నచ్చజెప్పి ఆపరేషన్సు చేయించారు. ఎప్పుడు మంత్రి గారు, కలెక్టరు గారు వచ్చినా, అధికారులు వచ్చినా ఈ 'డ్వాక్రా' గ్రూపు మహిళలు ముందుండి పనిచేస్తున్నారు. వారికి సంబంధించి 173 గ్రూపులకు గ్రౌండింగు చేయడానికి కొంత డబ్బు ఇచ్చారు. మిగిలిన గ్రూపులకు 1999-2000 సంవత్సరానికి గాను డబ్బులు వచ్చాయి గాని గ్రౌండు చేయకుండా ప్రస్తుతం

ఆపిపెట్టమని ఆదేశాలిచ్చారు. డబ్బు ఉంది. కాని వాటిని రిటర్న్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిస్థితి. ప్రస్తుతం నిరుద్యోగులైన 2 వేల మంది నల్గొండలో ఈ 18 వతేదీన పెద్ద ఎత్తున ఆందోళన చేయబోతున్నారు. ప్రస్తుతం డబ్బు ఉంది కాని దానిని యుటిలైజు చేసుకోవడానికి మాత్రం అధికారులు ఏవో అభ్యంతరాలు పెడుతున్నారు. కాబట్టి అభ్యంతరాలు పెట్టకుండా చూడాలి. అన్ని కార్యక్రమాలకు సిఎంఇవై గ్రూపుల వారు ఉపయోగపడ్డారు. దాదాపు ప్రభుత్వ స్టాఫ్ పర్సన్సుగా పనిచేస్తున్నారు. అన్ని పనులూ వారి నుంచి తీసుకుని, '' అవసరం ఉంటే ఓడ మల్లయ్య అని, అవసరం తీరేక బోడి మల్లయ్య '' అన్నట్టు చేస్తున్నారు. యువకులు అక్కడ ఆందోళనగా ఉన్నారు. మంత్రి గారికి తెలుసును. వారి డబ్బు వారికి యుటిలైజు చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారామ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పుని సరిగా వెంటనే తగు చర్యలు తీసుకుని వారికి తెలియజేస్తాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) :- అధ్యక్షా, ఇది గిరిజన విద్యార్థులకు సంబంధించిన విషయం. అంజయ్య గారు ముఖ్యమంత్రి గా ఉన్నపుడు గిరిజన పిల్లల కోసం వివిధ జిల్లాలలో ఉన్న ఇంగ్లీషు మీడియం స్కూల్సులో అక్కడ ఉన్న మంచి స్కూల్సును ఎంచుకుని, వాటిలో అడ్మిషన్సు కోసం ' బెస్ట్ ఎవైలబుల్ స్కూల్ స్కీము ' ను ప్రారంభించడం జరిగింది. సంవత్సరానికి 500 మంది విద్యార్థులకు జిల్లాలో జనాభాను బట్టి కేటాయించేవారు. జిల్లాకలెక్టరు ఎస్‌టి పిల్లల కోసం, వాళ్ల చురుకుదనాన్ని బట్టి వివిధ బెస్టు స్కూల్సులో వారికి అడ్మిషన్సు ఇప్పించి, చదివించి, పోటీ పరీక్షలకు నిలబడే విధంగా చేసేవారు. గత సంవత్సరం డబ్బు లేదని అడ్మిషన్సు బందు చేశారు. ఈ సంవత్సరం జీరో బేస్డ్ బడ్జెటు కారణంతో ఈ స్కీమునే తీసివేయడం జరిగింది. ఇది గిరిజన పిల్లలకు అన్యాయం చేసినట్లే. గిరిజన పిల్లలకు చదువుకోడానికి ఇది మంచి అవకాశంగా ఉండేది. వివిధ జిల్లాలలో 500 మంది పిల్లలకు ఇంగ్లీషు మీడియంలో చదువుకుని, ఇతర విద్యార్థులతో పోటీ ప్రపంచంలో నిలబడే ఈ సదవకాశాన్ని ప్రభుత్వం జీరోబేస్డ్ బడ్జెటు పేరుతో తీసివేశారు. 20 ఏళ్లనుంచి ఉన్న ఈ స్కీమును తీసివేయడం అన్యాయం . ముఖ్యమంత్రి గారు ఒక పక్క 5 సంవత్సరాలలో 90 శాతం విద్యను కల్పిస్తామని అంటున్నారు. మరి ఒకపక్క ఉన్న స్కీమ్సును తీసివేస్తున్నారు. నిజానికి వీటిని ఇంకా ఎక్కువచేసి, 1000 చేయాల్సిన పరిస్థితి ఉంది. 50 లక్షల గిరిజనులకు సంబంధించిన విషయం ఇది.

ఉ 9 . 40

అందుకోసం నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను . సంక్షేమ శాఖ మంత్రిగారు లేరు . ఆర్థిక మంత్రిగారు దీనిని తిరిగి బడ్జెటులో పునరుద్ధరించవలసిన అవసరం ఉంది . ఎస్‌సి పిల్లలకు ఇది కొనసాగుతోంది . గిరిజన పిల్లలకు జీరో బేస్డ్ బడ్జెట్ పేరుమీద తీసివేయడం జరిగింది . దీనివలన గిరిజన విద్యార్థులకు అన్యాయం జరుగుతోంది . అసలు ఇందులో ఇచ్చే డబ్బు కూడా తక్కువగా ఉంది .. దీనిని కూడా పెంచవలసి ఉంది . బెస్ట్ ఎవైలబిలిటీ స్కూల్స్ ఫర్ ట్రైబల్ చిల్డ్రన్ స్కీమును పునరుద్ధరించాలి . గత సంవత్సరం 500 మంది విద్యార్థులకు ఇవ్వలేదు . ఈ సంవత్సరం 500 కూడా కలిపి మొత్తం 1000 మందికి శాంక్షన్ చేసి వెంటనే ఎడ్మిషన్లు తీసుకోవలసిన అవసరం ఉంది . ముఖ్యమంత్రిగారు వున్నారు, దయచేసి వెంటనే తీసుకుంటామని చెప్పాలి . అధ్యక్షా, కొత్త స్కీము పెట్టకుండా ఉన్నది తీసివేయడం ఎంతవరకు సమంజసం ? ఇంతవరకు బడ్జెట్ అప్రూవ్ కాలేదు కనుక దీనిని అప్రూవ్ చేయాలని కోరుతున్నాను . దీనిపై ముఖ్యమంత్రిగారు ఖచ్చితమైన హామీ ఇవ్వాలి .

SRI Y. RAMAKRISHNUDU : Madam Speaker, since the concerned Minister is not available in the House, I had taken note of the points raised by the Hon'ble Member. మీరు చెప్పిన పాయింట్ నేను నోట్ చేసుకోవడం జరిగింది .

MADAM SPEAKER : The Legislative Affairs Minister will pass on that information to the concerned Minister. So, now you can resume your seat.

**శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ :** ఇది రాష్ట్రంలోని 50 లక్షల మంది గిరిజనులకు సంబంధించిన సమస్య . ఇది ఏ ఒక్కరి సమస్య కాదు . రెడ్యానాయక్ సమస్య అసలు కాదు . ఎస్సి పిల్లలకు ఉంది . గిరిజన పిల్లలకు ఉన్న దానిని ఎత్తివేశారు . జీరో డేస్డ్ బడ్జెట్ పైన ఎత్తివేశారు . దీనిని దయచేసి పునరుద్ధరించమనండి . ముఖ్యమంత్రిగారు స్పందించాల్సిన అవసరం . ఉందని మనవిచేస్తున్నాను . దయచేసి నోట్ చేసుకున్నామని చెప్పడం కాదు పునరుద్ధరించామని చెప్పాలి . కొత్తవి అడగడం లేదు . ఉన్నది తీసివేస్తున్నారు .

**శ్రీ వై . రామకృష్ణుడు :** అధ్యక్షా, ఇది జీరో అవర్ . నోట్ చేసుకున్నాము . సంబంధిత మంత్రిగారికి, డిపార్ట్‌మెంట్‌కు పాసాన్ చేస్తాము .

**శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ :** వెంటనే చెప్పాలి . ఇది 1000 మంది విద్యార్థుల విషయం .

**మేడమ్ స్పీకర్:** ప్రతిదానికి ఇలా అంటే ఎట్లా ?

**శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ :** ఉన్న స్కీము ఎత్తివేశారు . కొత్తది కావాలని అనడంలేదు . ఉన్నది తీసివేస్తే ఎట్లా ?

SRI Y. RAMAKRISHNUDU : Madam Speaker, this is Zero Hour. I had noted down the points raised by the Hon'ble Member. I will definitely pass on the information to the concerned Minister for necessary action.

**మేడమ్ స్పీకర్:** చెప్పారు కదండీ .

( శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీకి చెందిన గిరిజన శాసనసభ్యులు వెల్‌వద్దకు వచ్చారు )

మంత్రిగారు ఏమి చెప్పారో మీరు విన్నారా ?

**శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ :** వారు నోట్ చేసుకున్నామని అన్నారు .

**మేడమ్ స్పీకర్:** వారు చెప్పింది మీరు పూర్తిగా వినకుండా పోడియం వద్దకు వస్తే ఎట్లా ?

**శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ :** మీమీద మాకు గౌరవం ఉంది . ప్రభుత్వదృష్టికి రావాలని ...

**మేడమ్ స్పీకర్:** వారు చెప్పింది వినకుంటే ఎట్లా ? You have the patience to listen.

**శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ :** సమస్య తీవ్రతను మీరు అర్థం చేసుకోండి . మా స్వంతం కొరకు అడగడంలేదు .

**మేడమ్ స్పీకర్:** అడుగుతారు కానీ వినకపోతే ఎట్లా ?

**శ్రీ వై . రామకృష్ణుడు :** మీరు వెళ్లి కూర్చోండి .

(సభ్యులు తిరిగి తమస్థానాలకు వెళ్లారు)

**శ్రీ వై . రామకృష్ణుడు :** రెడ్యానాయక్‌గారు చెప్పిది నోట్ చేసుకోవడం జరిగింది చాలా సీరియస్ ఇష్యూ అని చెబుతున్నారు . రీ ఎగ్జామిన్ చేస్తాము . అయినా వినకుంటే what can we do ? We are helpless.

**శ్రీ జె . సి . దివాకర రెడ్డి** (తాడిపత్రి)**:** జీరో అవర్లో సమాధానం చెప్పడానికి ఉండదని మంత్రిగారు అంటున్నారు . కనీసం రేపయినా చెప్పించండి .

SRI Y. RAMAKRISHNUDU : Madam Speaker, it is not correct. The concerned Minister is not there. I will pass on the information to him. He will examine it. If it is necessary, we will re-introduce it again.

**శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ :** 50 లక్షల జనాభా వున్న గిరిజనులకు సంబంధించిన విషయం .

SRI Y. RAMAKRISHNUDU : Madam Speaker, this Government is also very much concerned about the welfare of the tribals and the educational system of tribals. We will definitely do justice to them.

**శ్రీ ఎస్ . రఘువీరా రెడ్డి :** ఉన్న స్కీమును ఎత్తివేశారు . దాని గురించి కనీసం స్టేట్‌మెంట్ ఇవ్వమనండి .

**శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ :** సీరియస్ అంటున్నారు కాబట్టి అంటే గవర్నమెంట్‌కు సీరియర్‌నెస్ లేదనే అర్థం కదా ?

**శ్రీ వై . రామకృష్ణుడు :** గౌరవసభ్యులు చాలా సీరియస్ ఇష్యూ గురించి జీరో అవర్లో రెయిజ్ చేశారు . సీరియస్ ఇష్యూను గవర్నమెంట్ సీరియర్‌గానే తీసుకుంటుంది . సీరియస్‌గా నోట్ చేసుకున్నాము .

**శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ :** రెండు రోజుల తరువాత మళ్లీ సమావేశం ఉండదు . ఇక వచ్చే సంవత్సరం రావాలి . ఉన్న స్కీమును ఎత్తివేసింది మీరు . క్రొత్తగా అడగడం లేదు . గత సంవత్సరం, ఈ సంవత్సరం ఎడ్మిషన్లు ఇవ్వలేదు .

**మేడమ్ స్పీకర్:** కూర్చోండి .

**శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్** ః గత రెండు సంవత్సరాల నుండి ఎడ్మిషన్లు ఇవ్వలేదు . గత 20 ఏండ్ల నుండి ఈ స్కీము ఉంది .

**శ్రీ వై . రామకృష్ణుడు** ః కావాలంటే రేపు అప్రాప్రియేషన్ బిల్లు వస్తుంది . వారిని మాట్లాడమనండి . ఏదయినా సమాచారం ఉంటే తెప్పించి ఇస్తాము .

**మేడమ్ స్పీకర్:** సమాచారం తెప్పించి ఇస్తామని మంత్రిగారు చెబుతున్నారు కదా ?

**శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్** ః మేడం ఇది చాలా ముఖ్యమైనది . ఎస్‌టి పిల్లలు మా ఇంటికి వచ్చి అడుగుతున్నారు . ఈ విషయమై మిగతా ఎస్‌టి ఎంఎల్‌ఏలు కూడా కలిసి రావలసి ఉంది .

**మేడమ్ స్పీకర్:** దయచేసి కూర్చోండి .

**శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్** ః అధికారపక్షం ఎస్‌టి సభ్యులు కూడా మా రెస్క్యూకు రావాలని కోరుతున్నాను .

**శ్రీ వై . రామకృష్ణుడు ః** జీరో అవర్లో సభ్యులు రెయిజ్ చేయడానికి హక్కు ఉంది . దీనికి కొంత ముందుకు వచ్చి సమాధానం చెప్పాము . కావాలంటే రీ ఎగ్జామిన్ చేస్తాము న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము జీరో అవర్లో ఆన్సర్ అంటే ... it is not possible.

**మేడమ్ స్పీకర్**: న్యాయం చేస్తామని అంటున్నారు కదా .

**శ్రీ డి . ఎస్ . రెడ్యానాయక్** ః గతంలో ఉన్నదానిని ఎత్తివేశారు .

**శ్రీ వై . రామకృష్ణుడు** ః అప్రాప్రియేషన్ బిల్లు ఉంటుంది . అందులో వాళ్ల లీడర్‌గారు గానీ, లేక వాళ్లెవరయినా మాట్లాడుతారు . అప్పుడు సమాధానం చెబుతారు .

ఉ.9.50

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

Madam, I appeal to the Leader of the Opposition to request his party members to resume their seats. It is not correct. This is Zero Hour. We should follow the procedure. I told very categorically that we will get it examined and we will come back day-after-tomorrow.....

(తిరిగి అంతరాయం)

మేడమ్ స్పీకర్ (కాంగ్రెస్ పార్టీ సభ్యులను ఉద్దేశించి): మంత్రిగారు చెప్పేది వినండి. ఆయన చెప్పేది మీరు వినకుండా మాట్లాడితే ఎట్లా?

Dr.Y.S.RAJASEKHARA REDDY: Madam Speaker, I also appeal to the Hon'ble Minister to make the concerned Minister convene a meeting of S.T. M.L.As. , talk to them and sort out the problem.

SRI Y.RAMAKRISHNUDU: Madam, I told them. They also know it. The Minister concerned is not in the House. I will inform her to convene a meeting of the concerned M.L.As. There is no problem at all.

డా. కె.లక్ష్మణ్ : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు స్వయంగా ఈ విషయంలో జోక్యం చేసుకుంటే వారికి న్యాయం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు ఈ విషయంపై స్పందించాలని తమద్వారా నేను కోరుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా గత అనేక సంవత్సరాల నుంచి విద్యా వ్యాప్తి కోసం స్పెషల్ టీచర్లు 1996 వ సంవత్సరంలో నెలకు కేవలం రు.398/- వేతనంపై నియమించబడి, గత 4 సంవత్సరాలుగా వారు మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక విద్యా వ్యాప్తి కోసం, అక్షరాస్యతను పెంపొందించడానికి అనేక విధాలుగా సేవలను అందించడం జరుగుతోంది. అయితే ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం వారితో చర్చించిన పిదప వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ కూడా ఇవ్వడం జరిగింది.

14-9-1999 న జాయింట్ యాక్షన్ కమిటీ సమక్షంలో ఆనాడు ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. అయితే ఇటీవల కోర్టు తీర్పు స్పష్టంగా, వారికి అనుకూలంగా ఇవ్వడంతో, న్యాయపరంగా వున్న అడ్డంకులు తొలగిపోయాయి కాబట్టి ప్రభుత్వం వెంటనే దీనిపైన చర్య తీసుకుని, అనేక సంవత్సరాల నుంచి ఆందోళనలు, ఉద్యమాలు చేస్తున్న 912 మంది స్పెషల్ టీచర్ల సర్వీసులను, ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చిన మేరకు రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.

గత 4 సంవత్సరాల నుంచి రు.398/- నెలసరి వేతనంపై సంపూర్ణ అక్షరాస్యతను సాధించే ప్రభుత్వ లక్ష్యానికి అంకితులై పనిచేస్తున్న ఈ స్పెషల్ టీచర్ల సర్వీసులను ప్రభుత్వం గుర్తించి వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాల్సిందిగా కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు వెంటనే ఈ విషయంపై స్పందించాలని కోరుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవ సభ్యులు రెయిజ్ చేసిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది, తప్పకుండా తదుపరి చర్యలను తీసుకుంటాము.

جناب ممتاز احمد خاں- محترمہ اسپیکر صاحبہ میرے اسمبلی حلقہ یاقوت پورہ میں ھمارے پارٹی کا ایک بہت ھی اچھا اور محنتی رکن تھا جو رین بازار کا رھنے والا تھا- رین بازار کا ایک غنڈہ جس کا نام محمد الطاف ہے اس نے اپنے ساتھیوں کے ساتھ اس غریب بیچارے کا بے دردی کے ساتھ قتل کردیا- یہ غنڈہ کئی مقدموں میں ملوث ہے بلاوجہ ھمارے پارٹی کے رکن کا قتل کردیا- رین بازار کے اندر جو بھی مسائل پیدا ھوتے تھے ھمارا کارکن ان مسائل کو حل کرتا تھا- یہ غنڈہ عناصر جو لینڈ گرابر ہیں وھاں پر غریب لوگوں پر ظلم کررہے تھے اس لئے ھماری پارٹی کے کارکن ان غنڈہ عناصر کے خلاف رکاوٹ بنے ھوئے تھے -یہ غنڈہ عناصر قتل کے کئی مقدموں میں ملوث ھیں- محمد الطاف اور اس کے ساتھیوں نے دشمنی رکھکر ھمارے پارٹی ورکر کو تلواروں کے ذریعہ جسم پر اور اس کے سر پر بھی کئی وار کئے جس کی وجہ سے بھیجا باہر نکل کر آگیا- اس غنڈہ کے ساتھ اور لوگ جن کے نام طاہر' جاوید' فردوس اور دوسرے شامل تھے- ان سب ملکر ھمارے کارکن کو بے دردی سے قتل کردئے- میں حکومت سے مطالبہ کرتا ھوں کہ میرے حلقہ میں ایک مافیا گیانگ بنی ھوئی ھے وہ غریب اور معصوم لوگوں پر مسلسل ظلم کررھے ھیں- یہ قتل پری پلان کیا گیا ہے- جس دن یہ قتل کیا گیا اسی دن الطاف کے خلاف non bailable warrant تھا- یہ قتل کرتے ھی سیدھا کورٹ میں رجوع ھوگیا میں حکومت سے مطالبہ کرتا ھوں کہ ایسے غیر سماجی عناصر جو غریب اور معصوم لوگوں پر ظلم کررھے ہیں ان کے خلاف سخت سے سخت کاروائی کی جائے- محمد الطاف سیدھا کورٹ سے رجوع اس لئے ھوا کہ وہ پولیس کی تفتیش سے بچنا چاھتا تھا- میں ھوم منسٹر صاحب سے درخواست کرتا ھوں کہ اس کو پولیس ریمانڈ میں لیا جائے اور اس کے ساتھ تھرڈ ڈگری استعمال کی جائے -یہ قاتل پولس سے بچ کر کورٹ سے رجوع ھوگیا ھے - کیونکہ اگر پولس اسے گرفتار کرتی تو ضرور اس کو تفتیش کرتی تھی- اس قاتل کو فوری پولیس کسٹڈی میں لیا جائے- میرے حلقہ میں لینڈ گرابر، منی لینڈر وغیرہ ملکر وھاں کے غریب اور معصوم لوگوں پر ظلم کررھے ھیں- یاقوت پورہ ایک پرانی بستی ھے یہ ایک سلم علاقہ ہے- یہاں کے لینڈ گرابر، منی لینڈر ایک گیانگ بنائے ھوئے ھیں یہ لوگ اپنے پاس ھتیار رکھنے کا لائسنس گورنمنٹ سے حاصل کرلئے ہیں- میں ھوم منسٹر صاحب سے درخواست کرتا ھوں کہ ایسے کئی گیانگ ھیں جن کے پاس دس دس ھتیار رکھنے کے لاسینس پولیس سے حاصل کرلئے ہیں- ان ھتیاروں سے غریب اور معصوم لوگوں کو ڈرا اور دھمکا رہے ہیں- فوری ان لوگوں کے لاسینس منسوخ کرنا چاھئے- میں چیف منسٹر صاحب سے مطالبہ کرتا ھوں کہ اس مرحوم کے افراد خاندان کو ایکس گریشیاء منظور کیا جائے-

جناب ٹی دیوندر گوڑ-ممتاز احمد صاحب نے جو کہا ہے میں اس کو نوٹ کر لیا ھوں-اس قتل کے تعلق سے میرے پاس تمام انفرامیشن ھیں-میں ان تفصیلات کو آپ کے پاس بھیج دونگا-اس قتل کے مقدمہ میں ضرور کاروائی کرونگا-

-

శ్రీ ఎన్. ప్రసన్న కుమార్ రెడ్డి (కొవ్వూర్) : అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం మేజర్ ఇరిగేషన్ మినిస్టర్ గారికి సంబంధించింది. ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే వున్నారు కాబట్టి వారు కూడా స్పందిస్తే బాగుంటుంది. నెల్లూరు జిల్లాలో సంగం ఆనకట్ట వద్ద బ్యారేజ్ నిర్మించవలసిన అవసరం వుంది. సంగం ఆనకట్టను నిర్మించి సుమారు 125 సంవత్సరాలైంది. ఆ ఆనకట్ట క్రింద దాదాపు 2.5 లక్షల ఎకరాలు సాగుబడి అవుతున్నాయి. ఈ బ్యారేజ్ నిర్మించినందువల్ల అదనంగా ఇంకొక లక్ష ఎకరాలకు నీరు అందించవచ్చు. అలాగే, కావలి, నెల్లూరు టౌన్‌లకు సంబంధించి కొంతవరకు మంచి నీటి సమస్య తీరుతుంది.

గోదావరి, కృష్ణ, కావేరి నదులపై బ్యారేజెస్ వున్నాయి కాని పెన్నా నదిపై బ్యారేజ్ లేదు. రు.75.00 కోట్లు ఖర్చవుతుందని ఇరిగేషన్ అధికారులు అంచనాలను వేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు నెల్లూరు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని, నెల్లూరు జిల్లా రైతాంగం మనసులలో రైతు బాంధవుడిగా ముఖ్యమంత్రిగారు నిలిచిపోవాలని కోరుకుంటున్నాను. ఇరిగేషన్ మినిస్టర్‌గారు సంగం ఆనకట్ట వద్దకు రావడం, పరిశీలించడం జరిగింది. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ సి.ఇ. గారు కూడా అక్కడకు వచ్చి, అక్కడ బ్యారేజ్ కట్టవలసిన అవసరం వుందని పత్రికలలో ప్రకటన ఇవ్వడం కూడా జరిగింది. ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి దీనికి సంబంధించి రు.75.00 కోట్లు రిలీజ్ చేసి బ్యారేజ్ శాంక్షన్ చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వర రావు : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది, దానిపై తగు చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

ఉ.10.00

శ్రీమతి సిహెచ్. జగదీశ్వరి (అల్లవరం) :- అధ్యక్షా, నాకు మొట్టమొదటిసారిగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు మరియు శ్రీ బాలయోగి గారి ఆశిస్సులతో, కోనసీమ ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతోంది. పవిత్ర గోదావరీనదీ జలాలు కోనసీమకు మళ్లించి, బీడు భూములను బంగారు భూములుగా, పంట పొలాలుగా, మార్చిన భగీరథుడు కాటన్ మహాశయునకు ధన్యవాదాలు తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. ప్రకృతి పగబట్టినట్టుగా ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపములోకోనసీమను అతలాకుతలం చేసిన సంఘటనలు ఉన్నాయి. 1996వ సంవత్సరం నవంబరు మాసంలో వచ్చిన భయంకర తుఫాను జ్ఞాపకాల నుంచి కోనసీమ ప్రజలు మరచిపోకముందే మొన్న వచ్చిన వరదల వల్ల ప్రజలను భయభ్రాంతులను చేయడమే కాకుండా, పంట పొలాలను నీటి మునిగిపోవడం వల్ల, అపారమైన ఆస్థి, ప్రాణ నష్టం సంభవించిందని తెలియజేస్తున్నాను. పంట పొలాలో వచ్చి చేరిన వరద నీరు కానీయండీ, భారీ వర్షాల వల, వచ్చిన నీరుని కానీయండి సకాలంలో తీయకపోవడం వల్ల రైతులకు అపార నష్టం సంభవించింది. దీనికి ముఖ్య కారణం స్ట్రయిట్ కట్స్ మూసుకుపోయి, స్లూయిస్ పాడైపోవడమేనని తెలియజేస్తున్నాను.

ప్రాజక్టు యొక్క స్లూయిస్ శిధిలాలై సరిగా పనిచేయక పోవడం వల్ల సమస్యలు వస్తున్నాయి. ఓల్డ్ ఐనాపురం స్లూయిస్ విషయానికి వస్తే, వరదలు వచ్చినప్పుడు ఆ స్లూయిస్ తలుపులు తెరుచుకోలేకపోవడం వల్ల పంటలు మునిగిపోవడం జరుగుతోంది. వరదలు వచ్చినప్పుడు పవర్ లిఫ్ట్ ద్వారా ఈ తలుపులు తెరుచుకొనే విధంగా చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. రెవిన్యూ డ్రెయిన్స్ మునిగిపోవడం జరిగింది. ఆక్రమణలకు గురి కావడం మరో కారణం. గౌరవ ముఖ్యమంత్రి గారు నీటి సంఘాలను ఏర్పాటు చేసి ఇరిగేషన్ శాఖని ప్రక్షాళన చేసి రైతుల మనస్సులో ఆరాధ్య దైవంగా నిలిచిపోవడం జరిగింది. ఈ నీటి సంఘాల వారు కాల్వలపై శ్రద్ధ చూపి, డ్రెయిన్స్‌ని పట్టించుకోవడం లేదు. ఇది చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. ఈ ఆక్రమణలను తొలగించి పనులు చేయాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలోని ఉప్పలగుప్పం మండలం, కిత్తంచెరువు, ఓల్డ్ సిమ్‌నాస్, మీజరు డ్రైయిన్‌పై ఉన్న సైఫాన్‌లు 1998లో కూలిపోవడం జరిగింది. రైతులకు ఇబ్బంది కలుగకుండా తాత్కాలికంగా పైపుల ద్వారా పంట పొలాలకు నీటిని అందించడం జరిగింది. దీనిని శాశ్వత ప్రాతిపదికపై నిర్మించాలన్న ఉద్దేశ్యముతో, ఇరిగేషన్ వారు అంచనాలు వేయడం జరిగింది. సి.ఎమ్.ఆర్.పి నుంచి నిధులు కేటాయించి సి.ఇ. గార్కి పంపించడం జరిగింది. ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ సైఫాన్ ముసుకుపోవడం వల్ల 10 వేల ఎకరాలు నీట మునిగిపోతున్నాయి. డ్రైనేజీ వారు కుడా పరిశీలించడం జరిగింది. అధ్యక్షా, నా నియోజకవర్గం లో నూటికి 70 మంది చిన్న, సన్నకారు రైతులు ఉన్నారు. వీరు పంటపొలాలపై ఆధారపడి ఉన్నారు. నీటి పారుదల కోసం స్లూయిస్‌లను మరమ్మత్తులు చేసి సైఫాన్ లను నిర్మించి, స్ట్రయిట్ కట్స్‌ని వెంటనే చేపట్టాలని ఇరిగేషన్ వారిని కోరుతున్నాను. నాకు అవకాశం ఇచ్చినందుకు మరో మారు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకొంటాము.

MADAM SPEAKER: Papers to be laid are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A copy in each of Audit Reports for the years 1994-95, 1995-96, 1996-97 and 1997-98 {along with reasons for delay} and Annual Reports for the years 1996-97 and 1997-98 of Hyderabad Urban Development Authority, as required under Section 25 of A.P.Urban Areas {Development} Act,1975 and also a copy of Annual Report and Accounts of A.P.State Minorities Finance Corporation Limited for the year 1996, in compliance with Section 619-A{3} of the Companies Act,1956 along with reasons for delay.

## ఆర్జీల సమర్పణ

SRI DHARMANA PRASADA RAO: Madam Speaker, I submit a pettion signed by the President, Neelakantheswara Labour Ssociety regarding the corrupt activities of Sri Satyanarayana, A.E.{Operations}.

(గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ వికలాంగుల ఎంప్లాయిమెంట్‌కి సంబంధించిన అంశం ఇది. ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ వికలాంగుల శాఖ వారు ఇంతకు ముందు ఎన్నో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. వాటికి సంబంధించిన పిటీషన్‌ని మీకు పంపిస్తున్నాను.

ఈ పిటి షన్ దేవాదాయ శాఖ మంత్రి గారికి సంబంధించింది. మహాలక్ష్మీ టెంపుల్, ప్రేమ్‌నగర్ లో భూ కబ్జాదారుడు దేవాలయ భూమిని ఆక్రమించుకొన్నాడు. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

(గౌరవ స్పీకర్‌కు పిటీషన్లను సమర్పించారు)

SRI ASADUDDIN OWAISI: Madam, I am presenting a petition regarding the problems faced by the residents of Fathimanagar and Farooknagar in my Charminar Constituency which fall under Sy.Nos.256 and 257. Since 1995-96 more than 1400 pattas were issued by the Chief Minister of Andhra Padesh. Now the Police officials come and say that the land belongs to them. They are not allowing the people to construct houses. Even during the recent rains many houses were damaged. There is lot of harassment by the Police Department.

I request that the petition may be sent to the Petitions Committee.

(గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీమతి వి.సునితా లక్ష్మారెడ్డి (నర్సాపురం) :- అధ్యక్షా ఈ పిటీషన్ వృత్తి విద్యా బోధకులకు సంబంధించింది. రాష్ట్రములో వృత్తి విద్యా బోధకులు 1200మంది పనిచేస్తున్నారు. వీరికి కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే జీతం ఇస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయలేదు. వీరిని రెగ్యులరైజ్ చేయాలనీ, జీతాలు పెంచాలని కోరుతూ ఈ పిటిషన్‌ని మీకు పంపించడం జరుగుతోంది.

( గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) :- రాష్ట్రములో ఉన్న ఐ.డి.పి.ఎల్. ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి.

(గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

డా.ఆర్.రవీంద్రనాథరెడ్డి (ఆలంపూర్) :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు 2004 నాటికి 95% లిట్రసీని పెంచాలని అంటున్నారు. ఆ ఉద్దేశ్యముతో కొత్త కొత్త కార్యక్రమాలు తీసుకొంటున్నారు. కొన్ని గ్రామాలు వెనుకబడి ఉండడం వల్ల, ఆ లక్ష్యాన్ని సాధించలేము. ఏవైతే అన్ ఎయిడెడ్ స్కూల్స్ ఉన్నాయో వాటికి గ్రాంట్లు మంజూరు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. సంబంధిత పిటీషన్‌ని పంపిస్తున్నాను.

(గౌరవ స్పీకర్‌కు పిటీషన్‌ను సమర్పించారు)

**ఉ.10.10**

శ్రీమతి కె. సురేఖ (శాయంపేట):- మేడమ్ స్పీకర్, ఆప్కో బోర్డు చేసిన తప్పిదాల మూలంగా అది నష్టాలలో నడుస్తున్నది. అందువల్ల నాల్గవ తరగతి ఉద్యోగులు నష్ట పోతున్నారు. వారి అభ్యర్థన మేరకు వారికి జరిగిన నష్టాలను గూర్చి పూర్తి విచారణ జరిపించి న్యాయం చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ పిటిషను పంపుతున్నాను.

(గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ పి. లక్ష్మయ్య (జనగామ) :- రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల నుంచి , ఆంధ్ర రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ వాళ్ల నుంచి ఈ పిటిషను యివ్వబడింది. మూడు నెలలలో రూ. 36 కోట్లు బకాయిలు పడ్డారని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. పిటిషనును పంపిస్తున్నాను.

(గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ జి.ఎస్.రావు (కొవ్వూరు) :- అధ్యక్షా, ఇక్కడ శాసన సభ సమావేశాలు జరుగుతున్నప్పుడు శాసన సభ్యులకు తెలియకుండా, ప్రొటోకాల్‌ను విస్మరించి అధికారులే ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. దానికి సంబంధించిన పిటిషను ఇది. దీనిని తమ ద్వారా పిటిషన్ కమిటీకి పంపుతున్నాను.

(గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ ఆర్. శ్రీనివాసు (మిర్యాలగూడ) :- అధ్యక్షా, ఈ సమస్య నా నియోజక వర్గం నల్గొండ జిల్లా మిర్యాలగూడాలో ఎన్.ఎస్.పి. క్వార్టర్స్ అన్యాక్రాంతం అవుతున్న ఇష్యూ గురించి పిటిషన్‌ను పంపుతున్నాను.

(గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

డా . జి .చిన్నా రెడ్డి :- అధ్యక్షా, 12 వ విడత జన్మ భూమి సందర్భంగా వనపర్తి నియోజక వర్గంలోని ఒక వెటర్నరీ కాంపౌండర్, మే నెలలో జరిగిన జన్మభూమిలో పాల్గొంటూ వడదెబ్బ తగిలి చనిపోవడం జరిగింది. ఆతని కుటుంబ సభ్యులకు నష్టపరిహారాన్ని చెల్లించడానికి సంబంధించిన సమస్య ఇది. దీనిని మీకు పంపిస్తున్నాను. తగు చర్యలు వెంటనే తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ జె. బాబాజీ రావుః- అధ్యక్షా, మన ప్రభుత్వాలు అన్ని వర్గాలకు చెందిన వారిని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఉన్నాము.ఈ పరిస్థితులలో లిడ్ క్యాప్ ద్వారా వీకర్ సెక్షన్స్ వారు ' చెప్పులు,షూ'లు తయారు చేసుకుంటున్నారు. వారికి కూడా తగు సదుపాయాలను కల్పించవలసిందిగాను , వారి యిబ్బందులను తొలగించవలసిందిగాను పిటిషను పెట్టుకున్నారు. దయచేసి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ నోముల నరసింహయ్య ః- అధ్యక్షా, ఎ.పి షెడ్యూల్డ్ కులాల ఫెడరేషనుకు సంబంధించిన విషయం . అక్కడి ఎమ్.డి. తన స్వంత అవసరాలకు ప్రభుత్వ సొమ్మును ప్రభుత్వ చెక్ ద్వారా డ్రా చేశారు.

(గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి ః- అధ్యక్షా, ఇది ప్రభుత్వ, శిఖం భూమికి సంబంధించింది. సరూర్‌నగర్‌లోని సర్వే నెంబర్స్ 91, 92, 93 భూములను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నారు. దయచేసి తగు చర్య తీసుకోవలసిందిగా ఆ ప్రాంతాల వారు పిటిషన్‌ను పంపుతున్నారు.

(గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ జి. వెంకటేశ్వర రావు ః- అధ్యక్షా, మా కరీంనగర్ జిల్లాలో నా నియోజక వర్గం బూర్గంపాడు పత్యేకంగా ఏజన్సీ ప్రాంతం . ఇది హెడ్ క్వార్టర్ అయినా ఇక్కడ హాస్పటల్‌లో సర్జన్ లేరు. కనీసం ఇద్దరు డాక్టర్స్ అయినా వుండాలి. కనుక డాక్టర్స్‌ను నియమించాలని కోరుతూ పిటిషనును పెట్టడం జరిగింది.

(గౌరవ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు)

## **2000-2001 సంవత్సరపు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)**
## **గ్రాంట్లకొరకు అభ్యర్థన**

SRI B.V.MOHAN REDDY: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.30,99,45,000/- under Demand No.IX - Transport Administration."

SRI K. VIJAYARMA RAO: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.148,26,79,000 under Demand No.XV - Public works."

"That the Government be granted a sum not exceeding Rs.8,67,68,000/- under Demand No.XLIII - Minor Port Development."

"That the Government be granted a sum not exceeding Rs.1211,18,08,000/- under Demand No.XLIV - Roads and Bridges."

MADAM SPEAKER: Demnds moved. Cut motions are deemed to have been moved.

## 304 నియమము క్రింద ప్రస్థావించబడిన అంశము

MADAM SPEKER: Now let us go to 304.

The first 304 to raise the matter regrding "DWACRA Group System in the State" is postponed.

### విజయనగరం జిల్లాలోని నెల్లిమెర్ల జూట్‌మిల్స్ లాకౌట్‌గురించి

శ్రీ పి. సాంబశివ రాజు (సత్తెవాడ) ః- అధ్యక్షా, నెల్లిమర్ల జూట్ ఫ్యాక్టరీ విషయంలో 27.12.1999లో లాకౌట్ చేయడం జరిగింది. ఆ నెల వారికి యివ్వవలసిన జీతాలు గానీ ఆ సంవత్సరం యివ్వ వలసిన బోనసు గానీ యివ్వలేదు. లా కౌట్ చేశారు. తదుపరి అనేక సమావేశాలు జరిగాయి. ఆర్.ఏ.సి వద్ద, జిల్లా కలెక్టర్ల దగ్గర , కమీషనరు గారి దగ్గర , కార్మికి మంత్రి గారి వద్ద , రెవిన్యూ మంత్రిగారి వద్ద అనేక సమావేశాలు జరిగాయి. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. సుమారు 6 వేల మంది కార్మికులు ఈ మిల్లు మూతపడటంతో , జీవనోపాధిని కోల్పోయి చాలా బాధలు పడుతున్నారు. మేనేజ్‌మెంట్ వారు ఉత్పత్తితో ముడి పెట్టి వేజెస్ యిస్తామని అన్నారు. ఇలాంటివ వెస్ట్ బెంగాల్‌లో గానీ, బీహార్‌లోగానీ ఈ విధంగా ఉత్పత్తితో ముడి పెట్టి జీతాలను యివ్వడంలేదు. కార్మికులను నష్ట పెట్టడం కోసం ఆ మేనేజ్‌మెంట్ అలాంటి చర్యలను చేపట్టింది. కార్మిక మంత్రిగారు, కార్మికులతోను, ఈ మేనేజ్‌మెంట్‌తోనూ కలసి, ఉభయుల వాదనలను విని ఒక నిర్ణయానికి వచ్చి, ఆ నిర్ణయాన్ని అమలు పరచవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ విషయపై ఒక కార్మికుడు నిరాహార దీక్షకు పూనుకున్నాడు. ప్రభుత్వం ,

అన్నిపార్టీల వారు  అతనితో సంప్రదించి అతనిని నిరాహారదీక్ష నుండి విరమింపజేయడం జరిగింది. అందుచేత కార్మిక మంత్రిగారు మేనేజ్‌మెంటుకు, కార్మికులకూ సమన్వయం చేసి సమస్య పరిష్కారానికి చర్య తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబూ రావు  (చీపురుపల్లి) ః- అధ్యక్షా, నెల్లిమర జూట్ మిల్ లాకౌట్ చేయబడింది .  అయితే అందుమూలంగా 6 వేల మంది కార్మికులు  ఉపాధి కోల్పోయారు.  జూట్ మిల్ మేనేజ్‌మెట్‌కూ, యూనియన్‌కూ ఒక అగ్రిమెంట్ జరిగింది. 3.1.1998 న యాక్ట్ 33 క్రింద యూనియన్‌కూ, మేనేజ్‌మెంట్‌కి మధ్య అగ్రిమెంట్ జరిగింది.  అందులో కార్మికులు ప్రొడక్షను పెంచాలనీ, మేనేజ్‌మెంట్  జీతం పెంచాలనీ అగ్రిమెంటు చేయబడింది.  తరువాత జూలై లో  నోటీసు బోర్డులో మేనేజ్‌మెంట్ ఒక నోటీసు పెట్టడం జరిగింది .   అందులో " మీరు జరిపిన 33 అగ్రిమెంట్ ప్రకారం ప్రొటక్షన్ ఇవ్వలేదు. కనుక మేము నష్టాలలో పడ్డాము , కాబట్టి జీతాలను ఇవ్వలేము, మిల్లును నడపలేము  " అని వుంది.

ఉ.10.20

ఈ జూట్ మిల్లు యాజమాన్యానికి  దఫదఫాలుగా  లాకౌట్ అనేది  ఆనవాయితిగా వస్తోంది.  సాంబశిరాజుగారు చెప్పినట్టు కార్మికులు  ఇబ్బంది పడుతున్న మాట కూడ వాస్తవం . యూనియన్ వాళ్లు  ఎప్పుడైతే అంగీకరించలేదో 1999 జులైలో యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. 3-1-2000, 6-1-2000  ఆర్.జె.సి.ఎల్ . దగ్గర సమావేశం జరిగింది. 14-4-200 అన్నీ పార్టీల వారి సమక్షంలో  ఒక అంగీకారానికి రావడానికి లేబర్ మంత్రిగారి దగ్గర  ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో యాజమాన్యం  మాకు కొద్దిగా టైము ఇవ్వమని చెప్పి టైము తీసుకొని  వెళ్లిపోయి మళ్లా రాకపోయేసరికి 13-7-2000  రెవెన్యూమంత్రి అశోకగజపతిరాజుగారి ఆధ్వర్యంలో  లేబర్ మంత్రిగారు ,యాజమాన్యం , యూనియన్‌తో కలిపి ఒక సమావేశాన్ని ఏర్పాటుచేయడం జరిగింది.  ఈ సమావేశం తరువాత  కలెక్టరుగారు, లేబర్ కమీషనర్ , లేబర్ యూనియన్ నాయకులు కూర్చొని  చర్చలు జరపాలని  వెంటనే కమీషనర్‌గారిని విజయనగరం పంపించడం జరిగింది. మరుసటి రోజు 14-8-2000  ఆర్.జె.సి.ఎల్ లో యూనియన్ నాయకులు,యాజమాన్యం  కూర్చొని  చర్చలలో అంగీకారం కుదరలేదు. ఇందులో  కొంత యాజమాన్యం   మొండివైఖరీ ఉన్నదని  మేము కూడా అంగీకరిస్తున్నాము.  దీనిని మనం పరిష్కారం చేయాలంటే  ప్రభుత్వం ఐ.డి. యాక్టు ప్రకారం చర్యలు తీసుకోవచ్చు. దీని ప్రకారం చర్యలు తీసుకుంటే యాజమాన్యం కోర్టుకు వెళుతుంది 6 వేల మంది కార్మికులు ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. సాంబశివరాజుగారు,  అశోకగజపతిరాజుగారు, లేబర్ మంత్రిగారి దగ్గర  అందరిని కూర్చొపెట్టి సామరస్యంగా దీనిని పరిశీలించి  సమన్వయంతో  చేయాలనే ఉద్దేశ్యంతో  ఇప్పటివరకు కాడా ప్రయత్నాలు చేస్తున్నాము.  మంత్రిగారు చివరిసారిగా యాజమాన్యాన్ని, కార్మికులను  హైద్రాబాదు పిలిపించి 19-8-2000 నాటి సమావేశంలో జరిగిన చర్చలు  ఏమైనాయే  అని  ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి  లాకౌట్ ఎత్తి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని  మీద్వారా మనవిచేస్తున్నాను.  మొన్న నిరవధిక నిరాహార దీక్ష కూడా చేయడం జరిగింది.  దాంట్లో ఉన్న విషయం చెప్పిన తరువాత  వారు నిరాహార దీక్షను  ఉపసంహరించారు.    త్వరలోనే ఈ లాకౌట్‌ను ఎత్తివేస్తారని కార్మికులు చాలా ఆశతో ఉన్నారు.  వారం , పదిరోజుల్లో  యాజమాన్యాన్ని , కార్మికులను పిలిపించి  ఒక సమావేశాన్ని ఎర్పాటుచేయించి  లాకౌట్ ఎత్తివేసే దానికి ఆదేశాలు ఇవ్వాలని , అది జరుగుతుందనే ఆశాభావంతో మీ ద్వారా మంత్రిగారికి మనవిచేసుకుంటున్నాను.

శ్రీ ఎస్.రాజయ్య: అధ్యక్షా,  నెల్లిమర్ల జూట్‌మిల్లు  యజమానులు  కార్మికుల మీద దాడి  ముప్పేట జరుగుతున్నది.   పని భారాన్ని పెంచుతున్నారు.  కొత్త వేతన ఒప్పందాన్ని  అమలు చేయకపోగా జీతబత్యాలను కుదించివేస్తున్నారు. ఇది ఏమని అడిగితే లాకౌట్ విదిస్తున్నారు.  కార్మికులు లొంగకపోతే  దౌర్జన్యంగా  దీర్ఘకాలిక లాకౌట్ ప్రకటిస్తున్నారు. కార్మికులు వీధినపడకుండా ప్రభుత్వం జోక్యం చేసుకొని  ఈ మిల్లు యధావిధిగా  పనిచేయించడానికి పూనుకోవలసిన అవసరం ఉన్నదని తెలియచేస్తున్నాను. చిట్టివలస, ఏలూరు,  ఇతర ప్రాంతాలలో ఉన్నటువంటి  మిల్లులు అన్నీ కూడా ఈ కోవకు తెచ్చేదానికి  యాజమాన్యాలు ప్రయత్నం

చేస్తున్నాయి. వెంటనే ప్రభుత్వం లాకౌట్ ఎత్తివేసేదానికి చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం జరిపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గుమ్మడి నరసయ్య: అధ్యక్షా, విజయనగరం జూట్‌మిల్లుకు సంబంధించిన విషయం చాలా రోజుల నుంచి ఉన్నది. ఇప్పటివరకు రెండుసారు కార్మికులకు, యాజమాన్యానికి జరిగినటువంటి పోరాటంలో కాల్పులు జరిగి కార్మికులు చచ్చిపోవడం కూడా జరిగింది. లాకౌట్ ప్రకటించి కార్మికులను రోడ్ల మీదకు ఎక్కించడం జరుగుతోంది. కార్మిక సంఘం ఉత్పత్తులు తీయడానికి ఒప్పుకున్నా యాజమాన్యం సాకులు చూపిస్తూ వేతనాలు తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నాలలో భాగంగానే పరిష్కారం జరగడం లేదు. యాజమాన్యం మొండి పద్దతిలో ఉండడంవలన కార్మికులకు జరుగుతున్నటువంటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని లాకౌట్ ఎత్తి వేసి కార్మికులకు ఉపాధి కల్పించే దానికి ప్రయత్నం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. కృష్ణయాదవ్:అధ్యక్షా,గౌరవ సభ్యులు చెప్పినట్టు 20-7-99 నాడు లాకౌట్ చేయబడింది. కార్మిక సంఘం యాజమాన్యానికి ఇచ్చినటువంటి అగ్రిమెంటు ప్రకారం ప్రొడక్షన్ తీయలేదని నష్టాలు వస్తున్నాయని యాజమాన్యం చెప్పడం జరిగింది. ఈ మిల్లులో 5,392 మంది కార్మికులు పనిచేస్తున్నారు అందులో 600 మంది రిటైర్ అయిన ఉద్యోగస్థులు కూడా ఉన్నారు . వారికి గ్రాట్యుటీ ఇతర బెనిఫిట్సు ఇవ్వవలసిన అవసరం ఉన్నది లాకౌట్ చేయడం వలన ఇవ్వలేకపోతున్నామని విషయాన్ని వారు చెప్పడం జరిగింది. గత సమావేశాల్లో మీయొక్క ఆదేశాల మేరకు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక శాసన సభ్యులు, యాజమాన్యాన్ని, కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేశాము. ఆ యొక్క సమావేశంలో ఈ మేనేజమెంట్ వారు కొద్దిగా మొండి వైఖరి అవలంబించడం జరిగింది. కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వారు చెప్పిన దానికి ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఆ యొక్క వెనుకబడిన జిల్లాలో ఉన్న 5 వేల కార్మికులను దృష్టిలో పెట్టుకొని కంటిన్యూ సమావేశాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అందుమూలంగానే మాయొక్క కమీషనర్‌గారిని జిల్లా కలెక్టర్ దగ్గరకు పంపించి స్థానికంగా ఉండేటటువంటి యూనియన్ నాయకులను పిలపించి సమావేశం నిర్వహించాలని చెప్పడం జరిగింది. ఆర్.జె.సి.ఎల్. మీటింగ్ ఏర్పాటు చేసినా ఫలితాలు రాకపోవడంవల్ల రెవెన్యూ మంత్రిగారి ఆధ్వర్యంలో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు ఉన్న మార్కెటింగ్ పరిస్థితులు , ప్రొడక్షన్ , వేజెస్ లింకేజి పెడతామని ఆ సమావేశంలో వారు చెప్పడం జరిగింది. దానికి ప్రభుత్వం వారు ఒప్పుకోలేదు. మేనేజ్‌మెంట్ చెప్పేటటువంటిది ఇతర మిల్లులలో లేదని కార్మిక సంఘాలు చెప్పడం జరిగింది. 24-12-99,30-12-99,3-1-2000,6-1-2000, 25-1-2000 ఈ విధంగా కంటిన్యుయస్ మీటింగ్స్ జరుపుకుంటూ వచ్చి మేనేజమెంటును ప్లీ కూడా చేయడం జరిగింది. చట్ట ప్రకారం ఎన్నికైన యూనియన్‌తో సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం చొరవ తీసుకొని సమావేశాలు నిర్వహించడం జరిగింది . ఈ సమావేశాల్లో ఎటువంటి నిర్ణయానికి రాకపోవడం వాస్తవం . స్థానికంగా ఉండేటటువంటి అందరి సహకారం కావలసిన అవసరం ఉన్నది. ఈ రోజు మేనేజమెంటు వారు కూడా కొద్దిగా తగ్గడానికి ఆస్కారం ఉన్నది. ప్రభుత్వం తరుపు నుంచి చర్య తీసుకొంటే వారు కోర్టుకు వేళ్లే ఆస్కారం ఉన్నది. వారు కోర్టుకు వెళ్లితే 5 వేల కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం కంటిన్యూస్ మీటింగ్స్ జరపాలని నిర్ణయించడం జరిగిందని మీకు తెలియచేస్తున్నాను. ప్రొడక్షన్ కావాలని వారు చెప్పడం జరిగింది. During the period they have achieved 92.3 tonnes of spinning production . కావాలనేటటువంటిది మేనేజమెంటు వారు చెబుతున్నారు. కార్మిక సంఘాల వారు , మేము ప్రొడక్షన్ అనేటటువంటిది చెప్పము కాని పనిచేస్తాము మిల్లు తెరిపించండి అనే మాట వారు చెబుతున్నారు.అక్కడ ఐ.ఎఫ్.టి యూనియన్ ఉన్నది . ఈ మిల్లు తిప్పడానికి ముందుకు వస్తే రేపు ప్రొడక్షన్ కాకుంటే మళ్లీ నష్టాలు వస్తాయి ఎవరు భరిస్తారు అనేటటువంటి మాట మేనేజమెంటు వారు చెబుతున్నారు.

ఉ.10.30

ప్రభుత్వం ఇంటర్‌ఫేర్ అయినది. వెనుకబడిన జిల్లా అది, 5000 కార్మికుల కుటుంబాలను దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం ఉన్నది. దీనికి మంచి చరిత్ర కూడా ఉన్నది. అందువల్ల ఈ మిల్లును తెరిపించాలనే ఆలోచన ప్రభుత్వానికి కూడా ఉంది. ఆ డైరెక్షన్‌లో మేము ముందుకువెళుతున్నాము. ఈ విషయంలో ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదు. తప్పకుండా సమావేశం ఏర్పాటుచేస్తాము. స్థానికంగా ఉన్న కార్మిక సంఘాన్ని ఒప్పించండి. వారు ఎట్టి పరిస్థితుల్లో ముందుకురావటంలేదు. ఇదే మాకు వస్తున్న సమస్య. మేనేజ్‌మెంట్‌వారు కూడా ప్రభుత్వపరంగా, చట్టపరంగా వీలుకాని కోరికలు కోరుతున్నారు. అవి ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించము. కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని సమావేశం నిర్వహించటానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. అక్కడ ఉన్న కార్మికులందరినీ ఒప్పించండి. ఈ విషయంలో ప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకోవటానికి ఆస్కారం ఉందని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ మిల్లును తెరిపించటానికి ప్రభుత్వపరంగా, చట్టపరంగా ఏవిధమైన చర్యలు తీసుకోవాలనో అవన్నీ తీసుకోవటం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. సాంబశివరాజు: కార్మికులు పనిచేసిన రోజులకు వేతనాలు ఇవ్వలేదు, బోనస్ ఇవ్వలేదు. ఈ విషయాన్ని రేపటి సమావేశంలో మంత్రిగారు కలుగచేసుకుని త్వరితగతిన బోనస్, వేతనాలు ఇప్పించాలని కోరుతున్నాను. అదేవిధంగా సమావేశం కూడా అతి త్వరలో ఏర్పాటుచేయాలని, తారీఖు కూడా వెంటనే నిర్ణయించి సంబంధిత శాసనసభ్యులందరినీ ఆ రోజు సమావేశానికి పిలిపించాలని తమరిద్వారా గౌరవమంత్రివర్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, ఎక్కడైనా కార్మికులు కోరికలు కోరతారు. కాని నెల్లిమర్ల జూట్‌మిల్ విషయంలో యాజమాన్యం కోరికలు కోరుతున్నది. ఇది కొత్త వైఖరి. ఇచ్చిన జూట్ మంచిదైతే ప్రొడక్షన్ బాగా వస్తుంది. విజయనగరం, శ్రీకాకుళంలలో లభ్యమవుతున్న జూట్‌తో ప్రొడక్షన్ కొంత తక్కువ వస్తుంది. ఒరిస్సా, బెంగాల్‌లో లభ్యమయ్యే జూట్‌తో ప్రొడక్షన్ ఎక్కువ వస్తుంది. కనుక ప్రొడక్షన్‌తో దీన్ని లింక్ పెట్టకూడదు. Raw material ఏది తెస్తే ఎక్కువ ప్రొడక్షన్ వస్తుంది, దేనితో తక్కువ ప్రొడక్షన్ వస్తుందనే టెక్నికల్ విషయాలు పూర్తిగా నాకు తెలియవు. అయితే నాకు తెలిసినంతవరకు raw material మంచిది ఇవ్వటంలేదు. అదీగాక ఇది 1921లో బ్రిటీష్‌వారు స్థాపించిన మిల్లు. ఇక్కడ మెషినరీ కూడా అధునాతనమైనది కాదు. కార్మికులు ముందు చేసిన పనికి కూడా ఇంతవరకు జీతాలు ఇవ్వలేదు. ఈ మిల్లు లాకౌట్ అయి ఇంచుమించి 9 మాసాలు, నవమాసాలు అయినది. అదెట్లా ఉన్నప్పటికీ లాకౌట్ చేసేనాటికి ఎన్ని రోజులు కార్మికులు పనిచేశారో దానికి కూడా జీతాలు ఇవ్వలేదు. బోనస్ కూడా due ఉంది. బోనస్ కూడా ఇవ్వాలి. సమావేశానికి ముందే, చర్చలకు ముందే ఈ మొత్తం అప్పగించాలి. 17వ తేదీతో శాసనసభా సమావేశాలు పూర్తవుతాయి. వెంటనే వారం, పది రోజుల్లో సమావేశం ఏర్పాటుచేయాలి. ఆ సమావేశానికి మిల్లు యాజమాన్యాన్నే కాకుండా అక్కడ ఉన్న రాజకీయ నాయకులను, శాసనసభ్యులను కూడా పిలిపించి చర్చించాలి. అయితే ఈ సమావేశానికి ముందే జీతాలు, బోనస్ ఇప్పించాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఉ.10. 40

శ్రీ ఎం .శివన్నాయుడు (పార్వతీపురం) :- అధ్యక్షా, రాష్ట్రానికి ఋతుపవనాలు ఎపుడు వస్తాయో చెప్పలేము కాని నెల్లిమర్ల జ్యూట్ మిల్లుకు ప్రతి సంవత్సరం లాక్ అవుట్ ప్రకటిస్తున్న పరిస్థితి మాత్రం వాస్తవంగా జరుగుతోంది. యూనియన్ వాళ్లు ఉత్పాదక శక్తిని పెంచలేదనే కారణంగా జీతాలు తగ్గించడానికి యాజమాన్యం నిర్ణయం చేసి లాకవుట్ చేశారు. అయితే యూనియన్ వారి వాదన ఏమంటే, మాకు సరైన ముడి పదార్థాలు అందించడం లేదు, పురాతన యంత్రాల మీద పని చేయమంటున్నారు, సకాలంలో యంత్రాలను బాగు చేయడం లేదని చెబుతున్నారు. 64 సంవత్సరాలు పైబడిన 600 మంది

కార్మికులతో పని చేయిస్తున్న విషయం కూడా ఉత్పత్తి తగ్గిపోవడానికి ఒక కారణమని వారు చెబుతున్న మాటను మీద్వారా మంత్రిగారికి గుర్తు చేస్తున్నాను. ఈ 600 మంది చేత పని చేయించడానికి కారణమేమంటే, రిటైర్‌మెంట్ వయస్సు 55 సంవత్సరాలు అయితే, వాళ్లకు ఇవ్వవలసిన గ్రాట్యుటీ, పి.ఎఫ్. మొదలైనవి వారికి ఇవ్వవలసి వస్తుంది కాబట్టి కావాలనే యాజమాన్యం వారు శక్తి ఉడిగిన కార్మికుల చేత పని చేయిస్తూ, కార్మికులందరికీ అన్యాయం చేస్తున్న విషయాన్ని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈ యూనియన్ చెప్పిన కారణాలను కూడా దృష్టిలో వుంచుకోవాలి. వారు చెప్పే కారణాలు మిషనరీకి, ముడిపదార్థాలకు సంబంధించినవి కావచ్చు, సాంకేతిక విషయాలు తెలిసిన వారిచేత మిషన్లను పరిశీలించాలి. వయసు ఉడిగిన 600 మంది చేత పని చేయిస్తూ, ఉత్పత్తి తగ్గిపోయిందని చెప్పి లాకవుట్ చేయడం ఎంతవరకు సమంజసం? కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుని వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్.రాజయ్య:- అధ్యక్షా, కార్మికులకు ఇవ్వవలసిన గ్రాట్యుటీ బకాయిలను చెల్లించాలి. మంత్రిగారు చొరవ తీసుకుని, ఇరుపక్షాల వారిని అంటే యాజమాన్యం వారిని, యూనియన్ వారిని కూర్చోబెట్టి వీలైనంత త్వరగా దీన్ని సెటిల్ చేయడానికి పూనుకోవాలి. ఇంతకుముందే రెండు, మూడు సార్లు సమావేశాలు పెట్టామని చెబుతున్నారు. ఆలస్యం చేయకుండా వెంటనే మరొక సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం అయ్యేలా చూసి, లాకవుట్ ఎత్తేసేందుకు ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- మేడమ్, మేనేజ్‌మెంట్ వారు ఎలా వున్నారంటే, మేము ఏమి చేసినా నడుస్తుందిలే అనే పద్ధతిలో పోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఆఫీసర్స్ పిలిచినా గాని వారు రావడం లేదు. రాకపోతే కేసు వేస్తారా, ఫైన్ వేస్తారా, వేసుకోండి, పే చేస్తామనే పద్ధతిలో ఎన్ని రోజులు వీలైతే అన్ని రోజులు కేసును డ్రాగ్ ఆన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లతో మన ఆఫీసర్స్ కూడా కుమ్మక్కై, మీరు రాకపోతే ఏమీ కాదు, ఇస్తే ఒక నోటీసు ఇస్తాం, ఒక లెటర్ వ్రాస్తాం అని చెబుతున్నారు. ఈవిధమైన కేసులున్నపుడు వెంటనే ఈరోజు కాకపోయినా రేపైనా సంబంధిత వ్యక్తుల మీద చర్యలు తీసుకొని కార్మికుల హక్కులను కాపాడుతారా? మంత్రిగారు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సి .కృష్ణయాదవ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సాంబశివరాజు గారు చెప్పిన దానికి సంబంధించి మీటింగు పెట్టడానికి ప్రభుత్వానికి ఏమాత్రం ఇబ్బంది లేదు, మీటింగు నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇరుపక్షాల వారి, అంటే అటు యూనియన్, ఇటు మేనేజ్‌మెంట్ వారి డిమాండ్లను మేము నోట్ చేసుకోవడం జరిగింది. 32 డిమాండ్ల గురించి వారు చర్చించడం జరిగింది. వీటిలో ఆరు డిమాండ్లకు సంబంధించి మాత్రమే సమస్యలున్నాయి. Transfer of Rs. 1,300/- from fixed link wages to wages without production అనేది వుంది. మన చట్టంలో కూడా ఇది లేదు, ఇతర మిల్లుల్లో లేదు. ప్రభుత్వం కూడా దానికి ఒప్పుకోవడం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కార్మికులకు రావలసిన గ్రాట్యుటీ, ఇతర బెనిఫిట్స్ గురించి మేనేజ్‌మెంటు వారు చెప్పారు. అదేవిధంగా మార్కెటింగ్‌కు సంబంధించి బయట మార్కెట్‌లో విపరీతమైన ఇతర ప్రొడక్ట్స్ వస్తున్నాయి, మేము మెకానిజం చేయడానికి ప్రయత్నిస్తున్నాం, రా మెటీరియల్‌కు సంబంధించి కూడా యునియన్ వారు ఏది కావాలంటే అది ఇస్తాం, పాత మెకానిజాన్ని మోడ్రనైజేషన్ చేస్తామని వారు చెప్పడం జరిగింది. కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ అన్నీ కూడా మూడు మాసాల లోపల అందరికీ ఇచ్చే ప్రయత్నం చేస్తామని కచ్చితంగా సమావేశంలో చెప్పడం జరిగింది. అయితే రిటెన్‌గా ఎక్కడా అగ్రిమెంట్ వ్రాసుకోలేదు. సమావేశంలో చర్చకు వచ్చిన వివరాలను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రొడక్షన్ లేకుండా ఫిక్స్డ్ లింక్ వేజెస్‌ను చట్టపరంగా ప్రభుత్వం ఇవ్వడం జరగదు. 600 మంది రిటైర్ అయిన వర్కర్స్ వున్నారు. వారికి రావలసిన బెనిఫిట్స్‌ను ఇప్పించవలసిన అవసరం వుంది. ఇవ్వడానికి మేనేజ్‌మెంటు వారు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైతే ఇంకొక సమావేశాన్ని ఏర్పాటు చేసి స్థానిక శాసనసభ్యులను, ఇతర సభ్యులను కూడా పిలుస్తాం, అన్ని యూనియన్స్‌ను పిలిపించి, సత్వర పరిష్కారం కోసం, సుమారు 5322 మంది కార్మికుల కుటుంబాల శ్రేయస్సును దృష్టిలో

పెట్టుకుని ప్రభుత్వం చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటుందని, ఆ సమావేశాన్ని ఎపుడు నిర్వహిస్తామో తేదీని త్వరలో గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరాబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయం
## సింగరేణి కాలరీస్‌నుండి ప్రభుత్వం వసూలు చేసిన కోల్ సెస్ వినియోగాన్ని గురించి

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు:- సింగరేణి కాలరీస్ లిమిటెడ్ ప్రస్తుతానికి బొగ్గు సెస్ దేనినీ వసూలు చేయడం లేదు. 1974, ఆంధ్రప్రదేశ్(తెలంగాణా) జిల్లా బోర్డు సెస్ చట్టంలోని నిబంధనల ననుసరించి, ఆంధ్రప్రదేశ్(తెలంగాణా) జిల్లా బోర్డు సెస్‌ను 1.1.1975 నుంచి విధించడమయింది. ఈ సెస్సును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 21.12.1989వ తేదీన కొట్టివేసింది.

దరిమిలా, కేంద్ర ప్రభుత్వ లా, న్యాయ, కంపెనీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన న్యాయ వ్యవహారాల శాఖ, 4.4.1991 తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా) జిల్లా బోర్డు సెస్‌తో సహా, 15.2.1992 తేదీ గల 1992 , ఖనిజాలపై సెస్సు, ఇతర పన్నులు (చెల్లుబడి) ఆర్డినెన్స్ ద్వారా, సెస్సులు, ఇతర పన్నుల విధింపు, వసూలును చెల్లుబడి చేసింది.

దాని పర్యవసానంగా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏ సెస్సును వసూలు చేయలేదు. 4.4.1991 తేదీ వరకు వసూలు చేసిన సెస్సును సంబంధిత జిల్లాపరిషత్తులకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ జమ చేసింది.

డా.రాజశేఖర్‌రెడ్డి:- మొత్తం ఇచ్చేశారా? ఇంకా ఏమైనా బకాయిలున్నాయా?

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు:- వసూలు చేసిన మొత్తాన్ని ఇచ్చేశాము.

MADAM SPEAKER: Now, the House is adjourned for 10 minutes for tea break.

(The House then adjourned at 10.48 a.m. for tea break for 10 minutes.)

***

( టీ విరామానంతరం సభ తిరిగి ఉ. 11 .30 ని. లకు సమావేశమైంది)
( గౌరవసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## 2000-2001 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం . XII | – | పోలీసు పరిపాలన |
| అభ్యర్థన నెం . XIII | – | జైళ్ల నిర్వహణ |
| అభ్యర్థన నెం . XVI | – | అగ్నిమాపక సేవలు |
| అభ్యర్థన నెం . X | – | ట్రెజరీలు, లెక్కలు మరియు ఇతర ఆర్థిక సేవలు |
| అభ్యర్థన నెం . XVII | – | పింఛనులు |
| అభ్యర్థన నెం . L | – | ప్రభుత్వ ఉద్యోగులకు రుణాలు మరియు ఇతర వివిధ రుణాలు |
| అభ్యర్థన నెం . III | – | న్యాయ పాలన |
| అభ్యర్థన నెం . XIV | – | స్టేషనరీ మరియు ముద్రణ |

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి :- అధ్యక్షా, ఈరోజు పోలీసు ఎడ్మినిస్రేటషన్, జైళ్ల అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించి డిమాండ్సు ను ఆమోధించాలని మంత్రిగారు సభ ముందు వుంచారు . ఒకసారి, రాష్ట్రంలో ఇవాళ పోలీసు ఎడ్మినిస్ట్రేషన్ ఏ విధంగా వుందో ఆలోచన చేస్తే, ఈరోజు పోలీసు ఎడ్మినిస్ట్రేషన్‌కు వున్నటువంటి ప్రాధాన్యత ఏమిటంటె, ఎక్కడా ప్రజలు నిరసనలు తెలుపవద్దు, ప్రజా ఉధ్యమాలు ప్రజాస్వామ్యయుతంగా జరుగకూడదు – అనే దాంట్లో, చాలా ఎఫిషియెంటుగా పని చేస్తున్నది ఈ పోలీసు ఎడ్మినిస్ట్రేషన్ . ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంప్లిమెంటు చేయండి? గత అసెంబ్లి సమావేశాలలో అంగన్‌వాడి వర్కర్స్ వేలాది మంది తమకు ఇచ్చిన హామీలను అమలు చేయండి – మహానుభావా అని అసెంబ్లి జరుగుతున్నప్పుడు వారు వస్తే వారిని వాటర్ కెనన్‌తో, లాఠీలతో, విశృంఖలతుంగా కొట్టడం – ఈ ఎడ్మినిస్ట్రేషన్ పూర్తిగా చాలా ఎఫిషియెంటుగా మహిళలనందరిని కూడా అతి దారుణంగా హింసించిన పరిస్థితి ఈనాటి కి కూడా కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నది . తలలు పగిలాయి, చేతులు విరిగాయి, గుర్రాలతో తొక్కించారు . ఎవరికోసం అంగన్‌వాడి టీచర్సు చిన్నపిల్లలకు ఫుడ్ ఇచ్చేటటువంటివారు –చిన్నపిల్లల సంక్షేమం చూసే మహిళలు మీద పోలీసు ఎడ్మినిస్ట్రేషన్ – హోం మంత్రిగారి అధ్వర్యంలో చాలా సక్సెస్‌ఫుల్‌గా జరిగింది . మళ్లీ ఇటీవలే ఈ ప్రపంచ బ్యాంకు కు దాసోహం అయి వారి అడుగులకు మడుగులు వొత్తుతూ, కరెంటు ఛార్జీలు విపరీతంగా పెంచితే రాష్ట్రంలో ఉన్నటువంటి దాదాపు ఒక కోటి 25 లక్షల కుటుంబాలు కు సంబంధించిన కన్స్యూమర్స్ రోడ్ల మీద పడితే అయ్యా, కరెంటు ఛార్జీలు తగ్గించడండని కోరితే పోలీ సు ఎడ్మినిస్ట్రేషన్ చాలా ఎఫిషియెంటుగా పని చేసింది . వారి స్టేటుమెంటులోనే ఇచ్చారు . ఈ ఉ,ద్యమాన్ని ఉక్కు పాదంతో తొక్కివేయడం జరిగింది . మంత్రిగారు చాలా ఇష్టమైన ఉక్కు పాదాన్ని బాగా ఉపయోగించారు మేడమ్ . రాష్ట్రంలో దాదాపు 5ం వేల మందిని అరెస్టు చేశారు . ఆందోళన చేయడానికి పోతే ప్రతి చోటా లాఠీ ఛార్జి చేశారు .. చివరకు 'చలో అసెంబ్లి ' కి వచ్చినప్పుడు బహుశ; రాబోయే 100 సంవత్సరాలలో ఈ సమాజం మర్చిపోవడానికి వీలు లేనివిధంగా పోలీసు అడ్మినిస్ట్రేషన్ పని చేసింది . హోం మంత్రిగారు – పాపం, అన్ని విధాలుగా కప్పిపుచ్చుకోవడానికి శతవిధాలుగా ప్రయత్నం చేస్తున్నారు . మా దగ్గర ప్లాస్టిక్ గుండ్లు అయిపోయాయి,. వాటర్ కెనన్‌లో వాటర్ అయిపోయింది అంటే, ఎంత ఎఫిషియెన్సితో ఎడ్మినిస్ట్రేషన్ వుంది? చివరకు వాటర్ కానన్‌లో వాటర్ కూడా ఉంచుకోనటువంటి గ్రేట్ ఎడ్మినిస్ట్రేషన్ . ఎంత అవసరం వస్తుందో, ఎన్ని ప్లాస్టిక్ బుల్లెట్స్ అవసర అవుతాయో అది ఎసెస్‌మెంటు చేయలేనటువంటి గ్రేట్ ఎడ్మినిస్ట్రేషన్ ఈ పోలీసు డిపార్టుమెంటు . పోలీసు ఫైరింగు విధిలేని పరిస్థితుల్లో ఆత్మరక్షణకో లేదా తప్పని పరిస్థితుల్లో జరుపాల్సి వస్తుంది . అవసరం కలుగలేదు . కాని అవసరం అంటూ వస్తే, మొదట గాలిలో, కాళ్లకు కాల్చాల్సింది పోయి నేరుగా గుండెలలోకి కాల్చిన గ్రేట్ ఎడ్మినిస్ట్రేషన్ ఈ పోలీసు డిపార్టుమెంటు . అధ్యక్షా, ఇంత మంచి ఎడ్మినిస్ట్రేషన్ వుండి, ఇంత ట్రాన్సపరెన్సిగా పని చేస్తున్నదని చెపుతున్నారే – సూమోటోగా మీరు జుడిషియల్ ఎంక్వయిరి ఎందుకు వేయడం లేదు . పోనీ మీకు లేనప్పుడు మేము చెప్పాము వేయండని – ప్రజాస్వామ్యయుతంగా జుడిషియల్ ఎంక్వయిరి మొట్టమొదటిసారిగా వచ్చింది కాదు . సుప్రింకోర్టు డైరెక్షన్స్ ఉన్నాయి . ఇటువంటి సందర్భంలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు , పాశవికంగా పోలీసులు ప్రవర్తించినప్పుడు రక్తపాతం ఏరులై పారినప్పుడు ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు జుడిషియల్ ఎంక్వయిరి వేయాలని అడిగితే ఎందుకు వేయలేకపోతున్నారు . ఉధ్యమకారులు రాళ్లు విసిరారు అనుకు ంటె, నిజంగా తప్పు జరిగితే చర్యలు తీసుకోండి మీరు . లెట్ ది ఫ్యాక్ట్సు కమ్ అవుట్ . ఎందుకు మీరు భయపడుతున్నారు ?
ఉ. 11.40

అధ్యక్షా, లాకప్ డెత్స్ గురించి మేము చెప్పవలసిన అవసరం లేదు. అందరూ సపోర్ట్ చేస్తున్నారు. బి.జె.పి నాయకులు కేంద్ర మంత్రి అద్వానీ గారు పార్లమెంట్ హవుస్‌లో చెప్పారు. ఈ దేశంలో లాకప్ డెత్స్ హయ్యస్ట్ రికార్డ్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ అని

అన్నారు.ఇదేనా ఈ ప్రభుత్వ పోలీసు అడ్మినిస్ట్రేషన్? క్రైమ్స్ అయితే మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి జరుగుతోంది. మమ్మల్ని కాంప్లిమెంట్ చెయ్యమంటారా ఇంత సమర్ధవంతమైన అడ్మినిస్ట్రేషన్‌ను? దొంగతనాలు, మానభంగాలు, దోపిడీలు, లాకప్ డెత్స్, ఎస్.టి, ఎస్.సిల మీద జరిగే అత్యాచారాలు, సోషల్ బాయ్‌కాట్స్ అనేకం ఉన్నాయి. ఇది ఊహించడానికి సాధ్యమయ్యేదా? 1983వ సంవత్సరం నుంచి తెలుగు దేశం పార్టీ రిగ్గింగ్ ఏ రకంగా ఉందంటే, గ్రామాలలో ఏ ఒక్కరూ పోలింగ్ బూత్‌కు పోనక్కరలేకుండా, తెలుగుదేశం పార్టీ వారే ఓట్లు వేసుకున్నారు. చిట్యాలలో, తిమ్మయ్యగారి పల్లెలో జరిగింది.

(అంతరాయం)

ఆ ఊరిలో హరిజనులు మొదటిసారిగా సెప్టెంబరు 5, 1999లో ‘ మా ఓటు మేము వేసుకుంటాము’ అంటే, లోపలకు పోయిన తరువాత ఎవరికి వేస్తారో తెలీదు కానీ, వారి ఓటు హక్కును వారు వినియోగించుకుంటామని అంటే, సోషల్ బాయ్‌కాట్ చేస్తే, త్రాగడానికి నీరు లేని పరిస్థితి, రేషన్ కార్డులు గుంజుకుని, బియ్యం ఇవ్వకపోతే, ఆ నాడు కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టులు, ప్రజా సంఘాల వారు వెళ్లి అడపాదడపా ఆదుకుందే కానీ ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? ఇదేనా వీరి అడ్మినిస్ట్రేషన్? ఎక్కడయినా అడ్మినిస్ట్రేషన్ బాగా ఉండాలంటే నిజయితీ గల అధికారులు ఉండవలసిన అవసరం ఉంది. అది జరుగుతోందా అనేది గుండె మీద చెయ్యి వేసుకుని ప్రశ్నించుకోమనండి. గులాంగిరీ చేసిన వారికే పట్టం కడుతున్నారు కానీ ఎఫిషియెంట్ పీపుల్‌కు పట్టం కట్టడం లేదు. వారి డెఫినిషన్‌లో ఈ ప్రభుత్వ డెఫినిషన్‌లో ఎఫిషియెంట్ ఆఫీసర్ అంటే వారి కనుసైగలకు అనుకూలంగా పని చేసే వారు అని అర్థం . వారి పార్టీ వారు చెప్పింది వెంట్రుక వాసి తక్కువ చేసినా మరుసటి రోజు పని చెయ్యడానికి వీలు లేదు. కర్నూలులో ఎస్.పిని నెలకు ఒకసారి మారుస్తారు. వారికి అనుకూలంగా ఉండేవారయితే, 5 సంవత్సరాలు, 6 సంవత్సరాలయినా కూడా డిఎస్.పిలు కానీ, సి.ఐలను కానీ ఒకే చోట ఉంచుకున్న సందర్భాలు ఉన్నాయి. పోలీసులందరూ ఇన్‌ఎఫిషియెంట్ అనీ, అందరూ కరెప్టెడ్ అనీ, అందరూ భజనపరులనీ చెప్పలేము. కానీ నిష్పక్షపాతంగా పని చేసే వారికి ఎక్కడ ధైర్యం ఇస్తున్నారు? మిగతా వారిలో పరివర్తన తేవడానికి ఎక్కడ అవకాశం ఇస్తున్నారు? లేదే. దీనిని ఆలోచించాలి. ఇటీవల గొప్పగా ప్రకటించారు. గన్‌మెన్‌లను విత్‌డ్రా చేస్తున్నామన్నారు. నేనూ, హోంమంత్రి గారూ ఒక వేదిక మీద ఉన్నాము. అది ఈటీవీ ప్రతిధ్వని కార్యక్రమం . నేను వారిని అభినందించాను. చాలా మంచిది అన్నాను. ఇప్పటికీ అంటున్నాను. ఎస్, ఇది మంచి పని అంటున్నాను. నిజంగా ఇది చేస్తున్నారా? ఈ రోజున కాంగ్రెస్ పార్టీ వారందరికీ తీసివేశారు. నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. తీసివేయండి. కానీ తెలుగుదేశం పార్టీకి ఇంకా ఉంచారు. తీసివేసిన వారికి, మళ్లీ నిన్ననో, మొన్ననో ఇచ్చారు. అంటే ఈ ముసుగులో కాంగ్రెస్ వారిని తీసివేసి, తెలుగుదేశం వారికి ఉంచడమా? ఎందుకు ఈ విత్‌డ్రాయల్ ఆఫ్ గన్‌మెన్ అని అడుగుతున్నాను. కడప జిల్లాలో డి.ఎల్. రవీంద్రా రెడ్డి గారు ఉన్నారు. ఆయన ఫ్యాక్షనిస్ట్ కాదే? మాజీ మంత్రి కూడా వారు. వారికి తీసివేశారు. ఇవ్వమని అనడం లేదు. వీరశివారెడ్డి, కమలాపురం మాజీ ఎంఎల్ఏకు కంటిన్యూ చేస్తున్నారు ఎందుకు? మంత్రిగారు ప్రయివేట్‌గా నాకు చెప్పిన మాటలు ఇక్కడ రిపీట్ చెయ్యడం సంస్కారం కాదు. ప్రజలకు విశ్వాసం కలుగుతుందా వారి మీద ఇటువంటి చర్యల వల్ల అని అడుగుతున్నాను. వెపన్స్ రికవరీ అంటున్నారు. విచ్చలవిడిగా ఉన్నాయి. ప్రయివేట్ వెపన్స్ ఉన్నాయి. మాకు సమాచారం ఉంది. ఎక్కడెక్కడ ఉన్నాయి అనేది తెలుసు. తీసుకోడానికి తాఖత్ లేదు. అడ్మినిస్ట్రేషన్ అక్కడ పని చెయ్యదు. అమాయకులను వేధించాలి అంటే వెపన్స్ రికవరీ వస్తుంది. వేధిస్తారు. చిత్రహింసలు పెడతారు. చివరకు లక్కిరెడ్డిపల్లె పోలీస్ స్టేషన్‌లో అమాయక హరిజనుడిని రికవరీ కోసం వేధించి, చివరకు అతడిని పొట్టన పెట్టుకున్నారు. చక్రాయిపేట, లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గం . మంత్రిగారిని అడుగుతున్నాను. నిజంగా ఎక్కడెక్కడ ఉన్నాయో ప్రభుత్వానికి తెలియదా? వాటిని పూర్తిగా ఏరివేయడంలో వైఫల్యం చెందుతున్నారు. అట్టర్ ఫెయిల్యూర్. ప్రయివేటు సైన్యాలు – ఒక్కొక్కదానికి 10,15, 20 మంది వరకు ప్రయివేటు సైన్యంగా పెట్టుకుని సొసైటీలో తిరుగుతున్నారు. అవి వారికి కనిపించడం లేదా? వాటి మీద తీసుకున్న చర్య ఏమిటి? పాపం – తెలుగుసేన అని బ్యాడ్జీలు

పెట్టుకుని తిరుగుతున్నారు. బ్యాడ్జీ మీద ఎం .ఎల్.ఎ సంతకాలు ఉంటాయి. పోలిట్ బ్యూరోలో తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కూర్చుని, ప్రతిజ్ఞలు చేసి, ప్రొటోకాల్ చేసి, ఇప్పుడు లేదని వెనక్కిపోతున్నారు. వారు ఏవయితే ఆదేశాలు ఇచ్చారో అవయినా ప్రకటించారా? తెలుగుసేన విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తున్నారు. గూండాలు ఎవరియితే ఉన్నారో, క్రిమినల్స్ ఎవరయితే ఉన్నారో, వారికి ఈ పేరుతో షెల్టర్ ఇచ్చారా? శాంతిభద్రతలు పరిరక్షించవలసిన వారు ఇదేనా చేసేది? ఇంత వరకూ ఎవరయినా కానీ, రైట్ ఫ్రం ది చీఫ్ మినిస్టర్ – ఎం .ఎల్.ఎల గురించి మాట్లాడడం లేదు. మంత్రులుగా ఉన్న వారు ఇంత వరకూ అన్న మాటలు రికార్డులో చూడండి, వారు మాట్లాడేటప్పుడు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అని ఒక్కసారి కూడా ఉచ్చరించారా, ఒకసారి చూడండి.

ఉ. 11-50

వారు మాట్లాడితే తెలుగుదేశ ప్రభుత్వం. నోరు ఎత్తితే తెలుగుదేశ ప్రభుత్వం. ఏమి సిగ్నల్స్ వెడతాయో తెలియదు.

(అంతరాయం)

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అని వున్నది కానీ గవర్నమెంట్ ఆఫ్ తెలుగుదేశం అని వుండదు. అలా రాజ్యాంగంలో లేదు. ఈ ప్రపంచంలో ఎక్కడా వుండడానికి అవకాశం లేదు. ఇది ఏమైనా రాచరికం అని వారు అనుకుంటున్నారా? ఏమైనా జాగీరు అని అనుకుంటున్నారా? చక్రవర్తులమని అనుకుంటున్నారా? కనీసం గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే సాంప్రదాయం కూడా లేదు. ఇది ఏదో ప్రైవేట్ కంపెనీ మాదిరి మాట్లాడితే తెలుగుదేశ ప్రభుత్వం, తెలుగుదేశ ప్రభుత్వం అంటారు. దీని వలన క్రిందకు ఎలాంటి ఇండికేషన్స్ పోతాయో? వీళ్లలోనే ఈ విధంగా వుంటే ఇక క్రింద పని చేసే పోలీసు యంత్రాంగానికి , లేక ఈ ప్రభుత్వంలో పని చేసే మిగిలిన యంత్రాంగానికి ఏ విధమైన సిగ్నల్స్ పోతాయో ప్రజాస్వామ్యం మీద వారికి విశ్వాసం వుంటే దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఎన్నికలలో గెలిచింది తెలుగుదశం పార్టీయే అనే విషయం అందరికి తెలుసు. అధికారం చేస్తున్నది తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారే అనేది అందరికి తెలుసు. కానీ ప్రభుత్వం అనేది ఆంధ్రప్రదేశ్‌కు ప్రభుత్వం. ఆంధ్ర ప్రజానీకానికి ప్రభుత్వం. కేవలం తెలుగుదేశ పార్టీకి కాదు. ఈ రోజు న్యాయ సమ్మతంగా అందరికి న్యాయం అందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నదో, లేదో ఒక్కసారి ఆలోచన చేయండి.

ఇక శాంతి భద్రతల విషయానికి వస్తే అవి మృగ్యమైనాయి. ఎక్కడ ఎప్పుడు ఏమి జరుగుతుందో చెప్పలేని పరిస్థితి ఈ రోజు ఈ సమాజంలో వున్నది. ఎంత పక్షపాతం జరుగుతున్నదంటే కాంగ్రెసు వాడు దెబ్బతిని నెత్తిన రక్తం కారుతూ వాడి షర్ట్‌అంతా తడిసి రక్తపు ముద్దయి పోలీసు స్టేషనుకు వెళ్లి అయ్యా, నన్ను ఇ లా కొట్టారు. ఆ కొట్టిన వాడు తెలుగుదేశం పార్టీ వాడు అని అంటే వీడి మీదే 307 కేసు పెట్టిన సందర్భాలు కోకొల్లలు వున్నాయి. పొరబాటున కాంగ్రెస్ పార్టీ వాడు తెలుగుదేశం పార్టీ వాడి చొక్కా పట్టుకున్నా 307 కేసు అవుతున్నది. సిఆర్.పి.సి. యాక్ట్ ఎట్రాక్ట్ అయిపోతుంది. కేసు బుక్ చేస్తారు. రేప్ కేసు బుక్ చేస్తారు. అదే కాంగ్రెస్ వాళ్లు హింసకు గురైనా, ఎంత పెద్ద నేరం వాళ్ల మీద జరిగినా , అకృత్యాలు జరిగినా కూడా కేసులు పెట్టరు. ఒక వేళ పెట్టినా కూడా చిన్న కేసులు పెడతారు. ప్రెట్టీ కేసులు పెడతారు. ఇదీ ఈ పోలీసు అడ్మినిస్ట్రేషన్. ఇది నిజం కాదా? ఆలోచన చేయండి. ఈ సమాజంలో ఏమైనా జరగరానివి జరుగుతాయేమో అని ఊహించడానికో స్మూత్ అడ్మినిస్ట్రేషన్ , పోలీసు యంత్రాంగానికి సహకరించడానికో, ప్రభుత్వానికి సహకరించడానికో ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్ వుండవలసినదిపోయి ఈ రోజు కేవలం వీళ్ల పార్టీ వ్యవహారాలకు మాత్రమే అ డిపార్ట్‌మెంట్‌ను ఉపయోగించుకుంటున్నారు. శాసన సభ్యులలో ఎవ్వరైనా అసమ్మతివాదులు వున్నా, లేకపోతే వాళ్ల పార్టీలో వున్న వాళ్లు కాంగ్రెస్ పార్టీ వాళ్లతో మాట్లాడుతున్నారా? లేకపోతే రేపు ఎన్నికలు వస్తే ఏ అభ్యర్థిని పెడితే బాగుంటుంది , మా పార్టీ కార్యకర్తలు ప్రకటించింది ఏ విధంగా వున్నది, ఈ విధంగా ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్ కేవలం తెలుగుదేశం వారికి మాత్రమే కన్ఫయినై వున్నది. ఆక్టివిటీస్ మినహాయిస్తే వాళ్లు పని చేయడంలో వైఫల్యం

చెందుతున్నారు. దీనికి ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ఇందిరాపార్కు నుంచి ఆందోళనకారులు వచ్చారు. ఆ స్పాట్‌లో ఎక్కడా రాళ్లు లేవు. రాళ్లు తీసుకుని వచ్చారని అన్నారు. ఈ ప్రభుత్వం నిద్రపోతూ వున్నదా? లేక తెలుగుదేశం పార్టీ వ్యవహారాలలో ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్ నిమగ్నమై వున్నదా? ఈ డిపార్ట్‌మెంట్ ఏ విధంగా పని చేస్తున్నదో చెప్పడానికి ఇది ఒక్కటే చాలు. ఈ రోజు టెండర్స్ వేయడానికి కాంట్రాక్టర్స్ ఎవ్వరు స్వేచ్ఛగా వెళ్లడానికి లేదు. ఆ రోజు కేవలం వాళ్ల పార్టీకి చెందిన వాళ్లు మాత్రమే వేసుకోవాలి. అక్కడ ప్రైవేట్ సైన్యాలు మోహరిస్తాయి. నిపుణులు పోలీసులకు సమాచారం ఇచ్చినా కూడా ఆ రోజు మాత్రం పోలీసులు అదే పనిగా పంపరు. ఎందుకని? పోలీసులతో వీళ్లు కుమ్మక్కు కావడం లేదా?

ఈ ముఠా నేతలు, ముఠా కక్షలు , ముఠాతత్వాన్ని నిర్మూలిస్తామని అంటున్నారే. ఈ ముఠా నాయకుల చేతులలో కోట్ల రూపాయల డబ్బులు పడితే ఈ ముఠాతత్వం తగ్గుతుందా, పెరుగుతుందా మహానుభావా? పరోక్షంగా కాదు, ప్రత్యక్షంగా పోలీసు అడ్మినిస్ట్రేషన్ కోట్ల కొలది డబ్బులు గుంజుకోవడం కోసం వీళ్లకు సహాయం చేస్తూ వున్నది. ఇది వాస్తవం కాదా? మా పార్టీ వాళ్లు కూడా వున్నారని వాళ్లు అనవచ్చు. ఇక్కడ ఏ పార్టీ వాడు అనేది కాదు. చర్య తీసుకోవాలి. మొన్న ఇరిగేషన్ మీద చర్చ వచ్చినప్పుడు శాసన సభ్యులు కూడా టెండర్స్‌లో కుమ్మక్కైనారా అని మైసూరారెడ్డిగారు అడిగారు. ఆ పేర్లు చెప్పండి? ఎందుకు చెప్పరు? చెప్పండి. ఇప్పుడు కూడా అదే అడుగుతున్నాను. ఈ టెండర్ల వ్యవహారంలో ఎం.ఎల్.ఏ.లు కానీ, ఎం.పి.లు కానీ ఎంత పెద్దవాడైనా వాళ్ల ఇన్వాల్వ్‌మెంట్ లేకుండా చూడాలి . లిస్ట్‌తో రండి. సభ ముందు పేర్లు పెట్టండి. ఆ ధైర్యం లేదు. పెట్టలేరు. కారణం అంతా వాళ్లకు సంబంధించిన వాళ్లే వున్నారు కాబట్టి. ఈ రోజు హైదరాబాద్‌ను హైటెక్ సిటీ అంటున్నాము. అన్ని విధాల అభివృద్ధి జరగాలంటున్నాము. కానీ హైదరాబాద్ హత్యలకు నిలయమైపోయింది. ఎప్పుడు, ఎక్కడ ఏమి జరుగుతుందో చెప్పలేని పరిస్థితి వున్నది. ఈ సంస్కృతిని హైదరాబాద్‌లో తీసుకువచ్చిన ఘనత వారిది కాదా అని అడుగుతున్నాను. ఈ సంస్కృతిని తీసుకువచ్చి పెంచి పోషించి ఈ హైదరాబాద్ శివార్లలో, హైదరాబాద్ నడిబొడ్డులో ఇవాళ ప్రశాంతంగా జీవనం సాగించడానికి కూడా వీలులేని పరిస్థితిని కల్పించారు. ఐ.టి. క్రైయిమ్స్ చెప్పడానికి వీలు లేదు. దొంగ నోట్ల ముద్రణ నిత్యకృత్యంగా తయారైంది. రాష్ట్రం అంతటా ఎక్కడ చూసినా ఈ దొంగ నోట్లు చెలామణి అవుతున్నది. నేను గడచిన సంవత్సరం కాట్మాండుకు వెళ్లాను. నేను ఎక్కువ చేసి చెప్పడం లేదు. రు.500 నోట్లను అక్కడ ఎవ్వరు తీసుకోలేదు. ఎయిర్‌పోర్ట్‌లో కూడా తీసుకోని పరిస్థితి వచ్చింది. మీరు ఎక్కడి నుంచి వచ్చారని అంటే, నేను ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చానని చెప్పడంతోనే మీ నోట్లు స్వీకరించమని చెబుతున్నారు. ఇది మన ఘనకీర్తి. చివరకు ఒక ఇండియన్ ట్రావెల్ ఏజెంట్ దొరికితే అతని సహాయం తీసుకుని రు.100ల నోట్లు తీసుకునే పరిస్థితి వచ్చింది. ఇది ఈ రాష్ట్రంలో జరుగుతున్నటువంటిది. కోలా కృష్ణమోహన్ కోట్ల రూపాయల స్కాండెల్. అతనితో తెలుగుదేశం పార్టీ ఫండ్ 10 లక్షల రూపాయలు వీళ్లు తీసుకున్నారు. ఎం.పి. టికెట్ ఇవ్వాలని అనుకున్నారు. ఎం.పి. టికెట్ కూడా ఖరారైపోయి ఫోటోలు వచ్చాయి.

మ. 12.00

ఈ స్కాండల్ బయటకు రాగానే వీరికి ఏమాత్రం సంబంధం లేదని చెబుతున్నారు. వీరు ఎంతటి నీతివంతులో దీన్నిబట్టి తెలుస్తోంది. దాన్ని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు త్రాగుతూ ప్రపంచానికి కనబడడం లేదనుకుంటే చాలా పొరబాటు. నిజంగా మీకు తెలియకపోతే మీ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తోంది ఇది జరుగుతూ వుంటే అని అడుగుతున్నాను. అతనికి పదిమంది గన్‌మెన్‌ను యిచ్చారట వీళ్లు. అంత ప్రత్యేకమైన ఆసక్తి, శ్రద్ధ వారి పట్ల . ఏమో అంత ప్రేమ? ఈ ఐటి క్రైమ్స్‌ను వీరు పెంచి పోషిస్తున్నారా, లేక దీన్ని నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నారా అనేది ఆలోచన

చేయవలసిందిగా కోరుతున్నాను. పోలీస్ అడ్మినిస్ట్రేషన్ ఎలా వుందో చెబుతాను. చిన్న పిల్లలను , అమాయకులను మోసం చేసి ఇక్కడి నుండి ఇతర దేశాలకు చిన్న పిల్లలను తీసుకువెళ్లి అమ్మడం జరుగుతూ వుంటే, బహిరంగ మార్కెట్‌లో అమ్ముతూ వుంటే ఏమి చేస్తోంది ఈ ప్రభుత్వం? 16, 17 సంవత్సరాల వయసుగల అమ్మాయిలను ఇతర దేశాల్లో అమ్ముతూ వున్నారే, వాటిని నివారించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఎందువల్ల ఇలా జరుగుతోంది? మీ దృష్టికి రాలేదా? చిన్న పిల్లలను, వయసులో వున్న అమ్మాయిలను, నడిబజారులో అమ్ముతూ వుంటే , సభ్య సమాజం సిగ్గుతో తల వంచుకుంటోంది. వారుమాత్రం ఏమాత్రం చలించడం లేదు అధ్యక్షా. మీరు నిమ్మకు నీరెత్తినట్లు వున్నారు. మసీదుల్లో, చర్చిలలో విశృంఖలంగా బాంబ్ పేలుళ్లు జరుగుతున్నాయి. గుంటూరులో విధ్వంసం జరుగుతే యింకా ఎంక్వయిరీ లేదు. అక్కడ ఏమి జరిగిందో తెలియదు గాని, అక్కడ సంఘటన జరిగిన కొన్ని గంటల్లోనే ముఖ్యమంత్రిగారు హెడ్ ఆఫ్ ది స్టేట్, ఫస్ట్ సిటిజెన్ ఆఫ్ ది స్టేట్, ఫస్ట్ సర్వెంట్ ఆఫ్ ది స్టేట్, హైటెక్ సియం, ఇది కాంగ్రెస్ వారు చేసిన పని అంటారు. డిజి గారు ఢిల్లీ పోతారు, అక్కడ స్టేట్‌మెంట్ యిస్తారు కాంగ్రెస్ వారిని అరెస్టు చేశాము అని. ఇది ***" అశ్వత్థామ హతః కుంజరః "*** అన్నట్లుగా వుంది.బాంబు పేలుళ్లకు సంబంధించి అరెస్టు చేశారా లేక తరువాత జరిగిన ఆర్సెన్‌కు సంబంధించి అరెస్టు చేశారా అనే దానికి పోకుండా బాంబు పేలుళ్లలో కాంగ్రెస్ వారు వున్నారు అనే విధంగా ముఖ్యమంత్రిగారు, పోలీస్ డిజి గారు స్టేట్‌మెంట్ యిస్తే ఇదెక్కడి న్యాయం ? స్థానికి పోలీసుల మీద ఒత్తిడి వస్తే కాంగ్రెస్ వారి మీద కేసులు పెట్టాలని, వారిని దోషులుగా చేయాలంటే స్థానిక పోలీసులు అందుకు ఒప్పుకోలేదు. నిజ నిర్ధారణ కమిటీ వారు అక్కడకు పోయారు. స్థానిక పోలీసులు చెప్పింది ఏమంటే, కాంగ్రెస్ వారు సహకరించకపోతే , వారు హెల్ప్ చేయకపోతే అంతా స్మశానం అయ్యేది, వారుమాకు చాలా సహకరించారు అని చెప్పడం జరిగింది. చివరకు ఈ బాంబు పేలుళ్లతో వీరికి సంబంధం లేదు అనేది ధృవీకరణ అయ్యిందా, లేదా? ఏమి ప్రాయశ్చిత్తం చేసుకుంటారు? వారు ఇంత బాధ్యతారహితంగా ప్రతిపక్షంలో వున్న ఒక పార్టీకి ఇటువంటివి అంటగట్టడానికి ఏ పొరబాటు జరిగినా , ఎక్కడ ఏమి జరిగినా కాంగ్రెస్ వారి మీద వేయడానికి మీరు చేసిన కుటిల యత్నం కాదా? ఇంతకంటే ఏమి జరగాలని అడుగుతున్నాను. అధ్యక్షా, నిజంగా వారికి ప్రజాస్వామ్యం మీద ఏమాత్రం ఆసక్తి వున్నా , లేక ఒక పోలీస్ ఆఫీసర్‌గా రాబోయే తరాలకు మార్గదర్శకం కావాలనుకున్న డిజి గారు , ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయవలసి వున్నది. అటువంటి బాధ్యతా రహితమైన స్టేట్‌మెంట్ యిచ్చినందుకు వారు రాజీనామాచేయాలి. ఎందుకు చేయలేదని నేను అడుగుతున్నాను. ఆ కుర్చీలు అంతటి ఆకర్షణీయమైనవి. తప్పు కుర్చీలదే గాని వారిది కాదు అధ్యక్షా. ఈరోజు ఈ రాష్ట్రంలో తెలుగుదేశం కార్యక్రమాలకు , పోలీసులకు విడదీయరాని బంధం ఏర్పడింది. వారు, వీరు మిలాకత్ అయినారు. అటువంటి వారినే ఎన్నుకున్నారు. ఆనెస్ట్‌గా పనిచేసే అధికారులకు నెలల తరబడి, సంవత్సరాల తరబడి వీరు పోస్టింగ్స్ యివ్వరు. ఎంతమంది ఆనెస్ట్ డియస్‌పిలు, సిఐలు పోస్టింగ్స్ లేకుండా వున్నారో మంత్రిగారిని చెప్పమనండి. అధ్యక్షా, మైత్రీ సంఘాలు అని అంటున్నారు. దీనివల్ల మంచి జరుగుతుందని మేము అనుకున్నాము. చాలాచోట్ల మైత్రీ సంఘాల్లో గూండాలకు,క్రిమినల్స్‌కు మీరు అవకాశం యిచ్చారు. ఈరోజు వారు అక్కడ ఏలుతున్నారు. వారే కేసులు పరిష్కారాలు చేస్తున్నారు. రెండు పక్షాల వారిని కూర్చోబెట్టుకొని వారి దగ్గర , వీరి దగ్గర డబ్బు గుంజుకొని, లేదా వారికి అవసరం వున్న వారిని రక్షించుకుంటూ , నేరస్థులను రకించుకుంటూ ఆ విధంగా చేయడం కోసం మీరు మైత్రీ సంఘాలు వేశారా అని అడుగుతున్నాను. వారు దళారులుగా పనిచేస్తున్నారు. చాలా చోట్ల యిలా జరుగుతోంది. నాకు అర్థం కావడం లేదు. పోలీసులు ఈనాడు సివిల్ పంచాయతీల్లో నిమగ్నమై వున్నారు. ఎవరిచ్చారు వీరికి ఈ అధికారం అని అడుగుతున్నాను. ఏ చట్టం క్రింద వీరికి ఈ అధికారాలు వున్నాయి? రెండు పార్టీల వారు స్వచ్ఛందంగా పోతే పంచాయతీ చేయడమో లేక రాజీ చేయడమో, లేక ఊరి పెద్దలను పిలిచి చేయడమో చూశాము గాని సుమోటోగా పిలిపించి సివిల్ పంచాయతీలు చేయడము ఎప్పుడూ చూడలేదు, ఇప్పుడు చూస్తున్నాము. లక్షల కోట్ల రూపాయలను కొంతమంది అవినీతి పోలీసు అధికారులు సంపాదిస్తున్న మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అల్టీరియర్ మోటివ్ కాదా వీరు ఇంటర్‌ఫియర్ కావడం? కొంతమంది మీ పార్టీ వారిని రక్షించడంకోసం కాదా అని అడుగుతున్నాను.అనేక విషయాల్లో కోర్ట్ స్ట్రిచెస్ పాస్ చేస్తున్నది. అయినా వీరికి పట్టడం లేదు. ఈరోజు పోలీస్ అడ్మినిస్ట్రేషన్ వారు గుర్రాల్లాగా కళ్లకు గంతలు కట్టుకొని వుంది. వారు చేయవలసిన పనులను చేయడం లేదు. బోగస్ విత్తన సంస్థలు వున్నాయి. రైతులు ఈరోజు సర్వనాశనం అవుతున్నారు. బోగస్

చిట్ ఫండ్ కంపెనీలు వున్నాయి. బోగస్ పెస్టిసైడ్స్ కంపెనీలు వున్నాయి. వాటి విషయంలో మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అడుగుతున్నాను. మీరు మీ నోటీసుకు వచ్చినా దాని ద్వారా సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారే తప్ప పేద రైతుకు జరుగుతున్న అన్యాయాన్ని, అన్యాయం చేస్తున్న సంస్థలను పట్టించుకోవడం లేదు. అటువంటి వారిపైన చర్యలు తీసుకోవడం లేదు. మీరు ఘోర వైఫల్యం చెందుతున్నారు.

మ. 12.10

అధ్యక్షా, జైల్స్ విషయం చూద్దాము. అధ్యక్షా, జైళ్లు అనేవి నరకకూపాలుగా మారాయి. ఈ నరక కూపాల విషయం మంత్రిగారు ఎందుకు చూడలేకపోతున్నారు? సరియగు సౌకర్యాలు లేకుండా అనారోగ్యంతో ఖైదీలు చనిపోతున్నారు. వారు అనారోగ్యంతో క్రుంగి కృశించిపోతున్నారు. జైళ్లలో నుండి పరారీ అవుతున్నారు. జైలు అడ్మినిస్ట్రేషన్ విషయం ఏమయినా చూస్తున్నారా అని అడుగుతున్నాను. ఈరోజు జైళ్ల భూములను అమ్మడం కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ రోజు ప్రభుత్వానికి యిన్కం వచ్చే మెయిన్ సోర్స్ ఉన్న ఆస్థులను అమ్ముకోవడం . జైళ్ల భూములను అమ్ముతారట, మరలా జైళ్లను అధునీకరణం చేస్తారట. ఎంత అన్యాయం ఇది? ఇదేనా మీ అడ్మినిస్ట్రేషన్?

ఫైర్ సర్వీసెస్ విషయం తీసుకుందాము. వారికి కావలసిన వెహికిల్స్, వైర్‌లెస్ సెట్స్ వున్నాయా? అన్నీ పని చేస్తున్నాయా? లేక అవి వఠ అలంకార ప్రాయంగా వున్నాయా? అగ్గి పడినప్పుడు వెళ్లడానికి వఠ వెహికిల్స్‌లో డీజిల్ వుండదు. లేకపోతే చక్రాల్లో గాలి వుండదు. బ్యాటరీ వుండదు, స్టార్ట్ కాదు. ఈలోపల వారి కొంపలు పూర్తిగా అంటుకుపోతాయి. అటువంటి ఫైర్ ఇంజన్స్ వున్నాయి. ఫైర్ ఇంజన్స్ యిస్తే యిన్‌ఫ్రాస్ట్రక్చర్ వుందా అని అడుగుతున్నాను. వెహికిల్స్ చెట్ల క్రింద వుంటాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడంలో మీరు ఎందుకు ఆసక్తి కనపర్చడం లేదని అడుగుతున్నాను. అధ్యక్షా వేరే డిమాండ్స్ వున్నాయి.

ట్రెజరీ డిమాండ్ వుంది. మంత్రిగారు లేరు. ట్రెజరీలో ఒక్క బిల్లు పాస్ కాదు అధ్యక్షా. వీరి ట్రెజరీస్‌లో ఒక్క బిల్ కూడా పాస్ కాదు. సర్పంచ్ సంతకం పెట్టినా, ఇంజనీర్స్ చెక్స్ యిచ్చినా బిల్ పాస్ కాదు. ట్రెజరీలో చిల్లి గవ్వ కూడా లేదు. పేపర్లలో కోట్ల కొలది రూపాయల రిలీజ్ అని వస్తుంది. పేపర్స్ మీద యిన్‌స్ట్రక్షన్స్ పోయినా, ట్రెజరీకి ఫోన్స్ వస్తాయి, రిలీజెస్ ఆపమని. ఇదీ వీళ్ల అడ్మినిస్ట్రేషన్.

పెన్షన్స్ విషయం తీసుకుందాము. రిటైర్ అయిన ఉద్యోగి చనిపోయినా పెన్షన్స్ రాని సందర్భాలు ఈ ప్రభుత్వంలో వున్నాయి. సంబంధిత మంత్రిగారు లేరు, ఏమి చేయాలి? రెవిన్యూ మంత్రిగారి దగ్గర ల్యాప్ టాప్ వుంది. ఆయన దగ్గర కంప్యూటర్ వుంది కాబట్టి చెబుతారనే ఆశతో చెబుతున్నాను. పెన్షన్స్ పొందాలంటే డిపార్ట్‌మెంట్ చుట్టు తిరిగి,తిరిగి వాళ్లు చచ్చిపోయేవరకు యివ్వరు, ఎందుకు? 35 సంవత్సరాలు పనిచేయించుకుంటారు. రిటైర్ అయ్యే దాకా పని చేయించుకుంటారు మీరు. రిటైర్ అయ్యేరోజుకు అన్నీ ఎందుకు సెటిల్ చేయరు అని అడుగుతున్నాను. ఇది ఒక రకంగా పోస్ట్‌పోన్ చేసి, నాలుగు రోజులు బ్రీత్ తీసుకోవడానికి చేసేపని కాదా అని అడుగుతున్నాను. మీ దగ్గర డబ్బు లేదు. ఈ ప్రభుత్వం పూర్తిగా దివాలా తీసింది కాబట్టి , పెన్షన్ కూడా నాలుగు రోజులు యివ్వకుండా ఆలశ్యం చేస్తే మేలు అనే రీతిలో ఈ ప్రభుత్వం పని చేస్తోంది.

(బెల్)

అధ్యక్షా, నేను కంక్లూడ్ చేస్తున్నాను. అధ్యక్షా, పోలీస్ స్టేషన్స్‌కు, జైల్స్‌కు కరెంట్ బిల్స్ కట్టడం లేదని కరెంట్ కట్ చేస్తున్నారు. ఫైనాన్స్ వారు డబ్బు యిచ్చారో లేదో, మీ దగ్గర డబ్బు వుందో లేదో కాని, పోలీస్ స్టేషన్స్‌కు, జైల్స్‌కు కరెంట్ కూడా లేకుండా చేస్తున్నారు. పాపం మీరు, మీరు కేసులు పెట్టుకునే స్థితికి వచ్చారు. అంత హెల్ప్‌లెస్‌గా వున్నారు హోం మంత్రిగారు.

ప్రింటింగ్ అండ్ స్టేషనరీ మంత్రిగారు ఎవరో నాకు తెలియదు. అన్ని పాపకూపాలకు అశోకగజపతిగారు అధిపతి అయినారు. ఆయనే నోట్ చేసుకుంటారనుకుంటాను. ముఖ్యమంత్రిగారికి అతని మీద వున్న విశ్వాసం వల్ల అన్ని పాపకూపాలకు వారు అధిపతి అయినారు. ప్రింటింగ్ అండ్ స్టేషనరీలో వీరికి తెలియకుండానే ఎన్నో గోల్‌మాల్స్ జరుగుతున్నాయి. ప్రశ్న పత్రాల ప్రింటింగ్ అనే మిషతో వాటిని ఎక్కడ ప్రింటింగ్‌కు యిచ్చారో తెలియదు. నేను మంత్రిగారిని అడుగుతున్నాను. రెండు మూడు సంవత్సరాలుగా మీరు ఎంసెట్, ఎడ్‌సెట్ పేపర్లు ప్రింట్ చేస్తున్నారు. లాస్ట్ బిఫోర్ యియర్, మూడు సంవత్సరాల క్రితం ఎంసెట్ ప్రశ్న పత్రాల ప్రింటింగ్ కొరకు రు. 2 కోట్లు ఖర్చు చేశారు మీరు. ఈ సంవత్సరం కేవలం రు. 90 లక్షలతో ప్రింట్ చేయగలిగారు. ప్రింటింగ్ ఛార్జెస్ తగ్గాయా, లేక కాస్ట్ తగ్గిందా, లేక కరెంట్ ఛార్జెస్ తగ్గాయా? కేవలం ఒక మంచి ఆనెస్ట్ ఆఫీసర్ వుండడంవల్ల మూడు సంవత్సరాల క్రితం రు. 2 కోట్లు వున్నది యిప్పుడు రు. 90 లక్షలకు తగ్గింది. ఈ డిపార్ట్‌మెంట్‌లో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ప్రింటింగ్ విషయంలో ఎలకేషన్ కంటే ఎక్కువ ఖర్చవుతే ఏమి చర్యలు తీసుకుంటున్నారు? డబ్బంతా ఎక్కడికి పోతోంది?

అధ్యక్షా, నేను సోషల్ బాయ్‌కాట్ గురించి చెప్పాను. శ్రీమతి కొర్రమట్ల బుల్లెమ్మ, తిమ్మయ్యగారి పల్లె, షెడ్యూల్డ్ కాస్ట్ మహిళ. సెప్టెంబర్ 13 నాడు ఆమె చనిపోయింది. సోషల్ బాయ్‌కాట్ జరిగింది. తిమ్మయ్యగారి పల్లె కడప జిల్లాలో వుంది అధ్యక్షా. చివరకు ఎంత దయనీయమైన పరిస్థితి ఏర్పడిందంటే, ఆమె చనిపోతే ఆమె శవాన్ని స్మశానవాటికకు ఊరిలో నుండి తీసుకుపోవడానికి అక్కడున్న అగ్రవర్ణాల వారు అనుమతించలేదంటే ఈ రోజు అడ్మినిస్ట్రేషన్ ఎలా పని చేస్తోందో సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. దీనిపైన చర్చకు ఈరోజు కూడా అనుమతించనందుకు మాకు బాధగా వుంది. అక్కడి వారు యంఆర్‌వోకు, అక్కడి పోలీసులకు చెప్పారు. శవాన్ని తీసుకువెళ్లకుండా అడ్డగించిన వారి దగ్గరకు వారు ఇంతవరకు వెళ్లలేదు. పోలీస్ అడ్మినిస్ట్రేషన్ అంత గ్రేట్‌గా వుంది. అన్నిరంగాల్లోను ఈ పోలీస్ అడ్మినిస్ట్రేషన్ చేయవలసింది చేయడంలేదు. చేయకూడని పనులు చాలా బ్రహ్మాండంగా చేస్తున్నారు. చేయరాని పనులు బాగా ఎఫిషియెంట్‌గా చేయిస్తున్నందుకు పోలీస్ ద్వారా మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. చేయవలసిన పనులను పూర్తిగా విస్మరించినందుకు మా నిరసన తెలియజేస్తున్నాను.

(బెల్)

మీరు ఏవయితే ఆమోదం కోసం పెట్టారో వాటిని ఆమోదించడానికి యిక్కడ ఏమీ కనబడడం లేదు. మీరు టోటల్‌గా ఫెయిల్ అయినారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. చివరిగా చిన్న యిన్సిడెంట్ చెబుతాను. నిన్న ఎన్‌కౌంటర్ జరిగింది. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకుడు అందులో యిన్‌వాల్వ్ అయినట్లుగా తెలిసింది. క్రిమినల్స్‌కు ఎలా ప్రొటెక్షన్ యిస్తున్నారనేది తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ ప్రభుత్వాలు వుంటాయి, పోతాయి.
మ. 12.20

కాని మీరు చేసే ఈ పాపాలన్నిటికీ ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది. అమాయకులు బలవుతున్నారు.

అధ్యక్షా, నర్సరావుపేటలో కోడెల శివప్రసాదరావు గారి ఇంట్లో బాంబు పేలిన సందర్భంలో దోషులెవరో ఇంతవరకూ బయటకు రాలేదు. సిబిసిఐడి ఎంక్వయిరీ ప్రభుత్వమే ప్రకటించింది. దీని మీద ఎందుకు సైలెంటుగా ఉన్నారు? మరి కోడెల

గారు ఈ పార్టీ నుంచి వెళ్లిపోతారని భయంతో వారిని ఇక్కడే ఉంచాలనే ప్రయత్నమో ఏమో తెలియదు గాని ప్రభుత్వం మాత్రం ఎంక్వయిరీ ప్రకటించింది. మాకైతే అభ్యంతరం లేదు గానీ.. But these are all facts. ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తోంది. దీని మీద చర్యలు తీసుకోవాల్సిన పెద్దలే వారిని రక్షించడం, అమాయకులను వేధించడం, ఆ విధంగా ప్రభుత్వం పనిచేయడం మంచిది కాదు. ఇందులో న్యాయసమ్మతంగా చేయకపోతే ప్రజలకు ద్రోహం చేసినవారవుతారు. ఏవో మిషలతో, షెల్టరు తీసుకుని పార్టీలో ఉన్న క్రిమినల్సును పెంచి పోషిస్తున్నారు. దానికి నా నిరసన తెలియజేస్తున్నాను.

డా. కె. శివప్రసాదరావు :- అధ్యక్షా, రఘువీరారెడ్డి గారు మాట్లాడుతూ నరసరావుపేటలో మా ఇంట్లో బాంబులు పేలాయని అన్నారు. పేలిన మాట నిజమే. నేను మనవి చేసేది, అప్పుడూ చెప్పాను, ఇప్పుడూ చెబుతున్నాను, దానికీ నాకూ ఏమీ సంబంధంలేదు, నేను నిర్దోషిని అని చెప్పాను. సిబిసిఐడి ఎంక్వయిరీ జరిగింది. ఈ రిపోర్టు సబ్మిట్ చేసే సమయంలో హైకోర్టు సిబిఐ ఎంక్వయిరీ ఆర్డరు చేశారు. సిబిఐ ఎంక్వయిరీ ఆర్డరు చేశాక, సుప్రీం కోర్టుకు పోవడానికి పూర్తిగా అవకాశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్దోషులు బయటకు రావాలని, వాస్తవాలు ప్రజలకు తెలియాలని అపీల్‌కు వెళ్లకుండా, స్పెషల్ లీవ్ పిటిషను వేయలేదు. సిబిఐ ఎంక్వయిరీ జరుగుతోంది. బహుశా వారికి తెలిసినట్లు లేదు. ఎంతసేపటికీ ఏకపక్షంగా మాట్లాడటం, ప్రతీదీ రాజకీయం చేయడం వారికి అలవాటు. I am prepared to face the C.B.I. enquiry. I want the facts to come out అంత మాత్రం ఓపిక లేకుండా మధ్యలో దీన్ని గురించి మాట్లాడటం అనాలోచితమని మనవి చేస్తున్నాను. Let the facts come out. I am prepared to face the enquiry. I will face the enquiry.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, He has taken my name. గౌరవ సభ్యులు కోడెల శివప్రసాదరావు గారు నా పేరు తీసుకొచ్చారు. కోడెల శివప్రసాదరావు గారే ఇది చేశారని, వారిని ఇంతవరకూ జైలులో పెట్టలేదనీ, శిక్షించలేదని నేను మాట్లాడలేదు. నేను చెప్పింది కోడెల శివప్రసాదరావు గారి ఇంట్లో బాంబు పేలింది, వారు కూడా ఒప్పుకున్నారు, దానితో నాకు సంబంధం లేదని వారన్నారు. నేను దాన్ని గురించి పోవడం లేదు. కోడెల శివప్రసాదరావు గారు కూడా ఎక్స్ హోం మినిస్టరు. ఇప్పుడున్న హోం మినిస్టరు గారిని అడుగుతున్నాం ఎందుకు జాప్యం చేస్తున్నారు? కాలహరణం జరుగుతోంది ఎందువల్ల? ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సమాధానంలో చెబుతారని ఆశిస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, నేను చెప్పబోయేది దీనికి సంబంధించింది కాదు. నిన్న ముఖ్యమంత్రి గారు ఢిల్లీలో చెప్పారు. ఇప్పుడు హోం డిమాండు మీద చర్చ జరుగుతోంది. లా అండ్ ఆర్డరు సిట్యుయేషను గురించి క్లారిఫికేషను. స్టేట్ గవర్నమెంటుకు సంబంధించింది. జనరల్‌గా మాట్లాడతాను. ముఖ్యమంత్రి గారు వెస్టుబెంగాల్ సిట్యుయేషను గురించి మమతా బెనర్జీగారితో , అద్వానీ గారితో మాట్లాడుతూ, {Reading out from the Hindu} "While describing the situation in the State as very serious, Mr.Naidu said the first priority of the Centre should be to explore ways of restoring peace there. Political violence is there in West Bengal. Our first duty is to make efforts for restoring peace and uphold the law and order there." అంటే ఎన్.డి.ఏ. కానిస్టిట్యుయెంట్‌గా మాట్లాడినట్లుంది. He told the reporters after meeting Advani. తర్వాత మమతా బెనర్జీ గారంటారు "Mamatha said that she had received moral support from Mr.Naidu" హోం మినిస్టరు గారిని క్లారిఫికేషను అడుగుతున్నాను. ఆర్టికల్ 356 ఇంపోజ్ చేసి, ఎక్కడైనా స్టేట్ గవర్నమెంట్సును డిస్‌మిస్ చేయడానికి మేము పూర్తిగా వ్యతిరేకమని చెబుతున్నారు చాలాసార్లు తెలుగుదేశం పార్టీ నాయకులు. అటువంటి ఆలోచన మార్చుకున్నారా? లా అండ్ ఆర్డరు సిట్యుయేషను వారంట్ చేసినపుడు సెంటర్ ఇంటర్ఫియర్ కావడం అవసరం అంటున్నారు. ప్రస్తుతం వెస్టు బెంగాల్‌లో ఉన్న సిట్యుయేషను.... Does it warrant interference of the Union Government under Art.356? రిప్లయి చెప్పేటప్పుడు ఇది కూడా చెప్పండి.

(ప్రేం సింగ్ .. హిందీ ...)

మ.12.40

He did not receive the full report that fake currency is routing through Bihar and Uttar Pradesh by ISI agents.

**(HINDI)**

**శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :** అధ్యక్షా, ఈవాళ శుక్రవారం, 'నాన్-అఫిషియల్ బిజినెస్' మధ్యాహ్నం 12.00 గంటలకు మొదలు కావాలి. ఇప్పుడు 12.50 అయింది, ఇప్పటికే 50 నిమిషాలు ఆలస్యమైంది. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, వెటరన్ పార్లమెంటేరియన్, .............

( మైక్ కనక్షన్ తొలగించబడింది)

**ఛైర్మన్ :** ఒక్క నిమిషం నేను చెప్పేది వినండి

**శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :** ఈ మాత్రానికే మీరు మైకు కట్ చేయడం ఎందుకు సర్? నేను చెప్పేది కంప్లీట్ కానీయండి. నేను కేవలం క్లారిఫికేషన్ మాత్రమే అడుగుతున్నాను. .......

DR.Y.S.RAJASEKHARA REDDY: He is seeking only clarification from the Chair. Please give clarification.

మ. 12.50

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- అధ్యక్షా, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ ఆచార్య ఎన్.జి. రంగా గారి జయంత్యుత్సవాలు జరపడానికి నిర్ణయించారు. నాన్ అఫీషియల్ బిజినెస్ క్రింద గత శుక్రవారము చర్చ చేయడానికి ఇనిషియేట్ చేయడం జరిగింది. నేడు మీరు డిమాండ్స్ టేకప్ చేశారు. మాకభ్యంతరం లేదు. మనం రిజొల్యూషన్ మూవ్ చేశాము కాబట్టి ఈ రిజొల్యూషన్ని, గవర్నమెంట్ అఫీషియల్ రిజొల్యూషన్గా తీసుకొన్నా మాకభ్యంతరం లేదు. మీ ద్వారా లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి గార్ని అడిగేదేమంటే మీరు ప్రభుత్వ పరంగా అఫీషియల్ రిజొల్యూషన్ గా తీసుకొంటారా ?

శ్రీ వై.రామకృష్ణుడు :- గత శుక్రవారము దీనిపై డిస్కషన్ స్టార్ట్ అయ్యింది. ఈ రోజు శుక్రవారము కాబట్టి, స్పీకర్ గారు డిమాండ్స్ పై చర్చ జరిగిన తరువాత ఈ ఇష్యూని చర్చకు తీసుకొంటారని అనుకొంటున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- ఈ రోజు శుక్రవారము. నాన్ అఫీషియల్ బిజినెస్ తీసుకోవాలి కదా.

ఛైర్మన్ :- శ్రీ సురేష్ రెడ్డి గారు ఇంతకు ముందు డిమాండ్స్‌పై చర్చ కొనసాగించాలని స్పీకర్ గార్ని అడిగారు. ఆ విధంగా డిమాండ్స్‌పై చర్చిస్తున్నాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- డిమాండ్స్ అయిన తరువాత డిస్కషన్‌కి తీసుకొంటూరు కదా.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు. )

మేడమ్ స్పీకర్ :- ఈ రోజు గం. 11.30 ని. లకు నాన్ అఫీషియల్ బిజినెస్ టేకప్ చేసేవారము. సూర్యప్రతాపరెడ్డి గారు లేరు. ఆయన ఆసుపత్రిలో ఉన్నారు. కె.ఆర్. సురేష్‌రెడ్డి గారు వచ్చి నాన్ అఫీషియల్ బిజినెస్ టేకప్ చేయవద్దని, డిమాండ్స్ పై చర్చకి వెళదామని అన్నారు. డిమాండ్స్ పై చర్చ తీసుకోవడం జరిగింది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- డిమాండ్స్‌పై చర్చ తరువాత నాన్ అఫీషియల్ బిజినెస్ తీసుకొంటారా ?

మేడమ్ స్పీకర్ :- నాకు అబ్జక్షన్ లేదు.

**SRI ASADUDDIN OWAISI:** Madam Speaker, I will first speak on the police administration. The Demand No.XII introduced by the Hon'ble Minister for Home will have a very heavy burden on the exchequer. It is equivalent to a demand of a medium size eastern european country. He has not made any rationale approach. This demand seems like a demand of a trade union of a factory. In the statement given by the Minister it was not shown as to how the demanded amount would be utilsed under various heads. It appears that as if the demands are prepared by the police officers - top ranking police officers and the Minister is demanding the same as a standing counsel of the department. This clearly establishes that the defacto government is police and there is substance in course which proves that there is "Police Raj" in the State. The Government cannot act against the wishes of the police force. One biggest and the latest example is the denial of judicial probe into the Basheerbagh police firing . The firing took place at the behest of the top police officers who were present at the sight. The Home Minister is trying to protect some people but the whole world knows who is that A.C.P. The people know the name of the I.P.S. Officer who ordered for firing and that police officer is always in the habit of telling the police force to fire in any issue. He has such a record to his credit. Being a parliamentarian, I do not want to name him here because he cannot answer me back. But if judicial probe is ordered and if I am called, I will name all those officers.

My learned friend, Mr.Nagender is not here right now. In the last assembly sessions he had recommended for a special allowance for the police who were working on the Assembly bandobust duty. But, in this Assemly session, poor Nagender was beaten by the same police for whom he had recommended. I am sure that next time Mr.Nagender will not show this kindness.

Para 1.1 of page four of the Police Administration Demand is highly misleading in order to say that law and order is well maintained. Infact, worst law and order is prevailing in the State than any other State in India. It is very surprising. There is a saying in urdu.

جو لوگ شیشوں کے گھروں میں رہتے ھیں وہ دوسروں کے گھروں پر پتھر نہیں مارتے -

The learned Leader of the Opposition raised a very important point when you were not in the chair. The Member of Parliament of Telugu Desam Party has given a press statement stating that certain districts in West Bengal should be called as " Disturbed Districts ". I would like to inform the Home Minister that they have created a precedent and in legal terminology it is called " opening of flood gates ". Your Member of Parliament has asked the Central Government to declare certain districts of West Bengal as disturbed districts. What about the districts of Telangana? What about the areas in Rayalaseema? Tomorrow, if some political party raises this bogie and demands that certain districts in Andhra Pradesh should be declared as disturbed districts, what will be the answer to that question? How you will face that criticism? You have to have some responsibility. Day in and day out, the Hon'ble Chief Minister says in this august House that some parties are adopting different policies for different states. Now, this Government is also adopting different policies and changing colours. It is operating different musical tones.

మ. 1.00

The para one is also equally misleading to say that the agitation with regard to the power tariff hike is due to political parties and other groups. The agitation is a people’s movement, the agitation is by the masses. It is of the masses and by the masses. I hope that the police department would not enter the realm of what the political parties should do and should not do. Whenever there is a discussion on the naxalite problem the quotations of Mao are referred to in this august House. Mr.Mao said that the gun is not important but the man behind the gun is important. Why is that the people are taking gun? Why is that people want to kill and get killed? It is because in Telangana the farmers are committing suicides and land reforms were not taken place properly. There is unemployment on a large

scale. What is the alternative? The people either have to commit suicide or go and join all those groups and get killed or kill some body. As long as it is treated as a law and order problem, these activities go on increaseing.

I have gone through the budgetary document which is given to us. It is very clear that for the last three years the police department has the distinction of spending more than Rs.90-00 crores than the amounts voted by this august House. If we go through the budget document we can understand the same. This year the Finance Minister has presented a zero based budget. I will wait for the next year and see as to whether they will exceed the voted amount or not.

Mr.George Fernandes, the Union Defence Minister stated that one of the reasons for extremist activities in the country was unemployment. The Chief Minister has assured on the Floor of the House that fake encounters would not take place. But, fake encounters are still being continued. The violence by both the naxalites and police is creating havoc in the society. The Central Government is ready to talk with the Hizbul Muzahideen, though, they have doubt that it would be a futile exercise. But, it was appreciated not only by the people of this country but internationally various countries hailed the decision of Government of India. When the Government of India would like to have a dialogue with the Hizbul Muzahideen, why can't we talk to the sons of our soil? Are they worse than the persons of the Hizbul Muzahideen? They are definitely not worse than them. The Government can have dialogue with them. Day in and day out we quote various instances in this House. In South Africa Mr.Nelson Mandela was once branded as a terrorist. But, now he is being considered as Father of South Africa. Take the example of Ireland. What happened? Those leaders are now running the Government in northern Ireland. There are various examples. First of all, the Government should stop the fake encounters and an atmosphere be created wherein a dialogue can take place. When the Home Minister stands up to give his reply let him reply to the specific issues raised by me.

In page five of the document it has been stated that due restraint is being maintained in dealing with the power agitators by using only minimum force. This is highly misleading. The killing of persons, lathi-charge on women and injuring the masses involved in the power agitation can, never, be considered as using minimum force in a civilised society.

Please refer to para 1.4. Infact, it is the police department which is supporting the ruling party. They have backed the culprits and to make an eye wash, cases are booked against the victims and as a result of which, there is high rate of acquittals. I can say with authority that the police officials are not submitting the copies of statements of witnesses recorded under section 161 of Cr.P.C. along with the remand of accused as required under section of 167 of Cr.P.C. They are preparing fabricated statements according to their convenience. Unfortunately, the concerned authorities are also not insisting on the essential requirements of law. Please take the example of the Capital City. Yesterday,

our party worker was murdered. Atleast four warrants are issued against the particular offender but he moves around freely. He committed the murder at 9'o clock in the morning when the deceased was returning home after dropping his kids at the school. The modus operandi of this offender is to commit a murder and go to the court and surrender himself. In four cases non bailable warrants are pending against the offender. When I represented the matter to the concerned police officials they have said that four parties were sent to apprehend the culprit. The people who commit murder are put in jail and after sixty days they will come out and resort to their old practices. All these rowdy-sheeters are creating havoc in the City. Is there no way to stop them? To stop such things, the police officials should immediately file chargesheets. Let the Home Minister instruct the Public Prosecutors to object for the bail petitions whenever they are filed in courts of law.

Paras 1.5 and 1.6 mentions about the communal tensions and I.S.I. activities. From our party, I demand that I.S.I. activities should be curbed. We will support the Government for taking necessary measures in this regard. But at the same time, the Government should not create a stereo type of music by saying that the Muslims are going towards I.S.I. It is totally wrong, it is a misconception. It is casting aspersions on our integrity. It is a false allegation. It is nothing but generalisation of the entire muslim community. Under the name of I.S.I. the innocent Muslims are being harassed. The madarassas are being raided in the mid-nights.

The Superintenden of Police , Nizamabad, is against the muslims. For every fifteen days or one month hewill issue one statement. If we read that statement,we can find that it pinpoints the muslims and says that the muslims are responsible for each and every thing. Kindly restrain him. If any detailed statement has to be giThe Superintendent of Police, Nizamabad is against the muslims. For every fifteen days or one month he wven the D.I.G. Hyderabad Range is there and if he cannot give a statement, I.G. is there and then D.G.P is there to give statements. Alternatively, the Home Minister can give statements. If he wants a transfer to Delhi, I request the Home Minister to recommend his case for transfer to C.B.I. for controlling I.S.I. activities. Whom he is trying to please? Which Union Minister is he trying to please? In whose Union Minister's good looks he wants to remain? But, he should remember that he owes a duty towards the people. He has taken oath to discharge his duties in an impartial way and not to issue general statements.

Para 1.7 mentions about the students' activities. The legitimate demands of students are being misbranded. I would like to inform my learned Minister that the demands of the students are legitimate. Due to the unnecessary interference, the students are being arrested by booking cases against them. It is highly objectionable. The Government should not forget that if the students are unnecessarily harassed then they may likely to join the groups of extremists.

The paras 2.1 to 3.3 are statistical.

I don't know how you have given all these figures when there were no offences and when there was drop in rape cases and increase in recovery of goods stolen. These are all statistical jugglery. Nothing more than that. Safety - if you take up news-paper, there are instances. There is a heavy increase of crime. But the police claims that the figures are coming down.

Regarding para 5.1 relating to Forensic my request to the Hon'ble Home Minister is that Forensic Laboratories are working as part of the Police Department. Presumably its reports are biased and prepared according to the wishes of the higher police officials. The Laboratory should work as an independent Laboratory. There are a number of instances. I don't want to go into them in detail.

Regarding para 7.1. MYTHRI I would like to state that Mythri is a mishree to me. The Hon'ble Minister has not made any improvement of it though it was established on 5/4/2000. Mythri consists of Minister, Ruling Party Members, Informants, witnesses of police and Chenchas of police. They are not doing any work but acting as collection agents,making dominance in localities, harassing petty traders by showing their identify cards. This is the work of Mythri. Before it was formed also, we requested the higher officials to ensure that good people are taken in this Mythri Committee because the purpose for which it is established is that peace should prevail and there should not be any breach of peace and whatever problem that arises can be dealt in a nice way. But Mythri Committee purpose has failed. I request the Hon'ble Minister to kindly abolish the Mythri system.

Regarding para 9.1. Police Vehicles I want to say that in the early morning I want the Hon'ble Minister to come with me. We will stand near my house. There is a St. Pauls School. Police vehicles are being used to drop their children at this school. If you go to cinema theatres, you find that ladies are coming in Government vehicles and watching cinemas. If you go to restaurants in the night you can see that the higher officials coming in the police department cars. Who are they, Madam Speaker? Are they above law? Can they abuse or misue all the privileges? In fact, these are not privileges. The vehicles are being given to them to ensure that law and order is maintained. This is how the vehicles are being used. In front of Abids PS a jeep or car is parked. It is one way. Early morning it leads to a lot of chaos. People have to criss-cross with police vehicles here and there.

Regarding paras 14.1 to 17.1 - Madam Speaker, my point is that these Forces are unnecessary. Home Minister Shab - you talk about dealing with extremists. Task Force is there. SIT is there. These are all burden on the Exchequer. Last time also I had referred to a judgment of the High Court. This time also I would like to refer to the same once again-1996(2) ALT wherein Hon'ble Mr. Chief Justice Mishra and Justice Sri Syed Saddat Hussaini delivered a judgment on 1st day of

August, 1996. Sri A.Omkar was the Commissioner of Police. The High Court has categorically said: 'Task Force has no jurisdiction to entertain the complaint or depute an Inspector of Police to conduct an enquiry even without registering the complaint.' Madam Spleaker, I want to send a xerox copy of the whole judgment to the Hon'ble Home Minister through you. Let him see. Will the Hon'ble Home Minister be kind enough to show what is the Task Force doing? At least you define the work of SIT. There is an ISI Cell also. What is the ISI doing? There are so many Forces in the Police department. They are all burden on the Exchequer. The Task Force is now interfering with civil matters. People are going to them. I would like to refer to a recent example. For a dispute over Rs.12.00 lakhs a person has gone to Task Force. They said that they would solve the problem. They further said, 'But you give us Rs.3.00 lakhs. One lakh will be taken by one Mustaff Khan, one lakh will be taken by one Mr. Farooq and one lakh by Task Force Inspectors.' Are they Commission Agents? This is what the Task Force doing. I want to know from the Hon'ble Minister who is this Mustaffa Khan. How could they decide all disputes? The people like them with the patronise of the Police department, are creating havoc in the civil lives of the people. The Commissioner of Police, concerned DCP and Joint Commissioner are in their pockets. Thay can do anything they want. This is totally wrong. If you support these people, one day Hyderabad will turn into Bihar. You kindly control all these so-called Mustaffa Khan and rowdy elements.

Madam, there is no mention to improve moral standards in the police. The common man cannot go to the police station without an MLA telephoning to the concerned Inspector in advance saying, 'this person is coming to you. You kindly look into and register a case and catch the culprits.' Why is MLA telephoning? You have a chart in the Police Station saying, P stands for Politeness, O stands for obedience, L stands for Loyality, I stands for integrity, C for Courtesy and E for Efficiency. It is all on paper only. In reality, the common man cannot go to the Police department. He is afraid of the police. But the rowdy sheeters are not at all afriad of the police. They know for a fact that they can commit murders and talk to the Inspector. They say, 'Why do you waste your time? I come to a certain place and I surrender myself. You show that you have arrested me.' This is happening in the Police department. These things should be stopped. You ensure that the criminals who commit murders or dacoities are arrested. Not that they are to surrender. This is a stigma on the Police Department. If a criminal goes to Court and surrenders himself, it is a stigma on the Police Department as a whole.

Regarding Rowdy-sheeters I want to say something. Police Standing Orders are there. The Hon'ble Home Minister can go through Standing Order No. 742. It says, 'who are rowdy sheeters?' Sub-section (2) of SO.741 says, 'When retention of history sheet is considered necessary after two years of registration, orders of a Gazetted Officer must be taken for extension of the period in the first instance upto the end of next December and for further annual extensions.' Whether any extensions are being made? Whether the Gazetted Officers are being informed or not? Another important issue is - Standing Order No.737 speaks about period of retention of history sheets of suspects. History sheets

of suspects shall be maintained from the date of registration upto the end of December and after which the order of Gazetted Officer as to the dis-continuance or retention for a further period shall be obtained. In all how many rowdi sheets are there? How many rowdy sheets have been closed? How many rowdy sheets are opened? From 1991 onwards, they are mostly on political grounds. These people are innocent people. They have a right to lead normal life. I request the Hon'ble Minister to kindly act on his own Standing Orders and close the history sheets. My suggestion to the Government is to amend Section 498. You make it compoundable. It has become like an AK.47 in the hands of Mahila Mandals. Muslim Divorce Act, 1986 - Protection of rights of Muslims is there.Sub-section 3 says that where an application has been made under sub-section 2 by a divorce woman, the Magistrate may if he is satisfied where her husband is having sufficient means grant maintenance. It is there in the section. Mahila mandal people barg inside the house of husband get arrested the old people and take whatever in their possession and then the Police department assumes the powers of Magistrate. I request the Hon'ble Home Minister to tell Anti Corruption Department to create a Women Cell in South zone or North zone.

Coming to Administration of justice I would like to say that the Magistrates are not being provided with latest enactments and the rules. The Magistrates are not even provided with Government Gazettes in time. They are not provided with Fax machine. Still in Criminal courts in mofussil there are no proper ventilation, air and water. Frequently power will break down. I am able to say all these things because recently you have booked so many cases against me and I had to go three or four times in a month. The facilities in Sessions Court and District Courts are also not as per the present day standards. The judges in the High Court have been given all these facilities. There is a proposal now to give them new cars. I am not against that. But the District Judges should be given the same facilities as that of Ministers of State and Sub-judges be given at least the facilities that are being given to IAS officers. You give them some computers also for their offices. What is the fate of Special Courts? What is happending? The Hon'ble Minister should reply all these. What progress has been made regarding non-banking companies? Hallpall is there. So many happened. They are due to the people Rs.5.00 crores. These people are out now. They have got the bail. They are not behind the bars. What property have you unearthed so far? Nothing has happened. People are afriad. People are dying outside. They have lost their hard-earned money. I request the Hon'ble Minister to kindly look into this.

Administration of justice in Secunderabad is another item in the budget. In Secunderabad more than Rs.5.00 crores - Rs. 10.00 crores worth of matters have been decided. If you go inside Secunderabad Civil Court, you cannot find any light there. You cannot find a fan there. Even the benches are in a dilapidated condition. You are taking court money. You are increasing pecunary value. When I ask the Minister, he says, 'what can I do? I cann't do anything. Money goes to the court.' That is not the answer. We have all the rights. This august House is passing the Budget and

we have the right to know - how that money is being spent. What facilities you are giving to them. I hope the Hon'ble Minister will look into it and take into account. Let the Hon'ble Minister come with me to all the police stations in the old city and see the conditions there. For example if we go to Khallapathar PS or Rain Bazar PS, the poor Inspector cannot move his legs. If you go for zero-based Budget, there is no need for Santoshnagar Police Station. You kindly divide Madannapet and Kanchanbagh because Shalibanda Police Station is not even ten furlongs. You divide that as Mughalpura and Samsheer Gung. You kindly apply your mind to all these proposals and if you think that if they are necessary, you save some money and for God's sake, open a dialogue with extremists. I do not want another Rs.90.00 crores to be expended from the Exchequer in this respect.

I thank you for giving me this opportunity once again.

మ.1.20

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, పోలీసు పరిపాలన పరిపాలనకు సంబంధించిన డిమాండ్స్‌పై చర్చకు వచ్చేముందు పోలీసు వ్యవస్థగురించి రెండు మాటాలు చెప్పాలి. పోలీసు వ్యవస్థ ఆధునీకరించబడిందో, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన పోలీసులు మాదిరిగా ప్రవర్తించాలని వారికి శిక్షణ ఇవ్వడం మనం మరచిపోయామేమో అనేది ప్రజల్లో వస్తున్న ప్రధాన అనుమానం. ఆంధ్రదేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయినదని, దేశవ్యాప్తంగా అరాచకం ప్రబలుతుందని మాటలు చెప్పి ఇప్పుడు ఇక్కడ ఉన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ''చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్నట్లు'' వీరు అధికారంలోకి వచ్చారు. పోలీసు వ్యవస్థ తీరు ఎలా ఉందనేది మనందరికీ అర్థమవుతూనే ఉంది. మిత్రులు అనేక విషయాలు చెప్పారు. చినగంజాంలో కాల్పులు ఎందుకు జరిపారు? అంగన్‌వాడీ కార్యకర్తలను గుర్రాలతో ఎందుకు తొక్కించారు? ఉస్మానియా యూనివర్సిటీలో డిమాండ్స్ అడుగుతుంటే పశువులను బాదినట్లు ఎందుకు బాదారు? ఇవన్నీ పోలుసులు చేస్తున్న చర్యలే. అవన్నీ ఎందుకు చేస్తున్నారు? Is it because of lack of training? లేకపోతే వారు ప్రజలను సరిగా అర్థంచేసుకోలేదా? భారత రాజ్యాంగంపైన ప్రమాణంచేసి ఖాకీ డ్రెస్ వేసుకుని ఆ రాజ్యాంగాన్నే వారు అవమానపరుస్తున్నారు. ఈ డిమాండ్స్‌పై చర్చించేప్పుడు అనేక విషయాలు ఆలోచించాలి. అప్పుడే హోంమంత్రిగారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువచ్చినట్లవుతుంది.

పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇంటలిజెన్స్ వింగ్ ఉన్నది. ఇంటెలిజెన్స్ అంటే డిపార్ట్‌మెంట్‌లో అత్యున్నతమైన ఆర్గాన్. పాపం ఈ ఆర్గాన్ పనిచేస్తుందో, లేదో తెలియదు. ఉదాహరణకు బషీర్‌బాగ్‌లో ఆందోళనకారులు రాళ్లు తీసుకుని వచ్చారని హోంమంత్రిగారికి వీరు చెబితే పాపం వారు నమ్మారు. ఏ తల్లి అయినా పిల్లవాడిని కొడుతున్నప్పుడు వాడికి నేచురల్‌గా దొరికేది క్రింద నేల మీద ఉన్న రాయి మాత్రమే. ఆవిధంగా క్రింద ఉన్న రాళ్లను వారు తీసుకుంటే వారందరూ రాళ్లు తీసుకువచ్చినట్లు చెప్పారు. ప్రజలు ప్రభుత్వానికి పిల్లలలాంటివారు కారా? ఏ తల్లి అయినా పిల్లవాడిని కాలుస్తుందా? పైగా వారిపై మీరు ఉగ్రవాదులని ముద్రవేశారు. అసలు ఉగ్రవాదం అనేది ఎట్లా వస్తుంది? మీ ఇంటలిజెన్స్‌కు చిత్తశుద్ధి ఉందా? ఉగ్రవాదులంటే ఎవరో తెలుసా? బూటకపు ఎన్‌కౌంటర్లతో మసిపూసి మారేడుకాయను చేస్తున్నారు. పాపం బాలస్వామి కాంగ్రెస్ కార్యకర్త. తీరాచూస్తే అతనికి కమ్యూనిస్ట్ జెండా కప్పారు. నాకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఆయన సి.పి.ఎం. కార్యకర్తని చెప్పారు. దీనినిబట్టి మీ ఇంటలిజెన్స్ ఎంత గొప్ప ఆర్గానో అర్థమవుతుంది. దీనికి అర్జంటుగా ఆపరేషన్ చేయండి, బైపాస్ సర్జరీ చేయండి. లేకపోతే మిమ్మల్నే ఇది ముంచుతుంది. ఏ ప్రజాస్వామ్యం పేరుచెప్పి మీరు అధికారంలోకి వచ్చారో అది మరచిపోతున్నారు. కీర్తిశేషులు ఎన్.టి. రామారావుగారు చెప్పిన మాటలు మీరు మరచిపోతున్నారు. అది మీరు గమనించటంలేదు. మీరిలాగే కొనసాగితే భవిష్యత్తులో మీకు ఎదురయ్యే పరిణామాలపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని వారెవరూ '' అయ్యో వారికి ఇట్లా జరిగిందంట'' అని

అనుకునే పరిస్థితి కూడా ఉండదు, because your`s is a regional party. అందుకే మీరు మరొకసారి మీ పోలీసులవారికి చెప్పాల్సినవి సక్రమంగా మరొకసారి చెప్పాల్సిన అవసరం ఉన్నది. మీరు ఆవిధంగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది.

పోలీసులు ప్రజాస్వామ్యయుతంగా ఆలోచించటంలేదు, ప్రజాస్వామ్యయుతంగా నడవటంలేదు. పోలీసులు ఏమంటారంటే ప్రజాఉద్యమాలపట్ల తాము సక్రమమైన పద్ధతిలో వ్యవహరించామని అంటున్నారు. నోట్‌ను ప్రింట్ చేసేముందు దీంట్లోని స్క్రిప్ట్‌ను హోంమంత్రిగారు చూశారో, లే దో! దాంట్లోని పేజ్ నంబర్.6లో ఏముందో హోంమంత్రిగారు దయచేసి గమనించాలి. ''ఆందోళనకారుల విషయంలో పోలీసులు కనీస బలప్రయోగంతో మాత్రమే తగిన రీతిలో నిగ్రహంతో వ్యవహరించారు'' అని ఉంది. ఇంతకంటే సిగ్గుమాలిన చర్య మరొకటి ఉందా? మీరు కాల్చటంవల్ల ఎంతమంది తుపాకీగుళ్లకు గురయ్యారు? ఎన్ని ప్రాణాలుపోయాయి? చనిపోయినవారు ఎవరు? దళితులు కారా? రోజూ దళితులగురించి మొసలి కన్నీరు కారుస్తారు. వీరు ఆ దళితులను కారా? చనిపోయినవారికి కనీసం ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వలేదు. పోలీసు అఫిషియల్స్ కాల్పుల్లో చనిపోతే వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తారు కదా? ఈ కాల్పుల్లో చనిపోయినవారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వకూడదని ఉందా? దానికి మీ వద్ద ప్రత్యేకమైన చట్టం ఏదైనా ఉందా? ఈ విషయం ఒక్కసారి ఆలోచించుకోండి. మేము ఎంతచేసినా సరిపోతుందనుకుంటే ప్రజలు మిమ్మల్ని క్షమించరని గతంలో కూడా ఒకసారి చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. గ్రామాలలో ఒక సామెత ఉంది. పటేల్, పట్వారీలు గ్రామపెద్దలు. ''పటేల్, పట్వారీలు ఇద్దరూ నా ప్రక్కనే ఉంటే నన్నెట్లా కొడతావు మగడా అందట ఒక భార్య భర్తతో '' అన్నట్లుగా ఇది ఉంది. పోలీసు వ్యవస్థను మీరు ఈరకంగా పెంచితే చివరకు అది మిమ్మల్నే తింటుంది.
మ. 1.30

కుల వివక్షతకు గురైన వారు వచ్చినప్పుడు కూడా విపరీతమైన పద్ధతుల్లో దారుణంగా దాడి చేశారు. అందుకని ఈ విషయాలను మరొకసారి ఆలోచించండి. జాతీయ స్థాయిలో చర్చ పెడతామని అన్నారు, ఆ చర్చ ఏమైందో నాకు తెలియదు. తేజ టి.వి.వివరాలన్నింటినీ ప్రజలకు తెలియజేసింది. గౌరవ హోంమంత్రిగారికి నాదగ్గర ఒక ఫోటో ఆల్బమ్ వుంది, దీన్ని ఆయనకు పంపిస్తాను. అందులో చాలా వివరాలున్నాయి. మీ పోలీసుల వీరత్వం ఏమిటో తెలుస్తుంది, ఆటో వెపన్స్‌తో కాల్చారు, ఇప్పటివరకు ప్రపంచంలో పరిపాలకులను ఆటో వెపన్స్‌తో కాల్చిన ఘనత మీకే దక్కుతుంది. మీరు ఎంత పవిత్రులమనుకున్నా, మీ రక్తసిక్తమైన హస్తాలను కడుక్కోలేరు. దయచేసి ఇప్పటికైనా సరే కాల్పుల్లో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి, న్యాయ విచారణ కోసం సిద్ధంకండి. మీకు ఏమైనా చిత్తశుద్ధి వుందో లేదో, మీ పోలీసులు ఏవిధంగా వ్యవహరించారో అంతా బయటకు వస్తుంది.

ఉగ్రవాదం గురించి చెబుతున్నారు. ఉగ్రవాదాన్ని భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారు. ఈవిషయం గురించి పోయిన సారి హౌస్‌లో కూడా చర్చించాం . చర్చలకు రండి, మేము సిద్ధమేనని ప్రభుత్వం వారు చెప్పారు. దీని గురించి పెద్దపెద్ద అక్షరాలతో అన్ని పత్రికల్లో వచ్చింది. అన్ని వర్గాల ప్రజలు వస్తే, ఆఖరికి గద్దర్ కూడా వచ్చి ఇది దుర్మార్గమైన చర్య, మూడు నెలల నుంచి ప్రజలను హింసిస్తున్నారు, పెంచిన విద్యుత్ భారం సరైనది కాదని చెప్పారు. మన హైటెక్ ముఖ్యమంత్రికి అయితే అది ఉగ్రవాదం వైపు పోయినట్లట. ఏమండీ, మీరు ఇచ్చిన సవాలు ఎక్కడికి పోయింది? జనజీవన స్రవంతిలో కలవమని చెప్పారు. చిత్తశుద్ధి వుండి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి? అందుకోసం మీరు ఏమి చేశారు? చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముతున్నారు, మసి పూసి మారేడు కాయలను అమ్ముతున్నారు ప్రజలకు. మిమ్ములను ఈ తెలుగు జాతి క్షమించదు, క్షమించదు, ఇది గమనించవలసిన అవసరం వుంది.

ఉగ్రవాదం అన్నది ఎక్కడి నుంచో వచ్చిందనట్లుగా చెబుతున్నారు. ఎక్కడి నుంచో రాలేదు, అది మన విధానాల వల్లే వచ్చింది . ఒకవైపు భూసంస్కరణలను అమలు చేయడంలో త్తశుద్ధి లేదు. 16 లక్షల ఎకరాల మిగులు భూమి తేలితే 6లక్షల ఎకరాలను పంచామన్నారు, అందులో రెండున్నర లక్షల ఎకరాల విషయం కోర్టుల్లో వుంది.సామాజికంగా వ్యవసాయ కార్మికులకు,

కూలీలకు వెసులుబాటు వస్తుందా? కొనుగోలు శక్తి పెరుగుతుందా? వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందా? అది గమనించాలి. భూసంస్కరణలను బుట్టదాఖలు చేసి మళ్లీ ఇపుడు కార్పోరేట్ వ్యవసాయ విధానం అంటున్నారు. ఈరోజు వున్న పరిస్థితుల్లో తీవ్రవాదాన్ని ఎంతసేపూ ఎదురు కాల్పులతో, ప్రక్క కాల్పులతో అణచి వేస్తామంటే అది అణగిపోదు. మీరు దీన్ని సోషియో ఎకనామిక్ ప్రాబ్లమ్‌గా పరిశీలించాలి. అపుడు మాత్రమే ఇది పరిష్కారం అవుతుంది గాని మరొకటి కాదని మనవి చేస్తున్నాను. మీరు ఎన్ని నీతులు చెప్పినా సరే మీరు చేస్తున్న దాంట్లో చిత్తశుద్ధి లేదు. మీరు అనేక సెమినార్లు పెట్టారు, మీ సెమినార్లలో ఎవరేమి చెప్పినా, సబ్‌కా సున్‌నా, అప్‌నా కర్‌నా అని ఉర్దూలో ఒక సామెత వుంది, తమరు చేసేది చేస్తున్నారు. తుపాకులు ఎక్కుపెడుతున్నారు, ఆటో వెపన్స్‌తో కాలుస్తున్నారు.

రాజ కీయ వైషమ్యాల గురించి, రాయలసీమ అదేవిధంగా మిగతా ప్రాంతాల్లో వుండే పరిస్థితుల గురించి మిత్రులు చాలా చెప్పారు, నేను అటువైపు పోవడం లేదు. ఒక్కటి మాత్రం చెప్పదలుచుకున్నాను. ఏ వైషమ్యాలు లేని మా జిల్లా లాంటి జిల్లాల్లో కూడా పరిస్థితి ఎలా వుందంటే, ఎవరు తెచ్చారు దరఖాస్తు, వెంటనే ఫోన్ వస్తుంది, దరఖాస్తు కంటె ముందే ఫోన్ వసుంది. ఏ రకమైన గ్రావిటీలో ఏ గ్రీవెన్సెస్‌తో అఫెన్స్‌ను రిజిస్టర్ చేయాలో చూసి పెడుతున్నారు. దుర్మార్గమైన పరిస్థితి వుంది. అసలు పోలీసులు కూడా అక్కడ వ్యవహరించలేదు, మీ కార్యకర్తలే వ్యవహరిస్తున్నారు. మొన్న మా ఎస్.పి .గారితో చెప్పాను, మా ఎస్.ఐ .ఒకాయన ఉన్నారు, ఆయన పేరు అవసరం లేదు గాని, ఈయనను తెలుగుసేనకు పంపించండి, లేకపోతే యూనిఫార్మ్ మార్చి పచ్చ చొక్కా తొడిగి పంపించండని మా ఎస్.పి.గారితో చెప్పాను. ఇంత దుర్మార్గంగా వుంది పరిస్థితి. వ్యవసాయ కార్మికుడు, కూలీవాడు, పేదవాడు, దళితుడు అవసరం వుండి పోలీసు స్టేషన్‌కు పోతే వాడిని ఎక్కడో ప్రక్కన కూర్చోబెడుతున్నారు. ఎన్నో తప్పుడు పనులు చేసిన తెల్లబట్టలు వేసుకున్న దుర్మార్గులు పోతే ఛైర్ వేసి కూర్చోబెడుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 53 సంవత్సరాల తర్వాత, 13 సంవత్సరాల హైటెక్ పరిపాలన వచ్చిన తర్వాత వచ్చిన ప్రగతి ఇది. దీన్ని గమనించకుండా పోతే తప్పకుండా గతంలో కూడా చెప్పాం . ఇపుడు రాజకీయ వైషమ్యాలు కాదు, మీ పోలీసులు రాజకీయ మోచేతి నీళ్లు త్రాగుతున్నారు. దీన్ని రూపుమాపితే వ్యవస్థ మన కంట్రోల్‌లో ఉంటుంది, లా అండ్ ఆర్డర్ మన కంట్రోల్‌లో వుంటుంది.

మత వైషమ్యాలు బొంబాయిలో జరిగినా హిందువులందరికీ సంబంధం ఉండదు. ఐఎస్ఐ కార్యక్రమాలు ఇక్కడ జరిగినా ముస్లింలందరికీ సంబంధం ఉండదు. ఎక్కడో ఒక దుర్మార్గమైన సంఘ వ్యతిరేక శక్తులు చేస్తున్న దానిని ఖచ్చితంగా ఎదుర్కోవలసిన బాధ్యత పోలీసుల మీద వుంది. మసీదులు, చర్చిలలో బాంబులు పేలిన విషయంలో మా సిపిఎం తరపున నేను చాలా కేటగారికల్‌గా చెప్పాను. అయ్యా ముఖ్యమంత్రిగారు, హోంమంత్రిగారూ, మీరు ఒకరి మీద ఒకరు బురద చల్లుకోకండి, వాస్తవాలను పరిశీలించి ఎక్కడ ఏమి జరిగిందో చూడండి. వాస్తవమైన కల్‌ప్రిట్స్‌ను బయటకు తీయండి, ఆ రకంగా వ్యవహరించకపోతే చరిత్ర మిమ్ములను క్షమించదని చెప్పాను. పోలీసు రాజ్యంగా తయారు అవుతోంది. డిఫాక్టో గవర్నమెంట్ అని ఇంతకు ముందు మిత్రులు చెప్పారు, అది వాస్తవం, ఆవిధంగా కానీయకండని మనవి చేస్తున్నాను.

ఇకపోతే నేరాల గణాంకాలు చిత్రంగా, విచిత్రంగా వున్నాయి, ఇది సర్కారు చిత్రం . నేరాలు తగ్గిపోతున్నాయన్నారు. హోంమంత్రిగారు సాక్షాత్తుగా మన సభలోనే ఒప్పుకున్నారు. హైదరాబాదులో మహిళల మీద వేధింపులు అనేక ప్రాంతాల్లో జరుగుతున్నాయి, వాటిని కంట్రోలు చేయడం మాతరం కావడం లేదు, ఇంకా ఏమి చేయాలో చేస్తామన్నారు. అది మీ ఘనకార్యం ఎలా అవుతుంది? అది మీ పోలీసుల చేతకాని తనం . అధ్యక్షా, మేము దాడికి గురవుతున్నాం, ఇప్పుడున్న పరిస్థితులను ఒకసారి ఆలోచించండి. ఒకసారి రంగారెడ్డి, హైదరాబాదు చుట్టు ప్రక్కల చూస్తే హత్యలు, దోపిడీలు, మానభంగాలు ఆల్టర్‌నేటివ్ డేస్‌లో జరుగుతున్నాయి. ఇదే మన పోలీసుల ప్రతాపం, చాకచక్యం . ఎంత గొప్పగా వుందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలి. కేవలం పోలీసులనే నిందిస్తే సరిపోతుందా? సరిపోదు, పోలీసుల్లో కూడా నీతి, నిజాయితీ గల ఆఫీసర్లు

ఉన్నారు, వారి ప్రతిభను కూడా గుర్తించడం లేదు. ఏదో పేరుతో జరుపుకపోతున్నాం కాబట్టి అది జరుగుతోంది. దీనికి అంతటికీ కారణం అడ్మినిస్ట్రేషన్ చేస్తున్న వాళ్లమనే విషయం గుర్తించాలి. ఆవిధంగా పరిస్థితులను చక్కదిద్దకుండా నేరాలు తగ్గాయంటే సబబు కాదు . వరంగల్‌లో ఒక దళిత మహిళను పోలీసులే రేప్ చేశారు. ఎక్కడ ఏమి జరిగినా పోలీసుల వద్దకు పోతే వాడు మరొకసారి ఎక్కడ చెరుస్తాడో అనే భయం వస్తోంది. ఒకసారి దీన్ని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. తల్లి విషం పెట్టే విధంగా ఉండకూడదు. పోలీసు వ్యవస్థ పేదలకు రక్షకభటుల నిలయంగా వుండాలే తప్ప భక్షక భటులుగా మారరాదు. అప్పుడు మాత్రమే పోలీసుల మీద విశ్వాసం వస్తుంది, అప్పుడు మాత్రమే ప్రజాస్వామికంగా రూల్ చేసిన వాళ్లం అవుతాము.

పోలీసులకు కల్పిస్తు న్న సౌకర్యాలను చూస్తే, చాలా విషయాలు చెప్పారు. పోలీసుల్లో కూడా నిజాయితీ వున్నవారున్నారు, మంచివాళ్లున్నారు, వాళ్లను కూడా చూడాలి. వాళ్లకు ఇస్తున్న సౌకర్యాలను మెరుగుపరచండి. వారికి సరైన పద్ధతుల్లో శిక్షణ ఇవ్వండి. వారికి టి.ఎ., డి.ఎ లు సరిగా ఇవ్వడం లేదు. చివరికి సైకిల్ అలవెన్స్ కూడా ఇవ్వలేని పరిస్థితి వుందని గత అసెంబ్లీలో కూడా చెప్పాను. ఇప్పటికైనా వచ్చాయా? మా వెహికిల్ లోన్స్ కూడా రావడం లేదు, అటువంటప్పుడు వారికి సైకిల్ లోన్ మీరు ఇచ్చారని నేను నమ్మాలా? ఈరోజు పరిస్థితి ఇలా వుంది.

రిక్రూట్‌మెంట్ విషయం అయితే చాలా దయనీయమైన పరిస్థితి . మాకు ఇచ్చిన నోట్సులో ఎపిపిఓ లను రిక్రూట్ చేశామని చెప్పారు. ఇది చాలా అన్యాయం . మాజిల్లాలో ఎపిపిఓ మూడు కోర్టులు అటెండ్ చేసి వారానికి ఒకటి, రెండు రోజులు గెస్ట్ ఆర్టిస్ట్‌గా నాదగ్గరకు వస్తాడు. పరిస్థితి ఈవిధంగా వున్నపుడు కేసులు డిస్పోజ్ అవుతున్నాయని చెబితే అది ఎలా కరెక్ట్ అవుతుంది? ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ ఆలోచించండి. మీరు చేస్తున్నటువంటి రిక్రూట్‌మెంట్‌లోగాని, పదోన్నతి విషయంలో గాని అవకతవకలు వున్నాయి. ఒకసారి ఆలోచిస్తే, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఎపాయింట్ వాళ్లను ఎవ్వరినీ కూడా సిటీ కి వేయలేదని పాపం కొంతమంది పోలీసు మిత్రులు వాపోతున్నారు.
మ. 1.40

మొత్తం హైదరాబాదుకు పంపించాము . అంత బాసిజమ్ వుంది అక్కడ . ఆ పద్ధతి జరిగింది అక్కడ . అది కూడా ఆలోచించడి . పోలీసుల పరిస్థితి ఆలోచిండి? పోలీసుల గృహనిర్మాణం, కంప్యూటీకరణ చాలా ధారుణంగా వుంది . నేను నా కళ్లారా చూశానదు . నేరస్తుడు కంప్లయింటు తీసుకునిపోతే ఎన్నో ఇబ్బంధులు పడాల్సి వస్తున్నది . వైట్ పేపర్సు తీసుసకురమ్మంటారు . మాదగ్గర లేవంటారు . బిల్లు కట్టమంటారు . ఎంత గొప్పగా వుంది మన ఎడ్మినిస్ట్రేషన్ – హోం గార్డ్సు పరిస్థితి చాలా దయనీయంగా వుంది పరిస్థితి . రోజుకు రు . 40 ఇస్తున్నాము . దీనిని ఆజలోచించాలి . జైళ్లు చాలా అధ్వాన్నమైన పరిస్థితుల్లో వున్నాయి . నైజాం గారు కట్టిన, బ్రిటిష్ వారు కట్టిన జైళ్లను మెరుగు దిద్దడంలో మీరు తీవ్రంగా విఫలం అయ్యారు . మీరుగాని, గతంలో వారు కాని పూర్తిగా విఫలం అయ్యారు . జైళ్లకు పోయే వారికి ఒక రిలీఫ్ లాంటిది కావాలి . కన్‌విక్టు అయిపోయేవారికి మానసికంగా ఏదో రకమైన పరివర్తన చెందాలి . కాని అక్కడ మానసిక పరివర్తన చెందడం లేదు. He is developing his mind more criminally. మరొక్కసారి ఆలోచించండి? ఆహారంలో క్వాలిటి లేదు . ఇబ్బందికరంగా వుంది . కాబట్టి, జైళ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పుతున్నాను . సుబ్బారెడ్డిగారి నిర్ణయాన్ని, హోం మంత్రిగారు గనించాలి . నల్లగొండ జిల్లా పరిస్థితి అధ్వాన్నంగా వుంది . అందులో మీటింగు మంత్రిగారు చేయాలి . 100 – 300 మంది వుంటున్నారు . అంత అధ్వాన్నంగా వుంది పరిస్థితి . దీనిని గమనించవలసిన అవసరం వుంది . అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ విషయంలో తీవ్రమైన ఆలోచన చేయాల్సిన అవసరం వుంది . లా ఆఫీసర్స్‌కు , మిగిలిన న్యాయమూర్తులకు, ఇతర న్యాయ సిబ్బంధికి అధికారులకు సెక్యూరిటి లేదు . ప్రభుత్వానికి ఎన్ని సౌకర్యాలు ఉన్నాయో అక్కడ వుండడం లేదు . ఒక రోజు సి .జె . గారి ఇంటికి అందరు అడ్వకేట్స్ కలిసి –– మా దురదృష్టవశాత్తు పవర్ కట్ అయింది . 15

నిముషాల దాకా పవర్ రాలేదు. జనరేటర్ ఎక్కడ వుందో తెలియదు – దొరుకలేదు. కాబట్టి, ఆరకంగా వుండడానికి వీలు లేదు. ఇక్కడ కూడా వ్యత్యాసం వుంది, గమనించాలి. జుడిషియరికి ఎమౌంటు ఎక్కడ నుండి వస్తుంది. సెపరేటుగా వస్తుందా? రాష్ట్రప్రభుత్వం ఇవ్వకుంటె ఎక్కడ నుండి వస్తుంది? హైకోర్టు న్యాయమూర్తుల వసతి కొరకు ఎంపి – ఎంఎల్ఏ ఫండ్స్ నుంచి ఇవ్వడం జరిగింది. ఇది జరుగుతున్న పరిస్థితి. ఈ విషయాలన్ని చూస్తే చాలా దయనీయంగా వున్నాయి. ఎడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ విషయంలో సక్రమమైన పరిపాలన వుండాలి. ఎగ్జిక్యూషన్ విషయంలో తప్పిదము వున్నా కోర్టుల్లో తేల్చబడుతుంది. ఏ తప్పు ఉన్నా కోర్టులో తేల్చబడుతుంది. వారికి సరైన సౌకర్యాలు ఇవ్వకుండా న్యాయవ్యవస్థ నిర్వహణ సాధ్యం కాదు. దానిని కాపాడుకోవలసిన బాధ్యత, రక్షించుకోవలసిన బాధ్యత , సౌకర్యాలు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఇంకొక విషయం – లా మినిస్టరుగారు ఏమన్నారంటె, అక్కడ వున్న న్యాయమూర్తులు లెటర్స్ వ్రాస్తే, ఆ లెటర్స్‌ను పట్టించుకోవడం లేదు. ఫైర్ స్టేషన్ నా నియోజకవర్గంలో మంజూరు అయింది అనుకుని, ఒక లక్ష 50 వేలు వసూలు చేసి కట్టిన తరువాత ఎప్పుడు చే స్తార ని అడిగితే, అన్ని పనులు చేసిన తరువాత లెటర్ వ్రాస్తే, మా దురదృష్టం –– సిబ్బంధి లేరు కాబట్టి, ఇవ్వలేకపోతున్నామని చెప్పారు. మెషిన్ కూడా వచ్చింది. ఆ గ్రామంలో విరాళాల ఇచ్చిన దాతలు నా వెంట పడతారు. కాబట్టి వెంటనే దానిని ప్రారంభించాలి. స్టేషనరికి సంబంధించిన పరిస్థితిని ఒకసారి ఆలోచించాలి. డీటేల్సు పద్దులో వున్నాయి. ఇవన్ని కూడా ఆలోచించాల్సిన అవసరం వుంది. ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ వి. యలమందారావు (వినుకొండ) :–అధ్యక్షా, ఈరోజు ఆంతరంగిక శాఖామాత్యులు, రెవిన్యూశాఖామాత్యులు, న్యాయశాఖ మాత్యులు ప్రవేశపెట్టిన ఈ డిమాండ్సును నేను బలపరుస్తున్నాను. ఈరోజు పోలీసు పాలన గురించి, న్యాయ పాలన గురించి మాట్లాడదల్చుకున్నాను. ప్రజాస్వామిక దేశాలలో ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే, ప్రజస్వామ్య విలువలు పెంపొందించాలంటె, ప్రజాస్వామ్య ఫలితాలు సమాజానికి, సామాన్యునికి అందాలంటె, ఈ పోలీసు పాలన , న్యాయవ్యవస్థ సక్రమంగా వుండాలి. అందుకని, గౌరవ ముఖ్యమంత్రిగారు – శ్రీ చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో శాంతి సామరస్యాల కోసం చర్యలు తీసుకోవడం జరిగింది. ఈరోజు , ఈ రాష్ట్రంలో సర్వతోముఖాభివృద్ధి కోసం అలాగే, శాంతి సామరస్యం కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. శాంతి స్థాపనకోసం ఈరోజు కూడా ప్రాముఖ్యతనివ్వడం జరుగుతున్నది. ఒకసారి గమనిస్తే, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దాదాపు ఈ దేశాన్ని , ఈ రాష్ట్రాన్ని , ఏకపార్టీ 40 సంవత్సరాలు పాలించి, దేశంలో వున్న అన్ని సిస్టమ్స్‌ను పాడు చేసింది. వారు అంతా సిస్టాన్ని పాడుచేసి, ఎంఆర్వొ ను పనిచేయకుండా, అధికారులు పనిచేయకుండా , సబ్ ఇన్స్పెక్టర్లు పనిచేయకుండా ఇటువంటి సిస్టాన్ని పాడుచేసి, వారికి అనుగుణంగా మార్చుకున్నారు. ఈరోజు ప్రజాస్వామ్యంలో మనకు రక్షణ కావలసిన అవసరం వుంది. దీనికి కారణం అంతకు ముందు పరిపాలన పొరపాటే. ముఖ్యమంత్రిగారు కూడా చెపుతున్నారు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పెట్టాలని, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని , రాష్ట్రం లో పేదరికాన్ని నిర్మూలించాలని, ముఖ్యమంత్రిగారు ప్రయత్నిస్తున్నారు. శాంతిసామరస్యాలకోసం ఈరోజు పాలనా వ్యవస్థలో ఇంటర్‌ఫియర్ కాకుండా సమర్థులైన ఆఫీసర్స్‌ను నియమించి ట్రాన్సపరెన్సీని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యముంత్రిగారు పని చేస్తున్నారు. ఈరోజు దేశంలో పొలిటికల్ టెర్రరిజం చూస్తే, ఇందిరాగాంధి హత్యానంతరం, ఢిల్లీలో సిక్కులు ను ఊచకోత కోసిన మాట వాస్తవం. శ్రీ రాజీవ్‌గాంధిగారి హత్య అనంతరం, ఈ రాష్ట్రంలో పొలిటికల్ టెర్రరిజంతో తెలుగుదేశం పార్టీ వారియొక్క ఆస్థులను ధ్వంసం చేసిన మాట వాస్తవం. అంతకు ముందు ఈరాష్ట్రంలో ఎజిటేషన్స్ జరిగాయి. ఆ ఎజిటేషన్సులో కుడా రాజకీయం వల్ల ఎంతో మంది అమాయకులు బలి అయినారు. వాటిని రాజకీయ నాయకులు

లీడ్‌చేయడం జరిగింది. దీనికంతటికి కారణం కాంగ్రెసు పెద్దలే. ఈ దేశంలో పొలిటికల్ టెర్రరిజానికి ఆ జ్యం పోసింది కాంగ్రెసు పార్టీ కాదా అని అడుగుతున్నాను.

మ. 1.50

ఈ రోజు వారు చెబుతున్నారు. తెలుగు సేన అకృత్యాలు అంటూ చెప్పారు. అసలు తెలుగు సేన అనేదే లేదు. లేదని ముఖ్యమంత్రిగారు కూడా సభలో ప్రకటించారు. ఈ తెలుగుదేశం పుట్టి, 18 సంవత్సరాలయింది. అప్పటి నుంచీ ఎప్పుడయినా పొలిటికల్ టెర్రరిజం చేసిందా అని వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని అంటున్నాను. కాంగ్రెస్ పార్టీ వారు ఆలోచించాలి. పొలిటికల్ టెర్రరిజాన్ని వారు పోషించారు, ఈ దేశాన్ని సర్వనాశనం చేసే ప్రయత్నం చేసింది కాంగ్రెస్ పార్టీనే. అటువంటి పార్టీనే ఈ నాడు .ఏదో కాల్పులు జరిగాయని, ప్రజాస్వామ్య విలువలు లేవు అని చెప్పడం ఎంతో హాస్యాస్పదంగా ఉందని మనవి చేస్తున్నాను. తెలంగాణా ఉద్యమంలో ఎంతో మందిని కాల్చింది ఆ నాటి కాంగ్రెస్ పార్టీ కాదా? ఆంధ్రా యాజిటేషన్‌లో కూడా ఎంత మందిని కాల్చారు? ఏదో గోరంతను కొండంతలుగా చేసి ఈ రోజున ప్రజాస్వామ్య విలువలు లేవని చెప్పే దౌర్భాగ్య స్థితికి వచ్చారంటే, వారు ఆత్మ విమర్శ చేసుకోవాలి. పోలీసు వ్యవస్థ – స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా రాకముందు ఏ రకంగా ఉందో అదే రకంగా మార్పు లేకుండా ఉంది. పోలీసు వ్యవస్థను ప్రభుత్వం ప్రక్షాళన చెయ్యాలి. పోలీసు వ్యవస్థలో సంస్కరణలు తేవలసిన అవసరం ఉంది. పోలీసు వ్యవస్థలో మానవత్వం పెంచవలసిన అవసరం ఉంది. ఆ నాటికీ, ఈ నాటికీ తేడా లేదు. ఆ నాడు నిక్కర్లు వేసుకుంటే, ఇప్పుడు ప్యాంట్లు వేసుకుంటున్నారు. భావజాలంలో మాత్రం మార్పు లేదు. దానిని మార్చాలి. సంస్కరణలు తేవాలి. నిస్సహాయులకు, పేద వర్గాల వారికి అందరికీ రక్షణ కల్పించే విధంగా సంస్కరణలు తేవలసిన అవసరం ఉంది. పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్ లేకుండా ముఖ్యమంత్రిగారు పరిపాలన చేస్తున్నారు. శాంతి భద్రతలను కాపాడుతున్నారు. గతంలో ఈ వ్యవస్థలో ఎంతో పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్ ఉండేది. ప్రతిరోజూ ఎం .ఎల్.ఎ ఇంటికి, మంత్రుల ఇంటికి పోవలసిన పరిస్థితి ఉండేది. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత నిష్పక్షపాతంగా తీసుకున్న చర్యల వలన రాష్ట్రంలో శాంతి సామరస్యాన్ని కాపాడగలుగుతున్నారు. ఈ సంస్కరణలు మానవతా విలువలను పెంచాలి. పోలీసులలో మానవతా విలువలను పెంచాలి. నిష్పక్షపాతంగా పోలీసు వ్యవస్థను ప్రక్షాళనం చేయవలసిన అవసరం ఉంది. పోలీసు శాఖ ఒక స్వతంత్ర వ్యవస్థగా నెలకొల్పబడాలి. అదే సమయంలో మానవతా విలువలను పెంచాలి. మానవతా హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కలుగచేసే విధంగా పోలీసులను మార్చవలసిన అవసరం ఉంది. పోలీస్ సెలెక్షన్ తరువాత ఏదో రెండు, మూడు నెలల పాటు ట్రయినింగ్ ఇచ్చి వదిలేస్తున్నారు. నిరంతరాయంగా ట్రెయినింగ్ క్యాంపులను పెట్టి, మానవతా విలువలను వారికి చెప్పాలి. పోలీసులు సామాన్యుడికి ఉపయోగించేట్లు వారిని సంస్కరించాలి. న్యాయ పాలన విషయం చూస్తే, ఇటీవల చూస్తున్నాము, హైకోర్టులో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, లోయర్ కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి? ఈ పెండింగ్ కేసుల వల్ల న్యాయ వ్యవస్థ కుప్పకూలిపోయే ప్రమాదం ఉంది. కేసులు ఎక్కువయి పరిష్కారం కాకపోతే ప్రజలకు నమ్మకం పోతుంది. ప్రభుత్వం ముందుకు వచ్చి జ్యుడీషియరీతో మాట్లాడి టైంబౌండ్‌గా కేసులను పరిష్కరించవలసిన అవసరం ఉంది. కోర్టులలో చాలా వేకెన్సీలున్నాయి. వాటిని భర్తీ చెయ్యవలసిన అవసరం ఉంది. న్యాయమూర్తులకు మంచి సౌకర్యాలు కల్పించాలి. వారికి రక్షణ కల్పించ వలసిన అవసరం ఉంది. కోర్టుల సంఖ్య మనకు చాలా తక్కువ. ఎక్కువ కోర్టులను స్థాపించవలసిన అవసరం ఉంది. దాని వల్ల త్వరగా న్యాయం అందుతుంది. నేను ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. సమాజంలో నేరాలు పెరుగుతున్నాయి. ప్రధానంగా ఆస్తులకు సంబంధించి నేరాలు ఎక్కువగా ఉన్నాయని మనవి చేస్తున్నాను. కనుక ఒక స్టాట్యుటరీ బాడీని వెయ్యాలి. గ్రామీణ ప్రాంతాలలో వీటిని వేసి, వాటిలో ఎం .అర్.వొలు, పోలీసు వ్యవస్థను పెట్టి, ఎమినెంట్ పీపుల్ ఫ్రం ది సొసైటీ మరియు ఆల్ పార్టీ డెలిగేషన్‌ను పెట్టి, స్టాట్యుటరీ బాడీని ఏర్పాటు చేసి, చట్టబద్ధంగా పెట్టి, కేసులు పరిష్కారం త్వరగా చేస్తే, న్యాయ వ్యవస్థ మీద వత్తిడి తగ్గుతుంది. సి.ఆర్.పి.సిలో చిన్న చిన్న నేరాలు గ్రామీణ ప్రాంత ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. కనుక న్యాయపంచాయతీలను చట్టబద్ధంగా చెయ్యాలి. గ్రామీణ ప్రాంతాలలో పెయ్యాలి. అప్పుడే పేద ప్రజలకు న్యాయం కలిగే వీలు ఉంటుందని మనవి చేస్తున్నాను. కనుక న్యాయ పంచాయతీల గురించి ప్రభుత్వం ఆలోచించాలి. వాటి ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని

కోరుతున్నాను. శాంతిభద్రతలు రాష్ట్రంలో ఉంటే రాష్ట్రం అభివృద్ధిలోకి పోతుంది అనేది అందరికీ తెలిసిన విషయమే. కనుక ప్రతి ఒక్కరు దీని విషయంలో ఆలోచించాలి. మనం అన్ని విధాలా సేవ చెయ్యడానికి వచ్చాము. ప్రజలకు సేవ చెయ్యడానికి మనమంతా ఉమ్మడిగా పని చెయ్యాలి. పోలీసుల చేతికి లాఠీ ఇచ్చి కొట్టమనడం కాదు, తుపాకీ ఇచ్చి కాల్చమనడం కాదు. వారికి మంచి చట్టం ఇవ్వాలి. అప్పుడే లా అండ్ ఆర్డర్ కాపాడగలుగుతారు. కేవలం లాఠీలతో, తుటాలతో కాదు. పోలీసులకు మంచి చట్టం ఇచ్చి, తద్వారా శాంతి సామరస్యాలను కాపాడాలి. ఎన్నో చట్టాలు దారుణంగా ఉన్నాయి. అవి పెద్ద వారి మీద ఉపయోగపడవు. అమాయకులు, నిరుపేదల మీద ఉపయోగిస్తున్నారు. సి.ఆర్.పి.సి ఉంది, ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీస్ యాక్ట్ ఉంది. వీటిని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. సి.అర్.పి.సిని అమెండ్ చేసి, సివిల్ ప్రొసీజర్ కోడ్‌లో మార్పు చేసి, శాంతి భద్రతలను కాపాడాలి. శాంతి భద్రతలను కాపాడడం అనేది కేవలం అధికార పార్టీ బాధ్యతే కాదు ప్రతిపక్షాలు కూడా కేవలం విమర్శించడమే కాకుండా సద్విమర్శలకు చేసి, తగిన సూచనలు ప్రభుత్వానికి ఇస్తే, సర్వ మానవాభివృద్ధి చేస్తే, భారతదేశం ముందుకు పోతుందనడంలో సందేహం లేదు. ఆ విధంగా కృషి చెయ్యాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను.

( శ్రీ పి. రాములు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

డా. జి. ఉమః అధ్యక్షా, ముందుగా ఈ డిమాండ్స్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ రోజు పోలీసు శాఖ శాంతి భద్రతలను కాపాడడానికి అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంది. మన భద్రత కోసం మనం ఏర్పాటు చేసుకున్న వ్యవస్థలో ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా మార్పులు చేశారు. వారికి ఈ రోజు వాహనాలను ఇవ్వడం, జీతాలు పెంచడం, క్వార్టర్స్ ఏర్పాటు చెయ్యడం ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చెయ్యడం జరిగింది.

SRI ASADUDDIN OWAISI: Speaker Sir, we would like to know as to who is taking the notes? Is it because their Members are only paragon of virtue, they are not noting it down. Also, the Hon'ble Finance Minister is not in the mood.

SRI Y.RAMAKRISHNUDU: We are noting it down. Our officers are also here. We are noting down on behalf of the concerned Ministers. I would like to inform that unlike Asaduddin Owaisi, our Members speak on the subject.

డా. పి. శంకర రావుః ముఖ్యమంత్రిగారు సభలో లేరు. హోం మంత్రి గారు లేరు. సుమారు 30 మంది మంత్రులు ఉన్నారు. కేవలం ఇద్దరే ఇప్పుడు సభలో ఉన్నారు.

శ్రీ వై. రామకృష్ణుడుః మా సభ్యులు ఒవైసీగారిలాగా గొడవ పడే వారు కాదు. వారు ఇచ్చే నిర్మాణాత్మకమైన సూచనలను నోట్ చేసుకుంటాము. యాక్షన్ తీసుకుంటాము. గొడవ పెట్టే సభ్యులయితే నోట్ చేసుకోవాలి.
మ. 2.00

డా. జి. ఉమః ఈ రోజు మండల వ్యవస్థను స్థాపించిన తరువాత ప్రతి మండలానికి ఒక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం వల్ల ఈ వ్యవస్థ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. అలాగే ప్రజలు పోలీసు వ్యవస్థ అంటే భయపడే విధానం పోవాలనే ఉద్దేశ్యంతో ఇటీవల మైత్రీ సంఘాలు, సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. వీటి వల్ల ప్రజలకు పోలీసులకు మధ్యన ఒక సదవగాహన ఏర్పడి నందుకు ప్రత్యేకంగా ఈ శాఖను అభినందిస్తున్నాను. అలాగే మధ్యలో ముఖ్యంగా మహిళల సమస్యల కోసం ప్రత్యేకంగా విచారణ జరపడం కోసం మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల మీద అట్రాసిటీస్

పెరిగిపోవడం వల్ల , వారి ఇంట్రస్టును కాపాడడం కోసం మహిళా పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడం ఎంతో అవసరం . పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేయడంలో ఈ రోజు ఎన్నో ఆర్గనైజేషన్సు వచ్చినప్పటికీ, ఎన్నో స్పెషల్ సెల్స్ వచ్చినా ఇంకా మహిళా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతో ఉందని నేను భావిస్తున్నాను. పోలీసు వ్యవస్థలో శిక్షణా కార్యక్రమాలను ఇంకా ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. సెంట్రల్ జైల్సును ఎంతో అత్యాధునికంగా నిర్మించడంలో ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటుంది.

(అంతరాయం)

పోలీసులలో సమర్థతను, ధైర్యాన్ని పెంపొందించడానికి తగిన శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. ఇటీవల నేరస్తులకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో సెంట్రల్ జైల్సును అత్యాధునికంగా నిర్మించడానికి, ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకున్నందుకు, ప్రభుత్వాన్ని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. హైదరాబాదులో, విశాఖపట్టణంలో జైల్సు నిర్మించి, అక్కడే ఓపెన్ జైల్సు కూడా ఏర్పాటు చేసి, నేరస్తులకు పని చేసే అవకాశం ఇవ్వడమే కాకుండా వారిలో సామాజికమైన మార్పు తీసుకురావడానికి ఈ ప్రభుత్వం ఎంతో ప్రయత్నిస్తున్నందుకు నేను అభినందిస్తున్నాను. ఇన్‌వెస్ట్‌గేషన్ సిస్టమ్‌లో ఇంకా ఓల్డ్ సిస్టమ్‌ను అవలంభిస్తూ కొన్ని చోట్ల లాకప్ డెత్‌లు జరుగుతుండడం వల్ల అటువంటి విధానాన్ని ఈ రోజు రూపుమాపి కొత్త పద్ధతులలో లై డిటెక్టర్సు ప్రవేశ పెడితే బాగుంటుందని భావిస్తున్నాను. అంతే కాకుండా రిహాబిలిటేషన్‌కు వస్తే ఒక డాక్టర్‌గా ఖైదీలకు సైక్రియాటిక్ ట్రీట్‌మెంట్‌కూడా ఎంతొ అవసరమని భావిస్తున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడుః ఇప్పుడే మైసూరా రెడ్డిగారు వాకౌట్ చేసి మరల లోపలికి వచ్చారు. దేని మీద వాకౌట్ చేశారో చెబితే, వి విల్ బి హ్యాపి.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు లేరు కాబట్టి తెలుగుదేశం శాసన సభ్యులు కోరం అయ్యే పరిస్థితి కూడా లేదు. మేము బైటకు వెళితే మమ్ములను ఉంచుకొని, కోరం నిలుపుకోవాలనుకున్నారు. కోరం లేని పరిస్థితి. మేము బైటకు వెళ్లినప్పుడు ఇద్దరు, ముగ్గురిని తీసుకు వచ్చి కోరం నిలుపుకున్నారు.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, అదేదో ముందే చెప్పి వాకౌట్ చేస్తే బాగుండేది. మైసూరా రెడ్డి గారు ముందే చెప్పవలసింది. అది అఫీషియల్ వాకౌటా లేక అనఫిషియల్ వాకౌటా ముందే చెప్పి ఉంటే బాగుండేది.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, వారికి మెంబర్స్ ఉన్నారో లేదో చూసుకోమని చెప్పాము.

డా.జి.ఉమః అధ్యక్షా, ఈ సైక్రియాటిక్ ట్రీట్‌మెంట్ వల్ల మోసాలు కంట్రోల్ అవటమే కాకుండా, పర్సనాలిటీ మార్పుకు కూడా ఇది దోహదపడుతుందని నేను భావిస్తున్నాను. డెమోక్రటిల్ వ్యవస్థలో వారి వారి భావనలు తెలియచేసే హక్కు ప్రతి వ్యక్తికి ఉంది. మీటింగ్సు ద్వారానో, ర్యాలీస్ ద్వారానో ప్రజల వద్దకు వెళ్లి చెప్పవచ్చు. కాని ఈ విధంగా ప్రజలను రెచ్చగొడుతూ అసెంబ్లీని ముట్టడిద్దామని పిలుపు ఇస్తూ, ఈ రోజు ఈ విధ్వంసాన్ని సృష్టించిన వ్యక్తులను పోలీసులు అడ్డుకట్ట వేయకపోతే, అసెంబ్లీలో ఈ అరాచకాన్ని సృష్టించినట్లయితే, మనం రాష్ట్ర ప్రజానీకానికి ఏ విధమైన భద్రతా భావాన్ని కల్పించగలిగేవాళ్లమనేది కూడా మీరే చెప్పండి. దీనికోసం పోలీసు శాఖ వారు, వారు చేసిన ప్రయత్నాన్ని నేను అభినందిస్తున్నాను.

ఫైర్ సర్వీసెస్‌కు 232 ఫైర్ స్టేషన్సు 184 కాన్‌స్టిట్యుయెన్సీలలో ఉన్నాయి. ఇంకా మిగతా ప్రదేశాలలో కూడా పెట్టవలసిన అవసరం ఎంతో ఉంది. ఉదాహరణకు తెనాలి నియోజక వర్గంలో తెనాలి నుంచి రేపల్లె వెళ్లే మార్గంలో ఎన్నో మండలాలు ఉన్నాయి. అక్కడ ఏవిధమైన అగ్ని ప్రమాదం జరిగినా, ఆ ప్రదేశాలకు ఫైర్ ఇంజన్సు వెళ్లాలంటే చాలా సమయం పడుతుంది. కాబట్టి వీటిని పెంచవలసిన అవసరం ఉంది. ఈ రోజు ఆధునిక యుగంలో మల్టీస్టోర్డ్ బిల్డింగ్సు రావడం వల్ల అగ్ని మాపకదళానికి ఉన్న వెహికిల్సు కాని వారికి ఉన్న పరికరాలతో చాలా కష్టమౌతుంది. కాబట్టి లేటెస్ట్ విధానాలతో ఇప్పటికే చేపడుతున్నారు. హైడ్రాలిక్ ప్లాట్‌ఫార్మ్స్‌కాని టర్న్ టేబుల్ లేడర్స్ కాని ప్రభుత్వం ఇప్పటికే సమకూరుస్తున్నప్పటికీ ఇలాంటివన్నీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని భావిస్తున్నాను.

న్యాయ శాఖ విషయానికి వస్తే ఈ రోజు మన రాష్ట్రంలో సుప్రీంకోర్టు యొక్క బెంచ్‌ను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా ప్రజలలో ఉంది. గతంలో సుప్రీంకోర్టు బెంచ్‌లను ఇతర రాష్ట్రాలలో ఏర్పాటు చేయడానికి సుప్రీంకోర్టు అంగీకరించలేదు. కాని ఇటీవల కొన్ని రాష్ట్రాలలో ఏర్పాటు చేయడానికి అనుమతించారు. కాబట్టి మన రాష్ట్రంలో కూడా ఈ బెంచ్‌ను ఏర్పాటుచేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. అదే విధంగా హైకోర్టు బెంచెస్ కాని, ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేసే డిమాండ్ ఉన్నందున అటువంటి ఏర్పాటు చేస్తే ఎంతో బాగుంటుంది. Justice delayed is justice denied. ఈ రోజు తక్షణ న్యాయ సహాయం అందించకపోతే,ప్రజలకు అన్యాయం చేసినట్లు అవుతుంది. కాబట్టి హైకోర్టులో కాని, జిల్లా కోర్టులలో కాని, సబ్‌కోర్టులలో కాని ఇంటీరియమ్ స్టేలు ఎక్కువగా ఇవ్వడం వలన సంవత్సరాల తరబడి కేసులు అపరిష్కృతంగా ఉండిపోతున్నాయి. జడ్జిమెంటు వచ్చేటప్పటికి కేసు వేసిన వారు ఎం తమంది బ్రతికి ఉన్నారో లేదో కూడా తెలియని పరిస్థితి ఈ రోజు ఉంది. ఈ స్టేలు ఇచ్చిన వాటికి నిర్ణీత కాలపరిమితిని పెట్టి, సంవత్సరం లోపల కేసు పూర్తి అయ్యేలా చూస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

ప్రత్యేకంగా ఈ ప్రాజెక్టు ఉన్న హాస్పిటల్సు ,స్కూలు భవనాల నిర్మాణాలలో కూడా ఈ విధమైన స్టేలకు వెళ్లడంవల్ల ఎన్నో కార్యక్రమాలు ఆగిపోవడం జరుగుతుంది. దీని మీద కాలపరిమితి విధించినట్లయితే, ఇతర కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెళ్లే పరిస్థితి ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చిన నిధులు మురిగిపోతున్నాయి. కాబట్టి ప్రభుత్వం చీఫ్‌జస్టిస్‌తో సంప్రదించి వీలైనంత త్వరలో న్యాయ విచారణ జరిగేలా చేస్తే బాగుంటుందని భావిస్తున్నాను. ఈ రోజు ప్రవేశపెట్టిన డిమాండ్సును పూర్తిగా ఏకీభవిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.
మ. 2.10

శ్రీ గుమ్మడి నరసయ్య: అధ్యక్షా, నేను మూడు డిమాండ్స్ మీద మాట్లాడడం కోసం అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాను. మొదటగా పోలీస్ డిమాండ్ మీద మాట్లాడతాను. పోలీస్ డిపార్ట్‌మెంట్ రక్షక నిలయంగా వుంటూ శాంతిభద్రతలను కాపాడవలసి వుంది. పోలీస్ స్టేషన్స్ బయట రక్షక భట నిలయం అని బోర్డు పెట్టి వుంటుంది. కానీ ఆ శాఖ ఆ రకంగా పనిచేస్తోందా లేదా అనే అనుమానం కలుగుతోంది అధ్యక్షా. మన పోలీస్ వ్యవస్థలో కాని, మన రాజ్యాంగంలో గాని, మన చట్టాల్లో గాని నేరస్థులు ఎవరయినా వుంటే వాళ్లు ఎంత దుర్మార్గులు అయినా చట్ట ప్రకారం చట్టపరిధిలో ఉరి తీస్తారనేది మనందరికీ తెలుసు. కానీ ఎటువంటి నేరస్థుడు అయినా సరే అతడిని పట్టుకొని రాజ్యాంగంలో ఎక్కడా ఏ రూపంలో అయినా వుందా అని అడుగుతున్నాను. అటువంటి విధానం వున్నట్లు యిప్పటిదాకా నాకు తెలియదు. మన రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది యిప్పుడున్న ప్రభుత్వమా లేక పోలీసులా అనే అనుమానం నాకు కలుగుతున్నది. పోలీసులకు సర్వాధికారాలు సంక్రమించాయి. వారు ఎన్ని అరాచకాలు చేసినా సాగిపోతోంది. దాన్ని సమర్థించడమే పాలకుల, ప్రభుత్వ విధానంగా మారిపోయింది. ఎందుకు అంటున్నానంటే నక్సలైట్స్ పేరుతో ఎంతోమంది అమాయకులను ఇంట్లో అరెస్టు చేసి, ఊరి బయటకు తీసుకువచ్చి కాల్చి చంపుతున్నారు. పీపుల్స్ వార్ పార్టీ నాయకుడిని బొంబాయిలో పట్టుకొని కరీంనగర్‌కు తెచ్చి కాల్చి చంపారు అధ్యక్షా. న్యా

డెమోక్రాటిక్ పార్టీకి చెందిన ముగ్గురు పిల్లలను వరంగల్ జిల్లా ముసిలి దగ్గర ఎద్దుల బండి మీద పోతూ వుంటే వెంటపడి పట్టుకొని కాల్చి చంపారు. ఖమ్మం జిల్లాలోని ఇల్లెందు పోలీసు స్టేషన్‌లో వున్న వారిని బయటకు తీసుకువెళ్లి జూలూరులో కాల్చి చంపారు. ఆ పార్టీ వారు తెలుగుదేశం నాయకుడిని చంపారట. చంపిన వారిని కాలుస్తే కొంతయినా అర్థం వుంది. అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో వున్న వారిని బయటకు తీసుకువెళ్లి చంపారు. పార్టీ విధానాలు నచ్చక సరండర్ అయినవారిని తెచ్చి కారేపల్లి, జీవనపాడు దగ్గర కాల్చి చంపారు. పాల్వంచ దగ్గర ఒక పిల్లవాడిని పోలీసులు పట్టుకుంటే ఆ పిల్లవాడు సిఐ కాళ్లు పట్టుకున్నా కనికరించకుండా కాల్చి చంపారు. ఇటువంటి దుర్మార్గాలు జరుగుతూ వుంటే వారిపై ఏమీ యాక్షన్ తీసుకోవడం లేదు. ఏ చట్టం ద్వారా, రాజ్యాంగంద్వారా వీరికి ఈ అధికారాలు సంక్రమించాయి? వీటన్నింటిని అధికారుల దృష్టికి, మంత్రిగారి దృష్టికి కూడా తీసుకువస్తూ వుంటాము. కానీ వారు ఏమీ పట్టించుకోరు అధ్యక్షా. ప్రజా సమస్యల పరిష్కారం కోసం '' చలో అసెంబ్లీ కార్యక్రమం కానీయండి, చలో కలెక్టరేట్, చలో ఆర్‌డివో ఆఫీస్ '' మొదలైనవి చేసినప్పుడు తీవ్ర ప్రతిఘటన ఏర్పడుతోంది. మొన్న హైదరాబాదుకు డ్వాక్రా గ్రూప్ మహిళలు, అంగన్ వాడీ టీచర్స్ వారి సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ వస్తే మృగాల్లాగా వ్యవహరించారు అధ్యక్షా. వారు తమ తప్పు కప్పిపుచ్చుకోవడం కోసం, తమను తాము సమర్థించుకోవడం కోసం ఎంత ప్రయత్నం చేశారో చూశాము. విద్యుత్ ఛార్జెస్ పెంపుదలకు సంబంధించి మూడు నెలలుగా జరుగుతున్న ఉద్యమానికి సంబంధించి , ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం కోసం , తమ నిరసన వ్యక్తం చేయడం కోసం , అన్ని ప్రాంతాల నుండి ప్రజలు '' చలో అసెంబ్లీ '' కార్యక్రమం క్రింద వస్తే వారిపై అమానుషంగా దాడి చేసి కాల్చి చంపారు. మా తొమ్మిది వామపక్ష పార్టీల నాయకత్వంలో జనాన్ని పిలిపించాము. మేము ముందు భాగంలో వున్నాము. ఆయా పార్టీల అగ్రనాయకులు కూడా ముందు భాగంలో వున్నారు. సురవరం సుధాకరరెడ్డిగారు, మా పార్టీ నాయకుడు వేములపల్లి వెంకట్రామయ్యగారు , మాజీ ఎంఎల్‌ఏ ఆంజనేయులు గారు , రైతు సంఘం నాయకుడు కొల్లి నాగేశ్వరరావు గారు, పెద్దవారం అందరం ముందు వున్నాము. మేము మొదటి బారికేడ్స్ దగ్గరకు కూడా పోలేదు. రోడ్డు నుండి మళ్లామో లేదో పోలీసులు వురికి వచ్చి కొడుతూ, కాల్పులు మొదలుపెట్టారు. దీని మీద న్యాయవిచారణకు డిమాండ్ చేస్తే ఎందుకు అంగీకరించలేదో ప్రభుత్వం తెలుపవలసి వుంది. అధ్యక్షా ఒక తప్పు నా మీద వేయడానికి ప్రయత్నం చేస్తే నేను 31 తారీకు నాడు అసెంబ్లీకి వచ్చి చెప్పాను. ఒక యస్ఐ స్థాయి అధికారి కానిస్టేబుల్‌ను కాల్చాడు, నేను చూశానని, నా కళ్లముందు జరిగిందని చెబితే దాని గురించి ఏమీ చెప్పలేదు అధ్యక్షా. అంతే కాకుండా విప్లవకారులకు సహకరిస్తున్నారనే నెపంతో సిపిఐయం కార్యకర్తలను, బిజెపి కార్యకర్తలను కూడా కాల్చి చంపుతున్నారు. ఇప్పటికీ ఇలా జరుగుతున్నాయి. అమాయకులపై ఆ ముద్ర వేసి యిబ్బందిపెడుతున్నారు. మహిళలు భర్తల వేధింపులకు గురి అవుతూ , వారితో తన్నులు తింటూ న్యాయం కోసం వీరి దగ్గరకు పోతే మరీ దారుణంగా మాట్లాడుతున్నారు. '' మేము మా పెళ్లాలను కొడుతున్నాము. మేము ఏమి న్యాయం చేస్తాము? బయట పరిష్కరించుకోండి '' అని చెబుతున్నారు.

(బెల్)

కారేపల్లికి చెందిన మహిళ భర్త కట్నం కోసం వేధిస్తున్నాడని సిఐకి దరఖాస్తు చేసుకుంటే , డియస్‌పి అసలు పట్టించుకోలేదు. సిఐ '' నేను భార్యను తంతూ వుంటాను . నేను ఏమి చేయగలను? '' అంటూ ఈ రకంగా మాట్లాడుతూ వుంటే ప్రజలకు రక్షణ ఎక్కడ? వారికి ఎవరు రక్షణ కల్పించాలి? ఇటువంటి సంఘటనలు జరుగుతూ వున్నాయి. ఇటువంటి పోలీసు ఆఫీసర్ల మీద చర్యలు తీసుకోవలసిన అవసరం వుందా, లేదా? మొన్న బషీర్‌బాగ్‌లో ఉద్యమాన్ని అణచడం కోసం కాల్పులు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము. మా మీద అన్యాయంగా పెట్టిన కేసులను ఎత్తివేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము.

(బెల్)

అక్కడకు తీవ్రవాదులు వచ్చారని, రెచ్చగొట్టారని ప్రభుత్వం చెబుతోంది. అనవసరంగా జనాన్ని యిక్కడకు తెచ్చారనే తప్పుడు అపవాదు మా మీద పెడుతున్నారు . అది తప్పో కాదో తేల్చడానికి జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము. ఇప్పటికి 130 సార్లు లాఠీ ఛార్జ్ చేశారు . మూడువేల మందిని గాయపర్చారు. 26 సార్లు తెలుగుసేన దాడులు జరిగాయి. 550 కేసులు పెట్టారు. 25 వేల మందిని కేసులలో యిరికించారు అధ్యక్షా. వాటన్నింటి మీద విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ వుంటే అటువంటి చర్యలు చేపట్టకపోవడమే కాకుండా మా పార్టీ మీద మా తొమ్మిది వామ పక్షాల మీద తప్పుడు అపవాదు వేస్తున్నారు.

(బెల్)

అగ్నిమాపక దళ సేవలను గురించి చెప్పదలచాను. మన రాష్ట్రంలో నేటికీ యింకా పూరి గుడిసెలు వున్నాయి. అగ్నిమాపక శాఖ వారు చాలా కృషి చేస్తున్నారు, వారికి నా అభినందనలు.

చైర్మన్: త్వరగా ముగించండి .

**మ.2.20**

వాళ్లకు కావలసిన ఫైర్ ఇంజన్స్ లేవు. వారికి కావలసినటువంటి వెహికల్స్ అరెంజ్ చేసి, ఎండా కాలంలో మండలాల వారీగా పూరి గుడిసెలు ఎక్కడ ఉంటాయో అక్కడ తాత్కాలికంగా ఫైర్ స్టేషన్స్ ఏర్పాటు చేసిగుడిసెల్లో ఉండే నిరుపేదలను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలి.

ఇక న్యాయ రంగం విషయానికి వస్తే, ఇప్పటికే పోలీసులకు బాగానేట్రైనింగ్ ఇచ్చి, ఎట్లా యాక్ట్ చేయాలో తర్ఫీదు ఇచ్చారు. అయితే వారికి తర్ఫీదు ఇవ్వడానికి అమెరికా నుండి ట్రైనింగ్ ఇచ్చే వాళ్లను తీసుకొనివస్తారంట.దీనిని బట్టే మనకు అర్థం అవుతున్నది. అట్లాగే జైళ్లల్లో వయస్సు మళ్లిన వృద్ధులున్నారు. వారిని విడుదల చేసేందుకు వీలుగా వారి మీద పెట్టబడిన కేసుల్ని సత్వరమే పరిష్కారం చేయడం కోసం చర్యలు తీసుకోవాలని మా కోరిక. ఇటువంటి కేసులు తొందర తొందరగా పరిష్కారం కావాలంటే మరి విదేశాల నుండి లాయర్స్‌ను తీసుకొనిరావాలనే ఆలోచన చేస్తున్నారు అటువంటి ఆలోచనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.అదే విధంగా ఇటీవల బషీర్‌బాగ్ వద్ద జరిగిన కాల్పుల విషయమై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి, తప్పు చేసిన ఆఫీసర్స్ మీద యాక్షన్ తీసుకోవాలి, వారికి శిక్ష పడేటట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి.గోవర్ధన్: అధ్యక్షా, ఈనాడు పోలీసు అడ్మినిస్ట్రేషన్,ఫైర్ సర్వీసెస్, జైళ్ల శాఖకు సంబంధించిన డిమండ్స్ మీద చర్చలో భాగంగా మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు చాల థ్యాంక్స్.

అధ్యక్షా, గత కాలంలో మనం కథలు చదువుతూ ఉండేవాళ్లం . అవి ఏమిటంటే, రాజుల కాలంలో ఏ పేదవాడికైనా అన్యాయం జరిగితే, రాజు భవనం ముందు ఒక ధర్మగంట ఉండేది దాని ని మ్రోగిస్తే, ఆ రాజే స్వయంగా వచ్చి విచారించేవాడు కాని ఈ రోజు తెలంగాణా జిల్లాల్లో అన్యాయం జరిగిందని ఎవరైనా అర్థరాత్రి పూట పోలీసు స్టేషన్‌కు వెళ్లితే వెళ్లిన వాడిమీదే తుపాకులను ఎక్కుపెట్టి ఎక్కడ చంపుతారో అని ప్రజలు భయపడవలసిన పరిస్థితి ఉంది. ఈ విధంగా గతంలో ఎన్నడూ లేనటువంటి పద్ధతిలో శాంతిభద్రతలు క్రమంగా కరవు అవుతున్నాయోమో అని ప్రజల్లో అనుమానం కల్గుతున్నది. పోలీసు

సంస్కరణల్లో భాగంగా, 15 సంవత్సరాల క్రితం నేషనల్ పోలీసు కమీషన్‌ను వేశారు. ఆ కమీషన్ చేసిన సిఫారస్సుల్లో భాగంగా, తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించే పోలీసు అధికారుల మీద విచారణ జరిపి, చర్యలు తీసుకోవడానికి గాను ఒక స్వతంత్ర విభాగం ఉండాలని చెప్పడం జరిగింది. కాని ఆ సిఫారసులను ఇంతవరకు అమలు చేయలేదు. చేసేలోపల ఈ రోజున చాల మంది పేద వాళ్ల ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది అని గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను. నేను అనేక రోజులుగా నా నియోజకవర్గంలో తిరగలేకపోతున్నాను. ఇటువంటి పరిస్థితి తెలంగాణా జిల్లాల్లో అన్నింటిల్లోనూ ఉంది. తెలంగాణా ప్రాంతంలో అగ్రికల్చరల్ కనెక్షన్స్ 65 శాతం వరకు ఉన్నాయి. రాయలసీమ, కోస్తా ప్రాంతంలో అయితే 35 శాతం మాత్రమే ఉన్నాయి. మీకు తెలుసు తెలంగాణా జిల్లాల్లో అన్‌ఎంప్లాయిమెంట్ ఎక్కువుగా ఉండటం వల్ల యువకుల్లో ఉన్న అసంతృప్తి కారణంగా గత 20,25 సంవత్సరాలుగా తీవ్రవాదం పెరిగిపోయి, పూర్తిగా శాంతిభద్రతలను తలక్రిందులుగా చేస్తున్న విషయం మీకుతెలుసు. ఆర్థిక, సామాజిక రంగాల్లో తెలంగాణ ప్రాంతం చాల వెనుకబడిపోయింది. దీనికి తోడుగా గోరుచుట్టుపై రోకలి పోటులాగా, ఈనాడు పెంచిన విద్యుత్ ఛార్జీల వల్ల ఆర్థిక భారం రైతు మీద పడి, రైతులు వ్యవసాయ రంగంలో ముందుకు పోలేని పరిస్థితులున్నాయి. దీని వల్ల రెతులు కూడ వ్యవసాయం చేసుకోలేక , రేపు వాళ్లు కూడ తీవ్రవాదం వైపు వెళ్లిపోతారామే అనే అనుమానం తెలంగాణ ప్రజల్లో కనపబడుతున్నది. భవిష్యత్‌లో ఈ సమస్య ప్రభుత్వానికి తలనొప్పిగా మారే ప్రమాదం ఉంది ఈ రోజు గ్రామాల్లో టాస్క్‌ఫోర్స్ గాని, ఎలక్ట్రిసిటీ అధికారులు కాని రేయిడ్ చేసి ఆ రైతుల మీద కేసులు పెట్టి మీరు జైళ్లల్లో పెడితే రేపొద్దున పొలాల్ని దున్నడానికి, పంటలు అందించడానికి ఈ తెలంగాణలో రైతులే మిగలరని మీకు తెలియచేస్తున్నాను. ఈనాడు రైతాంగాన్ని అణిచివేయడానికి ఈ పోలీసు వ్యవస్థ ఉందనే భయం రైతుల్లో నూ, ప్రజల్లోనూ ఉంది.

ఈనాడు పోలీసు డిపార్టుమెంట్ సక్రమంగా పనిచేయాలంటే, వాళ్లకు సరిపడ బడ్జెట్ కేటాయింపులు చేయాలి . కాని ఈ సంవత్సరం ఇచ్చిన నిధులు చాల తక్కువ. దానివల్ల పోలీసుస్టేషన్స్‌ల్లో అవినీతి పెరిగిపోతున్నది. ఎవరైన కంప్లయింట్ ఇవ్వడానికి పోలీసు స్టేషన్‌కు వెళ్లితే,ఆ వచ్చిన వాడి దగ్గర నుండి డబ్బులు తీసుకొంటున్నారు అదే విధంగా నేరం మోపబడిన వాడిని తీసుకొని వచ్చి, మూడు, నాలుగు రోజులు పోలీసు స్టేషన్‌లోనే పెట్టుకొని, వాడి దగ్గర నుండి డబ్బులు తీసుకొని పోలీసుస్టేషన్స్ నిర్వహిస్తున్నారు. దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి అని మనవి చేస్తున్నాను. అదే విధంగా రాష్ట్రంలో దాదాపు 50 శాతం పోలీసుస్టేషన్స్‌కు సరిపడ ఫర్నీచర్‌గాని, స్టేషనరీగాని లేకపోవడం వల్ల ఫిర్యాదు ఇవ్వడానికి ఎవరయితే వస్తారో, వారి దగ్గర నుండి డబ్బులు అడిగి తీసుకొని ఖర్చు పెట్టుకొనే పరిస్థితి ఉంది. పోలీసు డిపార్టుమెంట్ సక్రమంగా నడవడానికి గాను పోలీసు మోడ్రనైజేషన్ గురించి గాని, పోలీసు పర్సానల్ సంక్షేమ కోసం గాని, ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీకి గాని ఇటువంటి మైనర్ హెడ్స్ క్రింద ఏ మాత్రం డబ్బులు కేటాయించలేదు. నిధులు కేటాయించకపోతే, మోడ్రనైజేషన్ ఏ విధంగా జరుగుతుంది? మీకు తెలుసు ఈనాడు సైబర్ నేరాలు బాగా పెరిగిపోతున్నాయి. వాటిని అరికట్టాలంటే ఇవన్నీ చాల అవసరం అటువంటప్పుడు వాటికి బడ్జెట్ కేటాయించకుండా మీరు ఏ విధంగా సైబర్ నేరాల్ని అరికడతారో నాకు అర్థం కావడం లేదు. ఏదైన నేర విచారణకు సంబంధించి మన రాష్ట్ర పోలీసులు వెళ్లాలంటే, 5 టీమ్స్‌ను పంపించవలసి ఉంటుంది. కాని మీరు టి.ఎ., డి.ఏ లు ఇవ్వకపోవడం వల్ల కేవలం రెండు, మూడు టీమ్స్‌తోనే విచారణ చేయించే పరిస్థితి ఈ రోజు డిపార్టుమెంట్‌లో ఉంది. దాని వల్ల కూడ ఎంక్వయిరీలో జాప్యం, జరిగి, నేరస్థులు తప్పించుకొనే పరిస్థితి ఏర్పడుతున్నది. ప్రభుత్వాలు మారినప్పుడు, అధినేతలు మారినపుడు సంబంధిత అధికారులను కూడ వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారు. దాని వల్ల ఐ.పి.ఎస్. అధికారుల్లో నిరుత్సాహం ఏర్పడుతున్నది. నేను పేర్లు చెప్పదలచుకోలేదు. తమకు ఇష్టం లేని అధికార్లను నిరాదరణకు గురిచేసి, ఏ మాత్రం ఇంపార్టెన్స్ లేని శాఖలకు పంపిస్తూ, మీకు అనుకూలమైన వారిని తీసుకొంటున్నారు. ఈ విధంగా అన్యాయం చేస్తున్నారు. దాని వల్ల లా అండ్ ఆర్డర్ దెబ్బ తినే ప్రమాదం ఉంది .

అధ్యక్షా, ఈ రోజు జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది నేరాలు పెరిగిపోతున్నాయి. అన్ని రకాల సదుపాయాలు లేకపోతే, బడ్జెట్ కేటాయింపులు లేకపోతే మరి ఈ నేరాలను అదుపుచేసే సామర్థ్యం ప్రభుత్వానికి ఉండదని మనవి చేస్తున్నాను.

ఈ బడ్జెటు లోపం వల్ల ఈరోజు ట్రాఫిక్ లైట్సును సరిగా మెయిన్‌టెయిన్ చేసే పరిస్థితి కూడా డిపార్టుమెంటుకి లేదు.

అధ్యక్షా, పెద్దలు గౌరవనీయ మంత్రి శ్రీ శ్రీహరి గారు మాట్లాడుతూ మా ప్రతిపక్షనాయకుడు చేసిన కామెంటుకు స్టేట్‌మెంటివ్వడం జరిగింది. తెలంగాణాలో ప్రజాప్రతినిధులం ఈరోజు క్షణక్షణం ప్రాణభయంతో బ్రతుకుతున్నామన్నారు. బాధ్యత గల ఒక మంత్రి గారు ఆ విధంగా మాట్లాడితే అర్థం ఏమిటి? ఇన్‌డైరెక్టుగా లా అండ్ ఆర్డరు చాలా తీవ్రంగా ఉందని వారు ఒప్పుకుంటున్నారు. ఈ విధంగా వారు మాట్లాడింది వాస్తవమే. ఉదాహరణకు కొన్ని జిల్లాలలో అధికారులు మారితే వారి ప్రవర్తన మారిపోతోంది. వచ్చిన అధికారి ఇష్టం ప్రకారమే రూల్ జరుగుతుంది. మాజిల్లా నిజామాబాదులో పరిస్థితి చెబుతున్నాను. నేను మా ఎస్.పి. గురించి కంప్లయింట్ చేయడం లేదు. మా నిజామాబాదు జిల్లాలో ఒక ఎమ్మెల్యే, అది కాంగ్రెసు కావచ్చు, తెలుగుదేశం కావచ్చు, అవసరం నిమిత్తం ఫోను చేస్తే ఇంట్లో ఉండి కూడా లేడనిపిస్తాడు మా ఎస్పి. మధ్యాహ్నమైనా, డే టైమయినా సరే. మరి ఏ అర్థరాత్రో కష్టం వస్తే ఎవరితో చెప్పుకోవాలి? ఈయనకు ప్రజాప్రతినిధు లంటే ఎలర్జీయా, నాకర్థం కాదు. కొన్ని కొన్ని జిల్లాలలో ఇటువంటి ఎస్పి లున్నారు. మా జిల్లాలో చాలా పేరు ప్రఖ్యాతులున్న ఎస్పి లు పని చేశారు. వ్యాస్, మీనా, ఆనంద్, తిరుమలరావు, పూర్ణచంద్రరావు వంటి వారు చాలా మంది పనిచేశారు. అయితే ప్రజాప్రతినిధులు ఎప్పుడూ డిపార్టుమెంటుకి వ్యతిరేకం కారు. ఒకపక్క క్షణక్షణం బ్రతుకు భయంతో జీవిస్తున్నాము. డిపార్టుమెంటుపరంగా అక్రమాలు చేస్తూ, అన్యాయం చేస్తూ వుంటే, వీళ్ల సపోర్టు తీసుకోవడం మాకు ఇష్టం లేదు. న్యాయపరంగా మాకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి న్యాయం చేయాలని, ఒక వ్యక్తి కోసం గాని, ఎవరికోసమైనా గాని ఫోను చేస్తే వారు దొరకకపోతే ఏం చెయ్యాలి? నా రిక్వెస్టు ఏమిటంటే, హోం మినిస్టరు గారు ప్రతి జిల్లాకు ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వాలి, ప్రజాప్రతినిధులు గాని, సామాన్య జనం గాని ఎవరు వచ్చినా అందుబాటులో ఉండి న్యాయం చేయాలని ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వాలి.

అధ్యక్షా, ఇక జైళ్ల గురించి. రాష్ట్రంలో జైళ్లను సంస్కరించేక 6 విభాగాలుగా మార్చడం జరిగింది. సెంట్రల్ జైల్సు, డిస్ట్రిక్ట్ జైల్సు, ఓపెన్ ఏర్ జైల్సు. అధ్యక్షా, దాదాపు జైళ్లలో మగ్గుతున్న ఖైదీలలో 70 శాతం మంది అండర్ ట్రయల్సే. కేవలం 30 శాతం మాత్రమే నేరం ఋజువై శిక్షలు అనుభవిస్తున్నవాళ్లు. ఈ జైల్సులో నేరం ఋజువు కాని అండర్ ట్రయిల్సు కిక్కిరిసిపోయి, రోగ పీడితులై, న్యాయపరంగా వారికి వచ్చే హక్కుల గురించి అధికారులను కోరితే, వారు నాలుగు గోడల మధ్య కర్రలతో దెబ్బలు తిని ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలున్నాయి. ఉదాహరణకు, నెల్లూరు జైలు సూపరింటెండెంటు గారు – వారు డ్యూటీలో ఉన్నపుడు 14 మంది చనిపోయారు. ఆయనను సస్పెండు చేయడం జరిగింది జైలులో. తర్వాత ప్రమోషను ఇచ్చి హైదరాబాదు సెంట్రల్ జైలుకు మార్చేరు. వారు వచ్చేక ఇక్కడ దాదాపు 20 మంది ఖైదీలు ఆయన ఆధ్వర్యంలో చనిపోయారు. ఈ విధంగా ఎంతమందిని చంపితే అంత పెద్ద జైలు సూపరింటెండెంటుగా వస్తారా ఈ ప్రభుత్వంలో?

ఇక ఓపెన్ ఏర్ జైల్సున్నాయి. చెర్లపల్లి జైలులో ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయంటే, దీనిలో సత్ప్రవర్తన కలిగిన వ్యక్తులను మారుస్తున్నారు. పౌల్ట్రీ, డైరీ ఫాం, గార్డెనింగ్, షీట్ మేకింగ్ వంటి ఉత్పత్తులు చేసి దగ్గరలో ఉన్న సెంట్రల్ జైల్‌కు, డిస్ట్రిక్ట్ జైలుకు సప్లయి చేయాలి. కాని అలా కాకుండా ఇవి జైల్సు కొనుక్కునే పరిస్థితి వచ్చింది. ఈ జైలులో 3 కొత్త భారీ వాహనాలను గవర్నమెంటు కొనుగోలు చేసింది. బయటకు అవి రాలేదు. బయటకు రాకున్నప్పటికీ వాటికి రిపేర్సు పేరుతో వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఈ విధంగా అక్రమాలు జరుగుతున్నప్పటికీ, వీటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమయింది.

సబ్ జైల్సు చాలా ఉన్నాయి. మా జిల్లాలో 4 ఉన్నాయి. ఈ సబ్ జైల్సులో 2 ఇంకా తెరవలేదు. హోంమంత్రి గారిని కోరేది, మా జిల్లాలో 2 సబ్ జైల్సులో ఆర్మూరు ఒకటి. ఆర్మూరు సబ్ జైలు నిర్మాణం చేశాక 5-6 సంవత్సరాల నుంచి

నిరుపయోగంగా ఉంది. ఆర్మూరుకు అండర్ ట్రయల్సును తీసుకురావాలంటే, నిజామాబాదు జిల్లా నుంచి ఆర్మూరుకు తేవాలంటే ప్రతిరోజు ఎస్కార్ట్సు, సెక్యూరిటీ కావాలి. కావాల్సింది కేవలం 15 మెంబర్సు సెక్యూరిటీ. దీని వల్ల ప్రభుత్వానికి ఖర్చులు తగ్గుతాయి. ఈ సబ్ జైలును ఓపెన్ చేయాలి. ప్రస్తుతం జిల్లా జైలును వాడుకుంటున్నారు. అధికారులు వినిపించుకోవడం లేదు. కాబట్టి ఆర్మూరు సబ్ జైలును వెంటనే ఓపెన్ చేయాలి.

ఫైర్ స్టేషన్సు గురించి వివరణ ఇచ్చారు. దాదాపు తెలంగాణా జిల్లాలలో, రాయలసీమ జిల్లాలలో ఎక్కువ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. నిజామాబాదులో 22 కొత్త ఫైర్ స్టేషన్సు ఇవ్వడం జరిగింది. దీనిలో 6 మాత్రమే ఓపెన్ చేశారు. మా రిక్వెస్టు ఏమిటంటే, మా బాల్కొండ, ఆర్మూరులలో 200 గ్రామాలకు కేవలం ఒక్క ఫైర్ స్టేషను ఇచ్చారు. ఆర్మూరు ఫైర్ స్టేషనులో ఒక పాడుబడ్డ వెహికిల్ ఉంది. ఒక కొత్త వెహికిల్ ఉంది.

ఛైర్మన్ ః- కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ బి. గోవర్ధన్ ః- నా రిక్వెస్టు ఏమిటంటే, భీంగల్ పాత తాలూకా ఉంది. మీరు అక్కడ ఒక ఫైర్ స్టేషనును ఏర్పాటు చేస్తే ప్రమాదాలు తగ్గుతాయి. ఈ ప్రాంతంలో గిరిజన కుటుంబాలు కర్రలతో ఇళ్లు కట్టుకుంటారు. వీరికి కరెంటుతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి భీంగల్‌లో ఒక ఫైర్ స్టేషనును ఓపెన్ చేయాలని కోరుతున్నాను. దానికి అవసరమైన ల్యాండును కూడా ప్రొవైడ్ చేస్తామని తెలియజేస్తున్నాను.

మ 2 .40

డా . కె . రేవతీపతి ః అధ్యక్షా, మొట్టమొదటగా నాకు ఈ డిమాండ్ల మీద మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకుగాను మీకు ప్రత్యేకమయిన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . ఈరోజు హోంశాఖామాత్యులు, నాయశాఖ, రెవిన్యూ శాఖల మంత్రివర్యులు ప్రవేశపెట్టిన 10,12,13,16, డిమాండ్లను నేను సంపూర్ణంగా సమర్థిస్తూ, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారి సమర్థ నాయకత్వంలో మంత్రివర్యుల, సహచర సభ్యుల అంకితభావంతో ఆంధ్రరాష్ట్రంలో శాంతిభద్రతలను రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించడానికి చేస్తున్న కృషిని, పేదబడుగు బలహీన వర్గాల వారిని దృష్టిలో ఉంచుకుని మారుమూల వెనుకబడిన ప్రాంతాలను ప్రత్యేకమయిన దృష్టితో చూస్తూ ఒకవైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యం పాటిస్తూ శాంతిభద్రతలను కాపాడడం పట్ల తెలుగుదేశం ప్రభుత్వం త్రికరణశుద్ధిగా పనిచేస్తున్నదని మీద్వారా సభకు మనవిచేస్తున్నాను . అదేవిధంగా రాష్ట్రం అభివృద్ధి చెందడంలో ఆశించిన ఫలితాలు సాధించడంలో, ఎవరికోసమయితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారో ఆ కార్యక్రమాలు వారికి చేరాలంటే శాంతిభద్రతలు అన్ని విధాలా పాటించబడినపుడే ఇవి సాధ్యపడతాయని మనవిచేస్తున్నాను . ఈనాడు పోలీసుశాఖకు 1999 -2000 సంవత్సరానికి రు 833,72,47,000 కేటాయించి 2000 -2001 సంవత్సరానికి రు. 924,34,47,000 లు కేటాయించిన విషయం మీద్వారా సభకు తెలియజేస్తున్నాను . చాలామంది సభ్యులు, ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు . ప్రతి ఒక్కరు మాట్లడే ముందు చీకటి తగ్గించడానికి కొవ్వొత్తి వెలిగించాలనే విషయం గుర్తించాలి . ఇక్కడ మాట్లాడిన వారు శాంతి సామరస్యాల గురించి మాట్లాడారు . ఇది కేవలం ఉపన్యాసాల వరకే పరిమితం కారాదు . కార్యరూపం దాల్చడంలో ప్రతిక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మీద్వారా సభ్యులందరికీ మనవి చేస్తున్నాను . ఈరోజు ఆంధ్రరాష్ట్రంలో ఒకవైపు తీవ్రవాదం రెండవ వైపు మత సామరస్యం పట్టిపీడిస్తున్నా, ఆంధ్రరాష్ట్రానికి అభివృద్ధి కావాలని ప్రతిక్కరూ భావించినా, రాజకీయలబ్ధికోసం కొన్ని ప్రతిపక్ష పార్టీలు శాంతిసామరస్యాలను దెబ్బతీస్తున్న విషయం మనవిచేస్తున్నాను . కాబట్టి ప్రతిక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది . ఈరోజు మనరాష్ట్రంలో పోలీసువ్యవస్థ శాంతిభద్రతలు పాటించడంలో సమర్థవంతంగా వ్యవహరిస్తుంది అని మనవిచేస్తున్నాను . ఈరోజు

ముఖ్యంగా తీవ్రవాదం విషయంలో గమనించినపుడు మన రాష్ట్రానికి ఎనలేని సేవలు చేసిన ఎలిమినేటి మాధవరెడ్డిగారిని పొట్టనబెట్టుకోవడం మనకు తెలుసు . పిడుబ్ల్యుజి మూలంగా 22 మంది పోలీసులు, 33 మంది ప్రైవేటువ్యక్తులను హతమార్చి, 225 నేరాలు చేయడం జరిగింది . ఇతర గ్రూపుల తీవ్రవాద సంస్థలు 41 మందిని హత్యచేసి 119 నేరాలు చేశారని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను . ఇది కాక మన మంత్రివర్యులు డా ఎన్ జనార్థన రెడ్డి, కె . రామచంద్ర రావు, జయపాల్ రెడ్డి గార్ల గృహాలు కాల్చిన విషయం కూడా సదృష్టికి తెస్తున్నాను . రాజకీయాలు గానీ, ఎటువంటి దురాగతాలలో పాల్గొనని అమాయకులైన ప్రజలు హత్యకు గురైన విషయంలో పోలీసులు సమర్థవంతంగా, మన రాష్ట్ర అధినేత నాయకత్వంలో 622 మంది తీవ్రవాదులను అరెస్ట్ చేయడం, 283 మంది లొంగిపోవడరతో వారికి పునరావాస కార్యక్రమం చేపట్టడం జరిగింది . 156 మంది తీవ్రవాదులు ఎదురుకాల్పులలో మరణించగా, 194 ఆయుధాలు, 163 గ్రానైట్స్, 153 బాంబులు, 4417 రౌండ్లు పోలీసుశాఖ సమర్థవంతంగా ఆధీనం చేసుకోవడం జరిగింది . ఈరోజు శాంతిభద్రతలను పరిరక్షించడంలో మారుమూల ప్రాంతాలను పోలీసువ్యవస్థ ఉండాలనే దృష్టితో గౌరవనీయులు కీర్తిశేషులు శ్రీ యన్ టి రామారావుగారు మండలానికి ఒ క పోలీసుస్టేషను విధానాన్ని ప్రారంభించింది తెలుగుదేశం ప్రభుత్వమే అని మనవిచేస్తున్నాను . ముఖ్యంగా వర్గ వైషమ్యాలతో హింసాత్మకచర్యలు రాజకీయపార్టీలకు సంబంధించిన వ్యక్తులుగానీ, రాజకీయ దురుద్దేశంతో గానీ కొన్ని కార్యక్రమాలు చేపడుతున్నారు . ప్రభుత్వం ఏదయినా కార్యక్రమం చేపట్టినపుడు ప్రతిపక్షాలకు నచ్చకపోతే ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలి యజేసే హక్కు ప్రతిపక్షాలకు ఉంది . కానీ రాష్ట్రంలో జరిగింది ఏమిటి ? ఇటీవల ఆంధ్రరాష్ట్రచరిత్రలో గానీ, భారతచరిత్రలో గానీ ఎన్నడూలేని విధంగా అసెంబ్లీ ముట్టడింపు అనే కార్యక్రమం చేపట్టారు . ఇది డెమొక్రసీకి గొడ్డలిపెట్టు అని మనవిచేస్తున్నాను . ఏదయినా వుంటే నిరసన తెలపాలి . ఒక్కొక్క నియోజకవర్గానికి ప్రజాప్రతినిధులు ఎన్నుకోబడ్డారు వారిద్వారా వారి ఉద్దేశ్యం సభకు చెప్పే పరిస్థితి అసెంబ్లీలో ఉంది . కాని ప్రజలను రెచ్చగొట్టే విధంగా హైదరాబాద్ నగరం వరదలలో వుండి వేలాదిమంది చనిపోయి, కోట్ల రూపాయలు నష్టం జరిగిన పరిస్థితిలో ప్రజలను హైదరాబాద్ తెచ్చి వారిని దిక్కులేనివారుగా వదిలిపెట్టి నాయకులు ఒక్కరూ కనిపించకుండా పోతే, చట్టాన్ని ఉల్లంఘించే పద్ధతిలో రూటుమార్చి అసెంబ్లీ మీద దాడికి పంపే పద్ధతి ఏ స్థితికి దిగజారిందంటే, శాంతిభద్రతల గురించి మాట్లాడేహక్కు అటువంటి వారికి లేదని మీద్వారా మనవిచేస్తున్నాను . కొంతమంది పెద్దలు మాట్లాడుతూ అమానుషంగా కాల్చి చంపారని అన్నారు . అదే కాదు . మనం సంఘంలో వున్నాము . దానిని రక్షించుకోడానికి మనమే పోలీసువ్యవస్థను నిర్మించుకున్నాము . అటువంటి పోలీసు వ్యవస్థను గౌరవించవలసిన అవసరం మనపైన ఉంది . మొన్న జరిగిన సం ఘటన చూస్తే, కర్రలతో కొట్టారు, ఆటోలలో రాళ్లు తెచ్చి కొట్టారు పోలీసులను ఆవిధంగా కొడితే చివరకు వారి పరిస్థితి గుర్రాల వెనక్కు దాక్కునే పరిస్థితి దిగజారిందంటే మనం ప్రజాస్వామ్యాన్ని ఎంతవరకు గౌరవిస్తున్నామనే విషయాన్ని ఆత్మపరిశీలన చేసుకోవాలని మీద్వారా సభ్యులను కోరుతున్నాను . ఈరోజు వామపక్ష సభ్యులు మాట్లాడుతూ చాలా విషయాలు చెబుతున్నారు . రైటర్స్ హౌస్ మీద దాడిచేసినపుడు 40 మదిని కాల్చి చంపిన విషయం ఒకసారి గుర్తుచేసుకోవాలని కోరుతున్నాను . వెస్ట్‌బెంగాల్‌లో మమతా బెనర్జీ గారి విషయంలో జరుగుతున్నదేమిటి ? ప్రజాస్వామ్య యుతంగా వారు కార్యక్రమాలు చేపడుతున్నారనే విషయం మరిచి వారు చేస్తున్న కార్యక్రమాలను గుర్తుచేసుకోవలసిందిగా గౌరవసభ్యులను మీద్వారా కోరుతున్నాను . కొంతమంది సభ్యులు మాట్లాడుతూ చెప్పారు . కంట్రాక్టుల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌వారు ఏనాడో కోల్పోయారని సవినయంగా తెలియజేస్తూ, మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రు 700 కోట్లు ప్రపంచబ్యాంకు నుండి అప్పుతెస్తే ఆయనకు సన్మానం చేశారు .

మ.2.50

కాని ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు, తాను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల కోసం వరల్డ్ బాంకు నుంచి అప్పు తెస్తే దానిని ఆసరాగా చేసుకుని అవాస్తవమైన, సత్యదూరమైన ప్రసంగాలు చేస్తున్న

ప్రతిపక్ష వాదులు ఒకసారి గతాన్ని గుర్తు చేసుకోవాలని తమద్వారా కోరుతున్నాను. ఆ రోజు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో 200 శాతానికి పైగా ఎక్సెస్ రేట్లు వేసి కాంట్రాక్టులు చేసి ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చిన డబ్బులను దుర్వినియోగం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోమని సభాముఖంగా ఇక్కడ విమర్శించిన సభ్యులకు మీద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను.

ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 20 శాతం కంటె ఎక్కువ ఎవరైనా టెండర్లు వేస్తే, ఆ టెండర్లను రద్దు చేసే పరిస్థితి భారత దేశం మొత్తం మీద ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోనే అమలు జరుగుతోందనే విషయాన్ని ఒకసారి గుర్తు చేసుకోవలసిందిగా వారికి మనవి చేస్తున్నాను.

ఈ భారత దేశం మొత్తం మీద ఎక్కడైనా వినాయక చవితి పండుగ వచ్చిందంటే, పండుగను పండుగలా జరుపుకునే పరిస్థితి ఒక్క జంట నగరాలలో తప్ప మిగిలిన ప్రతిచోటా వుండేది. రాజకీయ నాయకులు జంట నగరాలను మతానికి వేదికగా చేసుకుని వాడుకునేవారు. ఏ రోజైనా రాజకీయ సంక్షోభం సృష్టించాలంటే, మతాన్ని అడ్డు పెట్టుకుని వినాయక చవితి పండుగను వినియోగించుకునే వారు . వినాయక చవితి పండుగ వస్తే జంట నగరాలలోని ప్రజానీకం అంతా తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకునే పరిస్థితిని మనమందరమూ చూసాము. ఈ రోజు పండుగను పండుగలా జరుపుకునే పరిస్థితి మన ముఖ్యమంత్రిగారు, హోం మినిస్టర్‌గారూ తీసుకున్న చర్యల వల్ల వచ్చిందని మనవి చేసుకుంటున్నాను.

అదే విధంగా ఈ రోజు ఐ.ఎస్.ఐ. వారు చేస్తున్న కార్యక్రమాలను కాని, లేకపోతే దీన్‌దార్ అంజుమన్ సంస్థ వారు చేస్తున్న కార్యక్రమాలను కాని అనతికాలంలోనే గుర్తించి 22 మంది సభ్యులను అరెస్ట్ చేసిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మొన్న చర్చిలలో జరిగిన అఘాయిత్యాల విషయంలో కూడా అనతి కాలంలోనే నేరస్తులను గుర్తించి, వారిని పట్టుకున్న విషయంలో కేంద్రంలో వున్న వాజ్‌పాయ్‌గారు కాని, కేంద్ర ప్రభుత్వం కాని, మన రాష్ట్ర ప్రభుత్వాన్ని, మన ముఖ్యమంత్రిగారిని, పోలీసు వ్యవస్థను హర్షించిన విషయాన్ని తమద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే, 2000, జూన్ వచ్చేసరికి నమోదైన కేసులు 56,151 అయితే, 1999లో 57,292 వున్నాయి. అంటే సుమారు 2 శాతానికి తగ్గించడం జరిగింది. ఇతర నేరాల సంఖ్య 4.75% కు తగ్గించడం జరిగింది.

అదే విధంగా ఆంధ్ర రాష్ట్రంలో సుమారు ఆర్థికపరంగా రు.18,13,49,010/- నష్టం జరిగితే, అందులో సుమారు రు.7,75,07,674/- ఆస్థిని అంటే, 41 శాతం రికవర్ చేయడం జరిగిందని సభాముఖంగా మీద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా చాలామంది మాట్లాడుతూ ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో వున్న పోలీసు ఆఫీసర్స్ విషయంలో, వారు పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని చెప్పిన విషయాన్ని మీరు వినే వుంటారు. ఎక్కడైతే సమర్థత వుందో, ఎక్కడెతే చిత్తశుద్ధితో అధికారులలు పని చేస్తున్నారో, ఆ అధికారులకు సరియైన స్థానం కల్పించడం, అదే విధంగా ఏ అధికారైనా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కాని, అరాచకంగా కాని ప్రవర్తించినపుడు వారిపైన ప్రత్యేకమైన చర్యలు ఇటీవల తీసుకున్న విషయాన్ని కూడా మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా కమ్యూనికేషన్ సిస్టమ్‌ను కాని, రవాణా సిస్టమ్‌ను కాని, ఆంధ్ర రాష్ట్ర పోలీసు వ్యవస్థను కాని ఆధునికీకరించి సరియైన సేవలు అందించాలని, హెచ్చు శాతంలో నిధులు కేటాయించి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం పోలీసు వ్యవస్థను ఆధునికీకరించిన విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ రోజు ఏ పోలీసు వ్యవస్థ అయితే నిరంతరం కృషి చేసి శాంతిభద్రతలను కాపాడుతున్నతో, వారి వెల్ఫేర్ చూడడానికి కాని, వారి రిక్రూట్‌మెంట్స్ విషయంలో కాని, ప్రమోషన్ల విషయంలో కాని, వారికి హౌజెస్ కట్టించే విషయంలో కాని, పోలీసు స్టేషన్లను కట్టించడంలో కాని ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించింది. ఇది వరకు మాట్లాడుతూ కొంతమంది సభ్యులు ఈ సభలో 'గూండాలను దిగుమతి చేసుకుంటున్నారు' అని చెప్పడం జరిగింది. గూండాలను పెంచింది మీరు, పోషించింది మీరు. ఇది నేను చెప్పేది కాదు. మాజీ ముఖ్యమంత్రి గౌరవనీయులు చెన్నారెడ్డిగారు చెప్పిన వ్యాఖ్యలు కాని మీరూ, నేనూ చేసే వ్యాఖ్య కాదని మీద్వారా సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

ఈ రోజు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడుగారి ఆధ్వర్యంలో, గౌరవ హోం మంత్రిగారి, ఇతర మంత్రుల సమర్ధ నాయకత్వంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో కాని, జైళ్లను ఆధునికీకరించే విషయంలో కాని, సత్వరమే కోర్టులో వున్న కేసులను పరిష్కరింపజేయడంలో కాని అన్ని విధాలా సరియైన చర్యలు తీసుకుంటూ ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడుతూ ముందుకు వెళుతున్నారని మీకు తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయి అని చెప్పడానికి చాలా చాలా నిదర్శనాలు వున్నాయి. ఎందుకంటే, హోమ్ మంత్రిగారి సహచర క్యాబినెట్ మంత్రిని కాపాడుకోలేని దయనీయమైన పరిస్థితిలో మన రాష్ట్ర ప్రభుత్వం వుందంటే, శాంతిభద్రతలు ఎంత క్షీణించిపోయాయో మనకు అందరికీ తెలిసిన విషయమే.

అదే విధంగా కేంద్ర హోమ్ మంత్రి ఎల్.కె.అద్వానీగారు ఆంధ్ర రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించిపోయాయని చెప్పడం జరిగింది. శాంతిభద్రతలు క్షీణించిపోయాయని చెప్పడానికి తార్కాణంగా ఈ రెండు విషయాలూ సరిపోతాయి. హోమ్ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారూ చాలా సందర్భాలలో మాట్లాడుతూ వుంటారు, మేము పారదర్శకంగా వుంటామని. కాని వాస్తవంగా ఏమాత్రం వారు చెబుతున్న దానికీ, చేస్తున్న దానికీ పొంతన లేదు. డివిజన్స్‌లో, డి.ఎస్.పి.లను, సర్కిల్స్‌లో ఇన్‌స్పెక్టర్లను తెలుగుదేశం శాసన సభ్యులు కోరిన మేరకు పోస్ట్ చేస్తున్నారు. అటువంటి పరిస్థితులలో శాంతిభద్రతలను వారు ఏ రకంగా కాపాడగలరు అనేది ప్రభుత్వం ఆలోచించుకోవాలి, హోమ్ మంత్రిగారు ఆలోచించాలి.

ఈ రోజు మీరు అధికారంలో వుంటారు, రేపు ఇంకొకరు వస్తారు కాని ఈ వ్యవస్థను భ్రష్టు పట్టించడం మంచి పద్ధతి కాదని ప్రభుత్వం గ్రహించాలి. లంచగొండితనం ఒక తీవ్రమైన జాడ్యం . ఈ రోజు ఇది మీ మీదకు వస్తుంది, రేపు మా మీదకు వస్తుంది, తరువాత ఇంకొకరి మీదకు వస్తుంది. కాని మీరు దయచేసి ఈ వ్యవస్థను నాశనం చేయవద్దు. నిజాయితీపరులైన అధికారులు చాలామంది వున్నారు. వారినందరినీ మీరు లూప్ లైన్‌లో పెట్టి, తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు, మంత్రులు చెప్పిన విధంగా మాత్రమే చేయగలుగుతున్నారు. వారిని మాత్రమే రెగ్యులర్ పోస్టులలో వేయగలుగుతున్నారు. వారితో మాత్రమె పని చేయించుకుంటున్నారు తప్ప నిజాయితీపరులైన అధికారులు రాష్ట్రంలో చాలా మంది వున్నా, వారికి ఏ మాత్రమూ గుర్తింపు లేని పరిస్థితులన్నాయి.

మీరు చెబుతున్న దానికీ, చేస్తున్న దానికీ ఆచరణలో పొంతన వుండడంలేదు. మీరు నిజాయితీగా వ్యవహరించండి. హోమ్ మంత్రిగారు శాంతిభద్రతలను పరిరక్షిస్తామని చెప్పవచ్చు. ముఖ్యమంత్రిగారూ, హోమ్‌మంత్రిగారూ చెబుతూ వుంటారు, ఫాక్షనిజాన్ని ఉక్కు పాదంతో అణచివేస్తామని. రాయలసీమలో ఈ రోజు డివిజన్‌లలో డి.ఎస్.పి.లు,

సర్కిల్స్‌లో ఇన్‌స్పెక్టర్లు మీ శాసన సభ్యులు కోరుకున్న వారు వున్నపుడు ఫాక్షనిజాన్ని ఏ విధంగా మీరు అణచివేయగలరు? మీరు నిజాయితీగా పనిచేసే వారిని నియమించండి.

ఈ మధ్య పేపర్లలో వచ్చింది. రాయలసీమలో ఇన్‌స్పెక్టర్ పోస్టింగ్స్‌కు లక్షలాది రూపాయలు చేతులు మారాయని. ఈ విషయం హోమ్ మంత్రిగారి దృష్టికి కూడా వచ్చింది, ముఖ్యమంత్రిగారి దృష్టికీ వచ్చింది. లక్షలాది రూపాయలను ఖర్చు చేసి ట్రాన్స్‌ఫర్స్ చేయించుకుని ఇన్‌స్పెక్టర్లు నియమించబడుతున్నారంటే, వారు ఎంతవరకు న్యాయం చేకూర్చగలరో ఒకసారి ఆలోచించుకోవాలి.

అంతేకాదు, ఈ విధంగా వచ్చిన అధికారులందరూ కేవలం తెలుగుదేశం పార్టీ మంత్రులకు, శాసన సభ్యులకు, కార్యకర్తలకు పనిచేస్తే సరిపోతుందనే భావనలో వున్నారు. ప్రతి పోలీసు స్టేషన్‌లోనూ అదే విధంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వారికి ఏదైనా అన్యాయం జరిగి పోలీసు స్టేషన్‌కు వెళితే కేసులు పెట్టని రోజులు కూడా వున్నాయి. పోయిన నెల 25వ తారీఖున మా నియోజకవర్గంలో, రాజుపాలెం మండలం, బూపయ్యపల్లి గ్రామంలో ఇద్దరు కొట్లాడుకుని పోలీసు స్టేషన్‌కు వెళితే, ఇద్దరికీ దెబ్బలు తగిలితే, కాంగ్రెస్ వారి మీద కేసు పెట్టారు, తెలుగుదేశం వారి మీద కేసు పెట్టలేదు.
మ. 3.00

తెలుగుదేశం పార్టీ వారిపై కేసులు పెట్టడం లేదు. సెక్షన్ 307 క్రింద కేసులు పెట్టారు. మా కాంగ్రెస్ పార్టీ వారికి తెలుగుదేశం పార్టీ వారితో సమానమైన దెబ్బలు తగిలినా కేసులు పెట్టలేదు. ఈ విధంగా పోలీసులు వ్యవహారిస్తుంటే, రాష్ట్రములో శాంతి భద్రతలు ఎట్లా ఉంటాయని అడుగుతున్నాను. తెలంగాణా ప్రాంతములో ఈ విధంగా అన్యాయం జరిగినప్పుడు, ప్రజలు జనజీవన స్రవంతిలో ఉండలేక అడవులకు వెళుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పోలీసులను ఉపయోగించుకొన్నంతగా, భారతదేశంలోని ఏ ప్రభుత్వమూ అంతగా ఉపయోగించుకోలేదు. విద్యుత్‌ఛార్జీలను తగ్గించాలని ఆంధ్ర రాష్ట్రములో ఉద్యమం జరుగుతుంటే పోలీసులను పెట్టి ఉద్యమాన్ని అణచివేస్తున్నారు. విద్యుత్‌ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ''ఛలో అసెంబ్లీ '' కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు ప్రజలపై అమానుషంగా పోలీసులు కాల్పులు జరిపారు. అందులో అమాయకులైన వారు చనిపోవడం జరిగింది. అనేక మంది ఆసుపత్రుల పాలైనారు. ఈ సంఘటనలో చనిపోయినవారికి,గాయపడ్డ వారికి ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించలేదు. న్యాయవిచారణ జరిపించమని డిమాండ్ చేసినా జరిపించడానికి అంగీకరించలేదు. ప్రభుత్వం పోలీసులను వెనకేసుకురావడమన్నది మంచి పద్ధతి కాదని తెలియజేస్తున్నాను. బంజారాహిల్స్‌లో ఐ.పి.ఎస్. అధికారులు 40,50 లక్షల పెట్టి ఇళ్లు కడుతున్నారు. లంచాలు తీసుకొని వారు ఇళ్లు కట్టు కొంటున్నారు. వారికి వచ్చే జీతంతో వారు ఏ విధంగా ఇంత పెద్ద పెద్ద ఇళ్లు కట్టగల్గుతారని అడుగుతున్నాను. ప్రభుత్వం పోలీసులను వెనకేసుకొని రావడం, పోలీసులు తెలుగుదేశం వారికి కొమ్ముకాయడమన్నది మంచి పద్ధతి కాదని తెలియజేస్తున్నాను. హోం శాఖ మంత్రి గారి నియోజకవర్గంలో పోలీసులు స్త్రీలను కొట్టడం జరిగింది. దళితులు మానభంగాలకు గురౌతున్నారు. లాకప్ డెత్‌లు జరుగుతున్నాయి. కడప జిల్లాలో చెంగరాయ మండలంలో లాకప్ డెత్ జరిగింది. మేము కేసులు పెడితే, ప్రభుత్వం వారిని (పోలీసులను) వెనుకోసుకొస్తోంది. ఎవరు తప్పు చేసిన నిష్పక్షపాతంగా చర్యలు కతీసుకొనే పరిస్థితిలో ప్రభుత్వం ఏమాత్రం లేదని తెలియజేస్తున్నాను. పోలీస్ స్టేషన్లు తెలుగుదేశం పార్టీ వారికి కొమ్ము కాస్తున్నాయి. మీరు మైత్రీ సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. హోం మంత్రి గారు చెప్పారన్న ఉద్దేశ్యముతో ఎస్.పి. లు ఆయా గ్రామాలకు వెళ్లి ఎదో మైత్రీ సంఘాలను ఏర్పాటు చేస్తున్నారు. దీని వల్ల ఒరిగేదేమీ లేదని తెలియజేస్తున్నాను. ఫ్యాక్షన్ రాయలసీమ ప్రాంతంలో పోవాలంటే, హెడ్ కానిస్టేబుల్, ఎస్.ఐ. అనే ఉద్యోగులు నిజాయితీగా ఉండి పనిచేస్తే ఫ్యాక్షన్ ఉండదని తెలియజేస్తున్నాను. ఎవరైనా వ్యక్తి పొట్ట కూటికి సైకిల్ దొంగతనం చేస్తేనో, పిక్‌పాకెటింగ్ చేస్తేనో, పోలీసులు పట్టుకొని కేసులు పెడతారు. కోర్టులో హాజరు పరుస్తుంటారు. కానీ పోలీసులుగా భర్తీ జరిగి ట్రైనింగ్ తీసుకోబడ్డ వీరు లంచాల రూపంలో డబ్బు తీసుకొంటే అది

తప్పు కాదా ? సైకిలు దొంగతనం చేస్తే తప్పు, లంచం తీసుకొంటే చూసీ చూడనట్లు వదిలేస్తారా ? మేము చాలామంది లంచగొండి అధికార్లపై రిప్రజంటేషన్స్ ఇచ్చాము. వారు అవినీతికి పాల్పడుతున్నారనీ, ప్రజలను పీడిస్తున్నారని చెప్పాము. మీరు చర్యలు తీసుకోవడం లేదు. ఈ విధమైన పరిస్థితుల్లో గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ పోలీసు వ్యవస్థ ఉంది. అందరు పోలీసధికార్లు మంచిగా పనిచేస్తే ఫ్యాక్షన్స్ ఉండవని చెపుతున్నాను. పోలీసు అధికార్ల నియామకాల్లో మంత్రులు, ఎమ్.ఎల్.ఏ లు పోటీపడి వారివారికి కావాల్సిన స్థానాల్లో వేయించుకొంటున్నారు. ప్రభుత్వం పోలీసధికార్ల నియామకంలో సక్రమమైన చరలు తీసుకోవాలని కోరుతున్నాను. అప్పుడే శాంతి భద్రతలు రాష్ట్రములో ఏర్పడతాయని తెలియజేస్తున్నాను.

మాజీ హోం శాఖ మంత్రి శ్రీ మాధవరెడ్డి గార్ని చంపారు. రాష్ట్రములో ఉన్న ఇంటెలిజన్స్ శాఖ ఏమి చేస్తోందని అడుగుతున్నాను. ఈ శాఖలో డి.జి.పి. స్థాయి కల అధికారిని నియమించినా వారు సిటీకే పరిమితమై పోతున్నారు. ఈ శాఖ వారు రహస్యాలను ఎప్పటికప్పుడు సేకరించి పనిచేయాలి. జనాలోకి వెళ్లి, మారుమూల ప్రాంతాలలోని రహస్యాలను సేకరించి ప్రభుత్వానికి తెలియాజేయాల్సిన పని ఈ శాఖకి ఉందని తెలియజేస్తున్నాను.

ఛైర్మన్ :- వరదరాజులు రెడ్డి గారూ, ముగించండి.

శ్రీ ఎన్.వరదరాజులరెడ్డి :- విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన వ్యక్తం చేస్తు ప్రజలు ''ఛలో అసెంబ్లీ '' కార్యక్రమాన్ని నిర్వహించినప్పుడు, ప్రజలు రాళ్లని తీసుకువచ్చారనీ, కట్టెలు తెచ్చారని పోలీసులు చెప్పారు. అసలు ప్రజలు రాళ్లు, కట్టెలు తెచ్చుకొంటున్నారా? శాంతి యుతంగా చేస్తునారా? అన్న సమాచారాన్ని మీ ఇంటెలిజన్స్ శాఖ ముందుగానే ఎందుకు పసికట్టలేకపోయిందని అడుగుతున్నాను. పోలీసులను మీ స్వార్థం కోసం, ఎన్నికల సమయంలో వాడుకొంటున్నారు. కాబట్టి, వారు ఎటువంటి అక్రమ చర్యలకు పాల్పడ్డా మీరు వారిని తప్పిస్తున్నారు. కాబట్టే మేమేది చేసినా చెల్లుతుందని వారు వ్యవహరిస్తున్నారని తెలియజేస్తున్నాను. ఈ విధమైన స్థితిలో మన పోలీసువ్యవస్థ ఉంది. దీనిని బాగుచేయాల్సిన పరిస్థితి ఉందని చెపుతున్నాను. మేమేదైనా సూచన చేస్తే చెన్నారెడ్డి గారి గురించి చెపుతారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అడ్వకేట్లను పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌గా నియమించుతున్నారు. వీరు విపరీతమైన లంచగొండితనానికి అలవాటు పడుతున్నారు. కోర్టుల్లో ముఖ్యమైన కేసుల నిలువలేకపోతున్నాయి. సాయికుమార్ అనే పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పి.పి.) కడప జిల్లాలో విపరీతంగా లంచాలు తీసుకొంటున్నాడు. లంచాలు ఇచ్చిన వారిని పిలిపించి వారితో ఒక స్టేట్‌మెంటు కుడా ఇప్పించాము. అతనిపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. అతనినే కొనసాగిస్తున్నారు. ఈ విధంగా ప్రభుత్వం పనిచేస్తుంటే ఎట్లా అని అడుగుతున్నాను.

జైళ, విషయం చెపుతాను. చిన్న చిన్న పోట్లాటల్లోనో, దొంగతనం కేసుల్లోనో నిందితులైన వారిని తీసుకువెళ్లి జైళ్లలో పెడుతున్నారు. వారు జైలుకి వెళ్లిన వెంటనే వారు నాలుగైదు వందల రుపాయలు వారానికోమారు కట్టాలి.
మ.3.10

జైళ్లన్నీ ఈ మాదిరిగా ప్రజలతో దోచుకోబడుతున్నాయి. విపరీతంగా లంచగొండితనం ఏర్పడింది. భోజనం తీసుకు వెళ్లడానికి గానీ, కాఫీ తీసుకు వెళ్లడానికి గానీ వాళ్లకు డబ్బులు యివ్వాలి. ఈ విధంగా అన్యాయం జరుగుతున్నది. ఈ విషయమై ప్రజా ప్రతినిధులమైన శాసన సభ్యులం అందరం చాలా వరకు రిప్రజెంటేషన్స్ చేశాము. వచ్చిన అధికారు లందరూ కూడా ఏదో మామూలుగా వారి మీద విచారణ చేసి తప్పు ఏమీ లేదంటున్నారు. వాళ్ల వద్ద నుంచి కూడా డబ్బులు తీసుకుంటున్నారు. కాబట్టి ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ, డబ్బులు తీసుకుంటూ పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో వుంది. ఈ పరిస్థితి మంచిది కాదు. సమర్థవంతమైన అధికారులు చాలా మంది వున్నారు. వాళ్లను రెగ్యులర్ పోస్టులలో నియమించండి. వారిచేత పని చేయించండి. ఎవరైతే డబ్బులు తీసుకోరో, ఎవరైతే లంచగొండితనానికి దూరంగా, స్వార్థ

రహితంగా వుంటారో వాళ్లను ఈ పోస్టులలో నియమించండి. నిజాయతీపరులైన వాళ్లను పోస్టులలో వేసుకున్నట్లయితే వారు నిజాయితీగా పనులను నిర్వహిస్తారు. నిష్పక్షపాతంగా పనులు జరిగే విధంగా పరిస్థితులను కల్పించండి. అనవసర విషయాలలో మీరు జోక్యం కల్పించుకోకుండా నిజాయితీ పరులైన అధికారులను నియమించండి. ఈ రోజు సివిల్ కేసులు కుప్పతెప్పలుగా వున్నాయి. వాటికోసం బాగా డబ్బులు లాగుతున్నారు. ఇద్దరు వ్యక్తులు పోట్లాడుకుని పోలీసు స్టేషనుకు పోతే అక్కడి ఎస్.ఐ , ఎస్.పి గారి నుండి ఎండార్స్‌మెంట్ తీసుకుని రమ్మంటున్నాడు, అది వచ్చిన తరువాత అభియోగిని, నిన్ను ఎస్.పి.గారు పిలుచుకు రమ్మంటున్నారంటూ తీసుకు వస్తున్నారు. అవతలి వారి నుండి, ఇవతలి వారి నుండి కూడా డబ్బులు తీసుకుంటున్నారు. మీరు చిత్తశుద్ధితో పని చేయండి. హోం మంత్రిగారు చాలా సమర్థంగా పనిచేస్తున్నా మంటున్నారు. వాస్తవాలను వారు చెప్పాలి. పొరపాట్లు జరుతాయి. వాటిని సర్దుకునేలా పని చేయాలి.

శ్రీ పి.వి.వి.పి. కృష్ణారావు (ఏలూరు) :- అధ్యక్షా, హోం శాఖామాత్యులు దేవేందర్ గౌడ్ గారి పాలనలో గత సంవత్సరాలలో శాంతిభద్రతలు ఖచ్చితంగా బాగున్నాయని చెప్పడంలో ఎట్టి సందేహం లేదు. చాలా మంది ఎన్నో రకాలుగా తప్పులు చెపుతున్నారు. నేను ఒక్కటే చెపుతున్నాను. ఇది పెద్ద వ్యవస్థ. 7కోట్ల 63 లక్షల జనాభా వున్న ఈ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ చాలా బాగా పని చేయడం మూలంగాను, శాంతి భద్రతలు కాపాడబడ్డాయి కనుకను, ఈ రోజు ఈ విషయంలో రాష్ట్ర పరిస్థితి చాలా బాగుందని మరో మాటు తెలియజేస్తున్నాను.

వినాయక చవితి పండుగ జరిగితే ఒకప్పుడు ఈ హైదరాబాదు రక్తసిక్తం అయ్యేది. ప్రస్తుతం పరిస్థితి అలా వుందా? టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాతనే వినాయక చవితి పండుగను హైదరాబాదు ప్రజలు ప్రశాంతంగా జరుపుకుంటున్నారు. ఆ విషయాన్ని గూర్చిన నిజాన్ని గుండెల మీద చేతులు వేసుకుని చెప్పమనండి.

మైత్రీ సంఘాలను పెట్టారు. ఎప్పుడూ కూడా అందరూ పోలీసులను దుష్టులుగా, దోషులుగా, క్రూరులుగా చూస్తున్నారు తప్ప, వారిని కూడా మనలో ఒకరిగా ,స్నేహితులుగా చూడటం లేదు. అందువలన మైత్రీ సంఘాలను పెట్టాలన్న ఆలోచన చేస్తే దానికి కూడా వంకలు పెడుతున్నారు. చేస్తే చేశారంటున్నారు, చేయకపోతే చేయలేదంటారు, అన్నింటికీ వంకలు పెడతారు. మైత్రీ సంఘాలలో తీసుకున్న వారిలో అడపాదడపా ఎక్కడో చెడ్డ వాళ్లు వుండవచ్చు. మానవ సమాజంలో ఎన్నో రకాల వారుంటారు. మరి అలాంటి వారిని వేలెత్తి చూపుతూ, అసలు మైత్రీ సంఘాలే పనికి రావనడం న్యాయమా, ధర్మమా ఆలోచించండి. వీటి ద్వారా ప్రజలలో ఒక చక్కటి మైత్రీ భావం పెంపొందించబడుతుందన్న ఆలోచనతో హోం శాఖా మంత్రి గారు ఈ ఆలోచన చేశారు. దీనిని సరైన దిశలో నడిపించడం కోసం, ముందుకు తీసుకు పోవడం కోసం సలహాలు యివ్వాలి, తప్ప విమర్శించడం కాదు.

శాంతి భద్రతల విషయంలో చూసినట్లయితే , గుంటూరు, తాడేపల్లిగూడెం, మచిలీపట్టణాలలో బాంబులు పేలడం జరిగింది. అవి ఎవరు పెట్టారు? ఎందుకు పెట్టారు? ఏ విధంగా పెట్టారు? ఎక్కడ నుంచి తెస్తున్నారన్న విషయాలు తెలియక వాటిని కనుగొనేందుకు అయోమయంలో పడిపోవాల్సి వచ్చింది. ఆ విషయాలలో ఖరోగా పోయి , అన్ని విషయాలను బయటకు తెచ్చి, దోషులను కనుగొన్నది మన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పోలీసులే నన్న విషయాన్ని మనం మరచి పోకూడదు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 500 దొంగ నోట్లు బజారులోకి వచ్చాయి. నిన్న గాక మొన్న పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో ఆ దొంగ నోట్లు ప్రింటు చేసే ముఠాను పట్టుకున్నది మన పోలీసు యంత్రాంగం కాదా అని ప్రశ్నిస్తున్నాను. మొత్తం ముఠాను పట్టుకుని రూ. 45 లక్షలు విలువ చేసే దొంగనోట్లను స్వాధీనం చేసుకున్నారు. బి.బి.సి. వారు, జి.టి.వి వారు, ఇంకా ఇతర టి.వి.ల వారు దానిని కవర్ చేశారు. మరి ఇది శాంతి భద్రతల పరిరక్షణ కాదా? ప్రతి వ్యవస్థలోనూ అవస్థలు వుంటాయి. అవస్థ లేనిదే వ్యవస్థ లేదు.

మరో విషయం . మన రాష్ట్రంలో మహిళా పోలీసులు వున్నారు. అయితే అతి తక్కువ సంఖ్యలో వున్నారు. కనుక జిల్లాలో ఒక మహిళా పోలీసు కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా మీ దృష్టికి తెస్తున్నాను.

అలాగే 'డాగ్ స్క్వాడ్ 'ను కూడా జిల్లాకు ఒక దానిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా ఏర్పాటు చేస్తే, ఏదైనా ఘోరం జరిగినట్లయితే , ఈ స్క్వాడ్‌ను ఎక్కడ నుంచో తెప్పించుకోవలసిన అవసరం వుండదని తెలియజేస్తున్నాను. ప్రతి జిల్లాలో ఈ స్క్వాడ్ ఉండటం మూలంగా నేరస్తులను అక్కడికక్కడే పట్టుకోవడానికి అవకాశం వుంటుంది.

అగ్నిమాపక దళాల విషయానికి వచ్చినట్లయితే, ఈ ప్రభుత్వంలో ' మంచి ' వుంది కనుక ఎక్కడా అగ్ని ప్రమాదాలు సంభవించడంలేదు. కనుక వారికి కూడా పని కల్పించాలన్న ఉద్దేశ్యంతో 'క్లీన్ అండ్ గ్రీన్ ' పేరిట జరిగే కార్యక్రమాలలో చెట్లకు నీరు పెట్టడానికి ఉపయోగిస్తున్నారు. ఇది చాలా మంచి ఆలోచన. ఈ క్రెడిట్ అంతా టి.డి.పి ప్రభుత్వానిది కాదా అని, ఆలోచించవలసిందిగాను కోరుతున్నాను.

అలాగే పోలీసు కేసుల విషయంలో ఎన్ని కేసులు మంత్రిగారి దృష్టికి వస్తున్నాయి? ఎన్ని కేసులు నమోదు చేయబడ్డాయి? ఎన్ని పరిష్కారం చేయబడ్డాయి? ఎన్ని పరిష్కరించాల్సి వున్నాయన్న విషయాలను ప్రెస్‌కు ఎప్పటికప్పుడు చెపితే ప్రభుత్వంలో పారదర్శకత్వం యింకా బాగా వుంటుంది. మీరు మంచి సలహాలు యిచ్చి, సహకరించినట్లయితే తద్వారా పోలీసు వ్యవస్థను యిం కా ముందుకు తీసుకు పోవడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎస్. ఉదయ భాను (జగ్గయ్యపేట) :- ఈ అధ్యక్షా, పోలీసు అడ్మినిస్ట్రేషను జస్టిస్ మీద మాట్లాడే అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. న్యాయ పరిపాలనా డిమాండు మీద చర్చలో భాగంగా ఆర్థికంగా లోపం వచ్చినప్పుడు న్యాయం కలుగ జేయమని ప్రజలు కోర్టులను ఆశ్రయిస్తారు. ఈ రోజులలో కోర్టులకు వెళ్లడం ఖర్చుతో కూడిన పని. పేదవాడు న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించినప్పుడు అందుకు హైకోర్టు ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్‌లో న్యాయ రక్షణ సంస్థ ఒకటి ఏర్పాటు చేశారు. జిల్లా స్థాయిలో జిల్లా కోర్టుల ఆధ్వర్యంలో ఈ సంస్థ పని చేస్తున్నది. అదే విధంగా తాలూకా స్థాయిలో సివిల్ కోర్టులు వున్న చోట్ల వాటి ఆధ్వర్యంలో ఈ న్యాయ సంస్థలు పని చేస్తున్నాయి. ముఖ్యంగా లీగల్ సర్వీసెస్ అథారటీ కమిటీలను ఏర్పాటు చేసిన తరువాత , వాటి ఆధ్వర్యంలో లోక్ అదాలత్ ద్వారా న్యాయ విజ్ఞాన సదస్సులు జరుగవలసి వున్నాయి. దానికి సంబంధించిన వివరాలను న్యాయ శాఖా మంత్రి యివ్వాలి. రాష్ట్రంలో లీగల్ సర్వీసెస్ అథారటీ వారు జిల్లా, తాలూకా స్థాయి కమిటీలను ఎన్నో సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. ఆ తరువాత లోక్ అదాలత్ ద్వారా ఎన్ని కేసులు పెండింగులో వున్నాయి? మొత్తం మీద ఎన్ని కేసులను పరిష్కరించారు. వాటిలో భూమికి సంబంధించిన సివిల్ కేసులు ఎన్ని ? జిల్లాల వారీగా ఎన్ని వున్నాయి? అలాగే గ్రామీణ కేసులకు సంబంధించినవి కాంపౌండ్ అఫెన్సస్ మాత్రమే లోక్ అదాలత్‌లో పరిష్కారం చేస్తున్నారా? ప్రయారిటీని బట్టి, ముద్దాయి యిష్టపడితేనూ నాన్ కాంపౌండబుల్ అఫెన్సస్ కూడా లోక్ అదాలత్‌లో రాజీ చేసుకునేట్లయితే కోర్టులలో డిస్ప్యూట్స్ తగ్గుతాయి. అందువల్ల న్యాయం సమతుల్యం కావడానికి, సత్వర న్యాయం జరగడానికి అవకాశం వుంటుంది. కనుక తప్పని సరిగా ఈ విషయమై చర్యలు తీసుకుని పేదవారైనా న్యాయాన్ని కోరేవారికి వెసులు బాటు కల్పించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా న్యాయ సర్వీసు కమిటీల ఆధ్వర్యంలో గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు జరుపవలసిన అవసరం ఎంతైనా వుంది. కనుక ఆ విధంగా జిల్లావారీగా న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించవలసిందిగా కోరుతున్నాను.

మ.3.20

అదేవిధంగా లీగల్ సర్వీస్ అథారిటి నిర్వహిస్తున్న న్యాయ విజ్ఞాన సదస్సు పేదలకు ఉచితంగా న్యాయాన్ని పొందే విధానాన్ని తెలియచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇప్పటి వరకు కమిటి వారి ఆధ్వర్యంలో ఎంత మంది పేద వారు న్యాయాన్ని అందుకొన్నది జిల్లాల వారిగా తరువాత సభ ముందు పెట్టవలసిందిగా కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులు అనేకమంది ఉన్నారు. హైకోర్టు న్యాయవాదులకు జడ్జీలుగా ప్రమోషన్సు ఇస్తున్నారు. ఈ జడ్జీల నియామకంలో మార్గదర్శిక సూత్రాలతో నిమిత్తం లేకుండా అధికారంలో ఉన్న పార్టీ వారి ఇష్టాఇష్టాలతో కొన్ని నియామకాలు జరుగుతున్నాయి. పూర్వ అనుభవం, వారికి ఉన్న కేసుల సంఖ్య, ఎన్ని కేసులు హైకోర్టులో ఫైల్ చేశారు, బయోడేటాను, వయస్సును కూడా దృష్టిలో పెట్టుకోకుండా కొన్ని పొలిటికల్‌గా జడ్జెస్ నియామకాలు జరుగుతున్నాయి. సొంత రాష్ట్రంలో హైకోర్టులో జడ్జీలుగా నియమించడం కొంత పార్షియాలిటీ చూపించడానికి అవకాశం ఉంటుంది. సుప్రీమ్ కోర్టు నార్మ్స్‌ప్రకారం కొంతవరకే వాళ్ల సొంత రాష్ట్రంలో జడ్జీలను నియమించడానికి అవకాశం ఉన్నది. సుప్రీమ్ కోర్టు నార్మ్స్ ప్రకారం ఈ జడ్జీల నియామకం జరుగుతుందా మీకు తెలియచేయవలసిన అవసరం ఉన్నది. హైకోర్టులో ఎంతమంది జడ్జీలు ఉన్నారు? వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఎంతమంది? సుప్రీమ్ కోర్టు నిర్దేశించిన ప్రాక్టీస్ ప్రకారం ఎంతమంది ఉన్నారు .ఈ విషయాలను సభకు తెలియచేయవలసిన అవసరం ఉన్నది. కోర్టులలో లిటిగేషన్ చాలా ఆలస్యం అవుతున్నాయి రాష్ట్రంలో కొత్త కోర్టుల అవసరం ఎంతైనా ఉన్నది. సివిల్, క్రిమినల్ కేసులు అనేక సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. కేసుల సత్వర పరిష్కారానికి కొన్ని కొత్త కోర్టు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. 1996 నుంచి కానిస్టేబుల్సు నియామకాలు జరిగాయి. ఏ జిల్లాకు సంబంధించిన కానిస్టేబుల్సు వారి నియోజకవర్గ పరిధిలోనే ఉంటున్నారు. వారిని నియోజకవర్గ పరిధి దాటి ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం లేదు. రాజకీయాలకు అతీతంగా ఉండవలసిన పోలీసులు రాజకీయాలలో చురుకుగా పాల్గొంటున్నారని చెప్పి మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. గత 15 సంవత్సరాల నుంచి పోలీస్ స్టేషన్సులో రౌడీ షీటర్సుగా నమోదు అయిన వారు డి.ఎస్.పి., సి.ఐ., ఎస్.ఐ.లు మారినా రౌడీ షీటర్సులో కొంతమంది ఉద్యోగాలు కోసం వేరే ప్రాంతాలకు వెళ్లినా వారిని లిస్టులో నుంచి తీసివేయడం లేదు. నాయకులు ఎవరైనా అడిగితే వచ్చే డిసెంబరులో తీసివేస్తామని చెప్పి ప్రతి సంవత్సరం కాలయాపన చేస్తున్నారు. దీని వలన అనేక మంది ఇబ్బందుల పాలౌవుతున్నారు. సహకార సంస్థలు, పంచాయితీ, అసెంబ్లీ ఎన్నికలు వచ్చినప్పుడు రౌడీ షీటర్సు ఇంటిలో లేరన్నా కూడా వారి పేరెంట్సును ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ప్రతి డిసెంబరులో కూడా వారు అక్కడ లేనప్పుడు వారి పేర్లు తొలగించవలసిన అవసరం ఉన్నదని మీ ద్వారా హోం మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

మ.3.30

ప్రజాస్వామ్యంలో నిరసన తెలియచేసే హక్కు ప్రతి ఒక్క పౌరునికి ఉంది. ఆగస్ట్ 28వ తేదీన ఛలో అసెంబ్లీ కార్యక్రమం తరువాత ఏ చిన్న కాంగ్రెస్ కార్యకర్తైనా నిరసన తెలియచేయటానికి ప్రయత్నం చేస్తే వారిపైన నాన్‌బెయిలబుల్ కేసులు పెడుతున్నారు. మీరు కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాస్తారోకోలు, ధర్నాలు మొదలైనవి నిర్వహించారు. అప్పుడు లేని నాన్‌బెయిలబల్ వారెంట్స్ ప్రత్యేకంగా మొన్న ఛలో అసెంబ్లీ తరువాతే వచ్చాయి. అనేక జిల్లాల్లో చాలామంది ఈ కేసుల్లో నమోదయ్యారు. న్యాయాన్ని రక్షించవలసిన ప్రభుత్వాలే ఈవిధంగా చేయటం భావ్యం కాదు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియచేసే హక్కు కలిగించాలి. అదేవిధంగా ఫైర్ సర్వీసెస్ విషయంలో కూడా అనేక మార్పులుచేయాలి. ఫైర్ స్టేషన్లలో ఎప్పటినుండో ఉన్న వెహికిల్స్ కంటిన్యూ అవుతున్నాయి, క్రొత్తగా వెహికిల్స్ ఇవ్వలేదు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు బ్యాటరీ ఛార్జింగ్ లేకపోవటంవల్ల, సెల్ఫ్ స్టార్టర్‌కు సెల్ఫ్ లేకపోవటంవల్ల సమయం లోపల అగ్ని ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకోలేకపోతున్నారు. కనుక పాత వెహికిల్స్ స్థానంలో క్రొత్త వెహికిల్స్ తీసుకురావాలని కోరుకుంటున్నాను. ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్: మేడమ్ స్పీకర్, ఏ సమాజం అయినా ముందుకువెళ్లాలంటే శాంతి ప్రధానంగా కావాలనే విషయం మనం గుర్తుంచుకోవాలి. శాంతి ఉన్నచోటే సౌభాగ్యం ఉంటుందనే విషయం మనందరకూ తెలుసు. సమాజంలో అభివృద్ధి, సంక్షేమం, పేదరిక నిర్మూలన జరగాలంటే శాంతి ఉండటం తప్పనిసరి. అప్పుడే ఏ ప్రభుత్వమైనా ఏ కార్యక్రమాలైనా చేపట్టటానికి అవకాశం కలుగుతుంది. ఈ బాధ్యతను నిర్వర్తించటానికి మనం పోలీసు వ్యవస్థను ఏర్పాటుచేసుకున్నాము. వ్యక్తి భద్రత, సమాజ భద్రత కల్పించటం ఈ వ్యవస్థ ప్రధాన బాధ్యత. పోలీసు అనేది ఒక ఆయుధం. ఆ ఆయుధాన్ని మనం ఏవిధంగా ఉపయోగించుకుంటామో దాన్నిబట్టి మంచి, చెడు ఫలితాలు వస్తాయి. పోలీసు వ్యవస్థ తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తరువాత ఏర్పడిన వ్యవస్థ కాదు. ఎప్పటినుండో ఈ వ్యవస్థ కొనసాగుతూ వస్తోంది. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా, ఎంతమంది నాయకులు మారినా, ఎంతమంది వ్యక్తులు మారినప్పటికీ ఈ పోలీసు వ్యవస్థ గతంలో ఉంది, ఇప్పుడు ఉంది, భవిష్యత్తులో కూడా ఉంటుంది. రఘువీరారెడ్డిగారివంటి పెద్దలు మాట్లాడారు. తెలుగుదేశం ఏర్పడిన తరువాత, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే శాంతిభద్రతలు అల్లకల్లోలం అయ్యాయని చెప్పారు. మనం ఒకసారి గుర్తుంచుకోవాలి. గతంలో ఏ చిన్న సంఘటన జరిగినా దానిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని మనం చూశాం. రాజీవ్‌గాంధీ చనిపోయినప్పుడు జరిగిన సంఘటనలు అందరికీ గుర్తుండే ఉంటాయి. రాజీవ్‌గాంధీ చనిపోవటం అందరికీ బాధాకరమే. ఈ రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించారు. ఆనాటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నందమూరి తారక రామారావుగారి వద్దనుండి గ్రామాల్లో ఉన్న సామాన్య కార్యకర్త వరకు వారియొక్క ఆస్తులకు, ప్రాణాలకు, మానాలకు నష్టం కలిగించింది ఎవరనే విషయం ఒక్కసారి ఆలోచించాలి. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా దిగిపోయేప్పుడు కూడా ఈ హైదరాబాదు పట్టణంలో ఎన్నో మతకల్లోలాలు జరిగాయి. వరదరాజులురెడ్డిగారు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డిగారికి సంబంధం ఉందో, లేదో మాకు తెలియదుగాని కాం గ్రెస్‌పార్టీకి సంబంధించిన కొంతమంది వ్యక్తులే దీనికి కారణం అని చెప్పిన విషయం మనం మరచిపోకూడదు. ఆ సంఘటనలో ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి: ఎంక్వయిరీ వేయించండి. నువ్వు మాట్లాడే విషయంపై ఎంక్వయిరీ వేయించమని చెప్పు.

శ్రీ డి. నరేంద్రకుమార్: ప్రజలందరికీ ఈ విషయం తెలుసు. ఆనాడు ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. వీధుల్లో వెళుతున్న ఎంతోమంది, రోజువారీ పనిచేసుకునేవారు, ఏమీ ఎరుగని అమాయకులు, పసిపిల్లలు ఎంతోమంది చనిపోయారు.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ మేడమ్. మిత్రులు ఇప్పటి హోం డిమాండ్స్ మీద మాట్లాడుతున్నారా లేక కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉంది, వారు హోం డిమాండ్స్ ప్రవేశపెట్టారని ఊహించుకుని మాట్లాడుతున్నారా? కమిషన్ వేశారు. కమిషన్ రిపోర్ట్ ఇచ్చింది. మీకు చేతనైతే మతకల్లోలాల మీద విచారణ జరుపుకోండని కాంగ్రెస్‌పార్టీ, సి.ఎల్.పి. లీడర్ చెప్పటం జరిగింది. ఆ సమస్యలన్నీ అయిపోయాయి. ఈ రోజు అధికారంలో ఉన్న పార్టీ హోం డిమాండ్స్ ప్రవేశపెట్టింది. దానిపై మాట్లాడమనండి.

మేడమ్ స్పీకర్: డిమాండ్స్‌పై మాట్లాడండి.

శ్రీ డి. నరేంద్రకుమార్: అటువైపు ఉన్న సభ్యులు మాట్లాడేప్పుడు కూడా డిమాండ్స్ వరకే పరిమితమై ఉన్నట్లయితే బాగుండేది.

డా . ఎమ్.వి. మైసూరారెడ్డి: మాట్లాడతారండీ, మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి మిమ్మల్నికాక ఇంకెవర్ని అడుగుతారు.

శ్రీ డి. నరేంద్రకుమార్: తెలుగుసేన గురించి చెప్పారు. పెద్దలు మాట్లాడుతూ తెలుగుసేన గురించి కూడా చెప్పారు. గతంలో ఎవరైనా, ఎప్పుడైనా హైదరాబాద్ రావాలంటే ఎప్పుడు కర్ఫ్యూ పెడతారో తెలియని పరిస్థితుల్లో ఇక్కడకు వచ్చి దినదిన గండంగా గడిపేవారు. ఎన్నోసార్లు మన రాజధానిలో కర్ఫ్యూ పెట్టిన సంఘటనలు మీ అందరకు తెలుసు. 1983లో శ్రీ నందమూరి తారక రామారావుగారికి ప్రజలు ముఖ్యమంత్రిగా అధికారపట్టం కట్టబెట్టారు. ఆనాటినుండి వారు మతకల్లోలాలు సృష్టించే అసాంఘిక శక్తులను ఉక్కుపాదంతో అణచివేసి ఈ రాష్ట్రంలో మతకల్లోలాలు లేకుండా చేశారు. ఆ ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుంది. హైదరాబాదు పట్టణం ఇంత అభివృద్ధి పథంలో పయనిస్తుందంటే ప్రధాన కారణం ఇక్కడ శాంత ఉందనే నమ్మకం. ఆ నమ్మకంతోనే ఎంతోమంది ఇక్కడకు వచ్చి వారి వ్యాపారాలు, వారి సంస్థలు నెలకొల్పుకునే పరిస్థితులు నేడు నెలకొని ఉన్నాయి. మొన్న గణపతి నిమజ్జనం జరిగింది. ఎంతో ప్రశాంతంగా, ఎటువంటి అసాంఘిక శక్తులకు తావు ఇవ్వకుండా పోలీసులు ఎంతో సమర్థవంతంగా నడిపారు కనుక పోలీసులను మనందరం ప్రశంసించాల్సిన అవసరం ఉన్నది. ఫ్యాక్షనిస్టుల విషయానికి వస్తే ఎవరైనా, ఏ పార్టీలోనైనా ఫ్యాక్షనిస్టులు వద్దని చెబుతున్నాము. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు ఎలక్షన్లలో ఏమి చెప్పారో మనందరకు తెలుసు. సరైన అభ్యర్థుల తమ పార్టీ తరపున నిలబెట్టలేకపోతే వారిని ఓడించండని చెప్పిన ఘనత మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారికే దక్కుతుంది. ప్రజాస్వామ్య వ్యవ స్థలో పాలిటిక్స్ ఉన్నవి కేవలం అధికారం సంపాదించటానికే కాదు. ప్రజలపట్ల మన బాధ్యత ఎరిగి, ప్రజల ఆలోచనా దృక్పథంలో మంచి మార్పు తీసుకురావలసిన అవసరం ఉన్నది.

ఛలో అసెంబ్లీ అని మొన్న పిలుపునిచ్చారు. గతంలో కూడా ఎన్నోసార్లు ఛలో అసెంబ్లీ అని పిలుపు ఇవ్వటం జరిగింది. ఎందుకంటే ఛలో అసెంబ్లీ అని పిలుపు ఇవ్వటం రాజకీయంగా ప్రతి రాజకీయపార్టీ చేసే పనే. సాధారణంగా అటువంటి కార్యక్రమం నిర్వహించిన రోజు ఒక సభ నిర్వహించి అక్కడనుండి ఒక డెలిగేషన్ వచ్చి గౌరవ స్పీకర్‌గారినిగాని, ముఖ్యమంత్రినిగాని కలసి, సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చి తద్వారా ఆయా సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారం చేపించే దిశగా గతంలో రాజకీయపార్టీలు పనిచేశాయి. కాని మొన్న జరిగిన సంఘటన చూస్తే ప్రభుత్వం అనుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా తాము అసెంబ్లీని ముట్టడిస్తామని, ఏ పరిస్థితుల్లోనైనా అసెంబ్లీని ముట్టడించటానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన విషయాలు పేపర్లలో వచ్చాయి. రాజకీయాల గురించి పక్టర్ ఒక మాట చెప్పారు, "we are making laws to break them" అని అన్నారు. మనం చేసే చట్టాలకు బద్దులుగా మనం ఎందుకు ఉండాలనుకుంటే, చట్టాలను అతిక్రమించేట్లు ప్రవర్తిస్తే ప్రజాస్వామ్యానికి మనుగడే లేదు. చట్టాలను గుర్తించి ముందుకుపోయినప్పుడే ప్రజాస్వామ్యానికి మనుగడ ఉంటుంది. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. అవి అనేక విధానపరమైన నిర్ణయాలు చేస్తుంటాయి. గతంలో రాజులు, రాజ్యాలు, మంత్రులు ఉండేవారు. ఆ స్థానంలో ఈనాడు మంత్రులు, ప్రధానమంత్రులతో కూడిన పార్లమెంటరీ వ్యవస్థ వచ్చింది. మనందరికీ రారాజులు ప్రజలే. ఏ రాజకీయపార్టీ భవిష్యత్తు అయినా ప్రజలయొక్క నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది.

విద్యుచ్ఛక్తిని బాగుచేయాలని భావించి విద్యుచ్ఛక్తి రంగంలో ప్రభుత్వం రేట్లు పెంచింది. ఆ రకంగా ప్రభుత్వం ఒక నిర్ణయం చేసింది. దానిపై రాజకీయ పార్టీల వారందరూ ప్రజలవద్దకు వెళ్లి వారిలో చైతన్యం తీసుకువచ్చే విధంగా ప్రజా ఉద్యమాలు చేయగలిగితే దానికి అభ్యంతరం లేదు. కాని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అమలుచేసే అధికారులను వారియొక్క విధులు నిర్ణయించటానికి వీలులేదనే పద్ధతిలో వారి విధి నిర్వహణకు అడ్డుతగలడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థకు మనం ఇచ్చే గౌరవమా? మొన్నీమధ్యన మనం చూశాము, బిల్లులు కట్టడానికి కొంతమంది వెళితే వారికి అడ్డుపడుతున్నారు. ఇదేమైనా రాజకీయపరమైన విషయమా? బిల్లులు కట్టడానికి వచ్చిన ప్రజలను నియంత్రించడర అనేది మన ప్రజాస్వామ్య వ్యవస్థకే మంచిది కాదు. అటువంటి విధానాలను విడనాడాలి. ఛలో అసెంబ్లీ పిలుపు ఇచ్చినప్పుడు ఖచ్చితంగా ఇచ్చిన అనుమతికి అనుగుణంగా మసలుకోవాలి. ప్రతిఒక్క రాజకీయపార్టీపై ఈ బాధ్యత ఉంది, దీనిని ప్రతి రాజకీయపార్టీ తప్పనిసరిగా పాటించాలి.

వ్యవస్థను రక్షించుకోవలసిన బాధ్యత పోలీసులు ఒక్కరిదే కాదు, అది గమనించాలి. జనాభా ఈనాడు ఎంతో వేగంగా పెరుగుతుంది. దానికి తగ్గట్లుగానే నేరాల సంఖ్య కూడా పెరుగుతుంది. దానికి అనుగుణంగా ఈనాడు మనం పోలీసు వ్యవస్థను పునర్వవస్థీకరించుకోవాలి. అదేవిధంగా పోలీసంటే ఒక స్నేహితుడుగా సమాజం భావించాలి. సమాజంలో ప్రజలు వేరు, ప్రభుత్వాలు వేరు అనే కాన్సెప్ట్ ఎప్పటి నుండో ఉంది. ఎప్పుడైనా ఇటువంటి అంతరాలు పెరిగినప్పుడు ప్రజలకు నమ్మకం పోతుంది. వ్యవస్థపై ప్రజలకు నమ్మకం వచ్చేవిధంగా చేసే యజ్ఞంలో మనందరం భాగస్వాములం కావాలి. ఆవిధంగా ప్రజల్లో పరివర్తన తీసుకువచ్చే విధంగా మనం ముందుకుపోవాలి. పోలీసులయొక్క పాత్ర ఎంతో సంక్లిష్టమైనది. ఐ.ఎస్.ఐ. వారి కార్యకలాపాలు, extremism, cyber crimes మొదలగు అనేక రకాలైన నేరాలు వివిధ రూపాల్లో పెరుగుతున్న నేటి పరిస్థితుల్లో వారి పాత్ర క్లిష్టంగా మారుతున్న విషయం గమనిస్తూనే ఉన్నాము. వీటన్నింటినీ మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఎప్పుడైతే ఇటువంటి నేరాలు పెరుగుతున్నాయో అప్పుడే మనం మన ఇంటలిజెన్స్ వ్యవస్థను సమర్థవంతంగా రూపుదిద్దుకోవాలి. జైళ్లలో చాలామంది అండర్ ట్రయల్స్ ఉన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేస్తామని గౌరవ మంత్రిగారు మొన్న చెప్పారు. తప్పకుండా ఆవిధంగా చేయాలి.

మ. 3.40

రాష్ట్రంలో శాంతిభద్రతలు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాతనే మెరగయ్యాయనే విషయాన్ని మనం గుర్తించవలసిన అవసరం వుంది. ప్రజలను భాగస్వాములను చేయాలని, ప్రజల మానసిక ప్రవర్తనలో మార్పు తేవాలని భావించి ప్రభుత్వం మైత్రీ సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. అవి సమర్థవంతంగా పని చేసే విధంగా గౌరవ మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సామాన్యులపట్ల పోలీసుల దృక్పథంలో మార్పు రావలసిన అవసరం వుంది. దానికి తగిన విధంగా చర్యలు తీసుకొని, పోలీసులకు సాఫిస్టికేటెడ్ టెక్నాలజీని ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- అధ్యక్షా, హోంమంత్రిగారు, న్యాయశాఖ మంత్రిగారు వారివారి డిమాండ్లను పాస్ చేసుకోవడానికి హౌస్‌లో పెట్టారు. అయితే మేము ఇచ్చే సూచనలు, సలహాలను స్వీకరించి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని చెబితేనే మేము వీటిని పాస్ చేస్తాం , లేకపోతే లేదని మనవి చేసుకుంటున్నాను.

మన పోలీసు వ్యవస్థలో ఎస్.సి., ఎస్.టి .బ్యాక్‌లాగ్ వేకన్సీలు చాలా వున్నాయి. కానిస్టేబుల్స్, ఎస్.ఐ లు, ఆ పైన వున్నటువంటి బ్యాక్‌లాగ్ పోస్టులన్నింటినీ వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా ఉద్యోగాలలో వున్నటువంటి ఎస్.సి., ఎస్.టి. సబ్‌ఇన్‌స్పెక్టర్స్‌గాని, డిఎస్‌పి లుగాని, ఐ.జి.లు గాని వాళ్లకు డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్స్ ఇవ్వడం లేదు, ప్రమోషన్లలో రిజర్వేషన్ కూడా పాటించడం లేదు. ఎప్పుడో ఇచ్చిన ఆదేశాలున్నాయి. వాటిని అమలు చేయవలసిన అవసరం వుంది. రెవెన్యూ శాఖలో, హోంశాఖలో ప్రమోషన్లలో రిజర్వేషన్ పద్ధతి వుంది. మంత్రిగారు ఒక వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తిగా, నాయకునిగా వెంటనే చర్యలు తీసుకుని బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలి, అదేవిధంగా ప్రమోషన్లలో రిజర్వేషన్ అమలు అయ్యేలా చూడాలని కోరుతున్నాను. అదేవిధంగా ఎస్.సి., ఎస్.టి. వాళ్లకు ఫోకల్ పాయింట్స్ ఇవ్వడం లేదు, ఎక్కడో లూప్‌లైన్‌లో పెడుతున్నారు. కావున వీరికి మంచి పోస్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి.లకు తప్పనిసరిగా ప్రాధాన్యత ఇచ్చి మంచి పోస్టుల్లో వారిని వేయవలసిన అవసరం వుంది.

అగ్నిమాపక వ్యవస్థకు సంబంధించి చెబుతున్నాను. మా నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం లేదు. కాబట్టి వెంటనే డోర్నకల్ ప్రాంతంలో ఫైర్ స్టేషన్‌ను మంజూరు చేయాలని కోరుతున్నాను. 1991 సెన్సెస్ ప్రకారం అక్కడ 56 శాతం ఎస్.సి.,

ఎస్.టి. పాప్యులేషన్ వుంది. అందరూ కూడా గుడిసెలలో వుంటున్నారు, ప్రతి వేసవి కాలంలో వందలాది గుడిసెలు కాలిపోతున్నాయి, కావున వెంటనే ఫైర్ స్టేషన్‌ను మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మా ప్రాంతంలో తీవ్రవాద సమస్య వుంది. అసలు తెలంగాణాలో ఈ సమస్య ఎందుకు వచ్చింది? దయచేసి ఒకసారి ఆలోచించండి. ఆంధ్రలో ఎందుకు లేదు, గుంటూరు జిల్లాలో, కృష్ణా జిల్లాలో ఎందుకు లేదో ఆలోచన చేయండి . తెలంగాణా ప్రాంతం వెనుకబడి వుంది, ఇక్కడ త్రాగునీరు లేదు, సాగునీరు లేదు. కూలీలకు పని లేదు, పర్ కేపిటా ఇన్‌కమ్ చాలా తక్కువగా వుంది, పేదరికం ఎక్కువగా వుంది కాబట్టే ఇక్కడ తీవ్రవాదం వుంది. చదువుకున్న యువకులకు ఉద్యోగాలు లేక తీవ్రవాదం వైపు మళ్లుతున్నారు. దీనిగురించి తీవ్రంగా ఆలోచించండి. తీవ్రవాదాన్ని రూపుమాపడానికి దానికి కావలసిన కార్యక్రమాలను తీసుకుని, గ్రామీణ ప్రాంతాల్లో, మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అభివృద్ధి చేస్తే శాంతిభద్రతల పరిస్థితి బాగా వుంటుంది, హోం మంత్రిగారు ఈ విషయంపై దృష్టి పెట్టాలి. ఒక ప్యాకేజీ తీసుకోండి, సంవత్సరానికి వెయ్యి కోట్లు ఇచ్చి అభివృద్ధి కార్యక్రమాలు ఈ ప్రాంతంలో చేపడితే తీవ్రవాదాన్ని రూపుమాపవచ్చు. ఈ సమస్యను కేవలం శాంతిభద్రతల సమస్యగా తీసుకోవడం వల్ల అటు పోలీసులు చనిపోతున్నారు, ఇటు పౌరులు చనిపోతున్నారు. దీన్ని సామాజిక, ఆర్థిక సమస్యగా పరిగణించి అభివృద్ధి తీసుకరావాలి, పేదలకు, యువకులకు పని కల్పించాలని కోరుతున్నాను.

అదేవిధంగా న్యాయశాఖలో ఎన్నో ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులున్నాయి. అక్కడికి పోయి ఎవరూ అడిగే హక్కు లేదు. న్యాయశాఖను నిందించడం కాదు, అది గౌరవప్రదమైన శాఖ, దాన్ని అందరూ గౌరవించాలి. ఈ శాఖలో ఎస్.సి., ఎస్..టి. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం లేదు. ఎస్.సి., ఎస్.టి. వెల్ఫేర్ కమిటీలు కూడా కేవలం రెకమెండ్ చేస్తాయే తప్ప ఏమీ చేయడానికి వీలు లేని పరిస్థితి. కావున దయచేసి న్యాయ శాఖామంత్రిగారు వీటి గురించి గౌరవ న్యాయమూర్తులకు సూచించ వలసిందిగా కోరుతున్నాను. జూనియర్ అసిస్టెంట్స్ నుంచి జడ్జెస్ వరకు ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులున్నాయి. వాటిని భర్తీ చేసి వారికి న్యాయం చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. వేలాదిమంది యువకులు చదువుకుని ఉద్యోగాలు లేక రోడ్ల మీద తిరుగుతున్నారు, దయచేసి న్యాయశాఖ మంత్రిగారు ఈవిషయాన్ని దృష్టిలో వుంచుకొని బాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేయవలసిందిగా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

హోంశాఖామంత్రిగారికి మనవి చేసేదేమంటే, పోలీసు డిపార్టుమెంటు వారు అధికార పార్టీ వారికి మాత్రమే పని చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. వాళ్లే జీతాలు ఇస్తున్నట్టుగా, వాళ్ల ఇంట్లో డబ్బులు ఇస్తున్నట్లుగా పని చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ ఎం .ఎల్.ఏలను కానిస్టేబుల్స్, ఎస్.ఐ. లు కూడా గౌరవవించడం లేదు. రూలింగ్ పార్టీకి చెందిన ఎం .ఎల్.ఏ . ల విషయంలో అయితే, ఈ సభా ముఖంగా చెప్పకూడదు గాని చెప్పక తప్పడం లేదు, ఒక్కొక్కసారి కార్ల దగ్గరకు వెళ్లి ఎం .ఎల్.ఏ లు ఎక్కేటపుడు డోర్లు తీస్తున్నారు పోలీసులు. మేము వెళ్లి వారికి నమస్కారం పెట్టినా డోర్ తీసేవారు లేరు. లెజిస్లేటర్‌గా ఫోన్ చేస్తే, స్టేషన్‌లో ఎస్.ఐ .వున్నప్పటికీ లేడని చెప్పిస్తున్నారు. నేనేదో జోక్‌గా చెప్పడం లేదు, ఇది వాస్తవం . నేను ఒక సీనియర్ శాసనసభ్యునిగా చె బుతున్నాను, దయాకర్‌రావుగారూ, మీకళ్లు పచ్చగా వుంటే, దేశమంతా పచ్చగా వుంటుందని అనుకోకండి. మా పొజిషన్‌లో మీరుంటే పరిస్థితి అర్థం అయ్యేది. శాంతిభద్రలకు సంబంధించి మైత్రి సంఘాలకు ఒకసారి అందరినీ పిలిచారు. తర్వాత అవి ఎక్కడికి పోయాయో తెలియదు. ప్రతినెలా అన్ని వర్గాల వారిని పిలిపించి సామరస్య వాతావరణం ఉండేలా చర్చించి చర్యలు తీసుకోవాలి. ప్రజలు కలిసిమెలసి వుండేలా బోధన చేయాలి. పోలీసులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోనిదే ఈ మైత్రి సంఘాలు సక్సెస్ కావు. తెలంగాణాను అభివృద్ధి చేసేంతవరకు అక్కడ తీవ్రవాదం పోదు. ఆంధ్రలో, గుంటూరులో తీవ్రవాదం లేదు, ఎందుకంటే అక్కడ అభివృద్ధి జరిగింది కాబట్టి. ఆంధ్రను అభివృద్ధి చేయవద్దని నా అభిప్రాయం కాదు, కేవలం ఉదాహరణకు మాత్రమే చె బుతున్నాను. కాబట్టి తెలంగాణా అభివృద్ధికి కావలసిన కార్యక్రమాలు తీసుకునేంత వరకు ఆ సమస్య పోదు. దయచేసి ఆ సమస్యను రూపుమాపడానికి తెలంగాణాలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER: I request the Minister for Home to reply to the debate on Demands XII, XIII and XVI.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, ఈ రోజు పోలీసు పద్దుపైన, ఫైర్ సర్వీసెస్ అదేవిధంగా మిగతా పద్దులపైన జరుగుతున్న చర్చల్లో అనేకమంది శాసనసభ్యులు తమతమ అభిప్రాయాలను తెలియజేశారు. చాలా విషయాలు చెప్పారు, చాలా సజెషన్స్ ఇచ్చారు, అదేవిధంగా చాల విమర్శలు కూడా చేశారు. మా నర్సింహయ్య గారైతే ఇంకా కొంచెం ముందుకు పోయి శాపనార్థాలు పెట్టారు. ఉదయం నుంచీ అందరూ సభ్యులు దీనిపైన మాట్లాడారు. వారందరికీ నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వంలో అతి ప్రధానమైన, కీలకమైనది ఈ పోలీసు శాఖ. గవర్నమెంట్ యొక్క పనితీరును నిర్ణయించడానికి చాలామంది దీన్ని కొలబద్దగా తీసుకొంటున్నారు.

మ. 3 .50

ప్రజానీకంతో చాలా సంబంధాలు వున్న శాఖ ఇది కాబట్టి సహజంగానే సమస్యలుంటాయి . ఈనాడు పెరుగుతున్నటువంటి నేర ప్రవృత్తి ఒకసారి చూస్తే, , మనం వున్న పరిస్థితులను అవగాహనచేసుకుంటె, పోలీసుయొక్క యంత్రాంగం, పనితీరును మనం ఎసెస్ చేసుకోవడానికి కరెక్టుగా అనలైజ్ చేసుకోవడానికి అవకాశం వుంటుంది మనది ప్రజాస్వామ్య దేశం . స్వేచ్ఛాయుత వాతావరణంలో అందరు కూడా ముందుకు పోవడానికి అవికాశం కల్పిస్తున్నాము . జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయి . దానికి తోడుగా టెక్నాలజిలో మార్పులు వస్తున్నాయి . ఎకానమి కాడా బాగా పెరుగుతున్నది . పోటీ తత్వం పెరుగుతున్నది . వాటి మూలంగా అనేక సమస్యలు వస్తున్నాయి . వీటిని అధిగమించడానికి ప్రయత్నం చేస్తున్నాము . ఎక్కడ అయితే న్యాయపరంగా ముందుకు పోజాలరో , ఏదో రకంగా సాధించు కోవాలనే తత్వం సమాజంలో పెరుగుతూ వుంది . అక్కడే నేరాల సంఖ్య పెరుగుతున్నాయి . ఒక విధంగా చూస్తే చాలా ఇబ్బంధికరమైన పరిస్థితి వుంది . మన రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా సమస్యలున్నాయి . ఇవన్నీ వారసత్వంగా వచ్చిన సమస్యలు . అన్ని కూడా కొత్తగా మేము వచ్చిన సమయంలో వచ్చిన సమస్యలు కావు . 30 – 40 సంవత్సరాలుగా రాష్ట్రంలో వున్న సమస్యలు కొన్ని జిల్లాలలో వున్నాయి . ఫ్యాక్షనిజం వుంది . కరడుకట్టి వుంది . తోటి ప్రజలు, డెమాక్రటిగ్‌గా, స్వేచ్ఛగా వుండకుండా, కొద్దిమంది మతానాయకులు ఆ ప్రాంతంలో ప్రజలను భయ భ్రాంతులను చేసి, ఆ ప్రాంతంలో చెలామణి అవుతున్నారు . అది రాష్ట్రప్రజానీకానికి తెలుసు . ఎక్ట్రీమిజమ్ రెండవ వైపు వుంది . ఇది చాలా జిల్లాలలో, చాలా ప్రాంతాలలో వుంది . కొన్ని ప్రాంతాలలో రాపిడ్ అర్బనైజేషన్ అవుతూ వుంది . ఎకనమిక్ ఎక్టివిటిస్ పెరుగుతున్నాయి . ఎక్కడ అయితే అర్బనైజేషన్ పెరుగుతున్నదో అక్కడ రౌడీయిజం, ఎకనమిక్ ఒరియెంటెడ్ ప్రాబ్లమ్స్ విపరీతంగా పెరుగుతున్నాయి . ఎకనమిక్ అఫెన్సెస్ పెరుగుతున్నాయి . ఈ విధంగా కొత్త సమస్యలు ఉద్భవిస్తున్నాయి . వీటినన్నింటిని కూడా సమర్థవంతంగా ఎదుర్కొంటూ శాంతి భద్రతలను పరిరక్షించవలసిన బాధ్యత ఈ రాష్ట్రప్రభుత్వంపై వుంది . వాటిని పరిష్కరించడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేసుకుంటూ ముందుకు పోతున్నాము . ఒకసారి గౌరవసభ్యులకు జవాబు చెప్పేముందు కొన్ని వాస్తవాలను వారి ముందు పెట్టదల్చుకున్నాను . మాకు ఇచ్చిన సమయం తక్కువగా వుంది . ఎక్కువ సమయం తీసుకోకుండా ఈనాడు ఫా క్షన్స్ ఒకసారి చూస్తే, నేడు 30 – 40 సంవత్సరాల చరిత్రలోకి వెళ్లదల్చుకోలేదు . అది అందరికి తెలుసు . కఠినంగా వ్యవహరించడంతో , స్వేచ్ఛగా వుండి, కొంత మంది పోలీసు అధికారులను అక్కడ ఖచ్చితంగా వుండాలని చెప్పాము . ఆవిధంగా క్లియర్‌కట్‌గా గైడ్‌లైన్సు ఇచ్చాము . గ్రామాల్లో వెహికిల్స్ చెకింగు చేస్తున్నారు . ఇల్లీగల్ వెపన్స

బాగా బయటికి తీసుకువస్తున్నారు . చాలా మందికి గన్‌మెన్‌లను విత్‌డ్రా చేశాము . ఆ విధంగా పకడ్బందీ చర్యలు తీసుకుంటునాము . దాని వల్ల కొంతవరకు తగ్గింది . ఫాక్షన్స్ వల్ల మర్డర్స్ చూస్తే -- 1996లో 43, 1997లో 29 , 1998లో 39 , 1999లో 19,. ఈ సంవత్సరం ఇప్పటివరకు ఏడుగురు మాత్రమే చనిపోయారని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను . ఆ విధంగా ఫాక్షన్‌పై తీసుకున్న చర్యల వల్ల కొంతవరకు ఫలితాలు వస్తున్నాయి . అయితే, సమస్య అంతా తీరిపోయింది . ఎక్కడ కూడా రాష్ట్రంలో ఫాక్షన్స్ లేవని చెప్పడం లేదు . ఇప్పటికి కుడా ఇంకా ఎదుర్కోడానికి ప్రయత్నాలు చేస్తున్నాము . ప్రజలు కూడా ఫాక్షన్ వల్ల ఇబ్బంధి పడుతున్నారు . ఆ విషయంలో ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము . ఏ సమస్య అయినాసరె ప్రభుత్వ యంత్రాంగం ద్వారానే సమస్యలు పరిష్కారం జరగవు . ప్రజాస్వామ్యంలో భాగస్వాములు చేయాలి, చైతన్యం తీసుకురావాలి . చివరకు ఈ సమస్యల మూలంగా లాభపడేది ఏ కొద్ది అయితే నష్టపోయేది లక్షలాది మంది వున్నారు . వారి పరిస్థితులను ఫాక్షన్ లీడర్సు వాడుకుంటున్నారు . ఆ వ్యక్తుల చరిత్ర చూస్తే, - వారు అంతా పేదవారు, అమాయకులు, నిరక్షరాస్యులు . వారిని ఉపయోగించుకొనడానికి ఫాక్షన్ లీడర్లు అంతా ఆ ప్రాంతంలో ప్రయత్నంచేస్తున్నారు . అలాంటి ప్రజానీకంలో చైతన్యం తీసుకువచ్చి, ఆర్థికపరమైన ఇబ్బంధులు, సంఘపరంగా వున్న బ్యాకువార్డు నెస్ వల్ల ఎక్సుప్లాయిట్ కాకుండా చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము . ఫలితంగా ఈరోజు వారిని జనజీవనస్రవంతిలో తీసుకుని వస్తున్నాము . నీరు - మీరు కార్యక్రమంలో ఫాక్షన్ విలెజెస్‌లో వారు ముందుకు వచ్చి ట్యాంక్సు బాగు చేసుకుంటామంటున్నారు . గ్రామాల్లో ఇది జరగడానికి వీలులేదు అని ముందుకు వస్తున్నారు . ధైర్యంగా ముందుకు వస్తున్నారు . ఇంటర్‌యాక్టు అవుతున్నారు . It is the problem of not only Police Department , but also of other departments of the Government. గ్రామాల్లో మంచి నీరు లేదు . ఆ విధంగా భయంకరంగా వుంది . నలుగురు వ్యక్తుల మధ్య వున్న తగాదా వల్ల మొత్తం గ్రామంలో తగాదాలు పెడుతున్నారు . అభివృద్ధి లేకుండా జరుగుతున్నది . ప్రజలను ఎడ్యుకేట్‌చేయడం వల్ల చైతన్యం వస్తూ వుంది . దాని మూలంగా ఫాక్షన్ నుంచి బయటకు తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాము . దానిని టోటల్‌గా తీసివేయడం మాత్రం సాధ్యం కాదు . ప్రయత్నాలు మాత్రం చిత్తశుద్ధితో గట్టిగా చేస్తున్నాము - ఫలితాలు వస్తున్నాయి . అందరూ సహకరించాలి . అప్పుడు మనం అనుకున్న గమ్యం చేరుకోవడానికి అవకాశం వుంటుంది . ఇదేవిధంగా రాష్ట్రంలో ఇంకొక ప్రధానమైని సమస్య వుంది . అంటె, మతపరమైన సమస్యలున్నాయి . 20 - 30 సంవత్సరాలుగా, ప్రధానంగా హైదరాబదు నగరం, మిగతా ప్రాంతాలను చూస్తే, ఎక్కడ చూసినా మతకల్లోలాలు ప్రతిచిన్న విషయానికి సృష్టించడం , భయభ్రాంతులను చేయడం జరుగుతున్నది . ఏదైనా ఒక చిన్న సంఘటన జరగడం, రాష్ట్ర వ్యాప్తంగా ఇబ్బంది పడుతున్నాము . దీనిని ఆసరాగా చేసుకుని రాజకీయ పార్టీలు, రాజకీయంగా దీనిని ఏ దో రకంగా అడ్డు పెట్టుకుని కార్యక్రమాలు చేసిన సంఘటనలు మనం చాలా చూశాము . రాష్ట్రప్రజానీకానికి తెలుసు . వాటినన్నిటిని కంట్రోలు చేయడానికి ఏ విధంగా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత, కాంప్రొమైజ్ లేకుండా చాలా పకడ్బంధీగా చర్యలు తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి . It is not an easy thing to maintain law and order in a city like Hyderabad. I am , on behalf of the Government, thank all the political parties, Peace Committees and every one concerned for having peacefully and successfully ending the Lord Ganesh procession. నిన్న గణేష్ ఉత్సవంలో 6 లక్షల మంది పాల్గొన్నారు . ఏదో ఒక ఉత్సవం నిర్వహిస్తుంటారు . పబ్లిక్ మీటింగ్సు జరుగుతుంటాయి . అనేకరమైన ఉద్యమాలు వస్తుంటాయి . లక్షలాది మంది ప్రజానీకం వున్న సిటి - ఇక్కడ ఏ చిన్న విషయం జరిగినా ఇబ్బంధులు ఏర్పడుతుంటాయి . లాస్టు ఇయర్ ఈ ఇయర్ కూడా మతకల్లోలాలు వల్ల ఎవరు కూడా చనిపోలేదు . దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా వుందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను .

సా. 4.00

అందరూ సహకరిస్తున్నారు. ప్రతి ఒక్క రాజకీయ పార్టీల వారు, ప్రతి ఒక్కరూ కూడా బాధ్యతతో వ్యవహరిస్తున్నారు. ప్రజలు కూడా చక్కగా కోఆపరేట్ చేస్తున్నారు. వారిని అభినందిస్తున్నాను. ఎటువంటి సంఘటనలు జరగకుండా, ముందుకు పోతున్నాము. అన్ని పొలిటికల్ పార్టీల లీడర్స్‌ను ప్రభుత్వం తరఫున అభినందిస్తున్నాను. మంచి మత సామరస్యంతో, వివిధ మతాల వారు అన్నదమ్ముల మాదిరిగా ఉండే సంస్కృతి మనది. పీస్ కమిటీలు పెట్టాము. పండుగల సమయంలోనే కాకుండా రెగ్యులర్‌గా ఈ కమిటీలు కలవాలి. వివిధ మతాలకు సంబంధించిన వారు అన్నదమ్ముల వలే ఉండేలా ప్రయత్నం చేస్తున్నాము కనుకనే ఎటువంటి ఇబ్బందులు లేవు. ఇతర ప్రాంతాలలో వచ్చినా మన దగ్గర రావడం లేదు. ఈ మధ్య కాలంలో దీన్‌దార్ సంస్థలు, ఐఎస్ఐ యాక్టివిటీస్ కానీ ఏ విధంగా బ్లాస్ట్స్ జరిపాయి, ఏ విధంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలోని ప్రజలలో ఎంత ఆందోళన కలిగిందో, దానిని ఆసరాగా తీసుకుని కొన్ని రాజకీయ పార్టీల వారు రాజకీయం చేసే ప్రయత్నం చేశారో అందరికీ తెలుసు. ఏకంగా తెలుగుదేశం పార్టీనో, కేంద్రంలో గల ప్రభుత్వమో, కొన్ని రాజకీయ పార్టీలు, రాజకీయ శక్తులో చేయిస్తున్నారని ఎంతో మంది మాట్లాడారు. మేము ఆ రోజునే మాట్లాడాము. తొందరపడరాదని చెప్పాము. తప్పకుండా దాని వెనుక బలమైన శక్తులు పని చేస్తున్నాయని, ఖచ్చితంగా పట్టుకుని తీరుతాము అని అన్నాము. పట్టుకున్నాము. 12 ప్రదేశాలలో బాంబు బ్లాస్టులు జరిగాయి. 7 ప్రదేశాలలో మన వద్ద, కర్నాటకలో  ఒక చోట, గోవాలో ఒక చోట జరిగాయి.చాలా ఆందోళనగా ఉంది. ఏ మసీదులో నో, చర్చిలో నో చిన్న బాంబు  పెట్టడం, ఆ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం వచ్చి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ప్రజలు ఆందోళన చెందడం, ఏం జరుగుతుందో, ఎవరు చేస్తున్నారో తెలియని పరిస్థితులలో పోలీసులు ఉండడం జరిగింది. ఈ పరిస్థితులలో పోలీసులు దీని వెనుక దీన్‌దార్ సంస్థ ఉందని బయటకు తియ్యగలిగారు, 29 మందిని అరెస్టు చేశారు. ఇంటరాగేషన్ చేశారు. వారు ఇచ్చిన సమాచారాన్ని బట్టి ఏ విధంగా అల్లకల్లోలాన్ని సృష్టించడానికి చేశారో తెలిసింది. పోలీసులు పకడ్బందీగా పట్టుకున్నారు. వాటిని నిలుపగలిగారు. దానికి ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నాను. మన రాష్ట్రంలోనే కాదు, మొత్తం దేశమే మన వైపున చూసింది. చాలా చక్కగా ఈ సంస్థ కార్యకలాపాలను పట్టుకోగలిగారని  అన్నారు. సౌత్ ఇండియాలోనే కాకుండా, ఇతర ప్రాంతాలకు కూడా ఈ కార్యకలాపాలు తీసుకుపోయిన సందర్భంలో ఆపగలిగాము. ఆ రోజు నుంచి ఎటువంటి బాంబు దాడులూ లేవు. ప్రజలలో ఒక విధమైన నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలుగచెయ్యగలిగాము. ఆ విధంగా చాలా చక్కగా చేశాము. ఇటు కేంద్ర ప్రభుత్వం కూడా మన రాష్ట్రాన్ని ఈ విషయంలో ప్రత్యేకంగా చాలా మెచ్చుకోవడం జరిగింది. 45 మందిని పట్టుకోవడం, అందులో 29  మందిని మన వద్ద, కర్నాటకలో 16 మందిని పట్టుకోవడం జరిగింది.

మన రాష్ట్రంలో ప్రధానమైన సమస్య తీవ్రవాదం .ఈ సమస్యను చూస్తే గత 30 సంవత్సరాలకు పైగా రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి బయలు దేరి చాలా ప్రాంతాలలో ఈ సంస్థలు అనేక రకాలుగా విస్తరించి ఇంచుమించు చాలా జిల్లాలలో ప్రధానమైన సమస్యగా ఎట్లా మారిందో మనకు తెలుసు. దీని విషయంలో చూస్తే, ఇది కేవలం పోలీసు డిపార్ట్‌మెంట్‌కే కాకుండా, కలెక్టర్లను కూడా ఇన్‌వాల్వ్ చేసి, వారి ద్వారా చాలా కార్యక్రమాలు తీసుకున్నాము. ముఖ్యంగా సరెండర్ పాలసీ మీద ప్రకటన చేసిన తరువాత చాలా మంది సరెండర్ కావడం జరిగింది. చాలా మందిని రీహ్యాబిలిటేట్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఫలితంగా గత సంవత్సరం కంటే ఈ సారి   చాలా వరకూ తగ్గింది. ఆ విధంగా 118 హత్యలు – వీటిలో 37 మంది పోలీస్ పీపుల్ ఉన్నారు. 660 గత సంవత్సరం అఫెన్సెస్ జరిగితే ఈ సంవత్సరం 66 హత్యలలో 29 మంది చనిపోయారు. 264 అఫెన్సెస్ మాత్రమే జరిగాయి. రాష్ట్రంలో గల పి.డబ్ల్యు.జినే కాకుండా జనశక్తి, సిపియు ఐఎస్ ఐఃి, ప్రజాప్రతిఘటన, న్యూ డెమాక్రసీ, రెడ్ స్టార్, ఆర్ ఓ సి,  వంటి వాటికి సంబంధించిన వారు పైన 41 మర్డర్ కేసులలో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు. గవర్నమెంట్ ఎఫర్ట్స్ వల్ల 655 మంది తీవ్రవాదులు అరెస్ట్ అయి ఉన్నారు. అందులో 315 మంది తీవ్రవాదులు సరెండర్ అయి ఉన్నారు. సరెండర్ పాలసీ ప్రకటించిన తరువాత సరెండర్ కావడం జరిగింది.  125 మంది ఎక్స్చేంజ్ ఆఫ్ ఫైరింగ్‌లో చనిపోయారు. 226 వెపన్స్ దొరికాయి. 5,460 రౌండ్స్ ఆమ్యునేషన్ దొరికింది. 250 జిలటిన్ స్టిక్స్ , గ్రెనేడ్స్ చాలా పెద్దయెత్తున దొరికాయి. వాటిని పట్టుకోవడం జరిగింది. దానికి తోడు కేంద్రప్రభుత్వం కూడా కోఆర్డినేషన్ ఏర్పాటు చేసి ఈ రాష్ట్రంలోనే కాకుండా, ఇతర రాష్ట్రాలలో కూడా – మహారాష్ట్ర, ఒరిస్సా,

మధ్యప్రదేశ్‌లకు వెళ్లి యాక్టివిటీస్ చెయ్యడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, సమస్యలు వస్తున్నాయని చొరవ తీసుకుని కేంద్రప్రభుత్వం కూడా చొరవ తీసుకుని, అన్ని రాష్ట్రాల మధ్యన కోఆర్డినేషన్ ఏర్పాటు చేసి, ఆ విధంగా ముందుకు పోవడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. దానికి తోడు కేంద్ర ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయం బాగా చేస్తోంది. కొంత మాడ్రనైజేషన్‌కు అవకాశం ఏర్పడింది. ఆ విధంగా ఈ సంవత్సరం ఎప్పుడూ లేని విధంగా 11వ ఫైనాన్స్ కమిషన్‌లో రు. 60 కోట్లు ముందుగా ఇచ్చారు. అదే కాకుండా ఇటీవల అదనంగా మరొక రు. 29 కోట్లు 11వ ఫైనాన్స్ కమిషన్ ఇయర్‌మార్క్ చేశారు. వాటికి తోడుగా ట్రెయినింగ్ ప్రోగ్రామ్స్ ఎఫెక్టివ్‌గా చేసుకోడానికి రు. 2.50 కోట్ల గ్రాంటును కూడా ఇవ్వడం జరిగింది.

ఆ విధంగా జిల్లాలలో తీవ్రవాద సోదరులకు మరొక సారి ఈ సభ ద్వారా విజ్ఞాపన చేస్తున్నాను. ఈ నాడు మనకు సరెండర్ పాలసీ ఉంది. చాలా మంది జన జీవన స్రవంతి లోకి వస్తున్నారు. చాలా మంది సరెండర్ అవుతున్నారు. రెగ్యులర్‌గా డిస్ట్రిక్ట్ మినిస్టర్స్, ఇన్‌ఛార్జి మినిస్టర్స్ నాయకత్వంలో మీటింగ్స్ ఏర్పాటు చేసుకోవాలని చెప్పాము. ఆ విధంగా సరెండర్ అయితే వారికి రీహాబిలిటేషన్ వంటివి కల్పించాలని మొన్ననే నిర్ణయం తీసుకుని ఆ విధంగా ఎవరు సరెండర్ అయినా సరే జన జీవన స్రవంతిలోకి రమ్మని చెబుతున్నాము. డెమాక్రసీలో అనేక రంగాలున్నాయి. అనేక అవకాశాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించుకోవాలని, తీవ్రవాదాన్ని వదిలిపెట్టాలని మీ ద్వారా అప్పీల్ చేస్తున్నాను. రాష్ట్రంలో చాలా అవకాశాలున్నాయి. ప్రభుత్వం యొక్క కార్యక్రమాల వల్ల – జన్మభూమి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వంటివి వచ్చిన తరువాత ప్రజల భాగస్వామ్యం చాలా పెరిగిపోయింది. బడుగు, పేద వర్గాల వారి సమస్యలను చర్చించడానికి అనేక వేదికలు, అనేక అవకాశాలు వచ్చాయి. తీవ్రవాదులు జన జీవన స్రవంతి లోకి రావాలి. వారికి కావలసిన సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా ప్రభుత్వం ముందుకు వస్తుంది. ఏవయినా ఇబ్బందులు వ స్తే, సెంట్రల్ గవర్నమెంట్ స్థాయిలో సెల్‌ను పెడుతున్నాము. అదే రకంగా జిల్లాలలో ఇబ్బందులు వస్తే, రాష్ట్ర స్థాయిలో సెల్ పెట్టి, వారికి రీహ్యాబిలిటేషన్ చెయ్యడానికి, వారి విషయంలో సింపథటిక్‌గా పరిశీలన చేసి, సహాయం చెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియచేస్తున్నాను.

మరొక ప్రధానమైన సమస్య ఉంది. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు. ఇది కొంత ఆందోళ కలిగిస్తున్నది ఈ కేసుల సంఖ్య పెరుగుతున్నది. దీనికి కారణం జిల్లాలలో చాలామంది సోదరీమణులు డ్వాక్రా కార్యక్రమాలలో పాల్గొని, వారిలో చైతన్యం కానీ, అన్నిటి కంటే ఎలక్ట్రానిక్ మీడియా వల్ల చాలా క్రైమ్ పెరిగింది. అది కూడా ఒక కారణం . మహిళల మీద అత్యాచారాలు చాలా రిపోర్టు అవుతున్నాయి. పోలీస్ యంత్రాంగానికి చాలా స్పష్టంగా చెప్పాము. ఖచ్చితంగా ఇటువంటివి రిజిస్టర్ చెయ్యండి, ఎటువంటి కేసయినా తప్పకుండా రిజిస్టర్ చేయ్యండి, వారి మీద ఎటువంటి కేసులు వచ్చినా, రిజిస్టర్ చేసి, ఇన్వెస్టిగేట్ చెయ్యవలసిన అవసరం ఉంది. చాలా విపరీతంగా కేసులు పెరుగుతున్నాయి.
సా. 4–10

వీటితోబాటు కొన్ని సామాజిక సమస్యలు అంతుబట్టకుండా వున్నాయి. గనుకనే కౌన్సిలింగ్ సెంటర్స్‌ను పెద్ద ఎత్తున పెంచాలని అనుకుంటున్నాము. వీటితో బాటు మహిళల సమస్యలను పరిష్కరించడానికి ఉమెన్ కానిస్టేబుల్స్ రిక్రూట్‌మెంట్ కూడా ఎక్కువ చేయాలనే నిర్ణయం కూడా తీసుకున్నాము. కార్యక్రమాలు మొదలు పెట్టాము. ఇంకా ఎఫెక్టివ్‌గా చేస్తామని కూడా తెలియజేసుకుంటున్నాను. ముఖ్యం గా ఈ రోజు ప్రభుత్వంలో నాలుగు మహిళా కోర్టులు, ఆరు ఫ్యామిలీ కోర్టులు వున్నాయి. ముఖ్యంగా ఐ.పి.సి.లో వున్న బెయిల్ ప్రొవిజన్స్ 354, 376, 494, 498 లను పకడ్బందీగా చేయాలని, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్‌ను పెద్ద ఎత్తున ఇంకా తెరవాలని అనుకుంటున్నాము. ఇప్పటికే చాలా వరకు కౌన్సిలింగ్ సెంటర్స్ పని చేస్తున్నాయి. ఇంకా పెంచాలని అనుకుంటున్నాము. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా దురదృష్టం ఇంకా మనం సమానత్వం గురించి మాట్లాడుతున్నాము. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలు, అట్టడుగు వర్గాలపైన చాలా దౌర్జన్యాలు జరుగుతూ వున్నాయి. వాటిని పకడ్బంధీగా కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తగ్గుముఖంపడుతూ

వున్నదని తెలియజేసుకుంటున్నాను. 1995వ సంవత్సరంలో 2004, 1996వ సంవత్సరంలో 1997, 1997వ సంవత్సరంలో 2122, 1998వ సంవత్సరంలో 2056, 1999వ సంవత్సరంలో 1966 కేసులు వచ్చాయి గనుక ఇక్కడ కూడా చాలా ఎఫెక్టివ్‌గా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఇవి గాకుండా మర్డర్స్, డెకాయిట్స్, రాబరీస్, జనరల్ క్రైమ్స్ దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే సౌత్‌లో అందరికంటే లోయస్ట్‌లో వున్నామని, రాష్ట్రంలో ఈనాడు 19వ స్థానంలో వున్నామని, మన వాళ్లు ఎఫెక్టివ్‌గా ఫంక్షన్ చేస్తున్నందు వలననే కంట్రోల్ చేయగలుగుతున్నామని మనవిచేసుకుంటున్నాను. ముఖ్యంగా డిపార్ట్‌మెంట్‌ను గేరప్ చేసుకోవడానికి ఫింగర్ ప్రింట్స్ కానీ, ఇంకా సైంటిఫిక్ మెథడ్స్‌ను వాడుకుని, ఎవిడెన్స్‌ను గాదర్ చేయడానికి మోడరన్‌గా ఆధునికమైన పద్ధతిలో ఇన్వెస్టిగేషన్ చేసుకోవడానికి కావలసిన సహకారాలు డిపార్ట్‌మెంట్‌కు అందజేయడం జరుగుతూ వున్నది. అదే విధంగా మోడరనైజేషన్‌కు, మ్యాన్‌పవర్ ఆఫ్ ప్లానింగ్‌కు కావలసిన ఏర్పాట్లు చేస్తున్నాము. ఈనాడు వైట్ కా లర్ అఫెన్సెస్ కానీ, భోగస్ కంపెనీలు కానీ, అదే విధంగా దొంగనోట్ల చెలామణి బాగా జరుగుతూ వున్నది. ఈ రోజు టెక్నాలజీ పెరిగింది. దానికి తోడుగా ఇతర ప్రాంతాలనుంచి ఈ దొంగనోట్లు పెద్ద ఎత్తున రావడం, వాటినన్నిటిని ఎఫెక్టివ్‌గా మన వాళ్లు పట్టుకోవడం జరుగుతూ వున్నది. ఈ విషయంలో డిపార్ట్‌మెంట్ చాలా పకడ్బందీగా పని చేస్తున్నది. కాకపోతే ఒకటి మాత్రం ఈ విషయంలో అర్థం చేసుకోవాలి. ముఖ్యంగా డిపాజిటర్స్ విషయానికి వచ్చేసరికి ప్రభుత్వం ఒక్కటే డిపాజిటర్స్‌ను రక్షించాలంటే సాధ్యం కాదు. ఎవరి డబ్బులు వాళ్లు జాగ్రత్తగా వుంచుకోవలసిన అవసరం వున్నది. ఎవరో ఒకరు వడ్డీ ఎక్కువగా ఇస్తున్నారని చెప్పి , ఇంకా ఏదో రకమైన ప్రకటనలు చూసి అందులో డబ్బులు పెట్టడం, అతను, వీళ్లు బాగున్నంత సేపు ఎలాంటి ఇబ్బందులు వుండవు. ఒకేసారి అతను ముంచి వ్రే ఇమీడియట్‌గా పోలీసు స్టేషనుకు వచ్చి ఆ సొమ్ము ఇప్పించాలని అంటే అది ఏ రకంగా సాధ్యం అవుతుందనేది ఆలోచన చేయాలి. అనేకరకాలైన లొసుగులు అందులో వున్నాయి. వాటినన్నిటిని కూడా సాధించాలంటే చాలా ఇబ్బందికరంగా వుంటుంది. ఎన్ని చట్టాలు వున్నా, ఏమి వున్నా ఇండివిడ్యువల్‌గా ఎవరికి వాళ్లు జాగ్రత్త పడితే బాగుంటుందని, మోసపోవద్దని, ఈ విషయంలో చాలా వరకు ప్రజలను ఎడ్యుకేట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ముఖ్యంగా రౌడీయిజంలాంటి కార్యక్రమాలు చాలా వరకు కంట్రోల్‌లో వున్నాయి. వారి విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. 7 కోట్ల 60 లక్షల జనాభా వున్న ఇంత పెద్ద రాష్ట్రంలో ఈ సమస్యలు అక్కడక్కడ వస్తూనే వుంటాయి. చాలా పకడ్బందీగా కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇంత చేస్తూ వున్నా, ఇంకా కొన్ని కార్యక్రమాలు పెరుగుతూ వున్నందున ఈనాడు మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా పోలీసు వ్యవస్థలో కూడా చాలా మార్పులు తీసుకురావాలనే ప్రయత్నాలు మొదలు పెట్టాము. దీనిలో ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా అనేక చట్టాలు వున్నాయి. దాని మూలంగా చాలా కన్‌ఫ్యూజన్ వస్తున్నది. స్వాతంత్ర్యం రాక ముందు ఎన్నడో తయారుచేసిన చట్టాలు ఇప్పటికి కొనసాగుతున్నాయి. ఇంత లోపల చాలా మార్పులు వచ్చాయి. ఈ మార్పులకు అనుగుణంగా చట్టాలను మార్చాలని ఈనాడు పోలీసు యాక్ట్‌ను కూడా మారుస్తున్నాము. సింగిల్‌గా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ఒక పోలీసు యాక్ట్‌ను తీసుకురావాలని అనుకుంటున్నాము. దానిలో అనవసర మైన సెక్షన్స్‌ను తొలగించి పోలీసు యంత్రాంగం బాధ్యతాయుతంగా పని చేసే విధంగా చట్టాలను తీసుకురావాలని అనుకుంటున్నాము. అదే విధంగా రివిజన్ ఆఫ్ మ్యాన్యువల్స్ కూడా ఆల్‌మోస్ట్ పూర్తి అయింది. విజయరామారావుగారు ఇచ్చిన సూచనలు వున్నాయి. అదే విధంగా పోలీసు అధికారులు, అనధికారులు, ఈ రంగంలో అనుభవం వున్న వ్యక్తులందరి సూచనలు తీసుకుని మ్యాన్యువల్స్ కూడా ప్రిపేర్ చేస్తున్నాము. కాలనుగుణంగా ఈనా టి అవసరాలకు అనుగుణంగా స్ట్రక్చర్‌లో చాలా మార్పులు తీసుకువస్తున్నామని, తొందరలోనే మీముందుకు వస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా రోడ్డు ప్రమదాలు రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 8 వేల మంది చనిపోతూ వున్నారు. మన దేశంలో జరిగిన యుద్ధాల కంటే ఎక్కువ మంది రోడ్డు ప్రమాదాలలో చనిపోతూ వున్నారు. ఇది చాలా భయంకరంగా వున్నది. ఈ మధ్య కాలంలో రోడ్లు బాగా ఇంప్రూవ్ కావడంతో రోడ్డు ప్రమదాలు కూడా విపరీతంగా పెరగడంతో రోడ్డు సేఫ్టీ కూడా ఆలోచన చేయవలసిన

అవసరం వున్నదని, దానికి ఒక అథారిటీని క్రియేట్ చేయడానికి తొందరలోనే శాసన సభ ముందుకు చట్టం తెస్తున్నాము. అది ప్రిపేర్డై వున్నది. రోడ్లపైన ట్యాక్సెస్ కలెక్ట్ చేస్తూ వున్నాము. అవన్నీ ఈ అథారిటీకి ఇచ్చి ఎంటైర్ హైవేస్ పైన మొత్తం ఒక అంబులెన్స్‌ను, పెట్రోలింగ్‌ను పెట్టినట్లయితే యాక్సిడెంట్ జరగగానే ఇమీడియట్‌గా అక్కడకుపోగలిగే వాతావరణం ఏర్పడడానికి ఈ రోడ్ అథారిటీని క్రియేట్ చేస్తున్నాము. ట్రాఫిక్ చాలా పెద్ద సమస్యగా మారిపోయింది. ఈ ట్రాఫిక్ సమస్యను అధికమించడానికి అవన్నీ కూడా ఇందులో పొందుపరుస్తున్నాము. ఒక హైవేలో చిన్న యాక్సిడెంట్ జరిగితే రెండు గంటలు, మూడు గంటలు ట్రాఫిక్ అంతా బ్లాక్ అయిపోతున్నది. ఒక్క హైదరాబాద్ నగరం చూసినట్లయితే ప్రతి సంవత్సరం లక్ష వెహికల్స్ క్రొత్తగా యాడ్ అవుతున్నాయి. ఇప్పుడు ఆల్‌రెడీ 10 లక్షల వెహికల్స్ నడుస్తున్నాయి. ఆ విధంగా విపరీతమైన వెహికల్స్ రద్దీ పెరిగిపోవడం మూలాన ఈ ఫైన్స్ అథారిటీకి ఇచ్చి పకడ్బందీగా కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నాము. ముఖ్యంగా మెడికల్ ఫెసిలిటీస్, రోడ్ సేఫ్టీ స్టడీ చేయించడం, హైవే పెట్రోలింగ్ చేయించడము ఇవన్నీ అందులో పెట్టాలని అనుకుంటున్నాము. 85 వేల మంది పని చేస్తున్న డిపార్ట్‌మెంట్ గనుక సభ్యులు ప్రస్తావన చేసిన విషయాలు, అదే విధంగా బైట ప్రజల ఒపీనియన్ తీసుకుని ఎంత మంది పనులు చేసినా ఇంకా విమర్శలు ఈనాడు వస్తున్నాయి. ఆ విధంగా ఎట్టి పరిస్థితులలో ఎక్కడా కుడా వదిలి పెట్టలేదు. వదిలి పెట్టేది కూడా లేదు. ఆ విధంగా చాలా పకడ్బందీగా వుండడం జరుగుతా వున్నది. ఎన్ని చేసినా ఒక్కటి మాత్రం ఇంటర్నల్‌గా కంప్లయింట్స్ కూడా చాలా వస్తున్నాయి. పోలీసులు ప్రజలతో సరిగ్గా వుండడం లేదు. రూడ్‌గా బిహేవ్ చేస్తున్నారని ఒక మర్యాదస్థుడైన వ్యక్తి పోలీసు స్టేషన్‌కు పోవాలంటే జడుస్తూ వున్నాడు అనేది ఎక్కడ సెమినార్స్ పెట్టినా కంప్లెయింట్‌గా వస్తున్నది .

సా.. 4.20

I am not the counsel for the police department. I am the public representative. I represent the public. I always tell my officers as not to think that I am going to defend them in the House. But whenever they do a good thing, definitely I will defend them. Come what may. But if they commit any mistake, I am not going to spare them. చాలామటుకు సమస్యలు వున్నాయని విమర్శలు వస్తున్నాయి. విమర్శలను అధిగమించాలంటే ఒక వ్యక్తిని పట్టుకొని మార్చడానికి ప్రయత్నిస్తే సరిపోదు. సిస్టం చెక్ చేసే యంత్రాంగాన్ని సృష్టిస్తే తప్పకుండా పనిచేస్తుందనే వుద్దేశం ప్రభుత్వానికి వుంది. త్వరలో పోలీస్ కాంపిటెంట్ అథారిటీని క్రియేట్ చేయాలని , ఇండిపెండెంట్‌గా పోలీసుల మీద వస్తున్న కంప్లయింట్స్ విషయంలో యిది పని చేస్తుందని తెలియజేస్తున్నాను. పోలీసులు తమ బాధలను కూడా వారికి చెప్పుకోవచ్చు. డిపార్ట్‌మెంటల్‌గా అధికారులు పెడుతున్న బాధలను గురించి కంప్లయింట్ చేస్తే యిండిపెండెంట్‌గా ఎంక్వయిరీ చేసే విధంగా దీన్ని త్వరగా తీసుకురాబోతున్నామని ఆ విధంగా మీ ముందుకు వస్తామని , విజిలెన్స్ లేదా పోలీస్ కంప్లయింట్ అథారిటీ ఏదనేది చర్చించి క్రియేట్ చేయాలని అనుకుంటున్నాము. డిపార్ట్‌మెంట్‌లో కూడా డిసిప్లిన్ మెయిన్‌టెయిన్ చేయాలి. చాలామంది తమకు అన్యాయం జరుగుతోందని చెబుతున్నారు. చిన్న వారు తమకు అన్యాయం జరిగిందని, అన్యాయంగా రిమూవ్ చేశారని ఆ రకంగా డిపార్ట్‌మెంట్‌లో రకరకాల కంప్లయింట్స్ వస్తూ వుంటాయి. ఇంటర్నల్ డిసిప్లిన్ విషయంలో అథారిటీకి కొన్ని అధికారాలను యిచ్చి , ఇండిపెండెంట్‌గా వుంచే విధంగా పెడతామని తెలియజేస్తున్నాను. పోలీస్ పర్సనల్స్ పైన వస్తున్న కంప్లయింట్స్ విషయంలో కూడా అథారిటీ ఎప్పటికప్పుడు పరిశీలించి తగు చర్యలు తీసుకోవడానికి పవర్స్ యివ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈనాడు పోలీసులకు కూడా చాలా సమస్యలు వున్నాయి. అధ్యక్షా, నేను రెవ్యూ చేశాను. టోటల్‌గా వారి మ్యాన్‌పవర్ ఎట్లా యుటిలైజ్ చేస్తున్నారో చూడడం కోసం రెవ్యూ చేశాను. ఒక్కొక్క కానిస్టేబుల్, స్పెషల్ పోలీసులు 250 నుండి 255 రోజులు కుటుంబానికి దూరంగా వుంటారు. మారు మూల ప్రాంతాలలో నెలల తరబడి పని చేస్తూ వుంటారు. డ్యూటీ మీద వారం, పది రోజులు రోడ్ల మీదనే వుండవలసిన పరిస్థితి కూడా వుంటుంది. పోలీస్ స్టేషన్లలో పడుకోవడానికి కూడా స్థలం వుండదు. అటువంటప్పుడు కానిస్టేబుల్స్ పరిస్థితి చాలా దారుణంగా వుంటుందని మనవి చేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: We are spending lots of amounts on the police.

SRI T. DEVENDER GOUD: దీని పైన యింత పెద్ద రాష్ట్రానికి మనం ఖర్చు చేస్తున్నది చాలా తక్కువ . We must also think about the welfare of those people who are working for us. వారు పడుతున్న బాధలు, యిబ్బందుల గురించి కూడా ఆలోచన చేయవలసి వున్నది. వారు రెస్పాన్సిబిలిటీస్ ప్రకారం పని చేయకపోతే తప్పకుండా యాక్ట్ చేద్దాము. పనిచేసే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకుందాము. వారికి కావలసిన మినిమం ఫెసిలిటీస్ కల్పించవలసిన అవసరం వుంది. వాటికోసం కొన్ని ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలియజేస్తున్నాను. గౌరవశాసనసభ్యులు మైత్రీ సదస్సులను గురించి కూడా మాట్లాడారు. గౌరవ శాసనసభ్యులను కూడా అందులో యిన్‌వాల్వ్ చేయవలసిందిగా చెప్పాము. వారి ఏరియాలో వారి ఆధ్వర్యంలో నిర్వహించండని చెప్పాము. ఇది స్మాల్ బిగినింగ్, పోలీసులకు ప్రజలతో యింటిమసీ పెంచడంకోసం మైత్రీ సదస్సులు పెట్టాము. మధ్యలో దళారీలు వున్నట్లుగా చెప్పారు. ఇంత పెద్ద రాష్ట్రంలో వేల సంఖ్యలో ఏర్పాటు చేసినప్పుడు కొంతమంది దాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకోవడానికి ప్రయత్నం చేస్తూ వుంటారు. హైదరాబాదులో, మిగతా కొన్ని పట్టణాలలో నా దృష్టికి వస్తే అధికారుల దృష్టికి తీసుకువచ్చాను. ఇది ఎలక్టెడ్ బాడీ లాంటిది కాదు. మనం ఎన్నుకున్న వాళ్లు పర్మనెంట్‌గా వుంటారనుకునేది కాదు. ఇది వాలంటరీ ఆర్గనైజేషన్. వాలంటరీగా సమాజ సేవకు ముందుకు వచ్చే వ్యక్తులకు సమస్యలు చెప్పడం, వారియొక్క సలహాల మూలంగా , వారి సలహాలు సూచనలతో ముందుకు పోవడం జరుగుతుంది. ఏవయినా అవకతవకలు వుంటే మార్చుకోవచ్చు. కానీ వ్యవస్థ అవసరం లేదు, ఎబాలిష్ చేయండని ఒకరిద్దరు చెప్పారు. అధ్యక్షా, నాకు బాధగా వుందని తెలియజేస్తున్నాను. ఇనిషియేటివ్ తీసుకున్నప్పుడు, ఏదయినా పొరబాటు జరిగితే సక్రమంగా చేయడానికి ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. చాలామంది మాట్లాడారు. నేను లోతుగా వెళ్లకుండా చెబుతున్నాను. నేను జవాబు చెప్పకపోతే మిమ్ములను యిబ్బంది పెడతారు. ఆ సిట్యుయేషన్ రాకుండా వుండడం కోసం వారికి జవాబు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. గౌరవ రఘువీరారెడ్డిగారు డిబేట్‌ను యినిషియేట్ చేశారు. చాలా విషయాలు చెప్పారు. ఆయన హోంవర్క్ ఏమీ చేయరు అధ్యక్షా. అపోజిషన్‌లో వున్నారు కాబట్టి అన్నీ అపోజ్ చేయడమే అపోజిషన్ అనుకుంటారు. ఓవైసి గారికి పోలీస్ అంటే ఫిక్స్డ్ ఒపీనియన్ వున్నట్లుంది. ఆయన హోంవర్క్ బాగా చేస్తారు. రఘువీరారెడ్డిగారు యింకా కాస్త హోంవర్క్ చేస్తే బాగుండేది. వారు చదివినట్లు లేదు. విమర్శించాలి కనుక విమర్శించారు. ఇది చాలా పెద్ద డిపార్ట్‌మెంట్, జనంతో సంబంధం వుండే డిపార్ట్‌మెంట్. డిపార్ట్‌మెంట్‌లో వున్న అవకతవకలను గురించి చెప్పి, సజెషన్స్ యిస్తే బాగుండేది తప్ప అన్నిటిలో ఫెయిల్ అయినారు, మీ సంగతి అయిపోయింది అనడం యిబ్బందికరమైన పరిస్థితి. వారిని హోం వర్క్ చేసి యింప్రూవ్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: మేడం చిన్న క్లారిఫికేషన్. I am not going to subject.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: వారు కడప జిల్లా గురించి మెన్షన్ చేశారు.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: మంత్రిగారు ఓవైసి గారి గురించి చెబుతూ వారికి పోలీస్‌ల పట్ల ఫిక్స్ ఒపీనియన్ వున్నట్లుంది అని చెప్పారు. దాని గురించి ఓవైసి గారే వివరణ యిస్తారు. మంత్రిగారికి కాంగ్రెస్ వారు ఏమి మాట్లాడినా చాలా యిబ్బందికరంగా , మాట్లాడినవి అవాస్తవాలుగా కనబడతాయి. వారు ఆ పచ్చ కామెర్ల నుండి బయటకు వస్తే స్వచ్ఛంగా అన్నీ కనబడతాయి. వారు ఆత్మ విమర్శ చేసుకుంటే మంచిది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ పొరబాట్లు చేస్తుందని, అది దేశంలో వుండకూడదని నేను ఎప్పుడూ కోరుకోను. వారు మంచి నాయకత్వంలో వుంటూ పని చేసుకోవాలి. ఎఫెక్టివ్ అపోజిషన్‌గా వుంటూ వారు బాగా పని చేయాలి.

అపోజిషన్ వుంటే అందరూ బాగా పని చేస్తారు. వారు డెమోక్రసీలో యింపార్టెంట్ రోల్ ప్లే చేయాలని కోరే వ్యక్తిని నేను. రఘువీరారెడ్డిగారు బాగా చదువుకోని వచ్చి మంచి పాయింట్స్ రెయిజ్ చేస్తారంటే మేము కూడా జాగ్రత్తగా వుంటాము. నువ్వు ఫెయిల్ అయ్యావంటే నువ్వు ఫెయిల్ అయ్యావు అనుకుంటే డిబేట్ అయిపోతుంది. అలా కాకుండా చక్కటి పాయింట్స్ వుంటే డిబేట్ బాగుంటుంది. కడప జిల్లా గురించి వారు మాట్లాడారు. అసలు ఏమీ పట్టించుకోవడం లేదని చెప్పారు. నేను జీరో అవర్‌లో చెప్పాను. అప్పటికప్పుడే జిల్లా కలెక్టర్ గారికి, యస్‌పి గారికి ఆ గ్రామానికి వెళ్లవలసిందిగా చెప్పాను. రెండు గంటల్లోనే అక్కడకు వెళ్లి జరిగిందేమిటో ఎంక్వయిరీ చేసి చెప్పమన్నాను. ఈ కాలంలో సోషల్ బాయ్‌కాట్ ఏమిటి? మీరు తప్పకుండా అక్కడకు వెళ్లండి అని చెప్పాను. మధ్యాహ్నం చెబితే సాయంత్రానికల్లా అధికారులు అక్కడకు వెళ్లారు. అక్కడి రిపోర్టు పంపించారు. సమయం లేక, డిబేట్‌కి అవకాశం లేక చెప్పలేదు. మా దృష్టికి వస్తే మాత్రం వదిలిపెట్టేది లేదు, వదిలిపెట్టలేదని తెలియజేస్తున్నాను. నిన్న కూడా చనిపోయిన వ్యక్తులను గురించి చెబితే వెరిఫై చేయవలసిందిగా చెప్పాము. ఆఫీసర్లను సరిగా వేయడం లేదని చెప్పారు. ఉన్న అధికారులతో ఎంత ఎఫెక్టివ్‌గా చేయగలమో అంత ఎఫెక్టివ్‌గా చేస్తున్నాము. కర్నూలులో పోలీస్ ఆఫీసర్‌ను మూడు రోజులకే మార్చారని అన్నారు. మేము మార్చలేదు. వుయ్ నెవర్ ఛేంజ్.

(ఇంటరప్షన్స్)

శ్రీ యన్. రఘువీరారెడ్డి: సురేందర్ అనే యస్‌పిని మార్చారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అందుకే మా దగ్గర వేసుకున్నాము. విత్‌డ్రాయల్ ఆఫ్ గన్‌మెన్ గురించి చెప్పారు. ఒక సిస్టం ఎడాప్ట్ చేశాము. కాంగ్రెస్ వర్కర్స్, తెలుగుదేశం వర్కర్స్ అనే సమస్య లేదు. ఓవరాల్‌గా ఫ్యాక్షనిజం తొలిగిపోవాలనే వుద్దేశంతో చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాము. అక్కడక్కడ ల్యాప్సెస్ జరుగుతే మా దృష్టికి వస్తే సరిచేయడానికి ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

**సా.4.30**

రవీంద్రనాథ్‌రెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు . అవన్నీ కూడ వెరిఫై చేయిస్తాను అని ఈ సందర్భంగా తెలియచేసుకొంటున్నాను. టెండర్స్ విషయం చెప్పారు. మేము కూడ టెండర్స్‌వేసే వాళ్లతో చెపుతున్నాం . చాల టెండర్స్‌ల్లో చాల వ్యవహారాలున్నాయి. టెండర్స్ వేసే టైమ్‌లో జరిగే అవకవతవకలు కంట్రోలు చేయాలి. I want to have a meeting even with contractors. కావాలంటే మీకు పోలీసు ప్రొటెక్షన్ ఇస్తామని చెప్పాం . మీరు ధైర్యంగా వెళ్లండి, టెండర్సు వేయండి అని చెపుతున్నాం, ఆ విధంగా చర్యలు తీసుకొంటున్నాం . వాళ్లలో చాల వరకు కాన్ఫిడెన్స్ క్రియేట్ చేశాం . ఇంకా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాం . శివప్రసాద్‌గారు హైదరాబాద్ సిటీ గురించి మాట్లాడారు. మైత్రీ సదస్సులు గురించి చెప్పడం జరిగింది. జైళ్ల రిఫామ్స్ గురించి చాల చెప్పారు. జైలు అడ్మినిస్ట్రేషన్‌ను ఒకసారి కనుక మనం చూసినట్లయితే, వాటిని రిఫర్‌మేటివ్ సెంటర్స్‌గా మార్చాలని మేము ప్రయత్నం చేస్తున్నాం . మీకు అవకాశం దొరికితే....అంటే మీరు జైలుకు వెళ్లాలని కాదు, మీ అందరినీ మౌలాలీ వద్ద కట్టిన ఓపెన్ జైల్‌కు తీసుకొనివెళ్లి చూపిస్తాను. టోటల్‌గా This is a model Jail not only for the entire country but for the entire Asia. We can go and see and verify.నాకు చాల సంతోషం అనిపించింది. ..:
వారు ఏదైన నేరం చేసి ఉండవచ్చు గాక, కాని వాళ్లలో ఈ ఓపెన్ జైలు వల్ల చాల మార్పువస్తున్నది. ఖైదీలకు కొన్ని ఫెసిలిటీస్ పెంచాం . యోగా స్టార్ట్ చేశాం . అన్ని మతాలకు చెందిన గురుపెద్దలు వస్తూ ఉంటే, వారిని తీసుకొని వెళ్లి క్లాసెస్ కండక్టు చేయిస్తున్నాం . అక్కడ యోగ, మెడిటేషన్ చేయించడం వల్ల ఈనాడు ఖైదీల్లో చాల మార్పు వస్తున్నది. అక్కడ ఉన్న ఓపెన్ ఏరియాలో ఖైదీలు కూరగాయలు పండిస్తూ, జైలుకు కావలసిన డిమండ్‌ను తీర్చడమే కాకుండా బయటకు కూడ పంపించి అమ్మడానికి ఉపయోగపడుతున్నాయి. చాల బాగా చేస్తున్నారు I will take you. మీరు కూడ సజేషన్స్ ఇవ్వండి...

SRI ASADUDDIN OWAISI: You fix a visit.

SRI T. DEVENDER GOUD: I will take you and bring you back. I assure you that I would not leave you there. అదే విధంగా గౌరవ అపోజిషన్ లీడర్ రాజశేఖర్‌రెడ్డిగారు ఒక క్లారిఫికేషన్ అడిగారు. ఆర్టికల్ 356 క్రింద ప్రెసిడెంట్ రూల్ గురించి వారు అడిగారు. Our Party line is very clear about it. సి.ఎం .గారు అక్కడ, ఇక్కడ ఎప్పుడు మాట్లాడినా ఒకటే చెపుతున్నారు. We always oppose Article 356. ఆనాడు వ్యతిరేకించాం, ఈనాడు వ్యతిరేకిస్తున్నాం .దానినే నేను రీఇటరేట్ చేస్తున్నాను. బెంగాల్‌లో పరిస్థితి బాగాలేదని చాల స్పష్టంగా చెప్పారు. దానిని ఏ విధంగా సెట్‌రైట్ చేయాలో చెప్పారు.కాబట్టి దాని గురించి పెద్దగా క్లారిఫికేషన్ అవసరం లేదు.

అదే విధంగా రాథోడ్‌గారు ఐ.ఎస్.ఐ. యాక్టివిటీస్ గురించి చెప్పారు. నా గురించి మాట్లాడుతూ, మీరు మజీద్‌లకు వెళ్లతారు, చర్చిలకు వెళ్లతారు గుళ్ల చూడడానికి ఎందుకు రారు అని అడిగారు. నేను మజీద్‌కువెళ్లుతానో, చర్చికే వెళ్లతానే వారికి ఎందుకు?

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్: బాంబులు పేలిన చర్చిని చూశారు, మాస్క్‌ను చూశారు, బాంబులు పేలిన గుడిని ఎందుకు విజిట్ చేయలేదనే సందర్భం వచ్చినపుడు చెప్పాను, మీరు పర్సనల్‌గా ఎక్కడికి అయినా వెళ్లండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: నేను గుడికి వెళ్లాలని నువ్వు ఎందుకు రికమెండ్ చేయాలి? నా బాధలు నేను ఆ దేవుడికి చెప్పుకొంటాను .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఒక్కనిమిషం దేవేందర్‌గారు.. రాథోడ్‌గారి ఉద్దేశ్యం ఏమిటంటే, ఎక్కడయితే బాంబులు పడ్డాయో, చర్చిలో గాని, మజీద్‌లో గాని పడితే మీరు విజిట్ చేశారు, అదే బాంబులు పడిన గుడిని ఎందుకు విజిట్ చేయలేదనే ఉద్దేశ్యంతోనే అన్నారు. ఇంకో రకంగా కాదు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అదే విధంగా హైదరాబాద్ సిటీలో ఏర్పాటు చేసిన మైత్రీ సంఘాల్లో బోగస్ మెంబర్స్ ను చేర్పించుకొన్నారని చెప్పారు. అది నా నోటీసుకు రాగానే మా సి .పి.గారికి చెప్పాను మీరు సీనియర్ ఆఫీసర్‌తో వెరిఫై చేయించండి, తొందరపడి కనుక మెంబర్స్‌ను చేర్చుకున్నట్లయితే ప్రాబ్లమ్ వస్తుందని చెప్పాను. ప్రెస్‌లో కూడ చూశాం . వాటిని కూడ సెట్ రైట్ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: పొలిటికల్ పార్టీస్‌కు చెందిన వాళ్లను తీసుకోకండి . చాల మంది ఉన్నారు అందులో .

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: ఎవరినీ తీసుకోవడం లేదు. అదే విధంగా వారు ఫైర్ స్టేషన్స్ గురించి చెప్పడం జరిగింది కొన్ని సజేషన్స్ ఇచ్చారు. జైళ్ల యొక్క కండిషన్స్ గురించి కూడ వారు మాట్లాడటం జరిగింది. పోలీసులకు టి.ఎ. డి ఎ లు ఇవ్వడం లేదన్నారు. ఆ విషయంలో కొంత బాధ ఉన్నా, దానిని కూడ తీరుస్తామని మనవి చేసుకొంటున్నాను. అదే విధంగా ఓవైసీగారు మాట్లాడుతూ పోలీసు రాజ్యం అన్నారు. మరి పోలీసు రాజ్యం అయితే వారు ఎలా ఎన్నిక కాబడతారు? అక్కడక్కడ కొన్ని ఇబ్బందులున్న మాట వాస్తవమే. అయితే వారికి పోలీసు డిపార్టుమెంట్ అనగానే వారికి ఒకరకమైన ఫిక్స్‌డ్ ఐడియాలున్నాయి మంచి సజేషన్స్ ఇస్తారు కాని, ఫిక్స్‌డ్ ఐడియాస్ ఉన్నాయి. వాటిని కొద్దిగా మార్చుకొంటే బాగుంటుంది . ముఖ్యంగా టాస్క్‌ఫోర్స్, పోలీసు వెహికల్స్ గురించి కూడ చెప్పడం జరిగింది I will verify. అదే విధంగా పోలీసు స్టేషన్స్ కండిషన్స్ గురించి చెప్పారు.

కొద్దిగా ఇంప్రూవ్ చేశాం. పోలీసు హౌజింగ్ కార్పోరేషన్ ద్వారా పోలీసు స్టేషన్స్ భవనాలు క ట్టాం . అయితే ఓల్డ్‌సిటీలో ప్లేసెస్ ఇయర్‌మార్క్ చేయడంలో కొద్దిగా ఇబ్బంది పడ్డాం . రీఆర్గనైజేషన్స్ గురించి He has given a good suggestion. జియోగ్రాఫికల్‌గా లోకేషన్స్‌ను రీఅలొకేట్ చేయవలసిన అవసరం ఉందని చెప్పారు దానిని కూడ చూస్తాం .రౌడీ షీటర్స్ గురించి చెప్పారు. ఈ విషయంలో మేము క్లియర్‌కట్‌గా గైడ్‌లైన్స్ ఇచ్చాం . ఎవరయితే మంచి వారిగా మారారో వారిని ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తూ ఉండమని చెప్పాం .అయితే సరిగ్గా ఫాలో కావడం లేదన్నారు . నేను సిటీ పోలీసు గురించి రెవ్యూ చేస్తాను. అదే విధంగా వుమెన్ సెల్ గురించి , నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ చేస్తున్న చీటింగ్ గురించి, అక్రమాల గురించి మెన్షన్ చేశారు . నేను ఇంతకుముందే వారికి చెప్పడం జరిగింది. నోముల నరసింహయ్యగారు మాట్లాడారు. కొన్ని బాధలున్నాయని చాల బాధతో చాల విషయాలు చెప్పారు . ముఖ్యంగా ఎక్స్‌ట్రీమిస్ట్స్ , ల్యాండ్ రిఫామ్స్ గురించి చెప్పారు. నేను కూడ వారితో అగ్రీ అవుతున్నాను . చాల చోట్ల మార్పులు తీసుకొనిరావలసిన అవసరం ఉంది .అదే విధంగా వారు ,వారి నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్ కావాలన్నారు . వారి నియోజకవర్గంలో ఒక ఫైర్ స్టేషన్ ఇవ్వాలి .డబ్బు కట్టించారు. దానిని తప్పకుండా ఫుల్‌ఫిల్ చేస్తాం . నేనే వచ్చి దానిని ప్రారంభిస్తానని కూడ ఈ సందర్భంగా మనవి చేసుకొంటున్నాను.

ఇకపోతే రేవతిపతిగారు, వరదరాజులరెడ్డిగారు డిటేల్డ్‌గా చెప్పడం జరిగింది. మొట్టమొదటిసారిగా భక్తుడికి భగవంతుడికి అనుసంధానమైన అంబికా కృష్ణగారు కూడ మాట్లాడారు. వ్యవస్థకు అవస్థకు మధ్య ఉన్న అనుసంధానం గురించి వారు చెప్పారు. అదే విధంగా ఉదయభానుగారు, రెడ్యానాయక్‌గారు మాట్లాడారు. రెడ్యానాయక్‌గారు మాట్లాడుతూ ఎస్.సి . ఎస్.టి బ్యాక్‌లాగ్ వేకన్సీలు పోలీసు డిపార్టుమెంట్‌లో చాల ఖాళీగా ఉన్నాయన్నారు. నిన్న నేను చాల క్లియర్‌గా చెప్పాను పోలీసు డిపార్టుమెంట్‌లో ఎస్.సి, ఎస్.టి బ్యాక్‌లాగ్ వేకన్సీలు ఏవీ లేవని. అయితే మినిస్టీరియల్ పోస్టుల్లో బ్యాక్‌లాగ్ ఉండవచ్చు వాటిని ఫిల్ అప్ చేయడానికి తప్పకుండా చర్యలు తీసుకొంటాం . మైత్రీ సంఘాలు ఇంకా ఎఫెక్టివ్‌గా పనిచేయాలని చెప్పారు, అదే విధంగా మమ్మల్ని పిలవలేదని అన్నారు. నేను మళ్లీ ఒకసారి ఏయే నియోజకవర్గాల్లో మైత్రీ సంఘాలు ఏ విధంగా పనిచేస్తున్నాయి రెవ్యూ చేస్తాను అని తెలియచేస్తూ, పోలీసు శాఖకు చెందిన డిమాండ్స్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

సా. 4.40

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ట్రెజరీస్ అండ్ అకౌంట్స్, అదర్ ఫిస్కల్ సర్వీసెస్, పెన్షన్స్, లోన్స్ టు గవర్నమెంట్ సర్వెంట్స్ అండ్ అదర్ మిస్లేనియస్ లోన్స్ -- ఇవీ మాకు సంబంధించిన డిమాండ్సు. వీటి మీద ఎవరూ మాట్లాడలేదు. ఒక్క రఘువీరారెడ్డి గారు మాట్లాడేరు. పెన్షన్సు సరిగ్గా ఇవ్వడం లేదని. పెన్షన్సు ఎప్పుడూ ఇస్తున్నాము. ఆపడం లేదు. స్పెసిఫిక్‌గా ఎక్కడైనా ఉంటే మాకు పంపిస్తే చర్య తీసుకుంటాము.

అధ్యక్షా, దీనిలో ముఖ్యంగా ట్రెజరీస్‌కు సంబంధించి ఈరోజు డిమాండు సబ్మిట్ చేయడం జరిగింది. డీటె యిల్సు ఇచ్చాము. మెంబర్సు ఏదైనా పాయింట్సు అడిగితే క్లారిఫై చేస్తాము. ముఖ్యంగా డిపార్టుమెంటులో కొన్ని మార్పులు తేవడం జరుగుతుంది. డిపార్టుమెంటుకి సంబంధించి మాన్యువల్సు ఇప్పటికే ప్రింటు చేయడం జరిగింది. మాన్యువల్సు ప్రింటు చేయడమే కాకుండా సంవత్సరాల తరబడి ఉన్న సిస్టం మార్పు చేయాలని మాన్యువల్సును మళ్లీ రెవ్యూ చేయాలని, ప్రొసీజరు

షార్టుకట్ చేయాలనే ఉద్దేశంతో డిపార్టుమెంటల్‌గా ఒక కమిటీని వేస్తున్నాం . ఇప్పటివరకూ పబ్లిష్ చేసిన మాన్యువల్సును రెవ్యూ చేసి, ప్రొసీజరును షార్టుకట్ చేసి పంపి త్వరితగతిన అయ్యేట్లు చూడటం జరుగుతుంది.

అదే విధంగా పెన్షను పేమెంట్సు ఇంతవరకూ ఇండివిడ్యువల్‌గా వ్యక్తులకు ఇచ్చేవాళ్లం . అలా కాకుండా బ్యాంకుల ద్వారా పెన్షన్సును ఇస్తున్నాము. అలాగే ట్రెజరీస్ అండ్ ఆడిట్ సిస్టంను ఇంప్రూవ్ చేస్తున్నాము. మొత్తం అన్ని ట్రెజరీస్‌ను కంప్యూటరైజ్ చేసి, శాలరీస్‌ను ఇప్పుడు తీసుకెడుతున్నట్టు డైరెక్టుగా క్యాష్‌గా కాకుండా బ్యాంక్సులో అకౌంట్సు ఓపెన్ చేసుకుంటే, చెక్స్ ద్వారా డ్రా చేసుకునే సిస్టం ఏడాప్టు చేశాము. మొత్తం ట్రెజరీస్‌ను కంప్యూటరైజ్ చేయడం జరుగుతోంది. ఇప్పటికే తూర్పుగోదావరి జిల్లాలో ఎక్స్‌పెర్‌మెంట్ బేసిస్‌లో చేస్తున్నాం .

అదే విధంగా రెండవ డిమాండు, పెన్షన్సు. పెన్షన్సు దాదాపు రూ.2,106 కోట్ల పైచిలుకు డిమాండును పాస్ చేయాల్సిన అవసరం ఉందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈనాడు చూస్తే శాలరీస్ పేమెంటు కంటే పెన్షన్సు పేమెంటు రేటు చాలా త్వరితగతిన పెరుగుతోంది. ఈనాడు రాష్ట్రంలో 9 శాతం శాలరీస్ గ్రోత్ రేటు ఉంటే, పెన్షన్సు 20 శాతం గ్రోత్‌రేటుంది. బహుశా 2005 నాటికి పెన్షన్సు శాలరీస్ డిమాండు కంటే ఎక్కువ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఒకవైపు ఎంప్లాయీస్ తగ్గుతూ ఉన్నప్పటికీ మరొకవైపు పెన్షన్సు పెరగడం వల్ల దీనిలో రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ కమిట్‌మెంటు తగ్గడం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, వారు డిమాండ్సు మీద కాకపోయినా కట్ మోషన్సు మీదనైనా సమాధానం చెప్పాలి. పెన్షన్సు ప్రోపర్‌గా ఇవ్వాలి. రిటైర్ అయిన వారికి పెన్షన్సు ఇవ్వకపోతే 185 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేసి ఇచ్చారు. కట్ మోషన్సు ఇచ్చాము.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డి గారు నేను ఇంచుమించు 1983లో శాసనసభ్యులుగా ఉన్నాము. వారికీ తెలుసు, డిమాండ్సు మీద రిప్లయి అయిపోయాక కట్ మోషన్సుకు వెడతాము. వారిచ్చిన కట్ మోషన్సు ఎగ్జామిన్ చేస్తాము. However, I am requesting to withdraw the cut-motions.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- 1983 నుంచి స్పీకరు గారు కూడా ఉన్నారు. కట్ మోషన్సు డివిజను అడిగితే ఇవ్వాలి.

శ్రీ వై. రామకృష్ణుడు :- ఇంద్రసేనారెడ్డి గారిని కట్ మోషన్సును విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను. ఒకవేళ వారు డివిజను అడిగితే పెట్టండి, మాకు అభ్యంతరం లేదు.

ఇంద్రసేనారెడ్డి గారు రెండు అంశాలూ క్లబ్ చేస్తున్నారు. Representation by so many persons is quite different from the Demand given by the Hon'ble Member. To the Demand I will answer after the reply is given and to the Representation he had given or some other persons given, we will get it examined and look into the matter.

అదే విధంగా 'లోన్సు టు గవర్నమెంట్ ' విషయానికి వస్తే దాదాపు రూ. 93 కోట్ల 60 లక్షలు హౌస్ బిల్డింగ్ లోన్సు, అడ్వాన్సు లోన్సు, అదే విధంగా ఎమ్మెల్యేలకు కారు లోన్సు దీనిలో పొందుపరచడం జరిగింది. బహుశా అన్నీ చూసే ఉంటారు. లోన్సు ఇప్పుడున్న పరిస్థితులలో బహుశా లాస్ట్ ఇయర్ ఇచ్చిన అమౌంట్ కంటే తగ్గించడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితులలో అడిగిన వారికి ఇచ్చే పరిస్థితి లేదు. అయినప్పటికీ With great difficulty we are trying to adjust the amount - whateve asked by the employees and other sections of the Society. అదే విధంగా, స్మాల్ సేవింగ్స్‌కి

సంబంధించి ఒక డిమాండు మూవ్ చేయడం జరిగింది. స్మాల్ సేవింగ్సులో గత 2 సంవత్సరాలు 1998-99, 99-2000 చూస్తే రూ.1,566 కోట్ల టార్గెట్ ఫిక్సు చేస్తే, రూ.1,671 కోట్లు సాధించడం జరిగింది. ఆల్‌మోస్టు 108 శాతం అఛీవ్ చేశాము. అయితే ఈ సంవత్సరం టార్గెట్ చూస్తే రూ.1,800 కోట్లు టార్గెట్ ఫిక్సు చేయడం జరిగింది. దీనిలో ఒక సమస్య ఉంది. స్మాల్ సేవింగ్స్ పెరుగుతూ ఉంటే డెట్ సర్వీసు కూడా చాలా విపరీతంగా పెరుగుతోంది. అందుచేత 10వ, 11వ ఆర్థిక సంఘాల ముందు కొన్ని ప్రపోజల్సును ప్రభుత్వం పెట్టడం జరిగింది. మనం కలెక్టు చేస్తున్న సేవింగ్సు లో రూ.100 కలెక్టు చేస్తే, అందులో రూ.75 మనకి కేంద్ర ప్రభుత్వం నుంచి లోన్ రూపేణా ఇస్తారు. దీని మీద 13.5 శాతం ఇంట్రెస్టు వసూలు చేసే వారు. ఈ 75 శాతం వల్ల చాలా డెట్ ప్రాబ్లెం పడుతోంది. దీనిని 90 శాతం చెయ్యమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అలాగే 13.5 శాతం నుంచి 2 శాతానికి ఇంట్రెస్టును తగ్గించాలని కోరడం జరిగింది. స్మాల్ సేవింగ్సు లోన్ ఇచ్చేదానిని పెర్‌పెట్యునిటీగా ట్రీట్ చేయమని చెప్పడం జరిగింది. లేకపోతే విపరీతమైన అప్పుల భారం ఈ స్మాల్‌సేవింగ్సు ద్వారా పడుతోంది. ఎంత ఎక్కువ కలెక్టు చేస్తే, అంత భారం పడే పరిస్థితి వస్తోంది. మనం కలెక్టు చేసే దానికంటే పేమెంటు ఎక్కువ అవుతోంది. అయితే 75 శాతం నుంచి 90 శాతం చేయమని కోరితే కేంద్రప్రభుత్వం 80 శాతానికి పెంచారు. అదే విధంగా 13.5 శాతం ఇంట్రెస్టును 2 శాతం చేయమని కోరితే, 1 శాతం మాత్రమే తగ్గించారు. కేంద్రప్రభుత్వంతో మాట్లాడుతున్నాం . కేంద్రప్రభుత్వం ఈ రిలీఫ్ ఇస్తే కొంతవరకూ డెట్‌లో రిలీఫ్ వస్తుంది.

కాబట్టి ఈ 3 డిమాండ్సును పాస్ చేయాలని మనవి చేస్తున్నాను. ఇంద్రసేనారెడ్డి గారు ఇచ్చిన కట్ మోషన్సును డీటెయిల్డుగా ఎగ్జామిన్ చేయాలి. ఫైనాన్షియల్ మేటర్ కాబట్టి, we will examine in detail, but however I request the Hon'ble Members to withdraw the cut-motions.

MADAM SPEAKER: Reply by the Minister for Law to the debate on Demand No.III.

శ్రీ పి. చంద్రశేఖర్ :- అధ్యక్షా, డిమాండు నెం .3 కింద రూ.175 కోట్ల 87 లక్షల 27 వేల కొరకు, న్యాయపరిపాలన శాఖ పనితీరుపై నిధులు ఖర్చు చేయడం కొరకు అనుమతి కోరడం జరిగింది. మీకు తెలుసు. రాష్ట్రంలో రకరకాల కోర్టులున్నాయి. హైకోర్టు, జిల్లా జడ్జికోర్టులు, అడిషనల్ సెషన్సు కోర్టులు, దీనిలో జిల్లా జడ్జి ర్యాంక్‌లో సబ్ కోర్టులు, అలాగే లేబరు కోర్టులు, మహిళా కోర్టులు, మొబైల్ కోర్టులు, ఎస్‌సి ఎస్‌టిలపై అట్రాసిటీస్‌పై కోర్టులు, ఫ్యామిలీ కోర్టులు ఇలా రకరకాల కోర్టులున్నాయి.

సా . 4 .50

దాదాపు రాష్ట్రంలో 680 కోర్టులు ఫంక్షన్ చేస్తున్నాయి . వీటిలో సుమారు 8 లక్షల 62 వేల కేసులు పెండింగ్ వున్నాయి . వీటన్నింటినీ సత్వరంగా పరిష్కారం చేయడానికి న్యాయవాదుల, కక్షిదారుల, పోలీసుల సహాయసహకారాలతో జరగవలసి ఉంది . ఇంకా కొత్తకోర్టుల అవసరం ఉన్నదని ప్రభుత్వదృష్టిలో వుంది, దీనికి హైకోర్టు రికమండ్ చేయడం జరిగింది . శాసనసభ ద్వారా కూడా కొత్త కోర్టులకు రికమండేషన్స్ రావడం జరిగింది . వీటికి గాను ఆర్థిక పరిస్థితిని గమనించి దానిద్వారా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది . కొంతమంది సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు వ్యతిరేకంగా వచ్చిన కేసులలో స్టేలు గానీ బెయిల్స్ గానీ త్వరగా మంజూరు చేస్తున్నారనీ, వీటిని నిరోధించాలని చెప్పడం జరిగింది . ప్రభుత్వానికి వ్యతిరేకంగా వున్నా అక్కడి అభివృద్ధి కార్యక్రమాలలో ఎవరికయినా ఇబ్బంది కలిగినప్పుడు ప్రభుత్వమయినా, ప్రైవేటువ్యక్తులయినా చట్టం అందరికీ సమానమే . అర్జీదారు ప్రభుత్వం చేస్తున్న పనివలన నాకు ఫలానా ఇబ్బంది వున్నందున స్టే కావాలని కోరినపుడు కోర్టు ఇస్తుంది . అభివృద్ధి కార్యక్రమాలకు కావాలని అడ్డం పడిన సందర్భంలో గవర్నమెంట్ ప్లీడర్లు వుంటారు . వారికి ఈ విషయంలో తగు సూచనలు ఇస్తూ గత సంవత్సరం జివో ఇస్యూ చేశాము . ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు వ్యతిరేకంగా కోర్టులో కేసులు దాఖలయినపుడు గవర్నమెంట్ ప్లీడర్లు వెంటనే తమ వాదన వినిపించి స్టే రాకుండా ప్రయత్నం చేయాలి . స్టే ఇచ్చినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు తెలిపి స్టే ఎత్తివేయించే ప్రయత్నాలు చేయాలని ఆదేశించడం జరిగింది

. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ రకరకాల కోర్టులలో పనిభారం ఎక్కువ ఉందనీ, అందువలన కొత్త కోర్టులు, కోర్టు భవనాలు నిర్మించాలని అన్నారు . ఒవైసీగారు ఎకామడేషన్ గురించి అడిగారు . గత నాలుగు సంవత్సరాల నుండి రు 55 కోట్లు ఖర్చుచేసి రాష్ట్రంలోని కోర్టు భవనాల నిర్మాణం వసతి సౌకర్యాలు కల్పించడం జరిగింది . ఇంకా అవసరం వుంటే దానికి కూడా ప్రయత్నం చేస్తాము . తరువాత వారు కంప్యూటర్స్ గురించి కూడా అడగడం జరిగింది . దీంట్లో కూడా నిధులు ఇవ్వడం జరిగింది . హైకోర్టుస్థాయిలో ఇవ్వడం జరిగింది . జిల్లాకోర్టులలో కూడా కంప్యూటరైజేషన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము . దీనిని దశలవారీగా ఎం . ఎం కోర్టువరకు తీసుకొని వెళ్లే ప్రయత్నం జరుగుతుంది . నర్సింహయ్యగారు మాట్లాడుతూ, ఎపిపో పోస్టులు 100 ఖాళీగా వున్నాయని చెప్పడం జరిగింది . దీనికి సంబంధించి ఒక కమిటి వుంటుంది దాని ద్వారా అపాయింట్‌మెంట్స్ జరుగుతాయి . ఇక జడ్జిల సెక్యూరిటీ విషయంలో క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం జరిగింది . హైకోర్టు ఆదేశాల ప్రకారం హై లెవెల్ సెక్యూరిటీ ప్రొవైడ్ చేయడం జరుగుతుంది . అవసరం అయితే వారి ఇంటిదగ్గర, కోర్టుకు వెళేప్పుడు సెక్యూరిటి ప్రొవైడ్ చేస్తాము . వసతుల విషయంలో హైకోర్టు జడ్జిలకు ప్రభుత్వ ఆర్థికస్థితిని గమనించి, వారికి అవసరమైన మేరకు ఇవ్వడం జరుగుతుంది . యల్లమంద రావుగారు మాట్లాడుతూ, హైకోర్టు మరియు లేబర్ కోర్టులలో చాలా కేసులు పెండింగ్ వున్నాయని అన్నారు . వీటిని త్వరగా పరిష్కరించేందుకు హైకోర్టు లాయర్లు ప్రయత్నం చేస్తున్నారు . దాదాపు 39 హైకోర్టు బెంచెస్ వుండగా ప్రస్తుతం 27 మాత్రమే పనిచేస్తున్నాయి . కొన్ని జడ్జిల పోస్టులు ఖాళీగా వున్నాయి . అవి భర్తీ అయితే, సత్వరచర్యలు తీసుకోడానికి అవకాశం ఉంటుంది . ఇది సెంట్రల్ గవర్నమెంట్ చేయవలసి ఉంది . ఇక కేసులు టైం బౌండ్ ప్రకారం చేయాలనేది చట్టంలో లేని విషయం . ఏ కోర్టు గానీ ఏ జడ్జి గాని ఈ విషయం చెప్పలేరు . ఇది ఎక్కడా లేదు . లాయర్లు వారి సమయాన్ని బట్టి కోర్టు సమయం బట్టి కోర్టుకు సమర్పించే ఇవిడెన్స్ బట్టి కేసులు పరిష్కారం కావడం జరుగుతుంది . ఈ పెండెన్సీ విషయంలో హైకోర్టు వారి జిల్లా జడ్జీలను, జిల్లా జడ్జీలు క్రింది కోర్టులను రెవ్యూ చేయడం జరుగుతుంది . పెండింగ్ తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు . కోర్టుల కొరతను కూడా సాధ్యమయినంత వరకు తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . గ్రామాలలో న్యాయ పంచాయతీలను గురించి కొంతమంది సభ్యులు అడగడం జరిగింది . ఇవి మన పరిధిలో లేవు . వీటిని లీగల్ సర్వీసెస్ అథారిటి వారు చేస్తున్నారు . లోక్ అదాలత్‌ల ద్వారా కేసులు పరిష్కారం చేస్తున్నారు . ఉమగారు పెండింగ్ తగ్గించాలనీ, సుప్రీంకోర్టు బెంచి కావాలని అడిగారు . దీనికి సెంట్రల్ గవర్నమెంటు ఒప్పుకోవలసి ఉంది . వారు ఏర్పాటు చేస్తామంటే మాకు అభ్యంతరం లేదు . హైకోర్టు బెంచీలు ఏర్పాటు చేయాలని కూడా కోరడం జరిగింది . దీనికి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటే సరిపోదు . హైకోర్టు నిర్ణయం తీసుకోవాలి . వారు నిర్ణయం తీసుకుంటే మనకు ఇబ్బంది లేదు . గుమ్మడి నరసయ్యగారు మాట్లాడుతూ ఫారిన్ లాయర్లు మనదేశంలో ప్రాక్టీసు చేయడానికి అవకాశం ఉందా అని అడిగారు . వారు మన దేశంలో ప్రాక్టీసు చేయవచ్చు . సెంట్రల్ గవర్నమెంట్ ఆ నిర్ణయం తీసుకున్నారు . ఆ విషయంలో మనం అభ్యంతరం పెట్టడానికి లేదు . అది మన పరిధిలో లేని విషయం . విజయభాను గారు చాలా ప్రశ్నలు వేశారు . లీగల్ సెల్ అథారిటీ ద్వారా ఎన్నికేసులు పరిష్కారం అయినాయి, లోక్ అదాలత్ ద్వారా ఎన్నికేసులు పరిష్కారం అయ్యాయని అడిగారు . కాంపెన్సేషన్ విషయం కూడా అడిగారు . లోక్ అదాలత్ యాక్ట్ మనం 1996 లో పాస్ చేసుకున్నాము . అయితే 1981 నుండి 1996 వరకు 641 లోక్ అదాలత్‌లు జరిగాయి . ఇందులో 2,42,000 కేసులు పరిష్కారం అయినాయి . కాంపెన్సేషన్ రు 236 కోట్లు ఇవ్వడం జరిగింది . 291 లీగల్ ఎయిడ్ క్యాంపులు చేశారు . లీగల్ లిటరసీ క్యాంపులు 22 జరిగాయి . 1996 లో చట్టం వచ్చిన తరువాత లోక్ అదాలత్‌లు 4906 జరిపి 95,800 కేసులు సెటిల్ చేయడం జరిగింది ఇందులో రు 153 కోట్లు కాంపెన్సేషన్ ఇవ్వడం జరిగింది . ఇంకొక సభ్యులు చెప్పారు, రాష్ట్రంలో హైకోర్టు జడ్జిలను మనవారినే తీసుకుంటే బాగుంటుందని అన్నారు అది మన చేతుల్లో లేదు . సుప్రీంకోర్టు, సెంట్రల్ గవర్నమెంట్ చేయాలి . ప్రస్తుతం మనకు 39 బెంచిలలో 27 మాత్రమే పనిచేస్తుండగా, 22 మంది మన రాష్ట్రానికి చెందిన జడ్జిలు ఉన్నారు . ఇతర రాష్ట్రాల వారు పనిచేయకూడదనే విషయం మన చేతుల్లో లేదు . దానిని మన చేతుల్లో

తీసుకోడానికి వీలులేదు . రెడ్యానాయక్ గారు మాట్లాడుతూ, ఎస్‌సిఎస్‌టి సెపరేట్ కోర్టుల గురించి అడిగారు . ప్రస్తుతం 22 కోర్టులు జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటుచేశాము . వారు వారికి సంబంధించిన కేసులు పరిష్కారం చేస్తున్నారు . రకరకాల కేసులు, రకరకాల కోర్టులలో సాధ్యమయినంతవరకు సత్వర న్యాయం జరగాలన్నదే ప్రభుత్వ ముఖ్యోద్దేశం . అదే విషయం లాయర్లకు ప్రభుత్వం తరఫున చెప్పడం జరిగింది .

సా.5.00

ఈ విధంగా చేసి, ప్రజలకు సత్వర న్యాయం అందించాలనేదే మా కోరిక. మాతంగి నరసయ్య గారు మాట్లాడుతూ, గోదావరి ఖనిలో మొబైల్ కోర్టుని పర్మనెంట్ కోర్టుగా చేయమని కోరారు. దాని గురించి హైకోర్టుకు వ్రాయడం జరిగింది. ఇస్యూ హైకోర్టులో పెండింగ్‌లో వుంది. అక్కడ నుంచి రాగానే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. హైకోర్టు వారు ఒక విధంగా ఒప్పుకున్నారు. కొత్త స్టాఫ్ కావాలని వారు అడుగుతున్నారు. ఇందులో ఫైనాన్షియల్ కన్‌స్ట్రెయింట్స్ వున్నాయి. మనం వున్న వారినే వాడుకోమని చెబుతున్నాము. వారు అందుకు అంగీకరిస్తే మనకు అభ్యంతరం లేదు.

అలాగే కోర్టు బిల్డింగుల గురించి అడిగారు. అవి కూడా కడుతున్నాము. కేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు 50:50 రేషియోలో ఖర్చు చేసి, కోర్టు భవనాల నిర్మాణం కాని, కోర్టులలో వసతులను కాని సమకూర్చడం జరుగుతుంది. కాబట్టి ఈ డిమాండ్‌ను ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MADAM SPEAKER: Now reply by the Hon'ble Minister for Handlooms on Demand No.IVX.

శ్రీ పి.భూమన్న : అధ్యక్షా, నేడు డిమాండ్ నెం.14 మీద దాదాపు 16 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. మా డిపార్ట్‌మెంట్ డిమాండ్ పైన చాలా కొద్దిమంది సభ్యులు మాత్రమే మాట్లాడారు. వాస్తవానికి మా డిపార్ట్‌మెంట్ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి చాలా సేవ చేస్తున్నది. గౌరవ సభ్యులకు సేవ చేసేది కూడా మా డిపార్ట్‌మెంటే. రాష్ట్రంలో పట్టేదారు పాస్ పుస్తకాలు రాష్ట్రం మొత్తం మీది ప్రింట్ చేసేది మా డిపార్ట్‌మెంటే. అదే విధంగా బలహీన వర్గాల కోసం, ఇతర వర్గాల కోసం, రేషన్ కార్డులను ప్రింట్ చేసేది మా డిపార్ట్‌మెంటే.

అదే విధంగా గౌరవ శాసన సభ్యులు డెయిలీ ఎంగేజ్‌మెంట్ వ్రాసుకునే డెయిరీ మా డిపార్ట్‌మెంటే ప్రింట్ చేస్తుంది. లెజిస్లేచర్‌లోని మెంబర్ సర్వీసెస్‌కు సంబంధించిన అనేక పుస్తకాలను సప్లయ్ చేసేది మా డిపార్ట్‌మెంటే. కాని ఏ గౌరవ సభ్యులు కూడా సలహాలు, సూచనలు ఇవ్వనందుకు, మా డిపార్ట్‌మెంట్‌ను చిన్న చూపు చూసినందుకు నాకు చాలా బాధాకరంగా వుందని గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.

అదే విధంగా ప్రతి రోజూ ఉదయం శాసన సభలో ఉ. 8.30 గంటలకు మనకు దర్శనమిచ్చేది, గౌరవ సభ్యులను సంతోషపరిచేది, ఆకుపచ్చ కలర్‌లో వుండే లిస్ట్ ఆఫ్ క్వశ్చన్స్ మా డిపార్ట్‌మెంట్ నుంచే వస్తుంది. అదే విధంగా శాసన సభలో గౌరవ రెవిన్యూ మంత్రి అశోక్ గజపతిరాజుగారు, ఫైనాన్స్ మినిస్టర్ యనమల రామకృష్ణుడు గారు, అపోజిషన్ లీడర్స్ అయిన గౌరవ రాజశేఖర రెడ్డిగారు, ఇంద్రసేనా రెడ్డిగారు, అసదుద్దీన్ ఒవైసీ గారు, నరసింహయ్యగారు, మైసూరా రెడ్డిగారు ప్రతిరోజూ లేచి ఆకుపచ్చ కలర్‌లో వుండే రూల్స్ బుక్ తీసుకుని 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' అని కోట్ చేసే బుక్ కూడా మా డిపార్ట్‌మెంట్ నుంచే ప్రింట్ అవుతుంది.

నేను మనవి చేసేదేమిటంటే, మా డిపార్ట్‌మెంట్ చాలా ప్రాముఖ్యత కలిగింది. గత అసెంబ్లీ ఎలక్షన్లలో గౌరవ సభ్యులందరూ ఇంటింటికీ వెళ్లి ఓట్లు అడిగినపుడు ప్రజలు వారిపైన విశ్వాసముంచి ఓట్లు వేసారు. అలా ఓట్లు వేసే

సమయంలో ప్రతి ఒక్క ఓటుకూ మనం ఆనందించాము. ఆ బాలట్ పేపర్లు కూడా మా డిపార్ట్‌మెంట్ నుంచే ప్రింట్ అయ్యాయి. అందుకని ఏ ప్రజలైతే మన మీద విశ్వాసముంచి, మనపైన నమ్మకముంచి ఓట్లు వేసి గెలిపించారో, వారికి సేవ చేయడం మన ధర్మం, మన కర్తవ్యం . సభ్యులందరూ నీతి నిజాయితీలతో పనిచేయాలని కోరుతున్నాను. మీరు మళ్లీ మళ్లీ గెలవాలని, మళ్లీ మళ్లీ నేను గెలవాలని, మా నాయకులు కూడా గెలవాలని కోరుకుంటూ మా డిమాండ్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. అలాగే గౌరవ సభ్యులందరూ వారిచ్చిన కట్ మోషన్స్‌ను దయచేసి విత్‌డ్రా చేసుకోవలసిందిగా కూడా కోరుతున్నాను.

నేను అదిలాబాదులో 1955 లో చదువుకున్నాను. నేను తెలుగు చదువుకోలేదు. మరాఠీ మీడియంలో చదువుకున్నాను. నా తెలుగు భాషా ప్రయోగంలో తప్పులు వస్తే క్షమించమని కోరుకుంటున్నాను.

ప్రకటన

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, ఒక దురదృష్టకరమైన సంఘటన జరిగింది. దానిపై హౌజ్‌కు ఇన్‌ఫర్మేషన్ ఇవ్వాలని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కలెక్టర్, విశాఖపట్నం ఇంతకు ముందే రిపోర్ట్ పంపించారు. జి.మాడుగుల మండలం, కాటారం గ్రామంలో, కొంతమంది ఇల్లీగల్ క్వారీయింగ్ చేస్తుంటే, లాండ్ స్లయిడింగ్ జరిగి 9 మంది అక్కడికక్కడే చనిపోయారు, ముగ్గురు ఇంకా క్వారీలోపలే వున్నారని తెలిసింది. ప్రోక్లెయినర్లను రష్ చేసారు. ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్, సబ్ కలెక్టర్, డెప్యూటీ సూపరింటెండెంట్ ఇమ్మీడియట్‌గా అక్కడకు వెళ్లిపోయారు. మిగతా సీనియర్ ఆఫీసర్స్ అందరూ రెస్క్యూ ఆపరేషన్‌లో వున్నారని గౌరవ సభ్యులకు ఇంటిమేట్ చేస్తున్నాను.

డా. ఎం .వి.మైసూరా రెడ్డి : మేడమ్ స్పీకర్, మంత్రిగారు పోలీసు డిమాండ్ల మీద మాట్లాడకూడదా అని కోరారు. కాని వారి కోర్కెను వచ్చే బడ్జెట్ సెషన్‌లో, అప్పటికి ఆయన హోమ్ మంత్రిగా వుంటే, తీరుస్తాను. లాస్ట్ టైమ్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలప్పుడు మంత్రిగారికి ఒక చిన్న రిక్వెస్ట్ చేసాను.

పాత మంత్రిగా ఆ డిపార్ట్‌మెంట్ తరపున ఒక చిన్న రిక్వెస్ట్ చేసాను. క్రైమ్ ఇన్‌స్పెక్టర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఏమైనా అప్‌గ్రేడ్ చేసి వారికి ఇస్తారా అని అడిగాను. ఎందుకంటే, అందులో ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ లేదు. ప్రక్కనే ఆర్థిక శాఖామంత్రిగారు కూడా వున్నారు. అప్‌గ్రేడ్ చేసినా కూడా, వారు గ్రేడ్ ఎక్కువ పెరిగిపోయారు కాబట్టి ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ కూడా లేదు. కాబట్టి వారికి ఆ పోస్టులను ఇచ్చినా నష్టం జరగదు, పైగా వర్క్ ఎఫిషియన్సీ పెరుగుతుంది. అందుకని అది తొందరగా చేస్తే బాగుంటుంది. వారు చాలా బాధ పడిపోతున్నారు. వారి జూనియర్స్ వారి కంటె ఎక్కువలో వున్నారు. అందుకని వారు నామర్దాగా, నామోషీగా ఫీల్ అవుతున్నారు. వారికి ప్రమోషన్లు ఇవ్వడానికి ఇద్దరు మంత్రులూ వెంటనే యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

నెక్స్ట్ విషయం మంత్రిగారికి కొంచం ఇబ్బందికరంగా వుంటుందేమో. మీరు సమాధానం చెప్పారు కాబట్టి నేను చెప్పాలి. మీరు ఒకసారి కాన్‌స్టిట్యూషన్‌లోని సెవెంత్ షెడ్యూల్ చూడండి. ఆర్టికల్ 246 లో పబ్లిక్ ఆర్డర్, పోలీస్, స్టేట్ లిస్ట్ క్రిందకు వస్తాయి. పశ్చిమ బెంగాల్‌లో వున్న సమస్యకు సంబంధించి, ఆ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఏ విధంగా వుందో నాకైతే తెలియదు, పత్రికలలో చూడడమే కాని. ఆ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించి వుంటే, దానికి గవర్నర్ గారున్నారు, కాన్‌స్టిట్యూషనల్ అథారిటీగా ఒక రిపోర్ట్ పంపిస్తారు. వారు రిపోర్ట్ పంపించిన తరువాత కేంద్ర ప్రభుత్వం ఇన్‌వాల్వ్ అవుతుంది.

సా.5.10

ఇన్‌వాల్వె ఏమి చేయాలో ఆలోచిస్తున్నాము. రాష్ట్రము కోరనిదే కేంద్రం ఆర్.పి.ఎఫ్. కానిస్టేబుల్‌ని పంపించాలన్నా, సైనికులను పంపించాలన్నా రాష్ట్ర ప్రభుత్వం కోరితే తప్ప , కేంద్రప్రభుత్వానికి పంపించే అధికారాలు లేవు. ఈ విషయాలు హోం మంత్రిగార్కి బాగా తెలుసు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు వెళ్లి అద్వాని గారితో చర్చించి అక్కడ శాంతి భద్రలు సరిగా లేవని చెప్పడం ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను. ఇటువంటి పరిస్థితిని మీరు సమర్ధిస్తుంటే ఎలా ? మీరు ఆర్టికల్ 356 కి వ్యతిరేకం రావచ్చు. కానీ, మీరు బీహార్‌లో ఆర్టికల్ 356 ని పెట్టినప్పుడు సమర్ధించారు. వేదికలపైకెక్కి సమాధానాలు చెప్పాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ చంద్రబాబునాయుడు, బి.జె.పి. పార్టీ నాయకుడు, ఇప్పటి ప్రధాని అయిన వాజ్‌పేయి గారు ఆర్టికల్ 356 గురించి ఏమి చెపుతారని ప్రశ్న వేయడం జరిగింది నేను దాని జోలికి పోవడం లేదు. పత్రికలలో వచ్చిన అంశాలను బట్టి ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి అన్నారు. కాబట్టి ఒక రాష్ట్రములో ఉన్న పరిస్థితిని గురించి మరొక రాష్ట్ర ముఖ్యమంత్రి అడగడం భావ్యమా ? అదే పరిస్థితి ఉంటే, నేను ఈ చట్ట సభలో నిన్న చర్చలో పాల్గొన్నప్పుడు ఒక క్యాబినెట్ హోదా కల మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రములోని ఒక ప్రాంతములోని పరిస్థితి బాగాలేదనీ, సి.ఎల్.పి. లీడర్ ని ఒక వారం రోజుల పాటు వరంగల్ లో సంసారం చేయండి అన్నారు. అంటే అక్కడ ప్రభుత్వం ఉన్నట్లా లేనట్లా ? నా ఉద్దేశ్య ప్రకారం అక్కడ ప్రభుత్వం లేనట్టే ? శాంతి భద్రతలు లేనట్టే. ఏదైతే పశ్చిమ బెంగాల్ విషయం నేడు మాట్లాడుతున్నారో ఆ పరిస్థితినే మనం అనునయించుకొని కేంద్రప్రభుత్వానికి పంపి ఆర్టికల్ 356ని ఇన్‌వోక్ చేయమని ఈ క్యాబినెట్ కోరుతుందా ? మంత్రి గారు సమాధానం చెప్పాలి.

ఓవైసీ గారు చెప్పినట్లు మీరు పోలీసు మంత్రి కాదు. హోం మంత్రి. మీరు ప్రజల తరపున ఉన్నారని చెపుతుంటారు. తప్పుని తప్పుగా, ఒప్పుని ఒప్పుగా సమర్ధిస్తానని చెపుతుంటారు. చాలా సంతోషం. మంత్రి గారి దగ్గర నుంచి ప్రజలు ఆశిస్తున్నదీ అదే. విద్యుచ్ఛక్తి ఛార్జీలు పెంచినందుకు నిరశనగా ప్రజలు '' ఛలో అసెంబ్లీ '' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సందర్భములో కాల్పులు జరిగాయి. అవి న్యాయమా ? కాదా అన్న సంశయం రాష్ట్ర ప్రజల మదిలో ఉంది. మెజిస్ట్రేరియల్ యింక్వయిరీ ఎటూ జరగాల్సినదే. దానికి బదులు జుడీషియల్ యింక్వయిరీ జరిపితే బాగుంటుందని తెలియజేస్తున్నాను. వీడియో టేపుల్లో వచ్చిన దానిని ఎడిట్ చేస్తారు. సరిగా మ్యాన్యువల్ పాటించరు. అక్కడ పోలీసులు ఆటోమెటిక్ వెపన్స్ వాడారు. చాలా రకాలైన అభియోగాలు ఉన్నాయి. మన పోలీసులకు మంచి పేరు రావాలంటే, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే, మంత్రి గార్కి మంచి పేరు రావాలంటే, ముందు ఆందోళనకారులు రాళ్లు వేస్తే పోలీసులు కాల్పులు జరిపారా, లేక పోలీసులు కాల్పులు జరిపితే ఆందోళన కారులు రాళ్లు వేశారా అన్న అంశాలు నిర్ధారణ కావాలంటే మీరు న్యాయవిచారణకు ఆదేశించండి అప్పుడు ఖచ్చితంగా తెలుస్తుంది. మంత్రి గారు ఇప్పటికైనా జుడీషియల్ యింక్వయిరీకి ఆదేశిస్తారా ? చెప్పండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఆంధ్ర ప్రదేశ్ పోలీస్‌కి చెందిన ఎ.ఆర్. లు ఎవరైతే ఉన్నారో,వారికి జిల్లాల్లో టి.ఎ. క్రింద ఆరు వందల రూపాయలు ఇస్తున్నారు. కానీ, హైదరాబాద్‌లో సిటీలో పనిచేస్తున్న ఎ.ఆర్. లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. వీరికి కుడా జిల్లాలో ఇస్తున్నట్లు గానే టి.ఎ. ఇవ్వాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ :- ఈ క్లారిఫికేషన్ ఆర్థిక శాఖామంత్రి గార్ని అడగండి.

SRI N. INDRASENA REDDY : Madam, it is the responsibility of the Home Minister to get the necessary Budget sanctioned from the Finance Minister.

MADAM SPEAKER : That is always there Indrasena Reddy Garu.... మిమ్మల్ని సపోర్టు చేస్తున్నాను. ఇంద్రసేనారెడ్డి గారూ, పాజిటివ్‌గా తీసుకోండి.

SRI Y. RAMAKRISHNUDU : Indrasena Reddy Garu, no dues are pending. We have paid everything.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- నేను చెప్పినదానిని ట్విస్ట్ చేసి, ఎక్కడో ఇచ్చారనే అంటున్నారు. జిల్లాల్లో ఎ.ఆర్. లకు టి.ఎ. ఇస్తున్నారు. సిటీ లో వారికి ఇవ్వడం లేదు. వారికి ఇవ్వాలి. జిల్లాల్లో పనిచేస్తున్న గన్‌మెన్‌లకు 15 రోజులకు టి.ఎ. లు డి.ఎ., లు ఇస్తున్నారు. హైదరాబాద్‌లో ఉన్న వారికి 10 రోజుకు మాత్రమే టి.ఎ. ఇస్తున్నారు. వీరికీ 15 రోజుల టి.ఎ., డి.ఎ.లు ఇవ్వాలని కోరుతున్నాను.

మైసూరారెడ్డి గారు చెప్పినట్లు హైదరాబాద్ సిటీలో ఉన్న పోలీస్ స్టేషన్స్‌లో క్రైమ్‌ని కంట్రోల్ చేయాల్సిన ఇన్స్‌పెక్టర్లకు డ్యూటీస్ ఎక్కువై పోయాయి. అదే పోలీసు స్టేషన్‌లో అదనంగా మరో ఇన్స్‌పెక్టర్‌ని పోస్ట్ చేసి, వారితో కేవలం క్రైమ్ కేసులే చూసే విధంగా చర్యలు తీసుకోంటే బాగుంటుంది ఈ విషయమై గత సమావేశాల్లో కమిట్‌మెంట్ ఇచ్చారు. ఈ విధానం మిగతా మెట్రోపాలిటన్ సిటీల్లో ఉంది. కాబట్టి మన దగ్గర ఎప్పుడు అమలు చేస్తారు.? చెప్పాలి.

జైళ్లలో ఉన్న అండర్ ట్రయల్స్ వారి గురించి ఎస్కార్ట్ లేదన్న నెపంతో ట్రయల్స్ నిమిత్తం కోర్టుకి తీసుకువెళ్లడం లేదు. వీరి విషయమై చర్యలు తీసుకోవాలి. దీనికి జైల్ అడ్వయిజరీ కమిటీలో మేము మెంబర్స్‌గా ఉన్నాము. ఎప్పుడూ ఆ రకమైన మీటింగ్స్‌కి పిలవడం లేదు. స్పెసిఫిక్‌గా ఈ మీటింగ్స్ పెట్టాలని కోరుతున్నాను.

జిల్లాలో ఉన్న జిల్లా జడ్జీల్ని ప్రపోర్షనేట్‌గా హై కోర్టుకి ఎలివేట్ చేయాలని ఉంది. ఎప్పటికప్పుడు ఈ జిల్లా జడ్జీల ఎలివేషన్ గురించి ప్రపోజల్స్ పంపించకపోవడం వల్ల వారికొచ్చే ఛాన్స్‌ని వారు పోగొట్టుకోవాల్సి వస్తోంది. ఆ విధంగానే రిటైర్ అవుతున్నారు. హై కోర్టులో జడ్జీల పోస్టులు ఖాళీగా ఉంటున్నా యి కాబట్టి, వెంట వెంటనే ఈ పోస్టులను అప్ గ్రేడ్ చేయడానికి, ఖాళీలు పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుందో చెప్పాలి.

**సా.5.20**

SRI ASADUDDIN OWAISI : The Hon'ble Home Minister in his reply had stated that I have a fixed opinion about the Police Department. Sir, through you I wish to bring to his notice that despite the fact that what had happened to me on 22nd of September 1999, I had shown my magnanimity. yes Sir, I had shown how magnanimous I am ? But unfortunately, the same was not resiprocated from the Government side. Sir, any way I am not worried about it.

Sir, the Home Minister had stated that I had said that the Government is spending a lot on the Police Department. It is not my intention to say like that. In fact, their explanatory memorandum speaks like that. Sir, if we observe Part-1 of the Budget for 2000, on volume-3 , page-5, the allocation for the Police Department was increased by Rs.90.68 crores. Sir, we have to remember the fact that such an increase was given despite the fact that the Finance Minister had presented a Zero Based Budget. I do not know as to how the Government is going to control the expenditure ?

[Madam Speaker in the Chair}

Madam, through you, I would request the Government to kindly use some good words in the books which were made available by them. Madam Speaker, the recent incident which was taken place at Basheerbagh in the city of Hyderabad, was the most unfortunate incident. I am sure that you would also value human lives. Madam Speaker, I would like to draw your attention to the words used in Page-5, which says that " due restraint was shown by police in dealing with the power agitators, using only minimum force." All of us know that in that unfortunate incident 5 people have lost their lives and so many injured. So, my request to the Government is - kindly do not use such words, which are nothing but rubbing salt on the wounds.

Madam Speaker, I had asked for the abolition of Task Force, the reason being that the High Court Judgement had clearly stated that they ( Task Force) have no legal powers. I had seen a copy of Judgement also. The Hon'ble High Court had also stated that the Task Force has no jurisdiction to entertain any complaint or to depute an Inspector of Police to conduct an inquiry. They are not even supposed to conduct an inquiry in the case of a registered complaint. I, therefore, request the Government to kindly sent these braveTask Force People to Naxalite Infested Areas. Let them go over there and let them show their bravery and chivalry....whatever they have against naxalites and it is good for the people.

Madam Speaker, the police are not submitting the copies of statements of witnesses recorded under Section-161 CrPC along with the gazette publications under Section-167 of CrPC. Madam, my next point is that the Forensic Laboratory has to become independent. It should not be under Police control, because when once it is controlled by Police, it can not conduct independent investigation. I, therefore, reuest the Government to kindly look into this. My next point is that the posts of ACPs in metropolitan cities have become infructuous. They are not found to be necessary because the Inspector of Police directly report to DCP and DCPs are monitoring their subordinates. I, therefore, request the Government to kindly make use of the services of ACPs somewhere else, where they were really needed.

Madam Speaker, through you I want to know from the Government as to what steps they are taking to improve the moral standards of the Police Department. Recently, a woman had gone to Guntur Police Station, to give a complaint stating that her daughter was burnt by her in-laws. But because of the rude behaviour of the Inspector of Police over there, she could not lodge her complaint and came out of the police station. This incident had widely reported by the newspapers also.

Madam, what steps are the Government taking to put an end to illegal gambling, which has erupted once again. It is a fact that their activity was considerably reduced for 7 to 8 months. But for the past two to three months, again they have erupted and their activity has been increased. What steps are the Government is going to take root out this evil?

Madam, there is a general tendency on the part of the Police Department to settle civil disputes. People like Mr. Mustaq Khan are settling disputes and are taking large sums of money. The Hon'ble Home Minister also knows that. My question is, is the Government is willing to protect such extra-constitutional authorities ?

Madam Speaker, it is often observed that Section-498 IPC is being misused. I request the Hon'ble Home Minister to amend Section-354 of IPC. Madam, under Section-32 of Muslim Divorce Act, any complaint made with regard to maintenance, after diverse, has to necessarily go to the Judical Magistrate. I, therefore, request the Home Minister to kindly control his Department, because the police have assumed the powers of the Judical Magistrate and settling the disputes.

Madam Speaker, the Special Officers that the Government have appointed to look into the recent bomb blasts and the irregularities committed by non-banking institutions, are not working. Now, they have become a burden on the exchequer. I, therefore, request the Goverment to scrap their posts.

Madam, with regard to construction of new police stations, especially in old city, I request the Government through you to allocate funds to establish police stations in areas like Kalapathar, Moghalpura, Rain Bazar and Kamatipura. There is every need to bifurcate the jurisdiction of Santhoshnagar Police Station and bring the same under the jurisdictions of Madannapet and Kanchanbagh police stations limits. Madam, there is no need to have a police station at Shalibanda, because only 10 FIRs were received in a year there. So, Shalibanda area may be segregated into different parts and the same may be entrusted to Chatrinaka, Moghulpura and Samshergunj police stations.

Madam, there are no traffic lights in South Zone. I would request the Government to kindly look into that. Madam, especially at Chandrayanagutta crossroads, it has become a very big problem. We have to remember the fact that it is the on the national high way. Madam, there are no Urdu knowing police personnel in the South Zone Police Stations. Whenever I have an opportunity to visit a police station there, I have to face an embarrassing situation. I will converse in English and the police personnel deputed over there will respond in Telugu, which I am unable to understand. I would advise the Hon'ble Home Minister through you to kindly depute some police personnel to the South Zone

Police Station who are familiar with local dialect. Otherwise, it would be difficult for them to administer the things and to maintain law and order over there. Madam, I am proud that the Home Minister belongs to Telangana Region. I, therefore, request him to kindly follow the Six Point Formula and depute some police constables who are faimilar with local dialect to the police stations wherever such requirement is felt.

Madam Speaker, with regard to Administration of Justice, I would request the Government to kindly provide all the Magistrates of Civil and Criminal Courts with the latest enactments and also with the copies of gazettes. It is unfortunate, that the Magistrates are asking the lawyers to provide them with the latest enactments. My next point is, that the Magistrates are not being provided with the Fax Machines. Therefore, I would request the Government to kindly provide them with the Fax Machines.

SRI E.. DAYAKARA RAO : They are already there.

SRI ASADUDDIN OWAISI : Dayakara Rao Sab, I am asking for a clarification. You do not know the ground realities. You please come with me to courts and I will show you the situation prevailing over there.

Madam, I had already given a suggestion stating that the Judges of High Court should be given facilities on par with the Cabinet Ministers and District Judges on par with Ministers of State and Sub-Judges and Munisiffs on par with IAS Officers. Madam, this is an important suggestion I am making. If the Government do not agree with me that is a different issue.

Lastly, with regard to PRC 99, G.O. No.114 has been issued and in Para 9 it is ordered to give pension and persionery benefits of PRC 99 to those who retired in between 1-7-98 to 31-3-99. But that was subsequently withdrawn vide G.Os. No.157 and 158. I bring to the notice of the the Hon'ble Minister through you that there are nearly 3000 employees who have retired in between 1-7-98 to 31-3-99 who are going to be deprived of the benefit. I, therefore, reuest the Government to kindly implement the earlier orders issued vide G.O. No.114, otherwise, it will be a grave injustice to the three thousand and odd employees who have retired in between the said period. The retired employees have already given a representation to the Government and in this connection and I would request the Government to favourably consider their request. With this I am concluding my speech.

Madam Speaker, I once again thank you for giving me this opportunity.

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, గౌరవ హోం మంత్రిగారు ఇష్యూలకు సంబంధించి చదివారు. వారు పూర్తిగా జెంటిల్ మెన్. కానీ వాళ్లను డిఫెండ్ చేయడంలో వాస్తవాలు చెప్పలేకపోయారు. అందుకే నాబాధ . అయితే అక్కడ కాల్పులు జరిగాయి. బాటంలో కాల్పులు చేయవలసి వుండగా, అలాకాకుండా గుండెల మీదుగా కాల్చారు. కేసు 302 అప్లై చేస్తూ, కేసు

రిజిష్టరు చేయండి,న్యాయ విచారణకు ఆదేశించండి అంటే దాని విషయండ చూడలేదు. మరొక విషయం ఈ పోలీసుల ఎఫిషియన్సీ గురించి నేను నిన్ననే జీరో అవర్‌లో చెప్పాను. దీప్తి అనే అమ్మాయి కిడ్నాప్ చేయబడింది, ఆ విషయం చెప్పండి అంటే అసలు కిడ్నాపే కాలేదు అన్నారు. అలాంటి కేసులు ఎన్నో వున్నాయి. అలాగే సెక్సువల్ హరాస్‌మెంట్ సంబంధించిన కేసులు, డిపార్ట్‌మెంట్ హరాస్‌మెంట్ కేసులు కోకొల్లలు వున్నాయి. అందులో పోలీసులు టోటల్‌గా ఫేల్యూర్ అయ్యారు. వాటికి సంబంధించి యాక్షను తీసుకోమంటే కూడా యాక్షను తీసుకోవడం లేదు. దయచేసి హోం మంత్రిగారూ, కర్రతోనూ, బ్యారెట్లతోనూ ఎవరికీ సమాధానం చెప్పమనకండి, బుర్రతో సమాధానం చెప్పమనండి. బుర్రతో సమాధానం చెపితే ఉపయోగం వుంటుంది. ప్రతి దానికీ కర్ర ఊపితే అది ఎలా కరెక్టు అవుతుంది? రాష్ట్రంలో కుల వివక్షకు సంబంధిరచి అనేక విషయాలు కమిషను బయట పెట్టింది ఆవిషయాలకు సంబంధించి స్పెసిఫిక్‌గా వచ్చిన వాటిపై కూడా పోలీసులు ఎటువంటి చర్యలూ తీసుకున్నట్లు లేదు. మరి ఈ విషయాలనైనా పోలీసులు ముందుగా చూడాలి. కనీసం ఎస్.సి, ఎస్.టి లపై జరుగుతున్న ఎట్రాసిటీలకు సంబంధించిన కేసులను కూడా వారు చూసినట్లు లేదు.

అలాగే పాసింగ్ ఆఫ్ బిల్స్ విషయంలో కూడా అనేక అవకతవకులు జరిగాయి. ఒక 356 ప్రకరణకి సంబరిధిరచి గౌరవ హోమ్ శాఖా మంత్రిగారు , ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారి అభిప్రాయం వారు చెప్పారు. నేను హోం మంత్రిగారిని కోరేదేమంటే, 1983లో ఎన్.టి.రామారావు గారిని అప్రజాస్వామికంగా ఊడబెరికితే బెంగాల్‌లో వున్న ప్రజలు, దేశ వ్యాప్తంగా వున్న మా పార్టీ కూడా ఆందోళన చేసింది...

శ్రీ ఇ. దయాకర్ రావు :- అధ్యక్షా, హోం మినిష్టరు గారు మాట్లాడుతూ, పోలీసులు మన రాష్ట్రంలో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్నారనీ, ఎన్నో విషయాలలో విజయవంతంగా పనిచేసి దేశంలో ముందుగా వున్నారనీ చెప్పారు.

సా.5.30

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, పశ్చిమ బెంగాల్ పరిస్థితి గురించి మమతా బెనర్జీ గురించి చర్చిండం అంటే ఇది ఎంతవరకు లీగాలిటీ ఉంటుంది. దొంగలు, దొంగలు కలసి ఊళ్లు పంచుకుంటే ఎంత లీగాలిటీ ఉందో దీనికి అంతే లీగాలిటీ ఉంటుంది. ఆ రాష్ట్రం ఉంది, గవర్నరు ఉన్నారు.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, తెలంగాణాలో మంచి పోలీస్ బిల్డింగ్స్ కట్టించే ఏర్పాటు చేయాలని మీ ద్వారా హోం మంత్రిగారిని కోరుతున్నాను. నా సొంత ఊరు పర్వతగిరిలో గతంలో నియోజవర్గం అభివృద్ధి నిధుల నుంచి 5 లక్షల రూపాయలు, గ్రామస్థుల నుంచి 5 లక్షల రూపాయలు,పోలీస్ డిపార్టుమెంటు నుంచి 4 లక్షల రూపాయలు, ఎకరం భూమి కొని ఇవ్వడం జరిగింది. 14 లక్షల రూపాయలతోటి ఏ రాష్ట్రంలో లేనటువంటి మోడల్ బిల్డింగ్ కట్టి ఇవ్వడం జరిగింది. అన్నీ టి.వి .చానల్సు వాళ్లు చూడడం జరిగింది. ఆ మోడల్సుతో కొన్ని పోలీస్ స్టేషన్లు కట్టారు. తెలంగాణాలో పోలీసులు బాగా పనిచేస్తున్నారని ఒక అభిప్రాయం ఉన్నది. చనిపోయిన కుటుంబాల వారికి ఇప్పటివరకు ఉద్యోగాలు దొరకక అవస్తపడుతున్నారు. వాళ్లకి ఇంతవరకు బెనిఫిట్ రాలేదు వెంటనే ఒక టార్గెట్ పెట్టండి. చనిపోయిన పోలీస్ కుటుంబాలకు నెల, 10 రోజుల లోపల వాళ్ల బెనిఫిట్సు వచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వర్ధనపేట నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్ బిల్డింగ్ కోసం ఎకరం భూమి కొని ఇవ్వడం జరిగింది. అక్కడ సి.ఐ. , ఎస్.ఐ., కానిస్టేబుల్సు క్వార్టర్సు కట్టాలని ఈ సందర్భంగా హోం మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా మొన్న జరిగిన విద్యుత్ ఉద్యమం మీద ఎఫ్.ఐ.ఆర్. రిజిష్టర్ చేసి ఉంచారు. ఒక్కొక చోట 25,50,100 మంది పేర్లు వ్రాసినందువల్ల రేపో, మాపో అరెస్టులకు సిద్ధమైనట్లుగా మాకు తెలిసింది. వారిని జైల్లో పెట్టించే కార్యక్రమం తాత్కాలికంగా వాటినన్నిటిని ప్రక్కన పెట్టే ఉద్దేశ్యం ఉన్నదా? కరెంటు బిల్లులు బాగా

వేసి మళ్లీ ఇట్లా జైలులో పెట్టడం ధర్మం కాదు. రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ లీగల్ అధ్యక్షుడు అంబటి సుబ్బారావు, రాష్ట్ర ఎన్.ఎస్.యు . ఉపాధ్యక్షుడు రుద్రరాజుగారు 12వ తారీఖున రాజమండ్రిలో ఒక మీటింగ్‌కు హాజరై అమలాపురం గెస్టు హౌస్‌కు వస్తావుంటే 30మంది మారణాయుధాలతో ఉద్దేశ్యపూర్వకంగా కాకపోయినా దాడి చేశారు. అక్కడ లా అండ్ ఆర్డర్ లేని పరిస్థితి సామాన్యులు తిరగలేని పరిస్థితి నడుస్తుంది వాళ్ల కారు మీద దాడి చేశారు. వాళ్లు స్టేటుమెంటు ఇవ్వడం, ఎస్ .పి .కలుగ చేసుకొని ఎఫ్.ఐ.ఆర్. రిజిస్టర్ చేయడం జరిగింది. ఈ రోజు ఉదయం స్థానిక సి .ఐ.కి ఫోను చేస్తే 4గురిని అరెస్టు చేశాని చెప్పారు . అందులో రౌడీ షీటర్సు ఉన్నారు. ఈ సంఘటనకు భాద్యులు అయిన వారి మీద చర్య తీసుకోవాలని మీ ద్వారా హోం మంత్రిగారికి తెలియచేస్తున్నాను. 20-4-1994లో కర్నూలు జిల్లాకు చెందిన సి. రామయ్యగారు ఫారెస్టు రేంజర్ ఆఫీసరుగా పనిచేసేవారు ఆయనను నక్సలైట్లు కాల్చివేసిన సందర్భంగా చనిపోయారు. వారి కుటుంబలో ఉన్న 4గురి సభ్యులలో ఒకరు మెంటల్లీ హ్యాండీక్యాప్డు, ఇంకొకరు ఫిజకల్లీ హ్యాండీక్యాప్డు కొడుకు ఒక్కరే ఉన్నారు. వారికి రెండు సంవత్సరాలు దాటినట్లయితే ఉద్యోగ అవకాశం కల్పిస్తామని అన్నారు . జి.ఒ ప్రకారం రెండు సవంత్సరాలకి 6 రోజులు ఎక్కువ అవుతుంది. ముఖ్యమంత్రుగారు అవార్డు ఇవ్వడం వారి కుటుంబాన్ని పలకరించడం , కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం కూడా జరిగింది. హోం మంత్రిగారు ముఖ్యమంత్రిగారిని కన్సల్ట్ చేసి అతనికి ఉద్యోగ అవకాశం కల్పించేటట్లుగా చూడవలసిందిగా కోరుతున్నాను. రైతులు విద్యుత్‌కు సంబంధించి నీటితీరువాకు సంబంధించి ఉద్యమించినప్పుడు కాల్దారిలో కాల్పులు జరిగాయి. వారిని వెంటనే ఆదుకొనేందుకు పార్టీ ,ప్రభుత్వ పరంగా లక్షలాది రూపాయలు ఉపకారం చేశారు. గాయపడిన వారి అందరిని ఆదుకొనేందుకు ప్రయత్నం చేశారు. అలాంటి ఉద్యమం ఇక్కడ చేసినప్పుడు బులెట్ గాయాలు తగిలి వారి నుంచి కనీసం డైయింగ్ డిక్లరేషన్ కూడా తీసుకోలేదు. ఏ ఏ ఆసుపత్రిలో ఉన్నారో ఇంటలిజన్స్ వాళ్లు కూడా ఇంటిమేషన్ ఇచ్చారు. సానుభూతితో అయినా వివరాలు రికార్డు చేయలేదు. ఆ కుటుంబాలను ఆదుకొనే ప్రయత్నం ఇప్పటికి కూడా చేయకపోవడం దురదృష్టకరం . కాల్దారిలో ఉన్న వారు ముఖ్యమంత్రి బందువులు కాబట్టి లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి వెంటనే ఆదుకొన్నారు. ఇక్కడ ఉద్యమ కారులు కమ్యునిష్టులనో,పేద వాళ్లనో పేరు పెట్టి ఆ కుటుంబాలను పరామర్శించకపోవడం దురదృష్టకరం .

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి: అధ్యక్షా, ట్రైబల్ వెల్ఫేర్ మంత్రిగారి కూతురు బంద్‌రోజున హై ఫివర్‌తో ఆసుపత్రికి తీసుకొని వెళ్తావుంటే బంద్ నిర్వహకులు ఆపడం జరిగింది. దానివలన టైములో ట్రీట్‌మెంటు లేకపోవడంవలన 12 రోజులు కోమాలోకి వెళ్లి నిన్నటి రోజున చనిపోవడం జరిగింది. 5 మంది ఫైరింగ్‌లో చనిపోతే ప్రభుత్వ బాధ్యత అయితే బంద్ నిర్వకుల వల్ల ఎంతోమంది ఆసుపత్రికి ఇన్‌టైములో చేరకపోవడంవల్ల ఎంతోమంది చనిపోయారు. దీనికి కారకులు ఎవరని అడిగినప్పుడు ఒకప్రక్క పభుత్వానికి రెస్పాన్సుబులిటీ ఫిక్స్ చెస్తే ఇంకొకసైడ్ బంద్ నిర్వహకులను ఫిక్స్ చేయాలి. ఈ బంద్‌లవల్ల ప్రభుత్వ, ప్రయివేటు ఆస్థులకు ప్రాణ నష్టం జరుగుతావున్నది. మేము ఎంఎల్ఏ హాస్టల్సులో ఉన్నప్పు డు ఎంతోమంది తల్లులు తమ బిడ్డలు స్కూల్సుపోయి తిరిగి రాకుండా ఉంటే వాళ్ల బాధ చూశాము. బస్సులో ప్రయాణం చేసి ఇంటికి రాకపోతే వాళ్ల బాధ చూశాము. ఈ బందులను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నది. ఆర్గనైజేషన్సుకు డెమొక్రటిక్ రైట్ ఉన్నది. డెమొక్రాటిక్ రైట్‌సు కాపాడాలి. ఫండమెంటల్ రైట్ ఆర్టికల్ 99,21 ఫ్రీడమ్ ఆఫ్ స్పిచ్, ఫ్రీడమ్ ఆఫ్ ఎక్ప్రషన్ ఫ్రీడమ్ ఆఫ్ మువ్మెంట్ , రాజ్యాంగం ప్రసాదించే కొన్ని లక్షల మంది ఉన్నారు. లక్షాలాది మూగజీవులు వాళ్లు ఎటువంటి యాజిటేషన్ చేయలేక మూగగా బాదపడుతున్నారు. ఈ బందులను రైగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉన్నది. దీని మీద డిబేట్ నిర్వహించండి. ఈ బంద్‌ల మీద రెగ్యులరైజేషన్ తీసుకురండి. రెగ్యులరైజేషన్ తీసుకొచ్చేముందు డెమొక్రటిక్ రైట్ కాపాడండి. ఫండమెంటల్ రైట్సును కాపాడడానికి డిబేట్ ద్వారా చట్టం తీసుకు రమ్మనమని మీ ద్వారా మనవిచేస్తున్నాను. నక్సలైట్సు ఇన్‌ఫెక్టు ఏరియాల్లో పోలీస్ స్టేషన్సు ఎత్తి వేసి పోలీసులకు ఎక్కడ రక్షణ ఉంటుందో అక్కడ పెడుతున్నారు.

సా.5.40

ఎక్కడైతే నక్సలైట్స్ యాక్టివిటీస్ ఎక్కువగా ఉన్నాయో అటువంటి చోట్ల ఉన్న పోలీస్ స్టేషన్లు ఎత్తివేస్తున్నారు. ప్రజలను వారి మానాన వారిని వదిలేసి తమ ప్రాణాలను కాపాడుకోవటానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈవిధంగా చేస్తే ప్రజలు కూడా పోలీసులకు ఏవిధం గా సహాయం చేస్తారని ప్రశ్నిస్తున్నాను. ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవాలి కాబట్టి నేచురల్‌గా నక్సలైట్స్‌కు లొంగిపోతున్నారు. ఈ విధానంలో మార్పురావాలంటే నక్సలైట్ల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో ఎక్కడ కావాలంటే అక్కడ పోలీస్ స్టేషన్లు పెట్టండి. అప్పుడే ప్రజలకు కూడా నమ్మకం కలుగుతుంది.

మరొక విషయం ఏమంటే సుమారు 6,000 మంది అండర్ ట్రయల్స్ వివిధ జైళ్లలో మగ్గుతున్నారు. శిక్షా కాలానికి మించి కొందరు ఈనాడు జైళ్లలో మగ్గుతున్నారు. ఈ విషయంలో హైకోర్ట్ కూడా ఒక రూలింగ్ ఇచ్చింది. "Denial of speedy trial and lengthy detention was violation of right to human life." A.P. Prohibition Act, Motor Vehicles Act, Gambling Act, Prevention under Immoral Act, Forest Act, Damages to Public Property Act మొదలగు యాక్ట్‌ల క్రింద సుమారు 6,000 మంది శిక్షా కాలానికి మించి జైళ్లలో ఉంచబడుతున్నారు. వీరందరినీ వెంటనే అన్‌కండిషనల్‌గా రిలీజ్ చేయమని హైకోర్ట్ ఆర్డర్ ఇచ్చింది. అటువంటి వారందరినీ రిలీజ్ చేస్తున్నారా, లేదా?

మరొక ముఖ్య విషయం కొందరు pre-emptive statements ఇస్తున్నారు. గతంలో చర్చిల్లో, మసీదుల్లో, దేవాలయాల్లో బాంబు బ్లాస్టింగ్స్ జరిగాయి. ఆ సందర్భంలో కొన్ని పార్టీలు వెంటనే pre-emptive conclusionకు వచ్చి ఫలానావారు కారకులు, వారిని అరెస్ట్ చేయండని, ఆర్.ఎస్.ఎస్. మరియు విశ్వహిందూ పరిషత్ వారికి సంబంధం ఉందంటూ ఇన్వెస్టిగేటివ్ ఏజన్సీస్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆవిధంగా సొసైటీలోకి ఒక తప్పుడు మెసేజ్ పంపించటంవలన సమాజం రెండు గ్రూపులుగా విభజింపబడి మతకల్లోలాలకు, ఘర్షణలకు దారితీస్తున్నది. ఆ విధమైన స్టేట్‌మెంట్స్ ఇస్తున్నవారిని పిలిపించి ఒక మీటింగ్ ఏర్పాటుచేసి భవిష్యత్తులో ఇటువంటి pre-emptive statements ఇవ్వవద్దని చెప్పి కనీసం రాబోయే రోజుల్లోనైనా వాతావరణం కలుషితం కాకుండా, మతాల మధ్య ఘర్షణలు రాకుండా చేయాలి.

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి కొన్ని విషయాలు మనవిచేయదలచాను. అతి ముఖ్యమైన కేసుల్లో, ఉదాహరణకు ఐ. ఎస్ .ఐ. కార్యకలాపాలు, మాధవరెడ్డి మరియు ఉమేషచంద్రలను హత్యచేసిన కేసుల్లాంటి వాటిల్లో దోషులను పట్టుకున్నవారికి మీరు ఇస్తున్న నగదు బహుమతి కాకుండా వెంటనే వారిని ఉన్న పోస్ట్‌నుండి రెండవ పోస్ట్‌కు ప్రమోట్ చేయాలి. అప్పుడే డిపార్ట్‌మెంట్‌లో ధైర్యం వస్తుంది. కనుక ఎవరైతే అతి ముఖ్యమైన కేసులు పట్టుకున్నారో వారికి నెల తిరక్కుండానే ప్రమోషన్ ఇస్తారా? మైత్రి సదస్సులను మనం చూస్తున్నాము. చాలా మంచి ఉద్దేశ్యంతో వీటిని నెలకొల్పటం జరిగింది. ఎక్కువ రోజులు తీసుకున్నప్పటికీ పకడ్బందీగా, అందరికీ తెలిసే రీతిలో, అందరూ పార్టిసిపేట్ చేసేవిధంగా ఈ మైత్రీ సదస్సులను తీర్చిదిద్దాలి. పోలీస్‌లకు మెడల్స్ ఇస్తున్నారు. ఎవరైతే నీతినిజాయితీలతో పనిచేస్తున్నారో, ఎవరైతే అర్హులో, వారు చిన్నవారైనా లేక పెద్దవారైనా వారికే ఈ మెడల్స్ ఇవ్వాలి. పై అధికారి రికమండ్ చేయగానే వెంటనే వారికే మెడల్స్ ఇచ్చే పద్ధతిని మార్చి ఎవరైతే నీతినిజాయితీలతో పనిచేస్తున్నారో, ఎవరైతే అర్హులో వారికే మెడల్స్ ఇవ్వాలి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, తీవ్రవాద వ్యతిరేక సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుం బాలను ఆదుకోవటానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందచేయటం జరుగుతోంది, ధ్వంసం చేయబడ్డ ప్రైవేటు సంస్థల ఆస్తులకు నష్టపరిహారం కల్పించటం జరుగుతోంది. దానికి నిర్దిష్టమైన మార్గదర్శక సూత్రాలు జారీచేయబడిన తరువాత జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకుని చెల్లింపుచేసే అవకాశం ఉంది. కాని ప్రభుత్వ సంస్థలు ధ్వంసం చేయబడిన సందర్భంలో ఎన్ని సంవత్సరాలు గడచినప్పటికీ మరలా అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు నెలకొల్పటంలో జాప్యం జరుగుతుంది. దానివల్ల ప్రజానీకం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. ఎమ్.ఆర్.ఓ. కార్యాలయాలు, మార్కెట్ యార్డ్ కార్యాలయాలు, వైర్‌లెస్ టవర్స్ మొదలైనవి

ధ్వంసం చేసినప్పుడు దానికి తగిన నష్టపరిహారం చెల్లించటానికి మార్గదర్శక సూత్రాలు జారీచేసే అధికారం కలెక్టర్‌కు ఇవ్వటం జరుగుతోంది. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా జిల్లా కలెక్టర్ ఆయా కార్యాలయాలను తిరిగి నెలకొల్పేందుకు కావలసిన నిధులు మంజూరుచేయటం ద్వారా ఆ అసౌకార్యాన్ని రూపుమాపే అవకాశం ఉంటుంది. మరొక విషయం ఏమంటే సబ్‌ఇన్‌స్పెక్టర్ల రిక్రూట్‌మెంట్ జోనల్ స్థాయిలో జరుగుతుంది. ఏ జోన్‌లో అభ్యర్థులు సెలెక్ట్ అయితే ఆ జోన్‌లోనే వారిని పోస్ట్‌చేయాలి. కాని ఈ మధ్య కాలంలో సిటీ జోన్‌లో నియమించవలసిన పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్లను తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో పోస్ట్‌చేయటంవల్ల వారికి విధి నిర్వహణలోనేకాకుండా, పరిపాలనాపరంగా కూడా అసౌకర్యం ఏర్పడుతుంది. అదేవిధంగా తీవ్రవాద ప్రాంతాల్లో పనిచేస్తున్న పోలీస్ అధికారులను సిటీలో పోస్ట్ చేస్తున్నారు. దానివల్ల వారికి భద్రత లోపించటమే కాకుండా విధి నిర్వహణలో కూడా అసౌకర్యం కలుగుతుంది. It is against to your zonal recruitment procedue also. ఏ జోన్‌లో రిక్రూట్ కాబడ్డ వారిని ఆ జోన్‌లోనే నియమించాలి. వారియొక్క సేవలను ఆ జోన్ పరిధిలోనే ఉపయోగించాలని కోరుతున్నాను.

SMT. R. SHOBHA: Madam Speaker, in Madanapalle constituency there is need for the establishment of two fire stations for the purposes of fire fighting i.e., one at B.Kothakota and the other one at Nimmanapalle Mandal Head Quarters. Four months ago there was an occurrence of a fire accident wherein four huts and few haystacks were brought down to ashes as the fire engines could not reach in time from Madanapalle to Vengamvaripalle village of Nimmanapalle Mandal.

Secondly, the Hon'ble Chief Minister during his visit to Madanapalle for inauguration of Two Town Police Station had assured to establish one Crime Station as well as one Traffic Police Station in my constituency.

Through you, I request the Hon'ble Minister for Home to take up these proposals earnestly during this financial year. Thank you for giving me this opportunity.

సా. 5.50

శ్రీ ఎం .మారెప్ప:- మేడమ్ స్పీకర్, మీద్వారా మంత్రిగారిని ఒక విషయం అడుగుతున్నాను. గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్‌లు హైదరాబాదు, విజయవాడ, ఖమ్మంలో గలవు. అయితే వాటికి పక్కా బిల్డింగులు లేక అక్కడ సఫర్ అవుతున్నారు. ఈ సంవత్సరంలో అంటే 2000-2001 లో వీటికి నిధులు కేటాయించే ప్రపోజల్ వుందా? ఖమ్మం జిల్లాలో 13 ఎం .ఎల్.ఏ .లున్నారు, అందులో ఇద్దరు దళిత ఎం ఎల్.ఏ .లున్నారు. ప్రజలను దోచుకునే వారికి, సంఘ విద్రోహానికి పాల్పడేవారికి, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే వారికి, సారాయి కాంట్రాక్టులు అమ్ముకునే వారికి నలుగురిని, ఐదుగురిని గన్‌మెన్లను ఇష్టం వచ్చినట్లుగా ఇస్తున్నారు. మాకు మాత్రం ఇద్దరు గన్‌మెన్లనే ఇచ్చారు, ఈ వివక్షత ఎందుకో హోంమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. మంత్రిగారూ, మేము దళిత ఎం .ఎల్.ఏ.లము .కర్నూల్ జిల్లాలో దళిత ఎం .ఎల్ .ఏ లను నెగ్లెక్ట్ చేస్తున్నారు. సారాయి కాంట్రాక్టులను అమ్ముకునే వారికి, ఫ్యాక్షన్స్ వున్న వారికి ఐదు, పది మందిని గన్‌మెన్ల వరకు ఇష్టం వచ్చినట్లు ఇస్తున్నారు, ఈ వివక్షత ఎందుకో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి.జి. వెంకటేశ్:- అధ్యక్షా, నేషనల్ హైవే నెం .7 మీద ప్రయాణం చేస్తున్నపుడు తప్పకుండా ఒక యాక్సిడెంట్‌నుగాని, డెత్‌ను గాని మనం చూస్తుంటాం . మా నియోజకవర్గానికి వెళ్లేటపుడు మేము ఈ డెత్‌లను చూస్తున్నాము. నేషనల్ హైవే మీద అక్కడక్కడ సారాను అమ్ముతున్నారు. దీన్ని కంట్రోలు చేయాలి, అదేవిధంగా మిడ్‌నైట్‌లో ఒక టైంలో అంటే

ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు నేషనల్ హైవే మీద లారీలు, హెవీ వెహికిల్స్‌యొక్క ట్రాన్స్‌పోర్టేషన్‌ను స్టాప్ చేస్తే బాగుంటుంది. అదేవిధంగా ఫైర్ గార్డ్స్ ట్రెయినింగ్‌ను పోలీసులకు ఇప్పిస్తే, చాలా విలేజెస్‌లో ఫైర్ గార్డ్స్‌ను పెట్టవలసిన అవసరం వుండదు. పోలీసులకు ఆ ట్రెయినింగ్‌ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. జిల్లా ఎస్.పి.గారు ఎం .ఎల్.ఏ లతో మంత్లీ రెవ్యూలు పెడితే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి కాబట్టి ఆ ఏర్పాటును చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా డౌరీ డెత్‌ల గురించి కూడా చర్యలు తీసుకోవాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి.సారయ్య:- అధ్యక్షా, వరంగల్ టౌన్‌లో కమీషనరేట్‌ను ఏర్పాటు చేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు 1995 నవంబర్ 28 నాడు అక్కడికి వచ్చినపుడు పబ్లిక్ సమావేశంలో హామీ ఇవ్వడం జరిగింది. మాజీ హోంమంత్రిగారు కీర్తి శేషులు మాధవరెడ్డిగారు కూడా ఈ విషయం పరిశీలనలో వుంది, త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు . కాని ఇంతవరకు కమీషనరేట్‌ను ఏర్పాటు చేసే విషయం పెండింగులోనే వుండిపోయింది. వరంగల్ టౌన్‌లో ఏడు లక్షల జనాభా వుంది. కావున వెంటనే కమీషనరేట్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .ధర్మారావు:- అధ్యక్షా, పోలీసు డిపార్టుమెంటులో అంకిత భావంతో పనిచేస్తూ, వరంగల్ ఎస్.పి.గన్‌మేన్‌గా వున్న రంగు కరుణాకర్ గౌడ్, ఎ.పి.ఎ.ఆర్. కానిస్టేబుల్, 1996లో అందరూ కలిసి సంతోషంగా దీపావళి పండగ జరుపుకుందామని ఇంటికిపోతే అతన్ని స్టేషన్ ఘన్‌పూర్ మండలం, నశికల్ గ్రామంలో నక్సలైట్స్ కిరాతంగా హత్య చేశారు. కూలీనాలీ చేసుకుని బ్రతికే అభాగ్యురాలైన అతని తల్లి తమ కుటుంబానికి ఉపాధి కల్పించాలని నాలుగు సంవత్సరాల క్రితం ఉద్యోగం కోసం పెడితే ఈరోజు వరకు కూడా అతీగతీ లేని దుర్మార్గమైన పరిస్థితి వుంది. వీళ్లకే న్యాయం జరగకపోతే ఇక సామాన్య ప్రజానీకానికి ఏవిధంగా న్యాయం జరుగుతుందో ఒకసారి ఆలోచించాలి. ఇప్పటికే నాలుగు సంవత్సరాలు గడిచింది కాబట్టి తక్షణమే మంత్రిగారు స్పందించి వారిని ఆదుకుని న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ రంగు కరుణాకర్ గౌడ్ తల్లి పెట్టుకున్న అర్జీని గౌరవ సభాపతి కి పంపడమైనది)

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా సూచనలు చేశారు. కొన్నింటికి జవాబు చెబుతాను, మరికొన్నింటిని రెవ్యూ చేస్తాను, అన్నింటికీ సమాధానం చెప్పాలంటే సమయం సరిపోదు. మైసూరారెడ్డిగారు క్రైమ్ ఇన్‌స్పెక్టర్స్ గురించి అడిగారు. వాటిని మేము కూడా కన్సిడర్ చేస్తున్నాం . అది మా దృష్టిలో కూడా వుంది. తర్వాత వెస్ట్ బెంగాల్‌లో ఆర్టికల్ 356 ను ఇంపోజ్ చేసే విషయం గురించి చెప్పారు. He is a Chief Minister. He is our Party Leader. వారు మాపార్టీకి అధ్యక్షులు కూడా, మా పార్టీకి కొన్ని అభిప్రాయాలున్నాయి, వాటిని చెప్పాము. ఇంతకుముందు కూడా క్లారిఫై చేశాను.Not only he is a Chief Minister, he is also the Party President.

డా.ఎం .వి.మైసూరారెడ్డి:- ఇక్కడ ఒక మంత్రిగారు మాట్లాడుతూ, ఈ ఆగస్ట్ హౌస్‌లోనే కాంగ్రెస్ సభ్యులకు గాని, తెలుగుదేశం పార్టీ సభ్యులకు గాని రాయలసీమ ప్రాంతంలో నివసించలేని పరిస్థితి వుందని చెప్పారు. ఆవిధమైన ఆందోళనకరమైన పరిస్థితులున్నపుడు లా అండ్ ఆర్డర్ ఫెయిల్యూర్ అయినట్లు కాదా? నేను కూడా హోం మంత్రిగా చేశాను కాబట్టే చెబుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- మీరు కూడా హోం మినిస్టర్‌గా పని చేశారు, అక్కడ ఏమి జరుగుతుందో మీకు మేము వివరించాలా? అధ్యక్షా, కొన్ని ఉచిత సలహాలు కూడా ఇచ్చారు. పోలీసు ఫైరింగ్ గురించి కూడా చెప్పారు, ఇంతకుముందే దీనిపైన డిబేట్ జరిగింది, కాంగ్రెస్ వారు వాకౌట్ చేశారు, మేము వివరణ కూడా ఇచ్చాము. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ,

హైదరాబాదు సిటీ పోలీసులకు టి.ఎ., డి.ఎ .లు ఇవ్వలేదని చెప్పారు. టి.ఎ. అన్నది ట్రావెలింగ్ చేసిన వారికే ఇస్తారు, హైదరాబాదు సిటీలో వున్నవారికి ఇవ్వరని క్లారిఫై చేస్తున్నాను. అదేవిధంగా 15రోజుల గురించి చెప్పారు, దాని గురించి కూడా చూస్తాను. క్రైమ్ ఇన్‌స్పెక్టర్స్ గురించి అడిగారు, దీనికి మేము మాన్యవల్స్‌ను రెవ్యూ చేస్తాం , లా అండ్ ఆర్డర్‌ను ఏవిధంగా చేయాలో దానిపైన త్వరలో ఒక మేజర్ డెసిషన్ తీసుకోబోతున్నాం . జైళ్లలో వుండే అండర్ ట్రయల్స్ గురించి, ఎస్కార్ట్ సమస్య గురించి అడిగారు. ఇది నిజం, ఎస్కార్టుకు సంబంధించి కొన్ని సమస్యలున్నాయి. అందుకే వీడియో కాన్ఫరెన్సింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తున్నాం . గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆమోదం కోసం కూడా పంపాము, వారి నుంచి అనుమతి రాగానే ఒక బిల్లు తీసుకొచ్చి వీడియో కాన్ఫరెన్సింగ్‌ను పెడితే చాలావరకు సమస్య వుండదని, అందుబాటులోకి వచ్చిన ఆధునిక మెటల్స్‌ను ఉపయోగించుకుని ఈ సమస్యలను పరిష్కారం చేయాలని అనుకుంటున్నాం .

అదేవిధంగా జైల్ అడ్వయిజరీ కమిటీల గురించి అడిగారు, కమిటీలు జరగాలని వుంది గాని జరగడం లేదన్నారు. కమిటీలు మీట్ అయ్యేలా చూస్తాను. ఓవైసీగారు మాట్లాడుతూ, ఎక్స్‌ట్రాగా రూ.90కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. I know it very well because of elections and other factors. అదేవిధంగా లీగల్ పవర్స్, టాస్క్‌ఫోర్స్ గురించి అడిగారు. టాస్క్‌ఫోర్స్‌ను మొత్తం సిటీ పోలీసు స్టేషన్ కింద నోటిఫై చేశారని మాకు క్లారిఫికేషన్ ఉంది. దాన్ని కూడా నేను వెరిఫై చేస్తాను. ఎఫ్.ఎస్.ఎల్. ఇండిపెండెంట్‌గా వుండాలనే విషయం గురించి అడిగారు. It is the best FSL we are having now. However, I will review it. దాన్ని ఇండిపెండెంట్‌గా ఏవిధంగా చేయాలో నేను చర్యలు తీసుకుంటాను. He is talking about SCPC. We are planning not only in the city but in the entire State. That I will keep it in mind. అదేవిధంగా మస్తాఖాన్ గురించి చెప్పారు, అదేమిటో, దాని సంగతేంటో నేను కనుక్కుంటాను. శాలిబండ రీఆర్గనైజేషన్ గురించి అడిగారు. He has given suggestions. I have already told. We will try to re-organise. I know the entire old city. In particular areas, it expanded. The remaining parts are still as they are. I will try to reorganise the whole system in the old city.

సా. 6 .00

( అంతరాయం )

శ్రీ డి . నాగేందర్:- ఒక వెయ్యి 24 కోట్ల 30 లక్షల 47 వేలు పోలీసు డిపార్టుమెంటకు సంబంధించి బడ్జెట్ పెట్టారు .......

శ్రీ వై . రామకృష్ణుడు :- శ్రీ నాగేందర్‌గారు బాగా రెస్టు తీసుకుని వచ్చారు . 5 నిముషాల ముందు వచ్చారు . ఇది మంచి పద్ధతి కాదు . పొద్దున నుంచి హౌసు జరుగుతున్నది . మంత్రిగారు రిప్లయి చెపుతున్నారు . వారు మధ్యలో ఇంటర్‌ఫియర్ కాకూడదని చెపుతున్నాను .

శ్రీ డి . నాగేందర్:- మేడమ్ స్పీకర్ నేను స్పోర్ట్సు ఆడడానికి వెళ్లాను . మిగతా విషయాలు మిత్రులు ఓవైసి గారు చెప్పారు . సుమారు 1024 ,30,47,000 బడ్జెట్ పెట్టారు . నేను సింపుల్ క్లారిఫికేషన్ అడుగుతున్నాను . మీ డిపార్టుమెంటుకు సంబంధించి హౌసింగు కాలనీలున్నాయి . 3 లక్షల రూపాయలు బ డ్జెట్ తెచ్చి ఇచ్చాను . వారికి డ్రింకింగు వాటర్ లేదు . తెలుసుకోండి మీరు . మీ డిపార్టుమెంటులోనే ఈరకంగా వుంది . ఈ మట్కా,

గ్యాంబ్లింగ్ గురించి చెపుతున్నారు. రిక్రియేషన్ క్లబ్బుల మీద జంటనగరాల పోలీసులు రెయిడ్స్ చేస్తున్నారు. దీని విషయంలో ఒక కన్ను వేయండి? ఎన్నో క్లబ్బులు మంజూరి తీసుకుంటున్నాయి. నేను ప్రూవు చేస్తాను. లేకుంటె నా రాజీనామా తీసుకోండి మీరు. ఇంతవరకు మీరు వీటి గురించి ఏమిచర్య తీసుకున్నారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- శ్రీ నర్సింహయ్యగారు మాట్లాడుతూ, ఒక కేసు గురించి చెప్పారు. వారు చెప్పిన తరువాత నేను వెరిఫైచేశాను. చాలా బాధాకరమైన సంఘటన. చూసిన తరువాత బాధవేసింది. టీమ్స్ కూడా ఫారమ్ చేశారు. స్పెషల్ ఎఫర్ట్స్ చేస్తున్నాము. ఖచ్చితంగా ఎక్కడ వున్నా, వెతకాలని, స్పెషల్ టీమ్‌సను ఫారవ్ చేయాలని సిబిసిఐడికి స్పెషల్‌గా చెప్పాను. ఎస్‌సి, ఎస్‌టి లపై జరిగిన అట్రాసిటీస్ గురించి చెప్పారు. దానిపై బాగా ఎఫెక్టివ్‌గా చేస్తున్నాము. చాలా దళిత సంఘాలు, ఎస్‌టి సంఘాలతో తొందరలో సమావేశం ఏర్పాటు చేస్తున్నాము. రిపోర్టు కొరకు వేట్‌చేస్తున్నాము. తప్పకుండా ఎఫెక్టివ్‌గా చేస్తామని తెలియచేస్తున్నాను. దయాకర్‌గారు వరంగల్‌లో పోలీసు స్టేషన్ల గురించి అడిగారు. ఆ విధంగా స్ట్రెంతెన్ చేస్తాము. శ్రీ జక్కం పూడి రామమోహన్‌గారు మాట్లాడుతూ, ఒక కేసుగురించి చెప్పారు. న్యాయంగా ఎవరి మీద కేసులు పెట్టనవసరం లేదు. అది వుండదని తెలియచేసుకుంటున్నాను. శ్రీ అంబటి రాంబాబు మల్లాపురం గురించి చెప్పారి. వెరిఫై చేస్తున్నాను. రిప్రజెంటేషన్ ఇవ్వండి – చూస్తాను. డా. ఆర్. రవీంద్రారెడ్డిగారు వాలిడ్ పాయింటు రెయి జ్ చేశారు. వాటిపై రీసెంటు జడ్జిమెంట్సు ఉన్నాయి. ఇంతకు ముందుకూడా చెప్పాను. చర్చిద్దాము –– దాని గురించి ఆలోచన చేయవచ్చు. పిల్లవాడు హాస్పిటలైజ్ అయి ఇబ్బంధి పడ్డారు. చాలా వున్నాయి. అది ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఇలోచస్తాము. పోలీసు స్టేషన్ షిఫ్టు చేసిన విషయం చెప్పారు. Let us have a debate on it and later on we can take a decision on this. పోలీసు స్టేషన్ షిఫ్టింగ్ గురిచి చెప్పారు – అది కాడా ఇంపార్టెంటు పాయింటు. డిస్కస్ చేస్తున్నాము. కొన్ని డిఫెక్ట్సు ఉన్నాయి – అయినాసరె, మళ్లీ అక్కడ పక్కా బిల్డింగు ఏర్పాటు చేస్తాము. ఇంకా ప్రజల సమస్యల గురించి చెప్పారు. నిర్ణయాలు తీసుకోవడానికి అమలు చేయడానికి ఒక జుడిషియల్ కమిటి వుంది. రెగ్యులర్‌గా చేస్తున్నారు. శ్రీ గద్దెబాబూరావుగారు కొన్ని ప్రమోషన్స్ గురించి చెప్పారు. మైత్రీ సంఘాల గురించి చెప్పారు. పోలీసు మెడల్స్ గురించి చెప్పారు. జనరల్ పీపుల్స్ ఉన్నారో వారి కోసం ........

డా. ఆర్ .రవీంధ్రనాథ్‌రెడ్డి :- అధ్యక్షా....

SRI T. DEVENDER GOUD : I appeal to them that it is nothing but a political statement given by different political parties. They are responsible people. ఈ మాదిరి స్వేచ్ఛ కూడా లేదు అంటారు. కొంతమంది స్టేట్‌మెంట్సు ఇస్తున్నారు. All political parties are giving. బాంబు బ్లాస్టింగు విషయంలో రకరకాల స్టేట్‌మెంట్సు ఇచ్చారు. మేము ఎక్కడా మాట్లాడలేదు. తెలిసింది అని చెప్పాము. కాన్‌ఫ్లిక్ట్సు బయటకు వచ్చాయి. ముఖ్యమంత్రిగారు గాని, డైరెక్టరు జనరల్‌గాని ఆఫ్టర్ ఇన్‌సిడెంట్సు గురించి చెప్పారు. మజీద్‌లో కాంగ్రెసు వారు పెట్టలేదని చెప్పాము. బాంబు బ్లాస్టు జరిగిన తరువాత బస్సులను కాల్చిన దాంట్లో ఇన్‌వాల్వు అయ్యారని చెప్పారు. బాంబును కాంగ్రెసు వారు పెట్టినట్లు ఎక్కడ కూడా చెప్పలేదు ఒకసారి వెరిఫై చేయండి? శ్రీ టి. జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ ప్రాపర్టీస్ గురించి చెప్పారు. ప్రైవేటు ప్రాపర్టీస్‌కు ఇన్స్యూరెన్సు అమలు చేయాలన్నా. అక్కడ దురదృష్టం ఏమిటంటె, ఇది పబ్లిక్ కు సంబంధించినది, చాలా వెనుకబడిన ప్రాంతం, ప్రజలకు అందుబాటులో వుండాలి. గవర్నమెంటు ప్రాపర్టీస్, ఎంఆర్‌వొ, రైల్వేస్టేషన్స్, అన్ని పోవడంతో పేద జనం బాధపడుతున్నారు కనుక ఇవి చాలా వున్నాయి. ఏ విధంగా చేస్తే బాగుంటుంది అని – గ్రాడ్యుయల్‌గా రెస్టోర్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ టి . జీవన్ రెడ్డి :- ఇండివిడ్యుయల్ ప్రాపర్టీస్ లాస్ అయితే ఎటా రెస్టోర్ చేయాలి .....

శ్రీ టి . దేవేందర్ గౌడ్ :- రిక్రూట్మెంటు గురించి చెప్పారు . డైరెక్టు రిక్రూట్మెంటు వారిని ఎఫెక్టెడు ఏరియాస్‌లో వేస్తే బాగా పనిచేస్తారని ఫస్టు పోస్టింగు ఆ విధంగా ఇచ్చారు . వారి సర్వీసెస్‌ను యుటిలైజ్ చేయాలని తప్ప ఇంకొకటి కాదు . అది బాగా పనిచేసింది . దాని మూలంగా రిజల్టు వస్తుంది . శ్రీమతి శోభగారు మాట్లాడారు . పోలీసు స్టేషన్ల గురించి మెన్షన్ చేశారు . If it is the Chief Minister's promise I will definitely keep it up – ఆ విధంగా తెలియచేసుకుంటున్నాను . శ్రీ మారెప్పగారు మాట్లాడిన విషయానికి కాల్‌ఫర్ చేశాను . శ్రీ వెంకటేశ్ గారు మాట్లాడుతూ ట్రాఫిక్ ఆగిపోతే ఎట్లా వుంటుంది అని అడిగారు . అందుకు ఒక ట్రాఫిక్ అథారిటీని క్రియేట్ చేస్తున్నాము . డిస్కస్‌చేస్తాము . సజెషన్స్ వచ్చాయి . శ్రీ సరయ్యగారు వరంగల్‌కు సంబంధించి కమిషనరేట్ గురించి చెప్పారు . కమీషనరేట్ కావాలని డిమాండు వుంది . బడ్జెట్ ఇబ్బంధిగా వుంది . ఇప్పటికే వెయ్యి కోట్లు దాటిపోతున్నది . కనుక ఏమిచేస్తే బాగుంటుందో ఆలోచన చేస్తున్నాము .

సా. 6.10

ఆ విధంగా మేము కూడా ప్రయత్నం చేస్తాము. ధర్మారావుగారు మాట్లాడుతూ ఎస్.పి., గన్‌మెన్ గురించి చెప్పారు. చనిపోయిన వ్యక్తి గురించి చెప్పారు. ఆ రిఫరెన్స్ ఇవ్వమనండి. తప్పకుండా జస్టిస్ చేయడం జరుగుతుంది.

(అంతరాయం)

నాగేందర్‌గారు వచ్చి ఏదేదో చెప్పేశారు. ఇప్పుడే వచ్చారు. ఇప్పటి వరకూ అతను ఆటలు ఆడి వచ్చారు. వారు చెప్పింది నేను మరచిపోయాను. చెప్పకపోయినా ఫరవాలేదు. ఈ రోజు ఉదయం నుండీ ఇప్పటి వరకూ అందరికీ అన్నిటికీ జవాబులు చెప్పాను. కనుక దయచేసి కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుని, డిమాండ్ నెం . 12,13,16 లను పాస్ చెయ్యాలని కోరుతున్నాను.

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, there is a need to clarify one thing. With regard to the issue of pensions to the 3000 retired employees, raised by Sri Asaduddin Owaisi, we will definitely examine it and do justice to them.

శ్రీ పి. చంద్రశేఖర్ః ఇంద్రసేనారెడ్డిగారు హైకోర్టు జడ్జిల నియామకం విషయంలో ప్రపోర్షనేట్‌గా సర్వీసెస్ నుంచి రావడం లేదని అన్నారు. హైకోర్టు వారు పేనల్ తయారుచేస్తారు. చేసిన తరువాత సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపుతారు. అక్కడ ప్రెసిడెంట్ దాని ప్రకారం అప్పాయింట్‌మెంట్స్ చేస్తారు. మన జోక్యం ఉండదు. మన వద్దకు వస్తే తప్పకుండా పంపుతాము..

SRI N. INDRASENA REDDY: The State Government has to take initiative to send those names.

SRI P. CHANDRASEKHAR: They can send the proposals. No problem.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అట్లా చెప్పరాదు. పర్స్యూ చేస్తామని చెప్పాలి.

శ్రీ పి. చంద్రశేఖర్‌: అభ్యంతరం లేదు.

MADAM SPEAKER: If you want to speak anything, you please address the Chair.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మీ ద్వారా అడుగుతున్నాను. సెంట్రల్ గవర్నమెంట్‌కు పోయే పేర్లు ప్రభుత్వం ద్వారా పోతే, ఇక్కడ నుంచి వెళ్లిన తరువాత అక్కడ ఆటోమేటిక్‌గా చేస్తారు. జిల్లాల నుంచి వచ్చే పేర్లను ప్రపోర్షనేట్‌గా సీనియారిటీ ప్రకారం పర్స్యూ చెయ్యాలి. లేకపోతే కొందరికి ఏజ్ బార్ అవుతుంది. 3 లేదా 5 సంవత్సరాల సర్వీసు గల వారు ఉంటే వారికి ప్రాముఖ్యత ఇవ్వాలి. ఆ రకంగా చేసే బాధ్యత ప్రభుత్వానిది.

SRI P. CHANDHRASEKHAR: The Chief Justice of High Court చేస్తారు. ఇక్కడ మనం డిసైడ్ చేసి పంపాలి. మాకు అభ్యంతరం లేదు. Mr. Asaduddin Owaisi has talked about IPC Section 498. We have a problem. దానికోసం చాలా చోట్ల ఉంది. కాంపౌండబుల్ కాదు. కాంపౌండబుల్ చెయ్యడానికి, భార్య కంప్లయింట్ చేస్తే, అది తప్పకుండా ఉంటుంది. ¨. ఇద్దరూ మంచిగా ఉంటే అభ్యంతరం లేదు.

SRI ASADUDDIN OWAISI: …..URDU……..Madam Speaker, as to why I am telling is that if you can make the Section 498, IPC, as compundable and cognizable, both husband and wife can come together and live together. You please decrease the powers of the Police.

SRI P. CHANDRASEKHAR: That proposal has already been sent to the Government of India.

SRI ASADUDDIN OWAISI: Section 354 of IPC has been amended and imprisonment has been increased. Likewise, let the Section 498 of IPC be amended.

SRI P. CHANDRASEKHAR: We want to make it compoundable సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపాము. Government will not object for it. రు. 30 లక్షలు మనం హైకోర్టుకు ఇస్తున్నాము. పుస్తకాలు కొని ఇవ్వాలి. ఎన్‌యాక్ట్‌మెంట్స్ సప్లయ్ చెయ్యాలి. క్రింద సబార్డినేట్ జడ్జిలకు ఇవ్వాలి. ఇస్తున్నారు. ఫ్యాక్స్ మిషన్స్ అన్నారు. అభ్యంతరం లేదు. కంప్యూటరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. రవీంద్రనాథరెడ్డిగారు అడిగారు. దానికి హోంమంత్రిగారు చెప్పారు. అండర్ ట్రయల్స్ గురించి కూడా అడిగారు. హైకోర్టు డెసిషన్ ఏమంటే అండర్ ట్రయల్ స్వంతగా బెయిల్ మూవ్ చేస్తే, అతను ష్యూరిటీ ఇవ్వాలి.దీనిపై ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. మిగతా వారు ఎవరూ అడగలేదు. సభ్యులను కోరుతున్నాను. ఈ డిమాండ్‌ను పాస్ చెయ్యాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: The question is……..

శ్రీ నోముల నర్సింహయ్య: మేడమ్, నేను నిరశన వ్యక్తం చేస్తున్నాను. పోలీసు పరిపాలనకు సంబంధించి కనీస ఫోర్సును ఉపయోగించామని చెప్పడం, పాశవికంగా కాల్పులు చేసి, గుళ్ల వర్షం కురిపించి, చనిపోయిన వారికి కనీసం ఎక్స్‌గ్రేషియా కూడా ప్రకటించకుండా, న్యాయవిచారణ అడిగినా, ఒప్పుకోకుండా, పైగా బెంగాల్‌లో జరిగింది, అక్కడ జరిగింది అని సమర్థించుకున్న తీరు చాలా అభ్యంతరకరం . గతంలో చెప్పాము, ఇప్పుడూ చెబుతున్నాము. మొదటి నుంచీ చెబుతున్నాము. అన్నీ చేశామంటారు. ఒకవైపున సామాన్య ఫోర్స్ ఉపయోగించామంటారు. బెంగాల్‌కు సంబంధించి 356 నిబంధన ప్రకారం కట్టుబడి ఉన్నామని అంటున్నారు. కావాలని ప్రజలను కాల్చారు. కావాలని పోలీసులను సమర్థించుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. పాశవికంగా ప్రజలపై కాల్పులు జరిపినందుకు, మా పార్టీ తరఫున నిరశన తెలియచేస్తూ, వాకవుట్ చేస్తున్నాము.

( సి.పి.ఐ (ఎం) పార్టీ సభ్యులు వాకవుట్ చేసారు.)

DR. M.V. MYSOORA REDDY: Madam Speaker, one minute…

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I wcorrect the records. Our Department has got them printed. Regarding printing of book -- మైసూరారెడ్డిగారు కూడా అదే చెప్పబోతున్నట్లు ఉన్నారు. మొన్న హైదరాబాదులో జరిగిన సంఘటన కంటే ముందే బుక్స్ ప్రింట్ అయినాయి. యాజిటేషన్ దాదాపు రెండు నెలలు జరిగింది. దాని సారాంశం మొన్న జరిగింది. ఆ సమయంలో జరిగిన దానిపై, మినిమం ఫోర్స్ ఉపయోగించామని మంత్రిగారు చెప్పారు. ఈ సంఘటన తరువాత జరిగింది.దాని విషయంలో బుక్స్‌లో ప్రింట్ కాలేదు.

డా. ఎం .వి. మైసూరా రెడ్డిః మంత్రిగారు ఈ డిమాండ్‌ను పాస్ చెయ్యాలని కోరుతున్నారు. కానీ ప్రజల సమస్యలు, వారు పడుతున్న ఇబ్బందులను, మోయలేని భారం వారి మీద వేశారని ప్రభుత్వ దృష్టికి తేవాలని చలో అసెంబ్లీని నిర్వహిస్తే, పోలీసులు కాల్పులు చేశారు. అన్యాయం, అక్రమం అని మంత్రిగారిని దీని పైన జ్యుడిషియల్ ఎంక్వయిరీ వెయ్యమంటే, దానిని కూడా అంగీకరించనందుకు నిరశన తెలియచేస్తూ, ఈ డిమాండ్స్‌కు వ్యతిరేకత వ్యక్తం చేస్తూ, కూర్చుంటున్నాము.

సా. 6.20

శ్రీ గుమ్మడి నరసయ్య:- అధ్యక్షా, ప్రొద్దున ఈ పోలీసు బిల్లు మీద మట్లాడేప్పుడు మేము చెప్పాము. జరిగినదంతా ప్రొద్దుటి నుంచీ చెప్పారు. మరల ఇప్పుడు క్రొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. రాష్ట్రములో విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని వచ్చిన ప్రజానీకానిది తప్పా, లేక గవర్నమెంట్ వైపు నుంచి జరిగినది తప్పా అనేది తెలుసుకోవడానికి జుడీషియల్ ఎంక్వయరీ వేయమంటే దాని గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా దాట వేశారు. ఇది చాలా అన్యాయం. అందుచేత దీనికి నిరసనగా నేను న్యూ డెమక్రటిక్ పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాను.

(న్యూ డెమక్రటిక్ పార్టీ సభ్యుడు శ్రీ గుమ్మడి నరసయ్య వాకౌట్ చేశారు)

MADAM SPEAKER: The question is:

"That the Cut Motions from 108 to 155 are before the House"

(Pause)

The motion was negatived and the Cut Motions from 108 to 155 were rejected.

MADAM SPEAKER: The question is:

1. That the Government be granted a sum not exceeding Rs. 1024,30,47,000/- under Demand No. XII - Police Administration

2. That the Government be granted a sum not exceeding Rs. 66,16,86,000/- under Demand No. XIII - Jails Administration

3. That the Government be granted a sum not exceeding Rs. 38,09,90,000/- under Demand No. XVI - Fire Services

4. That the Government be granted a sum not exceeding Rs. 151,74,41,000/- under Demand No. X - Treasury, Accounts and other Fiscal Services

5. That the Government be granted a sum not exceeding Rs. 2106,34,32,000/- under Demand No. XVII - Pensions

6. That the Government be granted a sum not exceeding Rs. 93,60,00,000/- under Demand No. L - Loans to Government Servants and other miscellaneous Loans

7. That the Government be granted a sum not exceeding Rs. 149,47,69,000/- under Demand No. III - Administration of Justice

8. That the Government be granted a sum not exceeding Rs. 34,93,82,000/- under Demand No. XIV - Stationery and Printing are before the House"

(Pause)

The motion was adopted and the Demands were granted.

## ప్రకటన

## 2000, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య (ప్రజలు పాల్గొను) బిల్లుకు సవరణలు ప్రతిపాదించుట గురించి

MADAM SPEAKER: I am to announce to the House that the amendments to the Andhra Pradesh School Education(Community Participation) Bill, 2000, will be received upto 9.00 a.m. tomorrow, i.e. Saturday the 16th September, 2000.

Now let us go to Private Members Business.

## అనధికార తీర్మానము

## ఆచార్య ఎన్.జి.రంగా జన్మ శతాబ్ధి వేడుకలను రాష్ట్రస్థాయి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించవలసినదిగా ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ(కొనసాగింపు)

శ్రీ ఇ. తిరుపతినాయుడు:- అధ్యక్షా, గౌరవనీయులైన ఆచార్య రంగాగారి గురించి రెజల్యూషన్ పెట్టిన దానికి అమెండ్‌మెంట్ చేశారు. వారి విశిష్టతను గురించి మాట్లాడడానికి రెండు నిమిషాల సమయం ఇవ్వాలని కోరుతున్నాను. ఆచార్య రంగాగారు ఒక మహోన్నతమైన రాజకీయ నాయకుడే గాకుండా రైతు బాంధవుడు, నిరాడంబర జీవి అనే సంగతి మనందరికి తెలిసినదే. ఆయన మద్రాసు పచ్చయప్ప కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తూ గాంధీగారి పిలుపు మేరకు రంగాగారితో బాటు ఆయన సతీమణి కూడా ఉద్యమాలలో పాల్గొని అనేకసార్లు బ్రిటీష్ వారి చేత లాఠీ ఛార్జీలు తిని జైలుకు కూడా వెళ్లిన సంగతి మనందరికి విదితమే. 1930వ సంవత్సరంలో కేంద్ర శాసన సభ్యుడిగా ఎన్నికై 1940వ సంవత్సరం వరకు కొనసాగారు. తరువాత 1947-52 మధ్య తాత్కాలికంగా పార్లమెంట్ సభ్యుడిగా వున్నారు. స్వాతంత్ర పోరాటం కేవలం ధనవంతులకే పరిమితమైనప్పుడు మహాత్మాగాంధీగారి చేత తన స్వగ్రామంలో రైతాంగ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభింపచేశారు. స్వాతంత్ర ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చిన పెద్దలు డా. మర్రి చెన్నారెడ్డి, దామోదరం సంజీవయ్య, సర్దార్ గౌతు లచ్చన్న, కందుల ఓబులరెడ్డి, వై.వి. కృష్ణారావు, దివి కొండయ్య చౌదరి, జస్టిస్ కొత్తపల్లి పున్నయ్య, బోడెపూడి వెంకటేశ్వరరావు, శీలం సిద్దారెడ్డి, మా భూమి నాటక రచయితలు సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, వీళ్లంతా రైతాంగ విశ్వవిద్యాలయ విద్యార్థులే. రైతులు, రైతు కూలీలు, చేతి వృత్తుల వారి సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా పర్యటించి వారి చేతి ఉత్పత్తులను మార్కెట్ చేశారు. రైతు ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా వ్యాపింపచేసి అంతర్జాతీయ స్థాయిలో కూడా పారిస్ కేంద్రంగా అంతర్జాతీయ వ్యవసాయ క్షేత్రాన్ని వ్యవసాయ వుత్పత్తిదారుల సంఘాన్ని స్థాపించారు. జమీందారులకు వ్యతిరేకంగా పోరాడి జమీందారీ వ్యవస్థ రద్దుకు కారణభూతులయ్యారు. రైతాంగ రుణ విమోచన కోసం పోరాడి 1938వ సంవత్సరంలో మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం చేత రుణ విమోచన చట్టం చేయించారు. అలాగే కేవలం కాంగ్రెసు నాయకులతోనే గాకుండా యూనియన్ సోషలిస్ట్, సోషలిస్ట్, కమ్యూనిస్ట్ నాయకులందరితో కలిసి ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన అధికార పదవుల కోసం ఎప్పుడు ఆరాటపడలేదు. అనేకసార్లు పదవులు ఇవ్వచూపినప్పుడు కూడా వారు తిరస్కరించారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రు, సర్దార్ పటేల్ మొదలగు వారు ఒత్తిడి చేసినా కానీ 1946వ సంవత్సరంలో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి పదవిని, 1952వ సంవత్సరంలో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవిని కూడా తిరస్కరించారు. ఆ రోజులలో గవర్నరు వంటి పదవులు ఆశ చూపించినా వారు లొంగలేదు. ఆయన జాతీయవాదే గాకుండా అంతర్జాతీయవాటి కూడా. అంతర్జాతీయ స్థాయిలో అనేక ఉద్యమాలలో పాల్గొన్న విశిష్టత గల మహా వ్యక్తి మన రంగాగారు. ఆయన 1995వ సంవత్సరం జూన్ 8వ తేదీన చివరి శ్వాస వదిలారు. వారు గాంధేయవాదిగా, నిరాడంబర జీవితాన్ని గడిపారు. 1991వ సంవత్సరంలో భారత ప్రభుత్వం ఆయనకు పద్మ విభూషణ్ బిరుదు ఇచ్చి సత్కరించిన విషయం మనందరికి తెలుసు. రంగాగారి శత జయంతి ఉత్సవాలలో గౌరవ ముఖ్య మంత్రిగారు అధ్యక్షునిగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి, అదే విధంగా జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి అధ్యక్షుడుగా ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆయన శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరుతున్నాను. దేశ సేవలకు గుర్తింపుగా ఆయన మరణానంతరం 'భారత రత్న' బిరుదును , క్రింది తరగతి రైల్వే ప్రయాణీకులకు ఆయన చేసిన

సేవలకు గుర్తింపుగా సికింద్రాబాద్ – రేపల్లె ప్యాసింజర్‌కు ఆచార్య రంగాగారి ప్యాసింజర్‌గా కేంద్ర ప్రభుత్వం పేరు పెట్టాలని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ అమెండ్‌మెంట్‌ను గౌరవ సభ్యులు డా. శివరాంగారు, బుచ్చయ్య చౌదరిగారు, డేవిడ్ రాజుగారు తీసుకువచ్చారు. దీనికి ముఖ్యమంత్రిగారు సమ్మతించారు. నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా. 6.30

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: మేడం స్పీకర్, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, రైతు నాయకుడు, సుప్రసిద్ధ పార్లమెంటేరియన్ అయిన స్వర్గీయ ఆచార్య రంగా గారి శత జయంతి వేడుకలు నిర్వహించే నిమిత్తం రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన ఒక కమిటీ, అదేమాదిరిగా జాతీయ స్థాయిలో భారత ప్రధాని అధ్యక్షతన ఒక కమిటీ వేసి వారి శతజయంతి వేడుకలు నిర్వహించాలని ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. కేవలం శతజయంతి వేడుకలు నిర్వహించడమే కాకుండా వారు చూపిన బాటలో మనం ప్రయాణం చేసినప్పుడే , ఆయన మార్గాన్ని ఎంచుకొని మనం ముందుకు పోయినప్పుడే సరియగు నివాళిని అర్పించిన వారం అవుతామని ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. మనందరికీ తెలుసు. స్వర్గీయ యం . జి. రంగా గారు తన రాజకీయ జీవితంలో మూడు, నాలుగు తరాలకు చెందిన రాజకీయ నాయకులను తయారు చేసి ఈ రాష్ట్రానికి అందించడం జరిగింది. శ్రీకాకుళం నుండి చిత్తూరు దాకా అదే మాదిరిగా రాయలసీమ జిల్లాలలో కూడా అనేక మంది ప్రముఖ రాజకీయ నాయకులవను, రుజువర్తనతో ప్రయాణం చేసిన నాయకులను తయారు చేసిన ఘనత శ్రీ రంగా గారికే దక్కుతుందని మనవి చేస్తున్నాను. శ్రీకాకుళంలో గౌతు లచ్చన్న గారి నుండి మొదలుపెట్టి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు, కందుల ఓబిరెడ్డిగారు, రాజగోపాల నాయుడు గారు, అదేమాదిరిగా జస్టిస్ పున్నయ్య గారు, సుంకర సత్యనారాయణ గారు లాంటి మహా నాయకులను ఈ రాష్ట్రంలో తయారు చేసిన ఘనత రంగాగారికే దక్కిందని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంగా ప్రత్యేకించి ఒక అంశం తెలియజేస్తున్నాను. మూడు, నాలుగు తరాల రాజకీయ వేత్తలను ఆయన తయారు చేస్తే కాంగ్రెసేతర పార్టీలలో వున్న ఆయన తయారు చేసిన చిట్టచివరి తరం రాజకీయవేత్తగా నేను వుండడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన దేశానికి చేసిన కాంట్రిబ్యూషన్ గురించి స్పష్టంగా తెలుసుకోవలసిన అవసరం వుంది. స్వాతంత్ర్యోద్యమం కేవలం పట్టణాలకు మాత్రమే పరిమితమైన రోజుల్లో గ్రామ స్థాయి వరకు కూడా స్వాతంత్ర్యోద్యమాన్ని విస్తరింపజేసిన ఘనత ఈ దేశ రాజకీయాల్లో స్వర్గీయ యం . జి. రంగా గారికే దక్కుతుంది. 1993లో ఆయన రాజకీయ పాఠశాలను , అదేమాదిరిగా రైతాంగ పాఠశాలను మహాత్మా గాంధీ గారితో ప్రారంభింపజేయడం జరిగింది. గ్రామీణ యువకులకు ఆ పాఠశాల ద్వారా రాజకీయంగా శిక్షణ యిచ్చిన సంగతి ఈ సందర్భంగా ప్రత్యేకించి మనవి చేస్తున్నాను. ఆరోజు వున్నటువంటి కాంగ్రెస్ నాయకులే కాకుండా వామ పక్షాలు, కమ్యూనిస్టు పార్టీలలో వున్న అగ్రస్థాయి నాయకులుగా ఎదిగిన పుచ్చలపల్లి సుందరయ్య గారు, చండ్ర రాజేశ్వరరావు గారు, మాకినేని బసవపున్నయ్య గారు యిలాంటి నాయకులు కూడా ఆయన శిష్యరికంలో తర్ఫీదు పొందిన వారేనని ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ఆయన ఎంతో ధైర్యం వున్న మహానాయకుడు. ఆయన 1930లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నిక కావడం, అదేమాదిరిగా 1946– 50 మధ్య కాలంలో కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ మెంబర్‌గా వుంటూ , ఆయన ఈ దేశానికి స్వాతంత్ర్యం రాకముందే బ్రిటిష్ పతాకాన్ని దించి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ఆతరువాతే ఆయన పార్లమెంట్ హౌస్‌లోకి అడుగుపెట్టడం జరిగిందని ఈ సత్యం కూడా ప్రజలు తెలుసుకోవలసిన అవసరం వుందని ఆయన అంతటి ధీశాలి అని ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ఈనాడు చట్టసభల్లో వున్న వారు, ప్రజాప్రతినిధులుగా వున్నవారు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని తెలుసుకోవలసిన అంశాలు చాలా వున్నాయి. ఆయనకు ప్రధానమంత్రి పదవి కావాలన్నా, రాష్ట్రపతి పదవి కావాలన్నా, మంత్రి పదవి కావాలన్నా అనేక అవకాశాలను ఆనాటి పెద్దలు యిచ్చినప్పటికీ అధికారం కోసం ఆయన ఎప్పుడూ పాకులాడలేదని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ఆయన చూపించిన మార్గం పాలిటిక్స్ అంటే need not necessarily coming to power. It is something more. It is a continuous process of educating the people. అనేది ఆయన ఈ దేశ ప్రజలకు, ముఖ్యంగా రాజకీయ నాయకులకు

యిచ్చిన సందేశమని మనవి చేస్తున్నాను. చట్ట సభలను మనం చూస్తున్నాము. మనం శాసనసభ్యులుగా వున్నాము. అధికారులు ఎగ్జిక్యూటివ్స్‌గా వున్నారు. దురదృష్టవశాత్తు కాలగమనంలో ప్రజలకు అవసరమైన , ఉత్తమమైన చట్టాలను చేయవలసిన బాధ్యత మనపైన వున్నా మనం విస్మరించడం జరుగుతోంది. ఇక్కడ రోల్స్ రివర్స్ అయినాయి. ఎగ్జిక్యూటివ్ చేయవలసిన పని లెజిస్లేటర్స్, లెజిస్లేటర్స్ చేయవలసిన పని ఎగ్జిక్యూటివ్ చేస్తూ వున్నారు. ఆయన సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎప్పుడూ కూడా ఒక పోస్ట్ యివ్వమని కాని, ఒక ట్రాన్స్‌ఫర్ చేయమని కాని జీవితంలో ఎప్పుడూ చెప్పి ఎరుగరనే విషయం ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ఆయన ఎప్పుడూ ప్రజల కోసం, సమాజానికి ఉపయోగపడే అంశాలపైన దృష్టి సారించారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈనాడు చట్ట సభల్లో వున్న లెజిస్లేటర్స్‌లో నూటికి 70 మంది గ్రామీణ వాతావరణం నుండి వచ్చిన వారే. లోక్‌సభ కానీయండి, రాజ్యసభ కానీయండి, రాష్ట్ర శాసనసభ కానీయండి నూటికి 70మంది పల్లె వాతావరణం నుండి వచ్చిన వారే. రైతులు ఆరుకాలం కష్టించి పండించిన పంటకుగిట్టుబాటు ధర లేక, అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల వల్ల రైతాంగం యిబ్బందిపడుతున్న రోజుల్లో వారి సమస్యలను సరిగా ప్రతిబింబింపజేయాలని నేను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నాను. రైతాంగం కోసం, వారువ ఆర్థిక పరిపుష్టి సాధించడం కోసం రంగాగారు ఎనలేని కృషి చేశారు. ఈనాడు ఆయనను ఆదర్శంగా తీసుకొని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మనమంతా పాటుపడవలసిన అవసరం వుందని ఈసందర్భంగా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

(బెల్)

ఈనాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం సరియగు నివాళి అందజేసిందని మనవిచేస్తున్నాను. ఈనాడు దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాకరమైన అగ్రికల్చరల్ యూనివర్సిటీకి రంగా గారి పేరు పెట్టిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందని మనవి చేస్తున్నాను. అదే మాదిరిగా పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో రంగా గారి కాంస్య విగ్రహాన్ని పెట్టారు. మొట్టమొదటి తెలుగు వారి కాంస్య విగ్రహం రంగా గారిదేనని ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ఆనాడు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా, రైతు ఉద్యమాలు నడిపినందుకు గుర్తుగా ఈ రాష్ట్రంలో వున్న రైతులందరు తలా రెండు,మూడు రూపాయలు వేసుకొని రంగా గారి పేరుతో హిమాయత్‌నగర్‌లో రంగా భవన్ నిర్మించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రముఖంగా సేవ చేసిన వారి పేరుతో ట్రస్ట్‌లు నిర్వహిస్తూ వుంటుంది. ఆ రకంగా సుందరయ్య విజ్ఞాన వేదికను ఏర్పాటు చేయడం జరిగింది. అదేమాదిరిగా రంగా గారి పేరుతో ఒక ట్రస్ట్‌ను నెలకొల్పితే బాగుంటుందని, దానికై స్థలాన్ని కేటాయించి , ఆయనకు సరియగు నివాళి అర్పించవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. వారి పేరుతో పోస్టల్ స్టాంప్ రిలీజ్ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. అంతే కాకుండా నగరంలోని పార్క్‌కు వారి పేరు పెట్టాలని తెలియజేస్తున్నాను.

సా.6.40

ఈ సందర్భంగా ప్రత్యేకంగా మనవి చేసేదేమిటంటే, ఈ దేశం కోసం త్యాగం చేసినటువంటి మహానాయకులు చాల మంది ఉన్నారు. భావి తరాల వారికి వాళ్లు చేసినటువంటి సేవలు వారికి తెలియచేయవలసిన అవసరం ఉంది. వారి మార్గంలో భావి తరాల వారు పయనించవలసిన అవసరం ఉంది. ఆచార్య ఎన్.జి.రంగా అంటే ఎవరో భావి తరాలకు తెలియాలి. జవహర్‌లాల్ నెహ్రూ అంటే ఎవరో ఇప్పటి తరం వారికి తెలుస్తున్నట్లుగానే , ఆచార్య రంగా గారి గురించి కూడ తెలియాలంటే, పాఠ్యాంశంలో ఆచార్య రంగా గారి జీవిత చరిత్రను చేర్చవలసందిగా కోరుతూ, ఈ మంచి అవకాశాన్ని ఇచ్చినందుకు సంతోషపడుతున్నాను.

MADAM SPEAKER: Now the House is adjourned to meet again at 8.30 a,m. on 16th September,2000.

(Then the House adjourned at 6.41 p.m. to meet again at 8.30 a.m., 16th September,2000.)

***